సమావేశము - V
వాల్యూం - I
నెం. 7

వెల : రూ. 160-00
22 మార్చి, 2025
శనివారము

తెలంగాణ శాసనసభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1. ప్రశ్నోత్తరాలు ... 1

2. జీరో అవర్ ... 26

3. వాయిదా ప్రతిపాదనలు ... 41

2025-26 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్):

2025-26 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై మొదటి రోజు ఓటింగు:

1. పశు సంవర్ధన మరియు మత్స్య పరిశ్రమ
2. కార్మిక మరియు ఉపాధి కల్పన
3. వ్యవసాయం
4. సహకారం
5. వైద్యం మరియు ఆరోగ్యం
6. రవాణా నిర్వహణ

J. 25

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం – ఏడవ రోజు)

శనివారం, మార్చి 22, 2025

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

(The House met at Ten of the Clock)

(Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER:- Question Nos. 840 & 721, S.No. 1 & 2 are postponed on the request of the Members…

శ్రీ కూనంనేని సాంబశివరావుగారి ప్రశ్నకు గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్కగారు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. Q.No.1032.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు

ప్రశ్న నెం.1032(13) శ్రీ కూనంనేని సాంబశివ రావు:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) గత రెండేళ్ళలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం క్రింద ఇప్పటివరకు చెల్లించిన మొత్తాల పరిమాణం ఎంత;

ఆ) ఇంకా చెల్లించాల్సిన మొత్తాల పరిమాణం ఎంత;

ఇ) విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలకు దోహదపడేలా ఎప్పటిలోగా మిగిలిన మొత్తాన్ని విడుదల చేయడమవుతుంది?

(గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క)

అ) (రూ. కోట్లలో అన్ని సంక్షేమ శాఖలు)

2022–23	1438.62
2023–24	950.04

ఆ) 5520.60 కోట్లు.

(ఇ) దశలవారీగా మొత్తాలను ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- Thank you Sir. Fee Reimbursement సమస్య వలన రాష్ట్రంలో కొన్ని లక్షల మంది విద్యార్థులు మానసికంగానూ, కుటుంబపరంగానూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. తల్లిదండ్రులు కూడా మనో వేదనకు గురవుతున్నారు. ప్రత్యేకించి వాళ్ళ పిల్లలకి మానసికమైన అవమానాలకు గురయ్యే పరిస్థితి వస్తుంది. వాళ్ళకి సర్టిఫికేట్లు ఇవ్వకుండా, కాలేజిలు పిల్లల్ని, తల్లిదండ్రులను తిప్పుకుంటూ..ఈ విధంగా..ఈ పరిస్థితుల్లో, ప్రభుత్వం కొన్ని దశల వారీగా చెల్లించే విధంగా ఇదొక understanding అయితే చేశారు. కానీ, ప్రాక్టికల్‌కి వచ్చేసరికి ప్రభుత్వ ఆదేశాలను కాలేజీలు వాటిని పాటించడం లేదు. ఏ పద్ధతుల్లోనైనా సరే పిల్లలని

రానీవ్వకుండా ఉంటే, వారి తల తాకట్టుపెట్టైనా సరే కడ్తారనేది ఉంది. వాళ్ళ బాధలు కూడా వారికున్నాయి. అందులో ఇవాళ కార్పొరేట్ కాలేజీలైనా సరే, వాస్తవంగా ఇన్నేసి కోట్లు వాళ్ళకి బకాయిలున్నప్పుడు, వాళ్ళకు కూడా నడపడానికి కష్టంగానే ఉంది. అందులో చిన్న కాలేజీవాళ్ళున్నారు. ఇంటర్మీడియట్ కాలేజీలున్నాయి, డిగ్రీ కాలేజీలున్నాయి, ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. ఇతర అన్ని రకాల కాలేజీలున్నాయి. వారికి సంబంధించి ఏదోక త్వరితగతిన పరిష్కారం చేయకపోతే, అటు యాజమాన్యాలు దెబ్బతింటాయి, కాలేజీలు ఇంటర్మీడియట్ నుండి మొదలవుతాయి, అవి చాలా మూతపడిపోయే ప్రమాదముంది, ఇప్పటికే మూతపడ్డాయి. అదే విధంగా పిల్లల భవిష్యత్తు కూడా అగాధంలో పడే పరిస్థితి ఉంది.

నాకు ఉన్న సమాచారం ప్రకారం Fee Reimbursement బకాయిలు ప్రస్తుత విద్యా సంవత్సరం వరకు దాదాపు ఏడు వేల కోట్ల రూపాయలున్నాయి. ప్రభుత్వపరంగా చెప్పింది..దాదాపు రూ. 1438 కోట్లు, రూ. 950 కోట్లు, మొత్తంగా చెల్లించాల్సినవి 5,520 కోట్లని చెప్పారు. సంఖ్య నాకు కూడా authenticగా లేదు కాబట్టి నాకున్న సమాచారం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే 2022-2023, 2023-24 రెండు సంవత్సరాలకు కలిపి రూ. 3,900 కోట్లు, దాదాపు సంఖ్య కలుస్తానే ఉంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ముందు, 30 శాతం అంటే, రూ. 1200 కోట్లకు టోకెన్లు జారీ చేయడం జరిగింది. కానీ, దానికి సంబంధించిన బిల్లులు రిలీజ్ కాలేదు. అలాగే, fee reimbursement, scholarshipలు మూడు నెలలకొకసారి వాయిదాల పద్ధతిలో చెల్లించేలా ప్రభుత్వం గతంలో మార్గదర్శకాలు తీసుకువచ్చింది. ఆ వాయిదాల పద్ధతి అనేది కొనసాగట్లేదనేది మీ ద్వారా తెలియజేస్తున్నాను.

విద్యా సంవత్సర ప్రారంభంలో 25 శాతం, మధ్యలో 50 శాతం, చివర్లో 25 శాతం చెల్లించాల్సిన అవసరం ఉంటుంది అది రొటీన్ గా జరిగే ప్రాసెస్. కార్పొరేట్ స్కీమ్ కింద బీసీ,ఎస్సీ, ఎస్టి మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వం ఒకొక్క విద్యార్థికి రూ. 35 వేల చొప్పున, అర్హత కలిగిన, ఎంపిక చేసిన ప్రైవేటు, ఇంటర్మీడియట్ విద్యాసంస్థలు చెల్లించాల్సినవి. కానీ, గత మూడు సంవత్సరాల నుండి ఏ ఒక్క విద్యార్థి ఫీజు కూడా చెల్లించబడలేదు. ఈ fee reimbursement చెల్లించకపోవడం వలన కోర్సు పూర్తయిన విద్యార్థులకు కళాశాలలో సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. దాని వలన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రైవేటు విద్యా సంస్థలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ అంశానికి సంబంధించి further discussionలోకి వెళ్ళకుండానే సూటిగా నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా అడుగుతున్నాను, మీరిప్పుడు చేసిన నిబంధనలు దానిని అమలు చేసే అవకాశముందా? అవకాశమున్న విధంగా మీరు చెప్పిన వాయిదాల పద్ధతులో fee reimbursement విడుదల చేస్తున్నారా? ఇప్పుడు మీరు చెప్పిన దానికి అనుగుణంగా చేస్తున్నారా, చేసే అవకాశం ఉందా? ఎప్పటిలోపు పూర్తి అవుతుంది? బకాయిలు ఇలాగే ఉంటే, ఎన్ని రోజులు పడుతుంది, ఇటువంటివి కొంత వివరణ ఇచ్చి, మీ వివరణ ద్వారా తల్లిదండ్రులకి, యాజమాన్యాలకి, విద్యార్థులకి మనో ధైర్యం కల్పించవలసిన అవసరముందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సమాధానం చెప్పాలని కోరుతా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావుగారూ..

శ్రీ టి. హరీష్ రావు:- సార్, పల్లాగారు మాట్లాడుతారు, వారు రాలేదనుకుని నేను మాట్లాడుదామనుకున్నాను. ఏమీ అనుకోవద్దు సార్..

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. Fee reimbursement కాంగ్రెస్ పార్టీ యొక్క national policy, స్టేట్ పాలసీ ప్రకారం ఆనాడు పెట్టారు. రాజశేఖర్ రెడ్డిగారు పెట్టినప్పుడు ఈ రాష్ట్రంలో ఉండే అత్యంత పేదవాళ్ళ ప్రొఫెషనల్ కోర్సెస్ మెడికల్, ఇంజనీరింగ్, ఎం.బి.యే, ఎం.సి.యే, ఫార్మసీ, హోటల్ మేనేజ్‌మెంట్‌లాంటి కోర్సులకి, మొట్టమొదటిసారిగా డబ్బులు లేకున్నా, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ అందరూ కూడా చదవడానికి అవకాశం కల్పించడానికి ఆనాడు రాజశేఖర్ రెడ్డిగారు పెట్టారు. పెట్టిన తరువాత ఆనాడు కూడా కొద్దిగ సరిగా నడవనప్పుడు, దాని మీద కూడా కేద్దిగ ...చేస్తే ఫస్ట్ కొంతమందికి ఇవ్వడం, ఆ తరువాత మైనారిటీస్‌కి, మిగతా పేద ప్రజలందరికీ implement చేసే విధంగా ఈబీసీ పిల్లలకు ఇవ్వడానికని నిర్ణయం తీసుకున్నారు. 2014లో దీనిని ప్రభుత్వం మారినప్పుడు, తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు రూ.1,508 కోట్ల బాకీలుండే.

10.10 ఉ. ఇది పాత ప్రభుత్వం నుంచి ఉన్న బకాయిలు, మేము కట్టము అని అంటే, అపుడు ముఖ్యమంత్రిగారు ఎట్టి పరిస్థితులల్లో అది కరెక్టు కాదు. ప్రభుత్వం అనేది కంటిన్యూయస్ ప్రాసెస్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పిల్లలు చదువుకుంటున్నారు. వారికి ఇవ్వాల్సిందే అని చెప్పి రూ. 15 వందల 8 కోట్ల 73 లక్షలు ఆనాడు ఇచ్చారు.

ఆ తరువాత 2014వ సంవత్సరం నుంచి 2023వ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం అయ్యే ఖర్చు దానిమీద రూ. 2300 నుండి 2500 కోట్ల రూపాయలు అవుతాయి. ఇందులో ఎమ్.టి.ఎఫ్, ఆర్.టి.ఎఫ్ అని ఉంటది. స్టుడెంట్లకి మెయింటేనెన్సు ఫీజును డైరెక్టుగా మేనేజ్‌మెంట్ అకౌంట్లో వేసేస్తారు అధ్యక్షా. ఆర్.టి.ఎఫ్– రీయంబర్సుమెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు ఆ విద్యార్థులకు సంబంధించిందనట్టుగా ఎమ్.టి.ఎఫ్, ఆర్.టి.ఎఫ్ మొత్తం వాళ్ళ మేనేజ్‌మెంట్ క్రిందకి వెళ్ళిపోతుంది. ఎమ్.టి.ఎఫ్ ఇచ్చిన తరువాతనే ఆర్.టి.ఎఫ్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకుని విద్యార్థులకు ముందుగానే ఇవ్వడం జరుగుతుంది.

ఇది ప్రతి సంవత్సరం కూడా పెండింగు ఉంటున్నప్పుడు.. గత రెండు సార్లు కూడా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2014వ సంవత్సరం నుంచి 2024వ సంవత్సరం వరకు అనేక సార్లు మీటింగులు పెట్టుకుని కొద్దికొద్దిగా వాటిని క్లియరు చేయాలనే నిర్ణయంతో రూ. 18 వేల 500 కోట్లు తొమ్మిది సంవత్సరాలలో ఇవ్వడం జరిగింది.

ఈ ప్రభుత్వం కూడా కొత్తగా అధికారంలోకి వచ్చినప్పుడు కొంత బకాయిలు ఉన్నాయి. ఎందుకంటే ఈ సంవత్సరంలో చేరిన విద్యార్థుల అప్లికేషన్లు మార్చి నెల వరకు తీసుకుంటున్నారు కాబట్టి 2023–24వ సంవత్సరానివి 2024, ఏప్రిల్ నెల చివరిలో ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి ఆనాడు బకాయిలు రూ. 3000 కోట్ల రూపాయలు ఉన్నాయనేది వాస్తవం. ఆ రూ. 3000 కోట్లల్లో కూడా ఎస్.సి, ఎస్.టికి సంబంధించింది కొంత సెంట్రల్ గవర్నమెంటు నుంచి వస్తుంది. కానీ ఈ 15 నెలలలో చూసుకున్నట్లయితే ఎనిమిది వేల కోట్ల బకాయిలు అయ్యాయి. నేను మొన్న కూడా మాట్లాడినపుడు చెప్పాను.

ఈరోజు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఎం.సి.ఏ., ఎం.బి.ఎ కాలేజీలు, ఫార్మసీ కాలేజీలు ఈ కాలేజీలన్ని అనేకమంది నిరుద్యోగులు పెట్టుకున్నవే అధ్యక్షా. ఈ రాష్ట్రంలో డిగ్రీ, పి.జి, పోస్ట్ డాక్టరేట్లు, పి.హెచ్.డిలు చదువుకున్న వాళ్ళు పెట్టుకున్నవే. వాళ్ళు కిరాయికి తీసుకున్న కాలేజీలు కూడా చాలా ఉన్నాయి. వాళ్ళు ఈరోజు ఎలక్ట్రిసిటీ బిల్లు కట్టలేకపోతున్నారు, అద్దె కట్టలేకపోతున్నారు, పిల్లలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యూనివర్సిటీ ఫీజు కూడా కట్టలేకపోతున్నారు. కాబట్టి దయచేసి ఈ ప్రభుత్వం ఇప్పటికున్న ఎనిమిదివేల కోట్ల బకాయిలను దఫదఫాలుగా ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

ఇదేవిధంగా ఉన్నట్లయితే మొత్తం గ్రామీణ ప్రాంతాలలో ఉండే జూనియర్, డిగ్రీ కాలేజీలు ఈ సంవత్సరమే సగానికి పైగా మూతపడతాయి. వాళ్ళ ఉద్యోగాలు వాళ్ళు కల్పించుకుని, మిగతా వాళ్ళకి కూడా ఉద్యోగాలు కల్పించి తెలంగాణలో వాళ్ళ కాలేజీలు పెట్టుకున్నారు. వాళ్ళు ఎవరికీ పోటీ కాదు. వాళ్ళ పరిస్థితి మొన్ననే ఒకసారి చెప్పాను.. సితార సినిమాలో శరత్‌బాబు లాగా ఉన్నది వాళ్ళ పరిస్థితి అధ్యక్షా. డొక్కు కారు ఒకటి ఉంటుంది. తెల్లచొక్కా వేసుకుని ఉంటాడు శరత్‌బాబు. కానీ వాళ్ళు బయటికి పోదామంటే ఒక్క 50 రూపాయలు, 100 రూపాయలు కూడా లేని పరిస్థితి. అలాగే చాలా దీనావస్థలో కాలేజీ యాజమాన్యాలు ఉన్నాయి. కాబట్టి దయచేసి.. ఎనిమిదివేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయి. జూనియర్, డిగ్రీ కాలేజీలు మొత్తం కాలేజీలు కలిపి ఒక గ్రీన్ ఛానెల్ పెట్టి దీన్నంతా క్లియర్ చేస్తేనే ఆ విద్యార్థులకు న్యాయం జరుగుతుంది, యాజమాన్యాలు కాలేజీలను నడుపగలుగుతాయి, ఈ వ్యవస్థ భ్రష్టు పట్టకుండా ఉంటుందని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

డా.పాల్వాయి హరీష్ బాబు:- ధన్యవాదాలు అధ్యక్షా. ఫీజు రీయింబర్సుమెంటు ప్రత్యేకించి మెడికల్, ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలలో చాలా వరకు బకాయిలు పేరుకుపోయాయి. ప్రతిపక్ష నాయకులు చెప్తూ దాదాపు ఎనిమిదివేల కోట్ల బకాయిలు ఉన్నాయి అంటున్నారు. కూనంనేని సాంబశివరావుగారు ఏడువేల కోట్లు అంటున్నారు, మంత్రిగారు ఐదువేల ఐదువందల ఇరవై కోట్లు అంటున్నారు. మనం రెండు సంవత్సరాల పేమెంటు చూస్తే ఒక సంవత్సరం రూ. 1400 కోట్లు, ఒక సంవత్సరం రూ. 900 కోట్లు. ఈ లెక్కన మనం పేమెంట్ల డ్యూస్ క్లియర్ చేస్తూ పోతే ఆరేడు సంవత్సరాలు

అవుతుంది. ఆరేడు సంవత్సరాలలో మళ్ళీ అంతే మొత్తం పేరుకుపోతది. కాబట్టి ఇది గుదిబండై కూర్చుంటది. సమస్య ఏమైతుంది అంటే సర్టిఫికెట్లు ఇచ్చేటప్పుడు యాజమాన్యాలు విద్యార్థులను బాగా సతాయిస్తున్నాయి. మీ ఫీజు రీయింబర్సుమెంటు రాలేదు, మీరు డబ్బులు కట్టండని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను సతాయిస్తున్నారు. చాలా మంది విద్యార్థుల తల్లితండ్రులు మా దగ్గరకు వస్తున్నారు. మేము ఆ యాజమాన్యాలకు ఫోను చేయాల్సిన పరిస్థితి వస్తున్నది. ఆ దుర్భరమైన పరిస్థితి రావద్దు. ఇది పక్కా మీరు మొదలుపెట్టిన పథకమే. మంత్రిగారికి చెపుతున్నాను. ఇది రాజశేఖరరెడ్డిగారి బ్రెయిన్ ఛైల్డ్ స్కీం. రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజీలు పెద్దఎత్తున స్థాపితమైనాయి. ఆ సమయంలో ఫీజు కట్టడం వాళ్లకి.. ఈ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు 50 నుంచి 60 శాతం రిజర్వ్‌డ్ కేటగిరీ. బి.సి, ఎస్.సి, ఎస్.టి లేదా బి.పి.ఎల్ ఫ్యామిలీకి చెందిన వాళ్ళే ఉంటారు అధ్యక్షా. కాబట్టి రాజశేఖరరెడ్డిగారి ఈ బ్రైన్ ఛైల్డ్ పథకానికి ఇదే బడ్జెట్‌లో మొత్తం డ్యూస్ క్లియరు చేసి వచ్చే సంవత్సరం మీరు కొంచెం ప్రణాళికాబద్ధంగా వెళ్ళండి. ఇప్పుడే మన ప్రతిపక్ష నాయకులు చెప్తూ దాదాపు 2500 కోట్ల రూపాయల ఖర్చు ప్రతి సంవత్సరం మనకు ఈ స్కీం క్రింద ఖర్చు అవుతుంది. మనం బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయిస్తున్నాము. అది ఇంకా పేరుకుపోతుంది. ప్రతి సంవత్సరం విద్యార్థులు రోడ్లు ఎక్కాల్సిన పరిస్థితి. ప్రొఫెషనల్ కాలేజీలను కూడా నడపడం కష్టమైపోయింది అధ్యక్షా. కాబట్టి అటు ప్రొఫెషనల్ కాలేజీలు నడవాలన్నా, ఇటు విద్యార్థుల సాదకబాధకాలు తీరాలన్నా ప్రభుత్వం కొంత ఇతోధికంగా వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉన్నది. దయచేసి మొత్తం ఈ సంవత్సరమే డ్యూస్ క్లియర్ చేయవలసిందిగా వారిని మనస్ఫూర్తిగా వేడుకుంటూ శెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క(గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ సభ్యులు కూనంనేని సాంబశివరావుగారు, పల్లా రాజేశ్వరరెడ్డిగారు, పాల్వాయి హరీష్‌బాబు గారు వ్యక్తం చేసినటువంటి అనుమానాలను నివృత్తి చేయడం కోసం., అధ్యక్షా ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు రూ.8 వందల 29 కోట్ల 12 లక్షల రూపాయలను రిలీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు.. అథెంటిక్‌గానే మేము చెప్తున్నాము. దాన్ని దాయాల్సిన అవసరం లేదు. ఉన్న బకాయిలు ఐదువేల ఐదు వందల ఇరవై కోట్ల అరవై లక్షల రూపాయలు. మా రాజేశ్వరరెడ్డన్న చాలా గొప్పగా మేము మా ప్రభుత్వంలో అన్నీ క్లియరు చేశాము, అన్నీ క్లియరు చేశామని మాట్లాడిండు. అన్నా నేను చెప్తున్నాను, మూడువేలు కాదు, రూ. నాలుగువేల మూడు వందల నలభైఒక్క కోట్ల అరవై లక్షలు మీరు బకాయిలు పెట్టిపోయారు. మా గవర్నమెంటు అధికారంలోకి వచ్చిన తరువాత అయిన బకాయి రూ. 11 వందల 79 కోట్ల 10 లక్షల రూపాయలు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత తేది.07.12.2023 నాడు మేము ప్రమాణ స్వీకారం చేసినప్పటినుంచి మేము లెక్క కట్టింది రూ. 11 వందల 79 కోట్ల 10 లక్షలు. ఇప్పటివరకు ఉన్న బకాయిలు అన్నీ కలుపుకుంటే రూ. 5 వేల 520 కోట్ల 60 లక్షలని మేము చెప్పడం జరిగింది. దీంట్లో దాచిపెట్టడానికి ఏమీ లేదు. వాస్తవంగా మీరు చెప్పినటువంటి బాధలు..

వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ఆనాటి స్వర్గీయ రాజశేఖరరెడ్డిగారు తీసుకొచ్చినటువంటి గొప్ప పథకం ఇది. ఆ పథకం ద్వారా ఎంతోమంది పేద పిల్లలు కార్పొరేటు కళాశాలల్లో కూడా ఉన్నతవిద్యను అభ్యసించడం జరిగింది. కానీ గత పది సంవత్సరాల కాలంలో మీరు సరిగా నిధులు విడుదల చేయక ఫీజులు కట్టక సర్టిఫికెట్లు రాక, ఏవైనా ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్లు వచ్చినపుడు, అప్లికేషన్లు పెట్టుకోవడానికి కూడా సర్టిఫికెట్లు లేక ఇబ్బందిపడిన రోజులు కూడా ఉన్నాయి. కాబట్టి ఈ మధ్య కాలంలో, మా ప్రభుత్వం రూ.829 కోట్ల రూపాయలను రిలీజ్ చేసి అన్ని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో, వాళ్ళ సంఘాలతో మాట్లాడి విడతల వారీగా క్లియరు చేస్తామని స్పష్టంగా మా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గారు వారికి చెప్పడం జరిగింది అధ్యక్షా. తప్పకుండా ఇక్కడ నుంచి మేము యాజమాన్యాలకి కూడా పిలుపునిస్తున్నాం. మా డిప్యూటి సి.ఎం గారు పిలిచి అస్యూరెన్సు ఇచ్చారు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపకుండా, వారికి

ఇవ్వాలని కూడా యాజమాన్యాన్ని కోరుతున్నాము. తొందరలోనే, ఎందుకంటే మా పథకం ఇది, కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టినటువంటి పథకం. ఇప్పుడు కూడా మా ప్రభుత్వం ఎడ్యుకేషన్‌కు ప్రయారిటీ ఇస్తుంది. తొందరలోనే ఈ బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అధ్యక్షా. ఇందులో 1200 కోట్ల రూపాయలకు పైగా టోకెన్లు రెయిజ్ అయ్యి ఉన్నాయి. ఇతరత్రా కారణాల రీత్యా ఆగింది. తొందరలోనే క్లియరు చేస్తామని తెలియజేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, దీనికి సంబంధించి మూడు ప్రశ్నలు.. అంటే ఉప ప్రశ్నలు అడుగుతున్నాను. దానిమీద క్లారిటీ ఇస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను. ఎంతకాలంలో ఈ బకాయిలు చెల్లించగలుగుతారు? అంటే ఈ సంవత్సరం మొత్తం చెల్లించగలుగుతారా? లేకపోతే ఎంత సమయం పడుతుంది.

10.20 ఉ. రెండవది అది కుదరకపోతే, దశలవారీగా చెల్లించాలన్నప్పుడు మొదటి దశ ఎంత చెల్లిస్తారు, ఆ చెల్లించేవారిలో ప్రాధాన్యతలు ఏమిటి. అంటే దానిలో చిన్నచిన్న జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు ఇటువంటివి ఉంటాయి. దానికి సంబంధించిన ప్రాధాన్యతలు. ఆ విధంగా ఒక హామీ, భరోసా ఇవ్వడమే కాకుండా, కొంత ఇమ్మీడియట్‌గా మొదటి దశలో, రిలీజ్ చేస్తే, వాళ్లకి ఒక సొలేస్‌గా ఉంటుందని తెలియజేస్తూ, ఈలోపు పిల్లల తల్లిదండ్రులను వత్తిడి చేయకుండా యాజమాన్యాలతో, గవర్నమెంట్, అక్కడుండే కలెక్టర్ స్థాయిలోనో, ఆర్‌డివో స్థాయిలోనో వాళ్లకు మీరు అధికారాలిచ్చి, వాళ్ల యాజమాన్యాలని పిలిచి, వారికి భరోసా ఇచ్చి తద్వారా మొదటి దశ ఇంత విడుదల చేస్తే ఆ భరోసాతో వాళ్లు కూడా తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టరు. అందుకని ఈ నాలుగు అంశాలని సీతక్కగారు నోట్ చేసుకుని, దీనిపైన క్లియర్‌గా హామీ ఇస్తే, రాష్ట్రవ్యాప్తంగా కూడా యాజమాన్యాలు, పిల్లలు పెద్ద రిలీఫ్ ఫీలవుతారని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, సీతక్కగారు ఎంతసేపూ గత ప్రభుత్వం బకాయిలని మా మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. మా రిక్వెస్ట్ ఏమిటంటే Government is a continuous process. 2014-15లో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిననాడు ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం మాకు కూడా రూ.2100 ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను మాకు పెట్టి పోయారు. ఆరోజు రెండువేల కోట్లు బకాయిలు పెట్టి పోతే, మేము ఆరోజు చెల్లించాము, మీ లాగా బకాయిలు పెట్టి పోయారు, మేము ఇవ్వము అనలేదు. Government is a continuous process అని చెప్పి ఆరోజు రెండు వేల కోట్ల రూపాయల బకాయిలను మా టిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. ఇక రెండో విషయం బిఆర్ఎస్ హయాంలో అసలు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వనేలేదు, జరగనేలేదు అనేటటువంటిది పూర్తిగా సత్య దూరమైనటువంటిది. మేము పెద్ద నోట్ల రద్దు లాంటి ఒక ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొన్నాము. రెండు సంవత్సరాలు కరోనా వల్ల ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొన్నాము. అయినప్పటికి కూడా ఏ సంవత్సరం కూడా రెండువేల కోట్లకు తగ్గకుండా తొమ్మిదిన్నర సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు క్రింద చెల్లించాము. సో మా రిక్వెస్ట్ అల్లా ఇవ్వాళ డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సగానికి సగం మూతపడ్డాయి. వాళ్లకి ఏమవుతుందంటే కరెంటు బిల్లు కట్టకపోతే కట్టయిపోతుంది, మున్సిపల్ ట్యాక్స్ కట్టకపోతే కట్టయిపోతది, వాటర్ బిల్లు కట్టాల్సిందే. ఉద్యోగులకు జీతాలు ఇవ్వాల్సిందే. ఇప్పుడు 15 నెలలు, రెండేళ్లు వరసగా బిల్లులు రాకపోతే కాలేజీలన్నీ ఆగమయి పోయేటటువంటి పరిస్థితి ఉంది. ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్‌కి సర్టిఫికెట్లు రాక పిల్లలు విద్యా సంవత్సరాన్ని కూడా కోల్పోయే పరిస్థితి ఉంది. ఇక్కడ ఇంకొక విషయం అధ్యక్షా. సీతక్కగారు మా హయాం అన్నారు. Actual గా నేను కూడా ఫైనాన్స్ మినిస్టర్‌గా పనిచేశాను. మాకు ఏముంటుండేది అంటే, ఈ రైతు బంధుకి జూన్, జూలైలో ఒక ఏడువేల కోట్లు ఇచ్చే వాళ్లం, నవంబర్, డిసెంబర్‌లో రెండవ విడత మరొక ఏడువేల కోట్లు ఇచ్చేవాళ్లం. ఎప్పుడైనా డిసెంబర్‌లో నేను కూడా మీటింగ్ పెట్టి, జనవరి, ఫిబ్రవరి, మార్చి ఈ మూడు నెలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేవాళ్లం. ఎందుకంటే రెండుసార్లు రైతుబంధు పోయినప్పుడు ఫైనాన్స్ మీద కొంత ఒత్తిడిఉండేది. రెండవ విడత రైతు బంధు అయిపోయిన తరువాత జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఎప్పుడైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇద్దుము. ఎగ్జాక్ట్‌గా అదే టైంలో మీ గవర్నమెంటు వచ్చింది.

కాని పోయిన జనవరి, ఫిబ్రవరి, మార్చిలో ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం వల్ల ఇవ్వాళ ఇది పేరుకుపోయిన పరిస్థితి వచ్చింది. సో నేను అనేది ఒకరి మీద ఒకరు చేయడం కాదు కాని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, కాలేజీల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని దయచేసి మినిమం ఒక రెండు వేల కోట్లన్నా వెంటనే ఇవ్వగలిగితేనే ఆ కాలేజీలు, ఆ పిల్లలు బయటపడే పరిస్థితి ఉంటుంది. సీతక్కగారు రూ. 800 కోట్లు ఇచ్చామన్నారు. ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం నుండి ఎస్సీ, ఎస్టీ, కాంపొనెంట్ కింద ఢిల్లీ నుండి ఏవైతే డబ్బులు వచ్చాయో అంతవరకు పాస్ ఆన్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మాత్రం నిధులు విడుదల చేయడం లేదు. మీరు బడ్జెట్‌లో పెట్టారు. మొన్న బడ్జెట్‌లో పెట్టిందన్నా ఈ మార్చి 31 లోపు విడుదల చేసి, ఆ విద్యార్థుల భవిష్యత్తును, కాలేజీల భవిష్యత్తును కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- అధ్యక్షా, కాలేజీ యాజమాన్యాలతోటి already మా ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడి, మీకు దశలవారీగా ఇవ్వడం జరుగుతుందని వారికి హామీ ఇవ్వడంజరిగింది. ఎవరి సర్టిఫికెట్లు కూడా ఆపవద్దని వారు ఆదేశించడం జరిగింది. అదే విధంగా కూనంనేని సాంబశివరావు గారు ఎప్పటిలోగా మీరు వాయిదాల పద్ధతిలో ఏ ఏ కాలేజీలకు చెల్లింపులు చేస్తారు అని అడిగారు. తప్పకుండా దశలవారీగా వాళ్లని సంతృప్తిపరిచే విధంగా, యాజమాన్యాలకు చెప్పడం జరిగింది. మేము వచ్చిరాగానే అప్పులే కాకుండా, రూ. 21 వేల కోట్లు ఒక్కరైతు రుణ మాఫీ కొరకే అత్యధికంగా నిధులు కేటాయించడం మూలంగా మిగతా శాఖలకు కొద్దిగా బర్డెన్ పడిన మాట వాస్తవం. రాబోయే కాలంలో అంత బర్డెన్ ఉండదు కాబట్టి కచ్చితంగా తొందరలోనే చెల్లిస్తాము. దాదాపుగా రూ. 1200 కోట్లకి పైగా టోకెన్స్ కూడా రెయిజ్ చేసి, పెట్టడం జరిగింది. గవర్నమెంటు ఇప్పటివరకు రెండు దఫాలుగా ఒకసారి రూ.65.55 కోట్లు, ఇంకొకసారి రూ. 76.55 కోట్లు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈరోజు మేము పెండింగ్ పెట్టాలని, లేదా ఆపాలని, విద్యార్థులకు భారం కావాలని మాకు ఎట్టి పరిస్థితుల్లో లేదు సార్. ఈరోజు విద్య అనేది మనకు ఎంతో అవసరం. విద్యార్థులు మనకు మానవ వనరులు. కచ్చితంగా అవన్నీ క్లియర్ చేసే ప్రయత్నంలోనే కొద్దిగా డిలే అయింది. అందులో కూడా మీరు పెట్టినవి అని చెబితేనేమో చెప్పాలని అంటారు. చేస్తేనేమో గొప్పగా చెప్పాలంటారు. మీ తప్పులనేమో అడగొద్దంటారు. మీ బకాయిలను కూడా మేము కడుతున్నాము కదా, కట్టకపోతే కదా మీరు బాధపడాలి. ఇది విద్యార్థుల కోసం కాబట్టి బాధ్యత ఉన్న నాయకుడిగా మా ఉప ముఖ్యమంత్రిగారు పిలిచి, వాళ్లతో మాట్లాడి, మా situation ఇది ఉందయ్యా, మీరు పిల్లలను ఇబ్బంది పెట్టకండి అని వాళ్లతో మీటింగ్ పెట్టడం జరిగింది.వాళ్లకు అష్యూరెన్సు ఇవ్వడం జరిగింది. కాబట్టి మేము ఆపుతామని అనడం లేదు, ఇస్తున్నాము. బిల్స్ అనేది continuous process. కాబట్టి దశలవారీగా, తొందరలో ఇవ్వాలని మా సిఎం గారు కూడా ప్రత్యేకంగా ఇంట్రస్ట్‌తో ఉన్నారు. గతంలో ఒకసారి ప్రకటించి ఉన్నారు, తొందరలోనే క్లియర్ చేస్తామని. ఆ మాటని తొందరలోనే నిజం చేసుకుంటామని తెలియజేస్తా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నెం. 815.

ప్రశ్న నెం.815(14).

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు

సర్వశ్రీ తోట లక్ష్మీకాంత రావు, శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి:-

గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

అ) రాష్ట్రంలో మహిళలు యజమానులుగా, మహిళా కేంద్రీకృత సంస్థల కోసం ప్రభుత్వం సమాకూర్చుతున్న ప్రోత్సాహకాల వివరాలేమిటి;

ఆ) సదరు కార్యక్రమాలు, పథకాల కోసం అట్టి ఔత్సాహిత పారిశ్రామికవేత్తల ఎంపిక కోసం అనుసరిస్తున్న విధానమేమిటి;

ఇ) తెలంగాణలోని గ్రామీణ జిల్లాలలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా, అయితే ఆ వివరాలేమిటి;

ఈ) రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వెహికిల్స్ వ్యాలీ, హబ్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా, అయితే ఆ వివరాలేమిటి?

(గౌరవనీయులు శ్రీ డి. శ్రీధర్ బాబు,పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి)

అ) టి–ఐడిఇఎ పథకం క్రింద ప్రభుత్వం ఈ క్రింది వాటిని సమకూర్చుతుంది.

1. టి–ఐడిఇఎ పథకం క్రింద జనరల్ కేటగిరి కోసం పెట్టుబడి మెత్తం పై 15 శాతం చొప్పున పెట్టుబడి సబ్సిడీని 20 లక్షలకు పరిమితం చేయడమయింది. అయితే, మహిళా యజమానులైన సంస్థల కోసం అదనంగా 10 శాతం పరిమితిని అంటే 10 లక్షల వరకు మొత్తం 30 లక్షలను ప్రభుత్వం సమకూర్చుతుంది.

2. స్టాంప్ డ్యూటీ, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ పై 100 శాతం రీయింబర్స్‌మెంట్.

3.పారిశ్రామిక ఎస్టేట్‌లు, పారిశ్రామిక పార్కులలో భూమి ధరలో 25 శాతం రాయితీని అంటే, రూ.10 లక్షల వరకు పరిమితం చేయడమయింది.

4. పారిశ్రామిక వినియోగం కోసం 25 శాతం భూ వుార్పిడి చార్జీలను రూ.10 లక్షలకు పరిమితం చేయడమయింది.

5. ఒక్క యూనిట్‌కి రూ.1 చొప్పున నిర్ణీత విద్యుత్ వ్యయ రీయింబర్స్‌మెంట్.

6. నికర రాష్ట్రవస్తువులు, సేవల పన్ను పై (ఎస్‌జిఎస్‌టి) 100 శాతం రీయింబర్స్‌మెంట్.

7. సంవత్సరం ఒక్కింటికి 9 శాతం గరిష్ట, రీయింబర్స్‌మెంట్‌కు లోబడి సంవత్సరం ఒక్కింటికి 3 శాతం చొప్పున అధికంగా నూతన సూక్ష్మ, చిన్న తరహా సంస్థల ద్వారా నిర్ణీత మూలధన పెట్టుబడిపై తీసుకున్న కాలిక రుణం పై పావలా వడ్డీ పథకం క్రింద వడ్డీ సబ్సిడీ.

8. ఐఐడిఎఫ్ రీయింబర్స్‌మెంట్ : రూ.1.00 కోటి గరిష్ట పరిమితితో ఐఐడిఎఫ్ నుండి మౌలిక సదుపాయాలు వ్యయంలో 50 శాతం తోడ్పాటు దారా స్వతంత్ర సంస్థలు, పరిశ్రమల కోసం పరిశ్రమ గడప వద్ద రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చడమవుతుంది.

టి. పిఆర్ఐడిఇ పథకం క్రింద ఈ క్రింది వాటిని సమకూర్చడమవుతుంది:

1. రూ.75 లక్షల గరిష్టమొత్తానికి లోబడి చేసిన మొత్తం పెట్టుబడి పై 45 శాతం చొప్పున పెట్టుబడి సబ్సిడీ.

2. స్టాంప్ డ్యూటీ, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ పై 100 శాతం రీయింబర్స్‌మెంట్.

3. ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అనుమతిస్తున్నటువంటి భూ ధర పై (రూ.10.00 లక్షలకు లోబడి) 33. 1/3 శాతం రాయితీని అనుమతిస్తూ కేటాయింపు తేదీనాడు అవులులో ఉన్న రేట్ల చొప్పున భూ ధరను విధించడమవుతుంది.

10.30 ఉ. 4. పారిశ్రామిక వినియోగం కోసం 25 శాతం భూమార్పిడి ఛార్జీలను రూ. 10 లక్షలకు పరిమితం చేయబడుతుంది.

5. ఒక్క యూనిట్‌కి రూ.1.50 చొప్పున నిర్ణిత విద్యుత్ వ్యయ రీయింబర్స్‌మెంట్.

6. నికర వ్యాట్/సిఎస్‌టి లేదా రాష్ట్ర వస్తువులు, సేవల పన్నుపై (ఎస్‌జిఎస్‌టి)100 శాతం రీయింబర్స్‌మెంట్.

7. సంవత్సరం ఒక్కింటికి 9 శాతం గరిష్ట రీయింబర్స్‌మెంట్‌కు లోబడి సంవత్సరం ఒక్కింటికి 3శాతం అధికంగా నూతన సూక్ష్మ, చిన్న తరహా సంస్థల ద్వారా నిర్ణీత మూలధన పెట్టుబడిపై తీసుకున్న కాలిక రుణంపై పావలా వడ్డీ పథకం క్రింద వడ్డీ సబ్సిడీ.

8. ఐఐడిఎఫ్ రీయింబర్స్‌మెంట్ : రూ.1.00 కోటి గరిష్ట పరిమితితో ఐఐడిఎఫ్ నుండి మౌలిక సదుపాయాల వ్యయంలో 50 శాతం తోడ్పాటు ద్వారా స్వతంత్ర సంస్థలు/ పరిశ్రమలు కోసం పరిశ్రమ గడప వద్ద రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చడమవుతుంది.

బి) అన్ని యూనిట్లను ఏకైక యాజమాన్యంతో ఏర్పాటు చేయాలి లేదా భాగస్వామ్యంతోగాని, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీతో నూరు శాతం వాటా కలిగి ఉండాలి.

సి) టిజి–ఐపాస్ పోర్టల్‌లో లభ్యంగా ఉన్న డేటా ప్రకారం తెలంగాణలో ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం 102301 మందికి ఉపాధి కల్పనతో 11137.70 కోట్ల పెట్టుబడితో 5626 యూనిట్ల అనుమతులు పొందాయి.

డి) అవునండి.

880 ఎకరాల విస్తీర్ణంలో వికారాబాద్ జిల్లాలోని ఎంకతల వద్ద మొబిలిటి వ్యాలీ (తెలంగాణ)ని ఏర్పాటు చేయాలని యోచించడమయింది. తద్వారా రాష్ట్రంలో రూ.50,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి 4 లక్షల ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేస్తుంది.

శ్రీ తోట లక్ష్మీకాంతారావు:- ధన్యవాదాలు అధ్యక్షా. భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ అనే ప్రణాళికతో దూసుకుపోతూ, సుమారు మూడు లక్షల నాలుగు కోట్ల రూపాలయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి గౌరవ భట్టి విక్రమార్కగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, వారు ఒక దళితబిడ్డ, కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయా నిబద్ధతకు ఆర్థికమంత్రిగా ఆయన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఒక నిదర్శనమని చెప్పవచ్చు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దాదాపు 1/4 వంతు నిమ్నవర్గాలకు, సామాజిక న్యాయాన్ని కోరుకునే వర్గాలకు కేటాయించడంఎంతో గర్వకారణంగా ఉంది.

సి.ఎం. గౌరవ రేవంత్ రెడ్డిగారి పేరు, డెప్యూటీ సి.ఎం. ఆర్థిక మంత్రివర్యులు భట్టి విక్రమార్కగారి పేర్లు ఈ బడ్జెట్ రాష్ట్రచరిత్రలో నిలిచిపోతాయి. ఈ ప్రశ్నకు సంబంధించి ఆర్థిక వ్యవస్థలో గానీ, శ్రామిక వ్యవస్థలో గానీ, మహిళల భాగస్వామ్యం వారి యొక్క సేవలు ఎనలేనివి. ఒకానొక కాలంలో ఆర్థికమాంద్యం ఏర్పడినప్పుడు మన తల్లులు వాళ్లు పొదుపు చేసుకున్న డబ్బే మన దేశాన్ని ఆర్థికమాంద్యం నుండి బయటపడేసాయి. వేల కోట్ల విలువ గలిగినటువంటి ఇన్ఫోసిస్ సంస్థ యొక్క పెట్టుబడి సుధామూర్తిగారి పోపుల డబ్బాలో దాచుకున్న పదివేల రూపాలయల నుండే ప్రారంభమైన విషయాన్ని మనందరం గమనించాల్సి ఉంది. గ్రామీణ సంఘాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా, ఎంఎస్ఎంఈల ద్వారా మహిళలు తమ ప్రతిభను కనబరుస్తూ, వివిధ రంగాల్లో ముందుకు దూసుకుపోతున్న విషయం కూడా మనందరికీ తెలుసు. ప్రముఖ అర్థిక శాస్త్రవేత్త, నోబెల్ అవార్డ్ గ్రహీత అమృతసేన్ రాసిన Development as freedom అనే పుస్తకంలో మహిళలకు వ్యాపార రంగంలో అవకాశాలివ్వడమంటే అది మహిళల యొక్క స్వేచ్ఛ, సాధికారికత మాత్రమే కాదు, మన అందరి జీవితాలపై నిర్దిష్టంగా ప్రభావం చేసే అంశమని పేర్కొనడం జరిగింది. అందుకే మన ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఎంత ఎక్కువ ఉంటే అంత ఆర్థిక పరిపుష్టత వస్తుంది. కానీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో పెట్టుబడులు లేకపోవడం, ఆర్థిక వనరుల లేమీ, మౌలిక వసతులు లేకపోవడం, కుల మరియు లింగ వివక్షతకు గురికావడం, ట్రైనింగ్ లేకపోవడం, పాలసీలపై అవగాహన లేకపోవడం, సరైన పాలసీలు లేకపోవడం వంటి కొన్ని రకాల అవరోధాలను మహిళలు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ ఇండస్ట్రియల్ పాలసీని చూస్తే అది పెద్ద పాలసీగా మిగిలిపోయింది. టీ–హబ్‌లో ఎంతమంది మహిళలకు అవకాశమిచ్చారని నేను ప్రశ్నిస్తున్నాను? మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఏర్పాటు చేసిన టీ–హబ్‌లో ఎంత మంది దళిత గిరిజన మహిళలకు అవకాశం కలుగజేసారో తెలియజేయాలని కోరుతున్నాను. బీఆర్ఎస్ పాలనలో జెండర్ ఈక్వాలిటీలో దేశంలోనే 22వ ర్యాంకుకు పడిపోయిన విషయాన్ని ప్రజలు గమనించాలని కోరుతున్నాను.

మహిళల కేంద్రంగా ఒక నూతన ఆర్థిక వ్యవస్థకు మనం పునాదులు వేసుకున్నాము. స్త్రీ శక్తి, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రూ. 500 గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం మొదలైన పథకాల ద్వారా మహిళల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించబోతున్నాము.

మా జుక్కల్ నియోజకవర్గంలో 30 టీఎంసీల సామర్థ్యం గల నిజాంసాగర్ డ్యామ్ మరియు 150 చెరువులున్నందున మహిళా సంఘాలచేత లేదా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ ద్వారా నడిపే విధంగా ఒక ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ ఫిష్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. అత్యధికంగా సోయా పండేటటువంటి ప్రాంతం ఇది. మహిళా కో–పరేటివ్ మోడల్‌ను ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు లేదా సోయా చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని మా పరిశ్రమల శాఖా మంత్రి గారైన శ్రీ శ్రీధర్ బాబుగారిని కోరుతున్నాను. ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ అకాడమీ కూడా మా నియోజక వర్గం లాంటి ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తే మహిళలకు నిజమైన అవకాశాలు దొరుకుతాయని మనవి చేస్తూ,వారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మాకు సీనియర్, వారితో నాకున్న అనుబంధం, ప్రేమతో జుక్కల్ నియోజక వర్గానికి కొంచెం

పక్షపాతం చూపించి అభివృద్ధిలో పెద్ద పీట వేసి, వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గంలో మహిళా ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా విన్నవిస్తున్నాను.

ఈ ప్రశ్న విషయానికి వస్తే, తెలంగాణ గ్రామీణ జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల మరియు ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించే ప్రతిపాదన ఉన్నట్లైతే దయచేసి జుక్కల్ నియోజకవర్గానికి చేయబోయేటటువంటి ప్రతిపాదనలు ఏమన్నా ఉన్నాయా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

10.40 ఉ. **శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి**:- అధ్యక్షా, ధన్యవాదాలు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా పావలా వడ్డీతో, చాలా మంది మహిళలకు వడ్డీ లేకుండా కూడా ఎంకరేజ్ చేస్తున్నారు. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హస్బెండ్స్ ఉద్యోగ లేదా బిజినెస్ రీత్యా బయటకు వెళతారు. ఈరోజు 80 శాతం కుటుంబాలలో మహిళలు బాగా చదువుకున్న వాళ్లే ఉంటున్నారు. ముఖ్యంగా పట్టణాలలో, మున్సిపాలిటీలలో చదువుకున్న మహిళలు ఎక్కువగా ఉన్నారు. వారికి వర్క్ చేయాలనే ఇంట్రస్ట్ కూడా ఉంది. కానీ, చిన్న పిల్లలుండడంతో ఇల్లు వదిలేసి బయటికి వెళ్ళి పనిచేసే పరిస్థితి ఉండదు. వారు ఇంట్లోనే ఉండి పనిచేసుకోవాలనే ఉత్సాహంతో ఉంటారు. అటువంటి వారిని ఈ ప్రభుత్వం ప్రోత్సహించేందుకు ఏదైనా ట్రైనింగ్ ఇవ్వడం గానీ లేదా గౌరవ మంత్రి గారు చెప్పినట్లు వడ్డీలేని రుణాలు గానీ, సబ్సిడీ వంటివి గానీ ఏదైనా ఆలోచిస్తున్నారా అని తమద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

ముఖ్యంగా మా నియోజకవర్గానికి సంబంధించి గతంలో గౌరవ మంత్రి గారి దృష్టి తీసుకెళ్ళడం జరిగింది. వెల్దండ మండలం చెరుకూరు గ్రామంలో దాదాపుగా 300 ఎకరాలు ఉంది. దానిని ఇండస్ట్రియల్ కారిడార్‌గా గుర్తించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. దీనిలో ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఇది శ్రీశైలం హైవేకు చాలా దగ్గరగా రెండు కిలోమీటర్ల దూరంలో అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్న దానిని గుర్తించి, మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా సోలార్ ఎనర్జీ విషయంలో మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని, సబ్‌స్టేషన్స్‌కి దగ్గర ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడి వారిని ప్రోత్సహించాలని సంబంధిత శాఖాధికారులకు చెప్పడం జరిగింది. ఇది అందరికీ తెలిసే విధంగా పబ్లిసిటీ చేస్తే బాగుంటుందని తమద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, ఈ స్కీమ్ అయిపోయిందని చెబుతున్నారు. ముఖ్యంగా మహిళలకు వారం పదిరోజుల పాటు సమయమిస్తే బాగుంటుంది. దీని గురించి వారు త్వరగా క్యాచ్ చేసుకోలేకపోతున్నారని మంత్రి గారిని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు మహిళలకు ఎంత పర్సంటేజ్ ఇస్తారనే విషయాన్ని చెప్పారు. కాబట్టి, వాటి జోలికి వెళ్ళకుండా మా ప్రాంతంలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఈ మహిళలకు ఏ విధమైన సహకారం అందిస్తారని అడుగుతూ, ముఖ్యంగా చెరుకూరు గ్రామంలో ఉన్న ల్యాండ్‌ను ఇండస్ట్రియల్ కారిడార్‌గా గుర్తించి మహిళలకు సహకారం అందించాల్సిందిగా కోరుతున్నాను.

అలాగే, హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలను నడుపుతున్నారని, దీనివల్ల పొల్యూషన్ తగ్గుతుందని మిత్రులు అన్నారు. మా దగ్గర కూడా ఇటువంటి వాటిని ఎస్టాబ్లిష్ చేస్తే బాగుంటుందని తెలుపుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత తుక్కుగూడ దగ్గర ఫాక్స్‌కాన్ కంపెనీలో దాదాపు 18 నుండి 28 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు 10వ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న ప్రతి మహిళకు అవకాశం వచ్చే విధంగా దాదాపుగా 3,500 ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నారు. ఆ కంపెనీకి దగ్గరగా ఉన్న వారికి అవకాశమిస్తామని అన్నారు. ఇటువంటి కంపెనీలలో మహిళలకు ప్రోత్సామివ్వాలని గౌరవ మంత్రి గారిని కోరుతూ, మా ప్రాంతాన్ని ఇండస్ట్రీ పరంగా దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేయాల్సిందిగా కోరుతూ, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కె.ఆర్.నాగరాజ్ కె.:- ధన్యవాదాలు అధ్యక్షా. గత ప్రభుత్వం చేస్తున్న పాపాలను ఇంకా మోస్తునే ఉన్నాము. ఎందుకంటే మా పర్వతగిరి మండలంలో ఒక ఆయకట్టు కట్టారు. దానికి రూ. 80 కోట్లు బిల్ పెట్టుకున్నారు. దానిపై నేను విజిలెన్స్‌కి కంప్లైంట్ ఇస్తే, అది ఇంకా పెండింగులో ఉంది. ఆ పర్వతగిరి ఆయకట్టు క్రింద సుమారుగా 2 వేల నుండి 3 వేల

ఎకరాల వరకు పంట భూమి ఉంది. కానీ, పదేళ్ళ నుండి ఇప్పటివరకు నోటిఫై చేయలేదు. దీనిని త్వరగా నోటిఫై చేయాలని తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జాటోత్ రామ్‌చందర్ నాయక్:- ధన్యవాదాలు అధ్యక్షా, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాల పాలనలో కేవలం బతుకమ్మ ఉత్సవాలకు, నాసిరకం బతుకమ్మ చీరలకు మాత్రమే మహిళలను వాడుకోవడం మనందరం చూశాము. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు పెద్దపీట వేస్తూ, వారిని అన్ని రంగాల్లో బలోపేతం చేసే కార్యక్రమాలు సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి గారు మహిళలను బలోపేతం చేస్తే వారి కుటుంబాలు బలోపేతమవుతాయని ఆలోచించి ఆర్థికంగా, సామాజికంగా వారి పిల్లలు విద్యా రంగంలో రాణించగలుగుతారనే వారి ఆలోచనకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. డోర్నకల్ నియోజకవర్గం అత్యధిక జనాభా కలిగిన నియోజకవర్గం అధ్యక్షా. మహిళలు చిన్న వయస్సులో భర్తల్ని కోల్పోతున్నారు. ఎందుకో తెలియదు కానీ, చిన్నవయస్సులో ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. రైతులు వారి సంసార జీవితంలో చిన్న చిన్న గొడవల వల్ల పాయిజన్ తీసుకొని చనిపోతున్నారు. వారి పిల్లలను పోషించే స్థోమత లేకుండా తల్లి ఇబ్బంది పడుతున్న పరిస్థితి కనబడుతోంది. వారికి పరిశ్రమలలో గానీ, పథకాలలో గానీ ఒంటరి మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తే బాగుంటుందనేది నా కోరిక. థాంక్యూ.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, ఫాక్స్‌కాన్ కంపెనీ గురించి గౌరవ శాసన సభ్యులు మాట్లాడారు. గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయంతో ఫాక్స్‌కాన్ కంపెనీ వచ్చినందుకు చాలా సంతోషం. కానీ, గౌరవ మంత్రి గారికి తమద్వారా నేరుగా ఒకటే అడుగుతున్నాను. ఆ ఫాక్స్‌కాన్ కంపెనీలో 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల లోపు పెళ్ళి కాని వాళ్ళనే నియమిస్తామనే నిబంధన పెట్టకుంటే బాగుంటుంది. ఆ కంపెనీ చుట్టూ అర్బనైజ్డ్ ఏరియా ఉంది. చాలామంది చదువుకొని పెళ్ళిళ్ళు అయిన వారందరూ ఏదో ఒక పనిచేయాలని తాపత్రయ పడుతుంటారు. కాబట్టి అటువంటి నిబంధన పెట్టకుండా ఆ కంపెనీ వారికి మంత్రి గారు డైరెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను. అక్కడ ఫ్యూచర్ సిటీ అని ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 14 వేల ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంది. అక్కడ స్పెసిఫిక్‌గా మహిళల కోసం వంద ఎకరాల్లో డెవలప్ చేస్తే బాగుంటుంది. దీనిలో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే కాకుండా స్పెసిఫిక్‌గా డ్వాక్రా గ్రూపు వాళ్ళకి కొంత పర్సంటేజ్ అలాట్ చేసి చిన్న చిన్న వ్యాపారాలు కూడా డెవలప్ చేస్తే బాగుంటుందని తమద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవనీయులు సహచరులు లక్ష్మీకాంత్ గారు అనేక అంశాలు మహిళల సాధికారత విషయంలో పరిశ్రమలు ఏ విధంగా దోహదపడతాయో తెలియజేయడం జరిగింది. మా ప్రభుత్వ లక్ష్యం, ఉద్దేశం కూడా అదేనని తెలుపుతున్నాను. తెలంగాణ రైజింగ్‌లో ప్రధానమైన అంశం ఏమిటంటే, ఈ రోజు మహిళా సోదరీమణులను కోటీశ్వరులుగా చేయాలనే ఒక ఆలోచన, ఒక లక్ష్యం. ఆ లక్ష్య సాధనలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేక సందర్భాల్లో తెలంగాణ రైజింగ్‌లో ప్రముఖమైన అవకాశం మహిళలకే ఇవ్వాలని ఆలోచన దృక్పథంతో ముందుకు నడుస్తున్నాము. పరిశ్రమల విషయంలో కేవలం భారీ పరిశ్రమలకు సంబంధించి ఆలోచన చేయకుండా సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమలకు సంబంధించి ఇప్పటివరకు విధానం లేదు. దీనిలో నేను ఈ రోజు విధానపరమైన నిర్ణయం తీసుకొని పాలసీ స్టేట్‌మెంట్‌ను కూడా ప్రజలందరి ముందు పెట్టడం జరిగింది. ఎందుకంటే, సూక్ష్మంగా ఉన్న పరిశ్రమలు నెక్స్ట్ లెవల్‌లో ఎదగాలి. స్మాల్ నుండి మీడియం, మీడియం నుండి మేజర్ ఇండస్ట్రీస్‌గా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆ విధమైన వాతావరణం కల్పించే ప్రయత్నంలో ఇన్‌సెంటివ్స్ గానీ, సబ్సిడీలు గానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గానీ కలగజేయాలని అనేక సందర్భాల్లో మా ప్రభుత్వం చెబుతోంది. We are not competing above with our neighboring States. We are competing with the nations, who have success stories in terms of their economies. ట్రిలియన్ డాలర్ ఎకానమీ అనగానే ఇదేదో గొప్పగా చెబుతున్నారని మీరందరూ అనుకొని ఉండవచ్చు. ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలంటే కష్టతరమైన సాధన. కానీ, We have a dream. ఆ డ్రీమ్‌ను అ చీవ్ చేయడానికి ఒక్క అడుగు, రెండు అడుగులు ఆ విధంగా ముందుకు వెళుతున్నాము.

10.50 ఉ. పది సంవత్సరాల కాలంలో మేము మా 2050కి సంబంధించిన లక్ష్యాన్ని ఈ విధమైన కార్యచరణతో ముందుకు వెళ్తున్నాము. మా సోదరులు లక్ష్మీకాంత రావు గారు వేసిన ప్రశ్నలో, తెలంగాణ రైజింగ్ అనే అంశానికి సంబంధించి వారి జుక్కల్ నియోజకవర్గంలో జెండర్ ఈక్వాలిటీని రాష్ట్ర స్థాయిలో ఏ విధంగా తీసుకురావాలని కొన్ని సూచనలిచ్చారు. మేము తీసుకొస్తున్న ఎంఎస్ఎంఈ పాలసీ నిర్ణయాల వల్ల Women Entrepreneurshipని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్నాము. దానిలో భాగంగా మొన్న ఈ మధ్యన ముఖ్యమంత్రి గారు, నేను అందరం కూర్చొని మా రెవెన్యూ మంత్రి గారిని కోరడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రతి నియోజకవర్గంలో మహిళలకు మినీ ఇండస్ట్రీయల్ పార్కును ఏర్పాటు చేయాలనే ఆలోచన చేసి గత బడ్జెట్‌లో కూడా పెట్టడం జరిగింది. దానిలో భాగంగా మేము ఇరవై నియోజకవర్గాల్లో మహిళలకు మిని ఇండస్ట్రీయల్ పార్కును ఏర్పాటు చేయడానికి ఈ సంవత్సరం కూడా నిధులు కేటాయించి మొదలుపెడుతున్నాము. ఈ రోజు కూడా మేము ఎక్కడా కూడా బేషజాలకు వెళ్ళమని తెలియజేస్తున్నాను. మేము వన్ ట్రిలియన్ ఎకానమీ చేయాలంటే 119 నియోజకవర్గాల్లో.., మీ జనగాం నియోజకవర్గంలో కూడా ఖచ్చితంగా మహిళలకు మినీ ఇండస్ట్రీయల్ పార్కును ఏర్పాటు చేస్తామని నేను రాజేశ్వరరెడ్డి గారికి తెలియజేస్తున్నాను. ఆ ప్రాంత మహిళలకు మా కాంగ్రెస్ ప్రభుత్వ పాలసీలు ఏ విధంగా ఉంటాయో పూర్తి స్థాయిలో స్పష్టంగా రెండుమూడు సంవత్సరాల్లో చూపెట్టడం జరుగుతుంది.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, మేము భేషజాలకు పోము. నా డిపార్ట్‌మెంట్ భేషజాలకు పోదు. ఖచ్చితంగా చేస్తాము. తెలంగాణ రైజింగ్‌లో వన్ ట్రిలియన్ ఎకానమీ చేయాలంటే అన్ని నియోజకవర్గాలకు తీసుకునివెళ్తేనే అది అవుతుంది. కొన్ని డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి అసమానతలు ఉంటాయి. ఉదాహరణకు సిద్ధిపేట్ ఉందనుకోండి, అన్ని రకాలుగా అక్కడ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ అయింది. ఆ ప్రక్కన ప్రశాంత్ రెడ్డి గారి నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందింది. అక్కడ అవసరమా. మా మిత్రులు సిరిసిల్లలో కూడా మొత్తం అభివృద్ధి చేశారు. అక్కడ అవసరమా. నేను ఈ రోజు చెప్పేది ఏంటంటే depending upon the necessity, all other Departments should also focus. మా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి వన్ ట్రిలియన్ చేయాలంటే పెద్ద హృదయంతో, ఆలోచనతో ముందుకుపోతున్నాము. కాబట్టి వారిని కూడా కోరుతున్నాము. Narrow perspective లో ఆలోచన చేయకండి. మా ప్రతి ప్రయత్నంలో మీ సహకారం కూడా తీసుకొని ముందుకువెళ్తాము. ఇండస్ట్రీ పెడుతున్నావంటే దాన్ని అడ్డుకోవడానికి చూడవద్దని కోరుతున్నాము.

జుక్కల్ నియోజకవర్గంలో Women Entrepreneurకి సంబంధించి ఒక ఫిష్ మార్కెట్ పెట్టడానికి అవకాశముంది. అది తీసుకురావాలని కోరారు. అదేవిధంగా, సోయా బెస్డ్ ఇండస్ట్రీస్, కో-ఆపరేటివ్ మోడల్‌కి సంబంధించి పక్కనున్న మహారాష్ట్రలో కొన్ని మంచి ఉదాహరణలు ఉన్నాయి. వాటిని పరిశీలించి ముందుకు వెళ్ళే ప్రయత్నం చేస్తాము. చిరుధాన్యాలకు సంబంధించిన మార్కెట్ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని వారు సూచన చేశారు. ఇవన్నీ మా అధికారులు నోట్ చేసుకుంటున్నారు. తప్పకుండా I will put an Officer concerned specially for all the Hon'ble Members who have asked. ఈ విషయాల్లో మేము రాష్ట్రస్థాయిలో ఆలోచన చేస్తున్నాము. ఇంకా సూక్ష్మ స్థాయిలో పోయినప్పుడు హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అక్కడ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాము. రాష్ట్రస్థాయిలోనే Women Entrepreneurship Training Academyని పెద్ద ఎత్తు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాము. అక్కడ ట్రైనింగ్ గానీ, స్కిల్లింగ్ గానీ, రీ-స్కిల్లింగ్ గానీ, అప్ స్కిల్లింగ్ గానీ చేసే కార్యక్రమాలను చేస్తున్నాము. Women Entrepreneurship ప్రోగ్రామ్స్‌ను పెద్ద ఎత్తున తీసుకెళ్ళాలని వారు కోరడం జరిగింది.

అదే విధంగా, మా కుసిరెడ్డి నారాయణ రెడ్డి గారు మున్సిపల్ పరిధిలో ఉన్న చాలా మందికి మహిళా సోదరీమణులకు ఉపాధి పరంగా ఇబ్బంది అవుతుందన్నారు. ప్రత్యేకించి ఇంట్లో ఉన్న సోదరీమణులు చదువుకొని ఏదైనా ఉపాధి పొందాలని ముందుకువస్తున్న వారి కోసం తప్పకుండా ఆలోచన చేస్తాం. ఒక పాలసీ, ఒక విధానం చేపట్టే ప్రయత్నంలో వారికి last

mile connectivity ఇవ్వాలి. సప్లై చెయిన్‌లో అందరూ ఏదో ఒకటి ఉత్పత్తి చేసే అవకాశముంటుంది. కానీ చివరికి మార్కెటింగ్‌కి వచ్చే వరకు కొంత ఇబ్బంది కలిగే పరిస్థితి ఉంటుంది. We are trying to find out the avenues. సహకారం అందించడానికి మా వంతు ప్రయత్నం చేస్తాం. వారు చెరుకూరి వెల్లండకి సంబంధించిన ఇండస్ట్రియల్ కారిడార్‌ను నా దృష్టికి తీసుకొచ్చారు. ఈ రోజు ఆ లాండ్ అందుబాటులో ఉంటే మహిళా సోదరిమణుల కోసం ఏప్రిల్ మొదటి వారంలోనే అక్కడ మిని ఇండస్ట్రియల్ పార్కును మొదలు పెడ్తామని మనవిచేస్తున్నాను.

అదే విధంగా, Foxcon కి సంబంధించి నారాయణ రెడ్డి గారితోబాటు పెద్దలు సబితా ఇంద్రా రెడ్డి గారు కూడా అడగడం జరిగింది. ఈ రోజు వయస్సుకు సంబంధించిన రిలాక్సేషన్ గానీ, వివాహిత స్త్రీలకు ఎటువంటి ప్రాబ్లమ్ లేదు. ఒక వేళ ఏమైనా ఇబ్బంది ఉంటే మా డిపార్ట్‌మెంట్ నుండి సడలింపు కార్యక్రమాన్ని తీసుకుంటాము.

అదే విధంగా, రామచందర్ నాయక్ గారు సింగిల్ మదర్, సింగిల్ ఉమెన్ ఉపాధికి సంబంధించి మా దృష్టికి తీసుకువచ్చారు. ఈ రోజు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా వారికి అందించే లోన్స్ గానీ, వారికి ఆసక్తి ఉండి ఉపాధి పరంగా ఏమైనా తీసుకోవాలని ఉంటే, వారి ఆలోచన ప్రయత్నంతో వారు కూడా పాల్గొనవచ్చు.

అదేవిధంగా, ఫ్యూచర్ సిటీకి సంబంధించి సబితా ఇంద్రా రెడ్డి గారు కోరడం జరిగింది. Definitely, we have a proposal. అక్కడ ఇండస్ట్రియల్ పార్కు only for Women Entrepreneurship చేయాలని అనుకుంటున్నాము. Women Entrepreneurship Leadershipలో భాగంగానే భారీ పరిశ్రమలు, MSMEs కూడా కొంత భూమిని కేటాయించాలని ఆలోచన చేస్తున్నాము. తప్పకుండా అది చేసే కార్యక్రమం చేస్తామని నేను మీ అందరికి ఇంతకు ముందే చెప్పడం జరిగింది.

MSME Policy, ప్రత్యేకంగా Women Entrepreneurshipకి సంబంధించి తీసుకునే కార్యక్రమం, Women SHGs MSME, మేము ఆ టార్గెట్ అంతా కూడా 500 SHGsకి ఈ Self-Help groupsకి flat end factories అంటే మేము ఫ్యాక్టరీస్‌ని నిర్మాణం చేసి, ఎందుకంటే చాలా మంది చిన్నతరహా, మధ్యతరహాకి సంబంధించిన పెట్టుబడులు కేవలం బిల్డింగ్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి, స్థలం కొనుక్కోవడానికే వారు ఇబ్బంది పడుతున్న సందర్భంలో మేమే flat end complexes ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో చేస్తామని మనవి చేస్తున్నాను.

Residential Colonies within Industrial Parks సమిష్టిగా ఇండస్ట్రియల్ పార్క్స్‌ను డెవలప్ చేయాలని చూస్తున్నాము. అదేవిధంగా, అక్కడ కావాల్సిన కనీస సౌకర్యాలు, ఒక్క ఇండస్ట్రియల్ పార్కు అంటే డార్మెట్రీస్, చిన్న మెడికల్ సెంటర్, దానితోబాటు అక్కడ కావాల్సిన స్టోర్స్, అలాగే లాజిస్టిక్స్ పార్కు, అక్కడున్న పరిశ్రమలకు గోధాము ఏర్పాటు వంటివన్నీ మా ఇండస్ట్రియల్ పాలసీలో పెడ్తున్నాము. దానికి సంబంధించి ఉదాహరణగా మన ప్రాంతం, మన రాష్ట్రం ఉండాలనే ప్రయత్నంలో మా మహిళా సోదరీమణులకు పెద్ద పీట వేసి వారందరినీ కూడా కోటీశ్వరులను చేయాలనే అంశంతో ముందుకువెళ్తామని గౌరవ సభ్యులకు కూడా తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.1015 (15)

ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో రహదారుల నిర్మాణము

సర్వశ్రీ తన్నీర్ హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి వేముల, కౌశిక్ రెడ్డి పాడి:- గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రోడ్లు మరియు భవనాల శాఖ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం నమూనాలో రోడ్లను వేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, చేసిన ప్రతిపాదనల వివరాలేమిటి; ఇందుకోసం అనుసరించాల్సిన విధివిధానాలేమిటి;

ఇ) ఇందుకోసం ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, బ్యాంకులు భరించే వ్యయం దామాషా ఎంత;

ఈ) సదరు రోడ్ల నిర్మాణం కోసం బ్యాంకుల నుండి తీసుకోవాల్సిన రుణాలు ఎఫ్ఆర్‌బిఎం పరిధి క్రిందకి వస్తుందా?

గౌరవ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి):-

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అధ్యక్షా, రెండవ ప్రశ్నకు అటువంటి ప్రతిపాదన లేదు కానీ గతంలో 2008లో రాజీవ్ రహదారి షామీర్‌పేట్, రామగుండం, మరియు నార్కెట్‌పల్లి అద్దంకి మేదన్‌పట్ల రోడ్డు పిపిపి మోడల్‌లో నిర్మించడం జరిగింది. ప్రస్తుతం హ్యామ్ రోడ్ల నిర్మాణంలో ఈ విధానంపై ఆలోచన చేస్తున్నాము. హ్యామ్ మోడల్‌ను 2016లో నేషనల్ హైవే వారు ప్రారంభించడం జరిగింది. ఇప్పటికి దీన్ని ఎనిమిది రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. మహారాష్ట్రప్రభుత్వంలో ఇప్పటికే రెండు ఫేజ్‌లు పూర్తై మూడవ ఫేజ్ నడుస్తుంది. కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్ , తమిళనాడు, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, కేరళ కూడా హ్యామ్‌ను అమలు చేస్తున్నాయి. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా జిహెచ్ఎంసి పరిధిలో రోడ్లు నిర్మించేందుకు సేమ్ హ్యామ్ మోడల్ లాంటి సిఆర్ఎంపి (Comprehensive Road Management Program) కింద రోడ్లు నిర్మించారు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

11.00 ఉ. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారు వారి సమాధానంలో అంటే బడ్జెట్ ప్రసంగంలో హ్యామ్ మోడల్ అని ప్రస్తావన చేశారు. స్టేట్‌లో మొత్తం ఆర్ అండ్ బి రోడ్ల యొక్క పురోగతి మందగించిపోయింది. మేము అధికారంలో ఉన్నప్పుడు స్టార్ట్ అయిన పనులు కూడా ఎక్కడికక్కడ ఆగిపోయిన పరిస్థితి కనిపిస్తున్నది. కాంట్రాక్టర్లను అడిగితే బిల్స్ రావడం లేదు, కొద్దిగా ఇబ్బంది ఉంది, డబ్బులు లేవు కాబట్టి ఎలా చేయాలని కాంట్రాక్టర్లు మాట్లాడుతున్నారు. కొత్తగా ఇంకేమైనా సాంక్షన్ చేశారా అని అంటే అది కూడా పెద్దగా కనిపించడం లేదు. వీటన్నింటి ధరిమిలా హ్యామ్ మోడల్‌లో అన్నింటిని కూడా చేస్తామని చెబుతున్నారు. బడ్జెట్ ప్రసంగంలో 17 వేల కిలోమీటర్లు 28 వేల కోట్ల రూపాయల టార్గెట్‌తో చేస్తామని చెప్పారు. ఈ 17 వేల కిలోమీటర్లలో ఆర్ అండ్ బికి సంబంధించినటువంటి రోడ్లు మాత్రమేనా లేక పంచాయితీరాజ్‌కు సంబంధించినవి కూడా ఉంటాయా అనేది మంత్రిగారి నుండి క్లారిటీ కావాలి. 17 వేల కిలోమీటర్లకు 28 వేల కోట్ల రూపాయలు ఎస్టిమేట్ వేశారు. ఆర్ అండ్ బిలో స్టేట్ రోడ్స్ మొత్తం 28 వేల కిలోమీటర్లు. ఇంతకుముందు మా బీఆర్ఎస్ ప్రభుత్వం రాక ముందు డబుల్ రోడ్స్ 6,093 కిలోమీటర్లు. దాన్ని మేము వచ్చిన తరువాత గడచిన పదేండ్ల కాలంలో 8,672 కిలోమీటర్లు నేషనల్ హైవేకు ట్రాన్స్‌ఫర్ చేసిన రోడ్లతో కలుపుకొని మేము యాడ్ చేశాము. యాభై సంవత్సరాలలో 6,093 కిలో మీటర్లు ఉండేది. 17 వేల కిలో మీటర్ల టార్గెట్‌కు ఇది రెఫరెన్స్. మొత్తం ఇప్పుడు 14 వేల 532 కిలో మీటర్ల రోడ్లు డబల్ లేన్‌లు అయినవి. మేము 8,672 చేసిన తరువాత 14,532 కిలో మీటర్లు. అదే విధంగా 4 లేన్‌లు మొత్తం యాభై సంవత్సరాలలో 669 కిలో మీటర్లు ఉంటే మా ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో 485 కిలో మీటర్లు కొత్తగా 4లేన్స్ చేశాము. అది 1,154 కిలో మీటర్లు. దాదాపు 22 వేల కోట్ల రూపాయలు పది సంవత్సరాల కాలంలో రోడ్లపైన ఖర్చు చేశాము. నిన్న కొంత మంది సభ్యులు, మంత్రి గారు కూడా అన్నదేమంటే గత ప్రభుత్వం పదేండ్లలో ఒక గుంత కూడా పూడ్చలేదని అన్నారు. ఒక గుంత కూడా పూడ్చకపోతే ఈ రోడ్లన్నీ ఏ విధంగా పూర్తి అయ్యాయి. 8,672 కిలోమీటర్ల కొత్త డబల్ లేన్ రోడ్లు 6,093 ఉన్నప్పుడు మేము మొత్తం 14 వేలకు తెచ్చాము. ఈ ఫోర్‌లేన్స్ 669 కిలోమీటర్లు ఉంటే 485 కిలో మీటర్లు చేసి మొత్తం 1,154 కిలోమీటర్లు చేశాము. ఇది మీ లెక్కలలోనే ఉంది మీ అధికారులను అడిగితే చెప్తారు. ఈ ప్రభుత్వం టార్గెట్ మాత్రం చాలా గొప్పగా పెట్టుకున్నది. నేను వారు చేయాలని ఆశిస్తున్నాను. కొత్తగా నెట్‌వర్త్ 17 వేల కిలోమీటర్లు యాడ్ చేస్తామంటున్నారు, దీంట్లో 40 శాతం గవర్నమెంట్ భరిస్తుందని అన్నారు. అంటే 17 వేల కిలోమీటర్లకు 28 వేల కోట్ల రూపాయలంటే 40 శాతం గవర్నమెంట్, 60 శాతం అంటే 17,800 కోట్లు కాంట్రాక్టర్లు పిపిపి అంటే ఇది మోడల్ కాదు అన్నారు. 17,800 కోట్లు ఎవరు పెడుతారు మేము చేసినప్పుడు మొత్తం 22 కోట్ల రూపాయల లోన్‌లు తెచ్చాము గానీ గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌లోనే ఉంది, గవర్నమెంట్ తరపుననే ఉంది. మేము ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించలేదు.

మేము ప్రైవేట్ పెట్టుబడులతో రోడ్లు వేయలేదు. ప్రైవేటు పెట్టుబడి అంటే ఎవరు బ్యాంకర్లా లేక ప్రైవేటు కంట్రాక్టర్లు ఇన్వెస్ట్ చేస్తారా ఏందనే విషయం గౌరవ మంత్రి గారు క్లారిటీ ఇవ్వాలి. అదే విధంగా 40శాతం అంటే 11,200 కోట్ల రూపాయలు ప్రభుత్వం భరించాల్సి వస్తుంది. ఎన్ని సంవత్సరాలకు.......ఎందుకంటే ఇది మనకు మూడవ బడ్జెట్, ఇంకా రెండు బడ్జెట్‌లు ఉంటాయి, ఇంకా మూడున్నర సంవత్సరాల వర్కింగ్ పీరియడ్ ఉన్నది. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చి చేయడానికి టెండర్లు పడడానికి ఇంకా ఆరు నెలల సమయం పడుతుంది. అంటే మూడు సంవత్సరాల కాలంలోనే మీ టార్గెట్ 11,200 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడం, 17 వేల కిలోమీటర్లు పూర్తి చేయడం మరి ఎలా మీట్ అవుతారు, ఇది ఎలా సంభవం అనే విషయం గురించి గౌరవ మంత్రి గారు సమాధానమివ్వాలి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నకు సంబంధించి మంత్రిగారు బాధ్యతగా సమాధానం ఇస్తే బాగుంటుంది. మేము అడిగిన ప్రశ్న రోడ్లు మరియు భవనాల శాఖ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదన ఉందా? దానికి వారు ఏం సమాధానం ఇచ్చారంటే లేదండీ అని ఇచ్చారు. ఈ బుక్కు మొన్న భట్టిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ బుక్కు. ఇందులో ఏమన్నారంటే ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి, ప్రైవేటు పెట్టుబడిదారులతో 60 శాతం పెట్టుబడి పెట్టించి రోడ్లు వేస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికశాఖ మంత్రి భట్టిగారు చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్న అడిగితే గౌరవ ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారు ఏమంటున్నారంటే ప్రశ్నకు లేదండీ అని సమాధానం ఇచ్చారు. అన్ని ప్రశ్నలకు కలిపి సమాధానం ఇవ్వమనండి.

11.10 ఉ. సో, సమాధానం కొంత బాధ్యతగా ఇవ్వాలి. లేదండీ, ఉత్పన్నం కాదండి అనడం సరి అయినది కాదు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం చాలా బాధ్యతగా సవివరమైన సమాధానం ఇచ్చే ప్రయత్నం చేయాలి తప్ప, లేదండీ అనడం బాధ్యతారాహిత్యం. అలాగే, ఈ హ్యాం మోడల్‌లో 40:60, ప్రభుత్వం 40 శాతం, ప్రైవేట్ 60 శాతమని చెప్పారు బడ్జెట్‌లో. అయితే అధ్యక్షా, నిన్న మంత్రిగారేమో ఇక్కడ మాట్లాడుతూ 60 ప్రభుత్వం అని అన్నారు. భట్టి గారి బడ్జెట్ బుక్‌లో 60 శాతం ప్రైవేట్ అని ఉన్నది. నిన్న ఆర్ అండ్ బి మంత్రి గారు ఇదే సభలో మాట్లాడుతూ, 60 గవర్నమెంట్ అన్నారు. ఇందులో ఏది కరెక్ట్? భట్టి గారిది కరెక్టా? గౌరవనీయులు వెంకట్‌రెడ్డి గారిది కరెక్టా? క్లారిఫై చేయండి.

60 శాతం ప్రైవేట్ వాళ్లు పెట్టాలంటే, రూ. 16,800 కోట్లు. ఈ రూ. 16,800 కోట్లు ప్రైవేట్ కాంట్రాక్టర్లు పెట్టుబడి పెడితే ఇది ఎన్ని సంవత్సరాల్లో చెల్లిస్తారు? ఎంత వడ్డీతో చెల్లిస్తారు? ఈ ఆర్థిక భారం రాష్ట్ర ప్రభుత్వం మీద పదేండ్లు పడితే, ఇది ఎఫ్.ఆర్.బి.ఎం. పరిధిలోకి వస్తుందా? మరి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దీనికి బడ్జెట్ పెడితే మెయింటనెన్స్‌కు మళ్లా బడ్జెట్ అవసరం ఉంటుంది. ఇది రాష్ట్రం మీద ఓ పదేండ్ల పాటు మీరు భారం వేయబోతున్నారా? దీనిమీద క్లారిటీ ఇవ్వండి.

తరువాత, ఈ రోడ్స్‌ను ఏ రకంగా ఎంపిక చేశారు? What is the methodology in selecting these roads either in the Panchayat Raj or R&B? మీరు ఈ హ్యాం మోడల్‌లో చేసేటువంటి రోడ్లను ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారు? దీంట్లో శాసనసభ్యుల భాగస్వామ్యం ఉందా? ఎందుకంటే, బిఆర్ఎస్ ఉంటే అధ్యక్షా. రాష్ట్రంలో మిషన్ కాకతీయ చెరువులు చేయాలంటే, రాష్ట్రంలోని ప్రతిపక్ష, విపక్ష, స్వపక్ష లేకుండా అన్ని చెరువులు చేశాం. అన్ని మండలాలకు డబుల్ లైన్ రోడ్డు అంటే, ఏ పక్షమైనా గానీ అన్ని మండలాలకు డబుల్ లైన్ రోడ్డు వేశాం.

అయితే ఈ హ్యాం మోడల్‌లో మీరు రూ. 28,000 కోట్లతో రోడ్లు వేస్తామన్నారు. ఈ రోడ్ల ఎంపిక ఏ ప్రాతిపదికన చేస్తున్నారో గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులు హరీష్ రావు గారు సీనియర్ శాసనసభ్యులు. మీరు మీ ప్రశ్నలో ఏమడిగారో, ప్రశ్నను మళ్లీ ఒకసారి చదువుకోండి. రోడ్లు మరియు భవనాల శాఖా పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో, నమూనాలో రోడ్లు వేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా? అని వారు వేసిన ప్రశ్న ఇది.

ఆయన మాట్లాడుతూ, మంత్రిగారి సమాధానం బాగా లేదు, నేను అడిగింది వేరు అని అంటున్నారు. ఈ ప్రశ్న ఇదే అధ్యక్షా, అందరు వింటున్నారు. నేను దానికి లేదని చెప్పాను. ఎందుకంటే మేము పిపిపి మోడల్‌లో పొందుపరచుకోలేదు. మేము హ్యాం మోడల్‌లో

పోవాలని నిర్ణయించుకున్నాం. పిపిపి మోడల్ వేరు, హ్యాం మోడల్ వేరు. దానికి లేదండీ అని చెప్పాను. వారేమని చెప్పారు, నాకేం తెలువదు. అంటే, వారు చాలా మేధావులు. నాకేం తెలువదు, ఆయన అడిగిన ప్రశ్నకే సమాధానం లేదని చెప్పాను. ఇప్పుడు కూడా లేదని చెబుతున్నాను. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్‌లో లేదని చెప్పాను. అందరు ఆలోచించుకోండీ. హరీష్ రావు గారు అంత సీనియర్ సభ్యులు. ఆవిధంగా మంత్రిగారికి అవగాహన లేకుండా సమాధానం చెప్పిండని చెప్పి మాట్లాడి.

శ్రీ టి. హరీష్‌రావు (మైక్ లేకుండా):- అవగాహన లేకుండా అనలేదు, బాధ్యతారాహిత్యంగా అన్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అదే బాధ్యతారాహిత్యంగా అయినా, ఏదైనా. మీరు అడిగిన దానికి కరెక్ట్ చెప్పినానా, లేదా మీరు ఆలోచించుకోండి, అది మీకే వదిలిపెడుతున్నాను. మన గౌరవ సభ్యులు, మాజీ ఆర్ అండ్ బి శాఖా మాత్యులు, ప్రశాంత్ రెడ్డి గారు చెప్పినట్లు, రాష్ట్రంలో మొత్తం 29,000 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. దాంట్లో రోడ్లు, భవనాల శాఖవి. అలాగే వీళ్లు చేసింది కూడా మొత్తం చెప్పాలి. వారు చేసిన, సత్య దూరమైన ఘనకార్యాలు చెప్పారు. దానిమీద రెండు నిమిషాల్లో చెబుతాను. ఎందుకంటే, వేసిన రోడ్లు కనబడతాయి. అక్కడికి వెళ్లి ప్రజలను అడిగితే వారైనా చెబుతారు. ఎప్పుడైనా అధ్యక్షా. మన సంపద రోడ్లను నిర్మించలేదు. మన రోడ్లు మన సంపదను పెంచుతాయి. అని జాన్ ఎఫ్. కెనడీ అమెరికా మాజీ అధ్యక్షుడు ఆయన ఉన్నప్పుడు చెప్పారు. America is great because American roads are good. కానీ, ఏమి చేశారంటే, అధ్యక్షా. ఐదు ఏండ్లల్లో, వీళ్లు మొత్తం పదేండ్లల్లో వేసింది. గత ప్రభుత్వం పదేండ్లల్లో రూ. 8,112కోట్లతో 6,668కిలో మీటర్ల రోడ్లని మాత్రమే, కొన్ని రిపేరు చేశారు, కొన్ని............

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (మైకు లేకుండా):- అధ్యక్షా, అధ్యక్షా....

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, వారిని మళ్లీ క్లారిఫికేషన్‌లో అడగమనండీ, మళ్లీ చెబుతాను. ఏ, ఏ గ్రామం నుండీ, ఏ, ఏ మండలం. ఏ, ఏ మండలం నుండి ఏ, ఏ జిల్లా కేంద్రానికి అన్ని పేర్లతో సహా ఈ 6,600కిలో మీటర్లు 15 నిమిషాలు సమయం ఇవ్వండి. అన్ని మండలాల పేర్లు, జిల్లా కేంద్రాల పేర్లు కూడా చెబుతాను. తొందరపడకండీ, నేను అన్నీ తీసుకొని వచ్చాను. ఎందుకంటే, మీరు ఇట్లా బుకాయిస్తారని తెలుసు. దీనికోసం రూ. 3,945 కోట్లు స్టేట్ బడ్జెట్‌లో పదేండ్లల్లో, రూ. 4,167 కోట్లు ఆర్.టి.సి. ద్వారా లోన్ తీసుకొని చేశారు. ఆ లోన్‌ని మేము ఇప్పుడు రీపేమెంట్ చేస్తున్నాము. మేము కట్టే అప్పుల్లల్లో అదో భాగం. ఇంకా కొద్దిగా బ్యాలెన్స్ ఉన్నది, ఆ అప్పులు కడతాం. అంటే, వీళ్లు మొత్తం పెట్టింది పది సంవత్సరాల్లో రూ. 3,945 కోట్లు మాత్రమే. ఆ లోన్ అప్పు మేము కడుతున్నాము. మేము ఈ 14 నెలల్లో, అంటే మధ్యలో 3 నెలలు తీసేయండి. పార్లమెంట్ ఎన్నికలు కోడ్ వచ్చింది. ఈ 14 నెలల్లో మేము దాదాపు నాలుగు వేల కోట్ల పైన శాంక్షన్ చేసి, టెండర్స్ పెట్టి, వర్క్స్ నడుస్తున్న మాట వాస్తవం. Work-wise details కూడా ఇప్పుడే సభ్యులందరికీ పంపిస్తాను. హౌస్ అయిపోయే లోపల అందరికీ పంపిస్తాను. వాళ్లు పది సంవత్సరాల్లో నిర్మించిన రోడ్లని, మేము ఒక సంవత్సరంలో పూర్తి చేశాం. మేము పని ఎక్కువ చేస్తున్నప్పటికీ, మేము ఎక్కువ చెప్పుకోం. వాళ్లేమో తక్కువ చేస్తారు, ఎక్కువ చెప్పుకుంటారు. వాళ్లు ఏందంటే, మొత్తం బ్రహ్మాండంగా ఉంది, బ్రహ్మాండం, బ్రహ్మాండం అనుకొంటూ నడిపించారు తప్ప, మాకు బ్రహ్మాండం ఏంలేదు. ప్రజలకు సౌకర్యం కల్పించడమే మా విధి.

2018 నుండి Central Road Fund (CRF) నుంచి మనకు రావాల్సిన వాటా ఏమైనా వచ్చిందా? నేను ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మూడవ రోజు, అంటే 7th day Oath తీసుకున్నాను. 11th day గడ్కరీ గారిని మధ్యాహ్నం 1.40 గం.లకు కలిసినప్పుడు రూ. 850 కోట్లు ఇచ్చారు. వీలైనంత మేరకు సభ్యులందరికీ ఇవ్వడం జరిగింది. మొన్న లాస్ట్ వీక్‌లో కూడా రూ.1100 కోట్ల సిఆర్ఎఫ్ నిధులతోపాటు, సేతుబంధు పథకం ద్వారా రూ. 1240 కోట్లకు ఈ 31st March లోపే శాంక్షన్ ఇస్తున్నారు. వాళ్లు డిపిఆర్ సబ్‌మిట్ చేయమని చెప్పారు. అవి కేంద్రం నుండి వచ్చే నిధులు. ఉదాహరణగా ఎందుకు చెబుతున్నానంటే, వాళ్ల పని తనానికి, మా పనితనానికి తేడా తెలియాలని చెబుతున్నాను.

సి.ఆర్.ఎఫ్. నిధులతోపాటు. అధ్యక్షా, వీళ్లకు రోడ్లు, మనుషుల ప్రాణాలు ముఖ్యం కాదు. పెద్ద బిల్డింగ్‌లు ఉండాలి.

బ్రహ్మాండమైన కలెక్టర్ కార్యాలయాలు ఉండాలి. పోలీసులకు ఏ.సి. వెహికిల్ ఉండాలి. దానిమీద ఉన్న ధ్యాస రోడ్లమీద లేదు అధ్యక్షా. ఎందుకంటే, ఒక ఇంట్లో ఒక మనిషి చనిపోతే వారి కుటుంబం వీధిన పడుతుంది. ఎన్ని వేల మంది చనిపోయారో చెప్పాను. పది సంవత్సరాల్లో వారు చేసిన నిర్వాహకం చెప్పాను. 12 నెలల్లో మేము చేసింది చెప్పాను. ఇంకా ఒకటి వారు చాలా ఆలోచించుకోవాలి, ఇది చాలా సీరియస్ ఇష్యూ.

రోడ్ల అంశం ఏమిటంటే, మనం ఎన్ని సంక్షేమ పథకాలు పెట్టినా, ఎన్ని హామీలు ఇచ్చినా. ఈరోజుల్లో ప్రతి ఒక్కరికీ ద్విచక్ర వాహనాలున్నాయి. ప్రతి ఇంట్లో మూడు, నాలుగు వాహనాలున్నాయి. కార్లు ఉన్నాయి, ట్రాఫిక్ పెరిగింది. ఈ సమయంలో రోడ్లు చాలా ముఖ్యం. నేను భువనగిరి పార్లమెంట్ మెంబర్‌గా ఎన్నికైనప్పుడు వయా ఉప్పల్ ఎలివేటెడ్ క్యారిడార్ మీదుగా నేను భువనగిరి నుండి, జనగాం, చేర్యాల, సిద్ధిపేట పోయేవాన్ని. అంతకుముందే అది ప్రారంభమైంది. నా ఎం.పి. టర్మ్ అయిపోయింది. నేను మినిస్టర్ కాకముందు ఇప్పుడు ఏ స్టేజీలో ఉందంటే, పిల్లర్లు వేసి వదిలిపెట్టారు. కింద రోడ్ల గుంతలు. ఆ గుంతల్లో పడి ఇద్దరు భార్యభర్తలు చనిపోయారు. అంబులెన్స్‌లు పోవు. దాని తరువాత నేను .....

(బీఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మీ నిర్వాహకం ఒకసారి చెప్పాలి. మీరు ఇన్ని వేల కిలోమీటర్లు వేశామని చెప్పారు. మేము 12 నెలల్లో చేసిన.... హరీష్‌రావు గారు వస్తరా, ప్రశాంత్ రెడ్డి గారు వస్తరా ఇక్కడినుండి మనం పోదాం. నేను దానిని foreclose చేయకుండా నాలుగైదు సార్లు నేను అక్కడికి వెళ్లీ, ఢిల్లీకి వెళ్లి, గడ్కరీ గారిని కలిసి, నేషనల్ హైవేస్ అథారిటీ ఛైర్మన్ గారిని కలిసి, foreclose చేసి, retender పెడితే మళ్లీ రెండు సంవత్సరాలు పడుతుందని అంటే, ఆ కాంట్రాక్టర్ వచ్చి, ఎస్క్రో అకౌంట్ ద్వారా వేరే వాళ్లతో మాట్లాడి, World Bankలో నాలుగు స్లాబ్‌లు వేసి, వచ్చే నెలలో మరొక మూడు స్లాబులు వేసి 18 మాసాల్లో కంప్లీట్ చేస్తున్నాము అధ్యక్షా, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్. ఇది యాదగిరి గుట్ట, భువనగిరి జిల్లా కేంద్రం, జనగాం జిల్లా కేంద్రం, స్టేషన్ ఘన్‌పూర్ నుండి వరంగల్ మహానగరం వెళ్లే టెక్స్‌టైల్ పార్క్.. ..

నేను ఫస్ట్ చెప్పినప్పుడు హరీష్‌రావు గారూ, మీరు మాట్లాడిన మాట కొద్దిగా బాధనిపిస్తోంది. హరీష్‌రావు గారూ మీరు ఎంతో సీనియర్. మీరు అట్లా అనుకుంటారని నేననుకోలేదు. ఎందుకంటే, మీరు వేసిన ప్రశ్నకే నేను సమాధానమిచ్చాను. మీరు ఆవిధంగా, పి.పి.పి. మోడల్ అని మీరంటే, నేను లేదని చెప్పాను. హ్యామ్ రోడ్ విషయం మీద అధ్యక్షా..., క్లియర్‌గా చెప్తున్నా, 40%.... రాబోయే ఏప్రిల్ రెండవ వారంలో, దానిమీద చాలా రోజులుగా వర్కవుట్ చేస్తున్నాం. మా స్పెషల్ సెక్రటరీ గారు ఈ రోడ్లు వేసే రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటకలకు వెళ్ళిరావడం జరిగింది. మా స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారు ఇదే పని మీద రెగ్యులర్‌గా వర్కవుట్ చేస్తున్నారు. ఈ రోడ్లు అనేవి చాలా ముఖ్యమైనవి కాబట్టి, దానికి సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్ రెండవ వారంలో ముగిస్తే, మా ఫైనాన్స్ మినిస్టరు గారు ఇప్పటికే హ్యామ్ రోడ్లకు సంబంధించి రూ.300 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. మొన్న ఎమర్జెన్సీ రిపేర్ల క్రింద రూ.500 కోట్లు ఇవ్వడం జరిగింది. దీన్ని మే చివరలో టెండర్ ప్రాసెస్ మొదలుపెట్టి, ఓల్డ్ డిస్ట్రిక్ట్స్ వైజ్‌గా టెండర్లు పిలిచి, ఓపెన్ బిడ్డింగ్...టెండర్లు పిలిచి, దాన్ని మ్యాగ్జిమమ్ మూడు నెలలలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. లేదా, ఒక నెల ఆలస్యమైనా సరే, దీన్ని ఒక రోల్ మోడల్‌గా మండల హెడ్‌క్వార్టర్ నుంచి జిల్లా హెడ్‌క్వార్టరు వరకు మా శాఖ ద్వారా, అలాగే మా గౌరవ మంత్రిగారి పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల నుండి మండల హెడ్‌క్వార్టర్లకు సింగిల్ లైన్ బి.టి.రోడ్లు, ప్రతి ఒక్క తాండాకు గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు గానీ, మట్టి రోడ్లు లేవు, మెటల్ రోడ్లు లేవు, బి.టి.రోడ్లు లేవు... అవి కూడా కలుపుకుంటూ... ఇవన్నీ ఒక ప్లానింగ్‌తో ముందుకు పోతున్నాం. డిసెంబరు వరకు ఇవన్నీ స్టార్ట్ అయినప్పుడు... అప్పుడు మీకు అర్థమవుతుంది, మీకూ మాకూ తేడా ఏందో? అందుకే, మీ అందరినీ కూడా రిక్వెస్ట్ చేస్తున్నాం.

11.20 ఉ.

రీజినల్ రింగురోడ్డుకు 2017లో గెజిట్ ఇస్తే, దాని గురించి పట్టించుకోలేదు. దానికి సంబంధించి రూ.1500కోట్లు మా గౌరవ డిప్యూటీ సీఎం గారు ల్యాండ్ ఎక్విజిషన్ కోసం వెంటనే డిపాజిట్ చేయడం జరిగింది. టెండర్లు పిలిచారు. కేబినెట్ ఆమోదం రాక అది ఆగిపోయింది. మొన్న గడ్కరీ గారికి చెప్పినం.

మూడవ నెలలో ఆ టెండర్లు ఓపెన్ చేసి, నార్తరన్ పార్ట్‌ను స్టార్ట్ చేస్తాం. ఆ తరువాత సదరన్ పార్ట్‌కు సంబంధించిన అలైన్‌మెంట్‌ని పంపమని చెప్పారు. కన్సల్టెంట్‌ని నియమించాం. దాన్ని కూడా పంపడం జరుగుతుంది. సైమల్టేనియస్‌గా దాన్ని కూడా టేకప్ చేస్తాం.

రెండవది, మా సభ్యులందరికీ కూడా చేప్పేది ఏమంటే, ఇప్పుడు హ్యామ్ రోడ్లు ఎందుకు చేస్తున్నామంటే, ప్రతి ఎమ్మెల్యే వచ్చి ఈ రోడ్డు కావాలి, ఆ రోడ్డు కావాలని అడగడం కాదు, కంప్లీట్‌గా... వాళ్ళు కూడా అడిగారు. రీజినల్ రింగురోడ్డు వస్తే దాదాపు 50-55 శాతం తెలంగాణ కవరవుతుంది కాబట్టి, ప్రతి మండలం నుండి వచ్చే రోడ్లు డబల్ రోడ్లుండాలి, ఆ విధంగా ఒక కార్యాచరణతోటి పోతున్నాం. గౌరవ హరీష్ రావు గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నా, మేము పని ఎక్కువ చేస్తాం గానీ, మీలాగా ఎక్కువ మాట్లాడలేం. మీకు దేవుడిచ్చిన వరమేందంటే..., అబద్ధాలు... అబద్ధాలనొద్దు గానీ..., మామకూ, అల్లుడుకూ, కొడుక్కూ ఏందంటే...

శ్రీ టి. హరీష్ రావు:- (మైకులేకుండా) సార్, ఇది ఆన్సరా! సార్..

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:-... అటాక్ చేయడం ఉండాలి. ఎందుకంటే, ఫస్టే అటాక్ చేస్తే... తప్పులు కప్పిపుచ్చుకోవచ్చని...

శ్రీ టి. హరీష్ రావు:- (మైకులేకుండా) సార్, ఇది ఆన్సరా! సార్..

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ 7 కిలోమీటర్లు కట్టనోళ్ళు... మీరు ఏం చేస్తారయ్యా...? 15 కిలోమీటర్లు పి.వి.నరసింహారావు ఫ్లైఓవర్ కట్టినాం కదా అధ్యక్షా. షార్ట్‌కట్ అయ్యింది కదా! ఇప్పుడు. మేము ఔటర్ రింగురోడ్డు వేసినాం కదా! ఇవాళ వరల్డ్‌క్లాస్ మెట్రో..., ఢిల్లీ తరువాత బెస్ట్ మెట్రో కట్టినాం కదా! మీరు ఏదైనా ఒక్క పని... ఏదైనా ఒక్క పని చెప్పు నువ్వు, ఒక్క పని చెప్పు, ఒక్క మంచి పని చేసినవా హైదరాబాదు, సైబరాబాదుకు సంబంధించి ఒక్క మంచి పని చెప్పు, మీరు చేసింది. అందుకే, దయచేసి, మీరందరూ కూడా సహకరించండి. ఇంకా విషయాలు చాలా ఉన్నాయి. డిమాండ్స్‌లో చెప్తాం.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

రేపే ఉన్నది. రేపు డిస్కషన్‌కు వచ్చినప్పుడు అన్నీ చెప్తాం. మీరడిగిన ప్రశ్నకు కూడా మేము సమాధానం చెప్తాం.

పర్వతమాల ప్రాజెక్టుని కేంద్ర ప్రభుత్వం మొన్ననే ప్రవేశపెడితే, నేను మొట్టమొదట తెలంగాణకు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి, ఆ తరువాత భువనగిరి ఖిల్లా.., ఎక్కడ ఎవరెస్టు లాంటి మౌంటెయిన్స్... ప్రాక్టీసు చేయాలన్నా భువనగిరికి వస్తారు, దానికీ..., దాంతోబాటు రామగిరికోట ఖిల్లా అని... గౌరవ మంత్రివర్యులు శ్రీధర్‌బాబుగారు ప్రాతినిధ్యం వహించే ప్రాంతం, అక్కడికి ఒక రోప్-వే. అక్కడ ఎందుకంటే, శ్రీరాముడు కాలు మోపిన ప్లేస్ అది. పైన ఒక కొలను ఉన్నది. దానికీ..., దాంతోపాటు నల్గొండ భక్తాంజనేయస్వామి నుండి దరియాకు నాలుగు రోప్-వేలు కూడా శాంక్షన్ చేసుకున్నాం. సోమశిల బ్రిడ్జ్ మీద శ్రీశైలం దగ్గర ఒక రోప్-వేతోపాటు రూ. 1900 కోట్లతో టెండర్లు కూడా....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- (మైకులేకుండా) మేమిచ్చిందే...

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- ఏమన్నా అంటే..., మేమున్నప్పుడు వచ్చిందే, మేమున్నప్పుడు ఉద్యోగాలిచ్చిందే, వేమిచ్చిన నోటిఫికేషన్లు..... ఇది మీకొక ఊతపదం అయిపోయింది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- (మైకులేకుండా) డేట్‌లు తియ్యండి సార్..., తియ్యండి... డేట్లు...

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- మీరిచ్చినారంటే, మీరు ఆ బ్రిడ్జి కడతానంటే మేము ఆపినామా అప్పుడు? మీరు ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ కడతానంటే, మా కాంగ్రెస్ వాళ్ళం...మేమొచ్చి అడ్డం పడుకున్నామా? అన్నీ అయినయి, అన్నీ మేమిచ్చినాం అంటారు. ఉద్యోగాలు 50 వేలు ఇచ్చినాం అని మేమంటే, అంతా మేమే రెడీ చేసినాం అంటారు. మరి సర్టిఫికేట్స్ ఇవ్వడానికి భయవేస్తోందా మీకు? ఏం మాట్లాడతారు అధ్యక్షా, వీళ్ళు? వీళ్ళకి బాగా ఊతపదం అయిపోయింది. ఒక్క పని చేయలేదు గానీ, బంగారు తెలంగాణ, బంగారు తెలంగాణ

అనుకుంటూ, మొత్తం నాశనం చేసి.... ఇప్పుడు మేము చేస్తుంటే, అన్నీ మేమే చేసినం అని వాళ్ళంటున్నారు. మాట్లాడాలంటే మేము కూడా మాట్లాడగలం. కానీ, అయిపోయిన పార్టీ గురించి..., 16 స్థానాల్లో గుండుసున్నా వచ్చిన పార్టీ గురించి ఏం మాట్లాడతాం? అధ్యక్షా. టైమ్ వేస్టే కదా! అధ్యక్షా. థ్యాంక్యూ అధ్యక్షా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- (మైకులేకుండా) సార్, సార్..., ఆన్సర్ రాలేదు సార్.

డాక్టర్ భూక్యా మురళీనాయక్:- అధ్యక్షా, మా మహబూబాబాద్ నియోజకవర్గం గురించి, మా నెల్లికుదురు మండలంలో రోడ్ల పరిస్థితి గురించి మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు.

అధ్యక్షా, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నెల్లికుదురు మండలంలో ఆలేరు గ్రామం నుంచి చిన్నబొప్పారం, చిన్నబొప్పారం నుంచి రాజులకొత్తపల్లి, సీతారామపురం నుంచి తారాసింగ్ తాండా, అది నెల్లికుదురు కనెక్ట్ చేసి తొర్రూర్ రోడ్డుగా ఆర్ అండ్ బి రోడ్డు ఉండేది. గతంలో ఈ రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సులు నడిచేవి. అదేవిధంగా, మన ప్రభుత్వం వచ్చిన తరువాత మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని చెప్పినం. అందుకే నేను ఆర్టీసీ డి.ఎం.గారితో పట్టుబట్టి, ఆలేరు, చిన్నబొప్పారం, రాజులకొత్తపల్లి, అదేవిధంగా తారాసింగ్ తాండా వరకు బస్సు నడిపించమని చెప్పడం జరిగింది. దీనికి ఆర్టీసీ డి.ఎం.గారు పెద్ద మనసుతో ఒక రెండు నెలలపాటు బస్సును నడిపించారు. కానీ, ఆ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం వల్ల, ఇక ఈ బస్సు నడిస్తే పూర్తిగా డ్యామేజ్ అవుతుందనిచెప్పి, ఆ బస్సును ఆపేశారు. ఈ రోడ్డుని హ్యామ్ మోడల్‌లో పెడితే కొంచెం లేటవుతుందని, అక్కడున్నటువంటి నాలుగైదు మేజర్ గ్రామపంచాయతీలైన ఆలేరు, రాజులకొత్తపల్లి, చిన్నబొప్పారం, నెల్లికుదురు గ్రామస్థులందరూ హ్యామ్ మోడల్‌లో కాకుండా, ముందే కనుక మనం దీనిని శాంక్షన్ చేస్తే, వెంటనే అక్కడ రోడ్డు గనుక పునరుద్ధరణ అయితే, తిరిగి మన ఆర్టీసీ బస్సును అదే ప్రాంతంలో నడిపించి మహిళలకిచ్చినటువంటి వాగ్దానం... ఏదైతే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని మనం చెప్పామో...., వాళ్ళందరికీ కొంచెం న్యాయం చేసినవాళ్ళమవుతామని తెలియజేస్తూ, ఈ గొప్ప అవకాశం ఇచ్చినటువంటి మీకు ప్రత్యేక ధన్యవాదాలు, అధ్యక్షా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, ఇప్పుడు మళ్ళీ మంత్రిగారు మేము రిపేర్లు చేశామనే మాట మాట్లాడారు సార్. సార్, నేను మళ్ళా రిపీట్ చేస్తున్నా. మేము సింగిల్‌లైన్ నుంచి డబుల్ లైన్లు కొత్తగా జాతీయ రహదారులతోటి కలిపి, మేము 8,672 కిలో మీటర్లు చేసినాం. ఆ డీటెయిల్స్‌ని మీ ఆఫీసులో పెడితే, నేనూ.... వారూ.... ఇద్దరం వచ్చి..., మీరే ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ నుంచి ఆ పేపర్లు తెప్పించి చూడండి సార్, మీరే చూడండి సార్.

అలాగే సార్, మేము 4 లైన్లు కొత్తగా 485 కిలో మీటర్లు చేసినాం సార్, 50 సంవత్సరాలుగా 669 కిలోమీటర్లే ఉండె. నేనే కాదు సార్, నాకంటే ముందు తుమ్మల గారున్నారు, 10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో.... అట్లనే సార్, వీళ్ళు ఇంకొకటి మాట్లాడుతూ, సీఆర్ఎఫ్... వీళ్ళేమే తేలేదు అన్నారు సార్. నేను మళ్ళీ మీకు చెప్తున్నాను సార్, ప్రతి సంవత్సరమూ కూడా సీఆర్ఎఫ్ వర్క్స్ తప్పకుండా శాంక్షన్ అయ్యాయి, డబ్బులు కూడా మేము తెచ్చినాం సార్, ఆ వర్క్స్‌కు సంబంధించిన డబ్బులు కేంద్రం కూడా ఇచ్చింది. మేము కాంట్రాక్టరుకు కూడా చెల్లించినాం సర్, ఈ డీటెయిల్స్ కూడా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ నుంచి ఆ పేపర్లు తెప్పియ్యండి సార్, మీ ఛాంబర్‌లో కూర్చుందాం సార్, నేనొస్తాను, మంత్రిగారూ వస్తారు, మీరే వెరిఫై చేయండి సార్.

అట్లానే సార్, వీళ్ళన్నారు, మేము 10 సంవత్సరాలలో చేయనంత ఈ 12 నెలల్లో చేసినం, రోడ్లేసినం అనే మాట మాట్లాడారు సార్. (బడ్జెట్ ప్రతిని సభకు చూపిస్తూ) ఇది నిన్నటి బడ్జెట్ స్పీచ్ బుక్ సార్. దీంట్లో ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ విషయంలో, పేజి నెం.60, పేరా నెం.125... దీంట్లో వాళ్ళన్నారు, రూ. 4000 కోట్లు శాంక్షన్ చేశామన్నారు, నిజమే అది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్లు మేరకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

ఎస్, రూ.3,725.22 కోట్లు మంజూరు చేసిన్రు, 769.35 కిలో మీటర్లకు.

11.30 ఉ. వీటిలో 55కి.మీల పొడువు కలిగిన రహదార్లు పూర్తయినాయి. అంటే, ఈ సంవత్సరం కాలంలో వీళ్ళు చేసింది, 769 కి.మీల పొడవున శాంక్షన్ చేస్తే, కేవలం 55 కి.మీలు పూర్తి చేసినామని వీరి బడ్జెట్ ప్రసంగంలోనే చెప్పినారు. ఎవరు ఎక్కువ చేశారు, ఎవరు తక్కువ చేశారు? ఎందుకు సార్ ఆ మాటలు మాట్లాడాలి. 769కి.మీలలో 55కి.మీలు మాత్రమే చేసినామని వాళ్ళే చెప్పినారు. 8 శాతం మాత్రమే చేసినారు, ఈ సంవత్సరం శాంక్షన్ చేసినదానిలో.. అయిపోయింది.

మీరు ఇంకొక మాట అన్నారు. అసలు పద్దులో మాట్లాడుదామనకున్నాను. కానీ, వారే అన్ని విషయాలు తీశారు. కేవలం బ్రీఫ్‌గా..

ఉప్పల్ కారిడార్ గురించి మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:- పద్దులల్లో మాట్లాడండి..

శ్రీ డి.శ్రీధర్ బాబు:- క్లారిఫికేషన్ చెప్పండి..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సార్, ఇది క్లారిఫికేషనే...నా గొంతు నొక్కితే మీకేమొస్తుంది ఎల్.ఎ.గారు.. నన్ను తిట్టిపిస్తే మీకేమొస్తుంది.

(అంతరాయం)

ఉప్పల్ కారిడార్‌లో escrow account నేను పెట్టించినా అన్నారు. escrow account నేను మంత్రిగా ఉన్నప్పుడు పెట్టించినాం, అ పేపర్లు కూడా R&B Departmentý నుంచి తెప్పించుకుని మీరు చూడండి. ఇది నెంబర్ 1.

నెంబర్ 2, Uppal Elevated Project is National Highway Project. అక్కడ కాంట్రాక్టర్‌కు ఇబ్బంది వచ్చింది, ప్రయత్నం చేసినాం. Escrow account పెట్టించి, సబ్ కాంట్రాక్టర్‌తో పనులు చేయిస్తే, డబ్బులు మెయిన్ కాంట్రాక్టర్‌కు వెళ్ళిపోయి వాళ్ళు వాడుకుంటున్నారు. వాడుకుంటున్నారు, పనులు జరగడంలేదని సబ్ కాంట్రాక్టర్లు చెబితే escrow account పెట్టించింది నేను. నేనున్నప్పుడు పెట్టించాను. ఆ డీటైల్స్ కూడా తెప్పించుకోండి. మేమున్నప్పుడు కాలేదు, మీరు వచ్చి 15 నెలలైంది, ఏమైనా పని పూర్తయిందా? ఫ్లై ఓవర్ మీదకెల్లి పోతున్నామా? అట్లెట్ల మాట్లాడుతారు సార్?

RRR సంబంధించి రేపు పద్దులో మాట్లాడుతాను.

ఇంకొకటి, మేము ఏమీ చేయలేదంటున్నారు. అవన్నీ ఎందుకు, వారి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ Nalgonda District Head Quarterలో రూ.200 కోట్లతోటి నేనే స్వయంగా పోయి శంకుస్థాపన చేసి, రెండు సార్లు విజిట్ చేస్తే, రూ. 200 కోట్లతో Nalgonda District Head Quarterలో వెంకన్న నియోజకవర్గంలోనే పనులు పూర్తయినాయి. తక్కువ తక్కువ.. exact తెలియదు నాకు. సుమారు రూ.200 కోట్లు.. ఇంకా పైనే ఉంటుంది. కానీ, పనులు కాలేవు, నేను రిపేర్లు చేయించినాను, గుంతలే మాయంలేదు ప్రశాంత్ రెడ్డి అని నా character assassination చేస్తే ఎలా సార్? అన్యాయం కదా ఇది? నల్లగొండకు పోయి చూద్దాం పదండి రోడ్సని..

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి:- చాలు ఇక. రేపు డిమాండ్స్ ఉన్నాయి, అప్పుడు దాని మీద మాట్లాడుదాం. ఒకటి అడిగితే పది ఆన్సర్లు ..

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- 15 వేల కిలోమీటర్లు పంచాయతీరాజ్, ఆర్ యండ్ బి రెండూ కలిపా అని ఒకటి అడిగాను. మీరు రూ. 11,200 కోట్లల్లో 40 శాతం పెట్టాలంటే, మూడు సంవత్సరాల పీరియడ్ ఉన్నది, మరి మూడు సంవత్సరాలలో ఏయే బడ్జెట్‌లో ఎంతెంత పెడుతారు? అదొకటి అడిగాను. ఈసారి పెట్టినది రూ. 300 కోట్లేనని చెప్పారు. రూ. 11,200 కోట్లను మూడేండ్లకు డివైడ్ చేస్తే, కనీసం రూ.3,500 కోట్లు కట్టాలి. కానీ పెట్టింది మాత్రం రూ. 300 కోట్లు HAMకి పెట్టారు. ఎలా ఇది? ఇది నెంబర్ 1.

నెంబర్ 2, రూ.16,800 కోట్లు పెట్టుబడులకెల్లి తెస్తారా, బ్యాంకుల నుండి తెస్తారా? అది కూడా చెప్పాలి. ఒకవేళ బ్యాంకుల నుంచి తెస్తే, దానికి interest ఎంత? ఎన్ని సంవత్సరాలకు లోన్ తీసుకుంటారు అని అడిగాను, సూటిగా సమాధానం చెప్పండి. మళ్ళీ అటూ, ఇటూ పోవద్దనండి సార్ దయచేసి.

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి:- అటూ, ఇటు ఎక్కడికి పోయేది లేదు. పదేండ్లు ఇక్కడనే ఉంటాం కానీ..నేను చెప్పేది వినండి.

ఫస్ట్ question ఎందుకంటే, ఫస్ట్‌ది condemn చేయాలి. నల్లగొండ నియోజకవర్గంలో రూ. 200 కోట్లు రోడ్డు వేశారన్నారు, నిన్న కూడా మేము అసెంబ్లీ లేదని పోయినాం. ఎక్కడ వేశారో చూపిస్తే, మీకు అక్కడనే సన్మానం చేయిస్తా, టెంకాయ కొడుతా.. నా నియోజకవర్గంలో అప్పుడు రెండు రూపాయలు కూడా ఇవ్వలేదు, నా మీద కోపంతోని హౌజ్‌లోకెల్లి నన్ను disqualify చేశారు. గట్టిగా అడిగితే ఇండ్లుకడ్తలే రంటే...నన్నూ సభ్యులు సంపత్ కుమార్‌ని ఇద్దరినీ హైకోర్టు, సుప్రీంకోర్టుకు తీసుకుపోతామన్నారు.. నా నియోజకవర్గానికి ఒక్క రూపాయి ఇవ్వలేదు.

అప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి ఏమన్నారు, తెలంగాణకి రూపాయి ఇవ్వనంటూ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణకు కొట్లాడారు కాబట్టి ఒక్క పైసా ఇవ్వనన్నారు. అటువంటిది రూ. 200 కోట్లంట. నీకు దండం పెడ్తా బాబు అబద్ధాలకు కూడా లెక్క ఉండాలి. అబద్ధాలకు కూడా లెక్క లేదు. నేను క్లియర్‌గా చెబుతున్నాను. మూడు ఫేజ్‌లల్లో మొదటి సంవత్సరం 4 వేల కిలో మీటర్లు తీసుకొని, 40 శాతం కాంట్రాక్టర్‌కు మేము చెల్లిస్తూ, financial institution ద్వారా, పాత జిల్లాలకు టెండర్ ప్రాసెస్ రెండవ వారంలో పిలిచి మేము మొదటి విడతగా రూ.300 కోట్లు పెట్టనాం. అవసరమనకుంటే కాంట్రాక్టర్లు మేమిస్తాం, మిగిలిన దానికి వాళ్ళు బ్యాంకర్‌తోని లోన్ తీసుకొని వాళ్ళకి సంవత్సరానికి పే చేస్తూ, ఒక పాలసీ పెట్టుకున్నాం. పది రాష్ట్రలలో నడుస్తోంది. మీకు ఒకసారి ఆలోచన లేదు, రోడ్లు వేయాలనే ఆలోచన లేదు. నల్లగొండ విషయమే తప్పు చెబుతున్నారు. ఒకటి, రెండు రోడ్లు వేశారు. మున్సిపల్ రోడ్లు అక్టోబర్‌లో శంకుస్థాపన చేసి సగం తవ్వి పెడితే, ఇవాళ పొద్దున రూ. 27 కోట్లు రిలీజ్ చేయించుకున్నాం, పేమెంట్ ఇవ్వలేదు.

యాదగిరిగుట్ట కట్టించారు, కట్టించారని వీళ్ళు చెబుతారు రూ. 340 కోట్లు డ్యూస్ ఉన్నాయి. పొద్దున లేసీ ఆర్ యండ్ బి శాఖ వాళ్ళు నా దగ్గరకు వస్తారు. అన్ని చేసినవి చేసినా అనాలి కానీ.. ఇంకా డెప్త్ పోయే సమయంలేదు, ఇంకా చాలా విషయాలు మాట్లాడాలి, 5 రోజులే సభ ఉంది.. మీరు చెప్పినట్లు పంచాయతీ నిధులతో సహా, మీరు రెండు సంవత్సరాల తరువాత ఇదే సభలో 2028 వరకు అందరం ఉంటాం, మీరు చూస్తారు, ఏ విధంగా తెలంగాణలో రోడ్లు వేశామని. రాష్ట్రంలో వరస్ట్ రోడ్లు ఎక్కడున్నాయంటే తెలంగాణలో.. ఆ పదేండ్ల కాలంలో ..మీరు వేయలేదని చెబుతున్నారు, నేనొక్కటే క్లియర్‌గా చెబుతున్నా, ఇక్కడి నుంచి గౌరవ స్పీకర్‌గారికి రిక్వెస్ట్ చేస్తున్నాను, మేము చేసిన ఈ రూ.4 వేల కోట్లల్లో ఎన్ని వర్క్ సీఆర్ఎఫ్ ఇన్‌క్లూడింగ్ ఇది, ఎన్ని వర్క్స్ నడుస్తున్నాయి, 15 బ్రిడ్జిలు పూర్తి చేసినాం. దాదాపు 2 వేల కిలో మీటర్ల రోడ్ల వర్క్ నడుస్తున్నాయి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ఇదే చెప్పినా నేను, మీరు రాసిందే చెబుతున్నాను.(బడ్జెట్ బుక్ చూపుతూ, మైక్ లేకుండా).

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి:- వారు మాట్లాడినప్పుడు నేను లేయలేదు. వారు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను.

సీఆర్ఎఫ్ విషయంలో ఒకటి చెప్పాడు. కేంద్ర ప్రభుత్వం దగ్గర లెక్కలుంటాయి కదా? 2018 నుండి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా కాలేదు. ఏదైనా చెబితే, ప్రభుత్వం దగ్గర లెక్కలుంటాయి.. 2018 నుండి ఇవ్వలేదు. నేను పోయిన తరువాత ఇచ్చారు. మొన్న రూ. 11 వందల కోట్లు, ఈ సేతుబంధు క్రింద రూ. 1840 కోట్లు annual planలో approve చేయించుకున్నాను. ఇవన్నీ వాస్తవాలు, రికార్డ్స్‌లో ఉంటాయి. 2018 నుండి సీఆర్ఎఫ్ నుండి తెచ్చినట్లు ఒక్క పేపర్ చూపించు. ఈ రకంగా సభను తప్పుదోవ పట్టించి రూ. 4,450 కోట్లు, 18 బ్రిడ్జిలు పూర్తి చేసినాం. ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఖమ్మం జిల్లా గానీ, మహబూబాబాద్ కానీ, డోర్నకల్‌కానీ చాలా డ్యామేజ్‌లు అయినాయి. డ్యామేజ్ క్రింద కూడా రిపేర్స్ చేసినాం. జరిగిన డ్యామేజెస్‌కూ ఎమర్జెన్సీ రిపేర్స్‌కు రూ. 500 కోట్లు మళ్ళీ ఇచ్చినాం. దాని టెండర్లు కూడా అయిపోయినాయి. అది కూడా రేపటికల్లా వర్క్స్ స్టార్ట్ చేస్తున్నాం. గౌరవ శాసన సభ్యులు అప్పుడు ఆర్ యండ్ బి మంత్రులు అప్పుడు మీ ప్రయారిటీలు కాళేశ్వరం..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ఒక్క నిముషం సార్, ప్రొటెస్ట్..

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి:- సభ్యులు మాట్లాడి నప్పుడు వారు తప్పులు మాట్లాడినా నేను విన్నాను. డిస్టర్బ్ చేయద్దు. తప్పులు మాట్లాడినా విన్నాం. అప్పుడు మీ ప్రయారిటీ కాళేశ్వరం. మీ ప్రయారిటీ లిఫ్ట్ ఇరిగేషన్..రోడ్ల మీద ఏమీ రాదు. దాని మీద కాబట్టి అయినాయి, మిషన్ భగీరథ చెప్పినారు. అవి ఎక్కడా నీళ్ళు రావడం లేదు. ఇప్పుడు ఎండా కాలం, మీకే తెలుస్తుంది. సరే, నేను వేరే సబ్జెక్టుకు డీవియేట్ అవ్వను.

ప్రశాంత్ రెడ్డిగారికి నేను ఛాలెంజ్ చేస్తున్నాను, escrow account ఓపెన్ అయింది, వారం క్రితం escrow accountకి అమౌంట్ వచ్చింది, గత నెల వర్క్స్ స్టార్ట్ అయినాయి. ఇప్పుడు స్టోర్‌లో చూడండి ఎంత మెటీరియల్ ఉన్నదో.escrow కూడా ఇంకా కాలేదు. ఒప్పించినా అని చెప్పినా, నేను ఉన్నంగ అయిపోయిందంటే నా బాధ ఎవరికి చెప్పుకోవాలి? చూడండి..మీకే చెప్పుకోవాలి. escrow account కోసం గడ్కరిగారికి కన్విన్స్ చేశాను. ఆయనేమంటాడు, దీనికి ఫోర్‌క్లోజ్ చేసి, రీటెండర్ పెడ్తానంటే నేను చెప్పినా..సాబ్ అయిసా హైతో దో సాల్ టెండర్ లగానేకే వాస్తే లగ్తా ఫోర్‌క్లోజ్ నహీ కర్నా అని చెప్పాను.

హైదరాబాదు, విజయవాడ కూడా జి.ఎం.ఆర్. ఫోర్‌క్లోజ్ చేసి టెండర్ పెడ్తానంటే నేను చెప్పినా, మీరు కాంపెన్సేషన్ ఇచ్చి క్లోజ్ చేయండి, ఆ తరువాత NHA టోల్ కలెక్ట్ చేసుకోండి, 6 లేన్ చేయండని అంటే, వెంటనే DPR ఇచ్చిండు, 4వ నెలలో DPR టెండర్ అయిపోతుంది.

11.40 ఉ. నాలుగవ నెలలో డిపిఆర్ టెండర్ అయిపోయింది. వారి రిపోర్టు ఇచ్చిన ఆధారంగా ఆరు లైన్ల రోడ్డు మొదలుపెట్టాము. సార్, ఇవన్నీ చెప్పాలంటే నేనొక పార్లమెంటు సభ్యునిగా నాకు అక్కడున్న పరిచయాలతోని చేసుకోవచ్చుగా? పాపం ప్రశాంత్ రెడ్డిగారికి చివరిగా చెప్తున్నా, ఈ సెక్రటేరియట్ కట్టాలి, చండీయాగం చేయాలి, ప్రగతి భవన్‌లో, ఫాంహౌస్‌లో యాగాలు, యజ్ఞాలు చెయ్యాల్నాయె, సెక్రటేరియట్ కట్టాల్నాయె, ప్రగతి భవన్ చూసుకోవాల్నాయె.

(సార్, ప్రొటెస్ట్‌కి అవకాశం ఇవ్వండి, మైకు ఇవ్వండి అని ప్రశాంత్ రెడ్డి గౌరవ స్పీకర్‌ని కోరారు)

నాకేమో యాగాలు, యజ్ఞాలు లేవు, రోడ్లు వేయాలి, బ్రిడ్జిలు కట్టాలి. నా పని అది, వారి పని అది. అందుకని వారిని వేరే ఫాంలో రమ్మనండి సార్. అన్నీ మాట్లాడదాము.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సార్, నేనడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇవ్వకుండా మళ్ళీ అవే సత్యదూరమైన మాటలు మాట్లాడారు ఇది నెం.1. నెం.2.. యాగాలు చేసినావని నన్ను అవమాన పరచినాడు. సెక్రటేరియట్ కట్టినావని అవమానపరచినాడు. నేను యాగాలు చేస్తా సార్. నాకు భక్తి ఉన్నది. దేవుడి మీద భక్తి ఉన్నది. సార్ నేను వాటర్, నీళ్ళు అని నేను అనను. చేపల పులుసు నేను తినను ఎక్కడంటే అక్కడ. సార్ యాగాలు చేశామని అవమానిస్తే...(మైక్ కట్)

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులందరూ సభ నుంచి వాకవుట్ చేశారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, మాకు ప్రశాంత్ రెడ్డిగారంటే గౌరవం వుంది. మంత్రిగారు యాగాలు చేయడం తప్పు అనలేదు. యాగాలు చేయాలి. రాష్ట్ర ప్రజల క్షేమం గురించి ఆలోచన చేయాలి. అదే వారి ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్య ఉద్దేశాన్ని మంత్రిగారు చెప్పారు తప్ప వ్యక్తిగతంగా మాట్లాడలేదు. అది స్పష్టం. ఇక్కడ అందరూ కూడా దేవుడిని నమ్మేవాళ్ళే అధ్యక్షా. రోజూ పొద్దున్నే అందరూ పూజ చేసి వస్తారు, ప్రతీఒక్కరూ కూడా. దేవుడంటే అందరికీ భక్తి ఉంటది అధ్యక్షా, వారికొక్కరికే కాదు. అక్కడున్న వారికే కాదు. స్పష్టంగా దేవుడు అందరి వాడు. కానీ ప్రయారిటీ ఏవిధంగా ఇవ్వాలని వివరంగా చెప్పారు వెంకన్న గారు. ప్రశాంత్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానానికి సంబంధించి స్పష్టంగా సమాధానం ఇచ్చిన తరువాత కూడా ఆ విధంగా వారు సభ నుంచి వెళ్ళిపోవడం చాలా బాధాకరం, దురదృష్టకరం. అంటే ఒకటే సంవత్సరంలో 4000 కిలోమీటర్లు, పది సంవత్సరాల కాలం పాటూ 3,800 కిలోమీటర్లు. మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి, మా లక్ష్యానికి., వారి ప్రభుత్వం పది సంవత్సరాలు చేసిన అభివృద్ధికి ఇది బేరీజుగా తీసుకుని, ప్రజలే బేరీజు చేసుకుని ఏ ప్రభుత్వం ఏ విధంగా చేసింది, ఏ విధంగా చేయబోతోందని స్పష్టంగా ఆయనకు మేము చూపెడుతున్నాం.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి :- సార్, ఒకటే నిమిషం. వారు వేరే విధంగా అర్థం చేసుకున్నారు. నేనేమి చెప్పానంటే

ఎస్క్రో అకౌంటుకు సంబంధించి నా హయాంలోనే జరిగింది అన్నప్పుడు, అది ఇంకా కానేకాలేదు. గత వారమే మా అధికారులు వెళ్ళి వాల్వ్ సెక్యూరిటీ దగ్గర, కరకట్ట దగ్గర చెక్ చేయించి పనులు మొదలుపెట్టాము. స్లబ్స్ నడుస్తున్నాయి. వచ్చే నెల మూడు స్లాబ్స్ వేస్తున్నాము. 18 నెలల్లో పూర్తి చేయాలి అనుకున్నాము. ఆ పనులు నడుస్తున్నాయి. ఎస్క్రో అకౌంట్ నా హయాంలో జరిగింది అంటున్నారు. నేను ఏమి చెప్పానంటే, చాలా క్యాజువల్‌గా సెక్రటేరియట్ కట్టాల్నాయె, ప్రగతిభవన్‌కు పోవాల్నాయె, యాగాలు, యజ్ఞాలు... అన్నిటికంటే అసలు మేము ఎన్ని దేవాలయాలు కట్టామో మాకే తెలియదు. వేణుగోపాలస్వామి దగ్గర నుంచి మొదలుపెట్టుకుని రామాలయం, బిక్నూరులో శివాలయం వరకు అన్ని దేవాలయాలు కట్టించాము. అందరికీ దేవుడంటే నమ్మకం ఉంటుంది. ఎవరి దేవుని మీద వారికి నమ్మకం ఉంటుంది. వారు దాని కొరకు కాదు అధ్యక్షా. నేను చెప్పిన సమాధానాలకి మైండ్ బ్లాక్ అయి బయటికి వెళ్ళిపోయారు. ఎందుకంటే ఒక్క బ్రిడ్జి కట్టలేదు., ఏడు కిలోమీటర్ల బ్రిడ్జి కట్టలేదు కానీ ఆఖరుకి ఏమి కట్టారంటే కూలిపోయిన కూలేశ్వరం కట్టారు తప్ప వాళ్ళతోని ఏమీ కాదు.

ప్రశ్న నెం. 941 (16)

ఎల్లంపల్లి మరియు గోదావరిఖనిలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి: శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎం.ఎల్.ఏ:-గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని నది పరివాహక ప్రాంతాలలో ప్రర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) గోదావరి నది పరివాహక ప్రాంతాలైన ఎల్లంపల్లి, గోదావరిఖని వద్ద పర్యాటక కేంద్రాల ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం తీసుకోదలచిన కార్యక్రమాలు ఏమిటి?

గౌరవ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- అ) అవునండీ. ప్రస్తుతం రాష్ట్రంలోని నది పరివాహక ప్రాంతాలలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయి.

ఆ) ప్రాథమిక దశలో ఉన్నాయి.

ఇ) బోటింగు, కనీస సౌకర్యాల కల్పనను చేపట్టడం జరుగుతున్నది.

శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్:- ధన్యవాదాలు అధ్యక్షా. హైద్రాబాదుకి 200 కిలోమీటర్ల దూరంలో మా రామగుండం నియోజకవర్గం ఉంటుంది. గోదావరి పరివాహక ప్రాంతం అది. యావత్ తెలంగాణకు నీళ్ళిచ్చేటువంటి ఎల్లంపల్లి ప్రాజెక్టు మా దగ్గర ఉంది. రాముడు ఆ ప్రాంతంలో నివశించాడని అనేక చరిత్రలు చెప్తున్నాయి. మా ప్రాంతంలో త్రిలింగ శాలలు, బుగ్గా రామస్వామి, రాముని గుండాలు, ఎల్లంపల్లి ప్రాజెక్టు తర్వాత బొగ్గు గనులు ఉన్నాయి అధ్యక్షా. గత ప్రభుత్వంలో అక్కడ కొన్ని బోట్లు పెట్టారు. రెండు సంవత్సరాల క్రితం వచ్చిన వరదల్లో ఆ బోట్లు అన్నీ రోడ్లమీదకు వచ్చాయి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టూరిజం మంత్రిగారికి చెపితే, ఆ ఉన్న బోట్లను కూడా అక్కడ నుంచి తీసుకుని వెళ్ళిపోయారు. బోట్లు కాదు కదా, ఇప్పుడైతే కనీసం రివర్స్ పంప్ కావడానికి నీళ్ళు లేక అక్కడ ఏమీ లేని పరిస్థితి ఉంది. కానీ ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎప్పటికీ ఒక ఐదు టిఎంసిల నీళ్ళు ఉంటాయి. అక్కడ బ్రహ్మాండంగా ఒక రిసార్ట్ కానీ.. గతంలో మా నాయకులు శ్రీధర్‌బాబు గారు మేము స్వయంగా అక్కడకు వెళ్ళి చూసి అప్పుడే ప్రతిపాదించడం జరిగింది. మా ప్రాంతం హైద్రాబాదుకి దగ్గరలో ఉంది. యూరప్ కంట్రీస్‌లో నాలుగు నాలుగు గంటలు స్పీడ్ ట్రైన్లలో వెళ్ళి లక్షల లక్షల రూపాయల టికెట్లు కొనుక్కుని ఇలాంటి చిన్న చిన్న ప్రదేశాలను నిలబడి చూసి వచ్చే టూరిజంని చూస్తున్నాము. కానీ హైద్రాబాదుకు దగ్గరలో ఉన్న రామగుండం.. పెద్దపల్లి జిల్లా ఒక చారిత్రాత్మకమైనది. కాకతీయుల కాలం నాటి గుడులు, రామగిరి ఖిల్లా, ధర్మపురి టెంపుల్, కోటిలింగాల, గుడంగుట్ట లాంటి ప్రదేశాలు ఉన్నాయి. అదేమాదిరిగా 7 ఎల్.పి మైనింగ్ అని ఉండేది. అక్కడ కూడా టూరిజం స్టార్ట్ చేస్తామన్నారు. మళ్ళీ ఆపేశారు. నేను ఒకసారి ఆస్ట్రేలియాకి వెళ్ళాను. అక్కడ కూడా మైనింగ్‌కి వెళ్ళాలంటే పెద్దఎత్తున డబ్బు కట్టి వెళ్ళాల్సి ఉంటది. మనకు ఇక్కడ నుంచి 200 కిలోమీటర్ల దూరంలో

మైనింగ్ కొరకు ఆ 7 ఎల్.పి తయారు చేశారు. మళ్ళీ ఆపేశారు. ప్రత్యేకంగా పెద్దపల్లి జిల్లాలో రామగుండం ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్, హాట్ బెలూన్, రోప్‌వే, టెంపుల్ టూరిజం, మైనింగ్ టూరిజం లాంటివి పెట్టగలిగితే బాగుంటుందని మీద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతూ, ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- ఒక సప్లిమెంటరీ సార్, ప్లీజ్. గోదావరిఖని, ఎల్లంపల్లితో పాటూ మా కిన్నెరసాని ప్రాజెక్టుకి సంబంధించి అది పెద్ద టూరిజం సెంటరు. ఇంతకు ముందు అక్కడ బోటింగ్ ఉండేది. ఎప్పుడూ కూడా ఒక 20 నుంచి 26 టిఎంసిల నీళ్ళు ఆ కిన్నెరసాని డ్యాంలో ఉంటాయి అధ్యక్షా. విశ్వనాథ కవి గారు రాసినటువంటి ఆ కిన్నెరసాని కవిత్వం కూడా దాన్ని బేస్ చేసుకునే రాశారు. ఈ మధ్య కాలంలో మా జిల్లా మినిస్టర్లు కృష్ణారావు గారు, భట్టి గారు, తుమ్మల గారు, శ్రీనివాస్ రెడ్డి గారు వీళ్ళంతా ఒకరోజు పూర్తిగా అక్కడ బోటింగ్‌లో ఉన్నారు. ఈ విషయాన్ని అప్పుడే వారి దృష్టికి తీసుకువెళ్ళాను. కిన్నెరసాని చుట్టూ ఫారెస్టు ఉంటుంది అధ్యక్షా. అటవీ శాఖ వారు కూడా జూపార్కు కట్టడానికి అంగీకరించారు. అందువల్ల మాకు అక్కడొక జూపార్కు.. అలాగే భద్రాచలం, పర్ణశాల, మణుగూరు వీటన్నిటినీ లింక్ చేస్తూ ఒక సఫారీ.. కిన్నెరసాని టు భద్రాచలం అనే పేరుతో టూరిజంగా ఏర్పాటు చేస్తే బాగా ఆకర్షణీయంగా ఉంటుంది. పర్యాటకులు బాగా అభివృద్ధి చెందుతారు. పుణ్యక్షేత్రం అయిన భద్రాచలం కూడా బాగా అభివృద్ధి చెందుతుంది. వీటన్నిటికీ సంబంధించిన ఒక సమగ్రమైన ఐడియా మీ దగ్గరేమైనా ఉంటే ఆ ప్రశ్నతోపాటూ నాకు కూడా సమాధానం చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా.

11.50 ఉ. **శ్రీ ఆది శ్రీనివాస్**:- ధన్యవాదాలు అధ్యక్షా. టూరిజం శాఖ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా, నా నియోజక వర్గంతో పాటు సిరిసిల్ల, చొప్పదండి, మిడ్ మానేర్ డ్యాం ఉంది. అందులో బోటింగ్ సౌకర్యం కొరకు ఏర్పాటు చేశారు, బోట్ కూడా అక్కడికి వచ్చింది కాని, మూడు, నాలుగు సంవత్సరాలుగా ఆ బోట్ నడవడం లేదు. వేములవాడ రాజన్న ఆలయం దక్షిణ కాశీగా పేరుగాంచింది. అక్కడ నుండి ఆరు కిలోమీటర్ల లోపే ఈ మిడ్ మానేర్ డ్యాం ఉంది కాబట్టి, అక్కడ బోట్ సౌకర్యం కల్పించినట్లయితే ప్రతినిత్యం భక్తులు అక్కడికి వెళ్లి, టూరిజం కేంద్రంగా మారడానికి అవకాశం ఉంటుంది. నాంపల్లి గుట్ట పైన ఒక రోప్ వే ఏర్పాటు చేస్తామని చెప్పారు. అక్కడ కాటేజీలు కూడా ఏర్పాటుచేసినట్లయితే, అక్కడ సుందరమయినటువంటి మంచి వ్యూ పాయింట్ ఉన్న సందర్భంలో అటువంటి పెండింగ్ పనులను పూర్తిచేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అలాగే వేములవాడ రాజన్న ఆలయంలో కూడా గుడి పరిసరాల్లో కూడా బోటింగ్ సౌకర్యం కల్పించాలి. ఈ మధ్యన గౌరవ ముఖ్యమంత్రిగారు వేములవాడ దేవాలయానికి వచ్చినప్పుడు గుడి లోపల మెట్లను కట్టి, అక్కడ భక్తులు స్నానాలు చేసే అవకాశం కల్పించడంతో పాటు, బోటింగ్ సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారు సూచన చేసిన సందర్భంలో ఈరోజు వేములవాడ రాజన్న ఆలయ పరిసరాల్లో అనేక దేవాలయాలు గుట్ట పైన, మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల అభివృద్ధికి సంబంధించి కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయి. మామిడిపల్లి సీతారామచంద్ర స్వామి దేవాలయంగాని, లక్ష్మినరసింహ స్వామి ఆలయంగాని, గోవిందరాజుల స్వామి సన్నిధిలో గాని, పోతారం రామేశ్వర స్వామి ఆలయం గాని, అలాగే బీమారం మండల కేంద్రంలో కూడ గుట్ట పైన ఉన్న దేవాలయాల అభివృద్ధి కొరకు టూరిజం శాఖ ద్వారా కొన్ని కార్యక్రమాల అమలు చేసే విధంగా, అలాగే నాగారం గుట్ట పైన దేవాలయం కూడా టూరిజం శాఖ ద్వారా డెవలప్ చేయడం కొరకునేను ఇది వరకే ప్రభుత్వానికి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. దాని ద్వారా టూరిజం ద్వారా రాజన్న దేవాలయానికి వచ్చే భక్తులు ఒకటి, రెండు రోజులు ఉండడానికి అవకాశం ఉంటుంది. అలా ఉండడం వలన చిరువ్యాపారులకు కూడా ఉపాధి కల్పించిన వాళ్లం అవుతాము. వచ్చిన టూరిస్టులు వేములవాడ ప్రాంతంలో ఒకటి, రెండు రోజులుండే విధంగా, అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో హరిత హోటల్ ఇంకా 10 పర్సెంట్ పనులు పూర్తి కాకుండా ఉంది. అది కూడా పూర్తి చేసుకున్నటయితే, వేములవాడ దేవాలయం తరపున వాళ్లకు ల్యాండ్ లీజ్‌కు ఇవ్వడం జరిగింది. అక్కడ కూడా మంచి మెరుగైన హోటల్ విధానాన్ని పెంచుకుని, నూతనంగా నిర్మాణం చేస్తే బాగుంటుందని నా సూచన. గౌరవ టూరిజం శాఖామాత్యులు ఒకసారి వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలకు వచ్చి, దర్శనం చేసుకోవడంతో పాటు, టూరిజం పెంపొందించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్:- ధన్యవాదాలు అధ్యక్షా. రామగుండం ప్రాంతానికి మంచి రవాణా సౌకర్యం ఉంది.అక్కడ నుండి బయలుదేరిన తరువాత సిద్ధిపేట వరకు ఎక్కడా కూడా టూరిజంకి సంబంధించిన హోటల్స్ లేవు. హరిత హోటల్ కనుక, గోదావరిఖని ప్రాంతంలో లేదా పెద్దపల్లి దగ్గర ఒక హరిత హోటల్ పెడితే బాగా నడుస్తుందని మా అందరి కోరిక. మా దగ్గర కావలసినంత ల్యాండ్ కూడా ఉంది. మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. అక్కడ ఈ హోటల్‌ను ఏర్పాటు చేయాలని చెప్పి, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఆర్. భూపతిరెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మీ అందరికి కూడా తెలుసు, దక్షిణ భారతదేశంలో పేరున్నటువంటి టెంపుల్ మా బాసర సరస్వతీ దేవాలయం. దాని చుట్టుపక్కల మా నిజామాబాద్‌లో 90 టిఎంసిల శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఉంటుంది. ఎప్పుడైతే డ్యాంలో నీళ్లు కిందికి పోతా ఉంటాయో, అక్కడ బ్యాక్‌వాటర్‌తో, పచ్చని గ్రాస్ ఉండి చాలా పెద్ద ఎత్తున వందల సంఖ్యలో జింకలు అక్కడికి వస్తుంటాయి. It is one of the best places for Eco- Tourism. అదే విధంగా మా దగ్గర డిచ్‌పల్లిలో రామాలయం అని, అతి పురాతనమైన దేవాలయం ఉంది. 400 సంవత్సరాల చరిత్ర కలిగిన heritage temple అది. మీ ద్వారా టూరిజం శాఖా మంత్రిగారిని కోరుతున్నాను ఈ బాసర సర్క్యూట్‌లొ పోచంపాడులో ఉన్నటువంటి Eco-Tourism కొరకు ఉపయోగపడే వసతులు గాని, టెంపుల్ టూరిజం, అదే విధంగా adventure tourism అంటారు. మనం ఎక్కడికి పోయినా గాని, water sports గాని, పారాచ్యూటింగ్ గాని, స్పీడ్ బోట్స్, ఇవన్నీగాని మా దగ్గర మంచి జలాశయాలున్నాయి. నిజాంసాగర్, శ్రీరాం సాగర్, అలాగే మైనర్ ఇరిగేషన్ కింద రామడుగు ప్రాజెక్టుల వంటివి ఉన్నాయి. ఇది హైవేకి దగ్గరగా ఉంటుంది, అలాగే బాసర టెంపుల్‌కి దగ్గరగా ఉంటుంది. డిచ్‌పల్లి టెంపుల్ కూడా టూరిజం డెవలప్‌మెంట్, అలాగే పోచంపాడు ప్రాజెక్టుని టూరిజం డెవలప్‌మెంట్ కొరకుగాని ఇవన్నీ కూడా బాసర సర్క్యూట్‌లో ఇన్‌క్లూడ్‌చేసి, కొత్తగా మనం ఏదైతే బిల్లు పెట్టామో ఈ టూరిజం కొరకు, అందులో ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ద్వారా చేస్తారా, లేక మరే విధంగా నైనా చేస్తారా ఆలోచించి, ఈ ప్రాంతాన్ని డెవలప్ చేస్తే, ఉపాధికి అవకాశాలు మెరుగుపడతాయి. ఆ ఏరియా కూడా అభివృద్ధి చెందుతుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. మనోహర్ రెడ్డి:- నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా మా తాండూరు నియోజకవర్గ ప్రజల తరపున మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. వికారాబాద్ జిల్లాలో కోటిపల్లి ప్రాజెక్టు అనేది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఒక మణిహారం వంటిది. ఇదొక మంచి ప్రాజెక్టు. దాదాపు హైదరాబాద్ నుండి శని,ఆదివారాల్లో ఐదు నుండి పది వేల మంది వరకు ఈ కోటిపల్లి ప్రాజెక్టును సందర్శించడానికి వస్తుంటారు. అక్కడ వనరులు, వసతులు అరకొరగా ఉన్నాయి. గత పాలకులు, ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వలన పరిగి నియోజకవర్గానికి చెందినటువంటి మన్నెగూడ గ్రామస్తులు ముగ్గురు గ్రాడ్యుయేట్స్ ఆ ప్రాజెక్టుని సందర్శించడానికి వెళ్లి, ఒకటే కుటుంబం వారు ఒకరి తరువాత ఒకరు చనిపోవడం చాలా బాధాకరమైన విషయం. తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి నా విన్నపం ఏమిటంటే ఆదివారం నాడు బోటింగ్‌కి ఐదు నుండి పది వేల మంది మన సిటీ నుండి వస్తుంటారు. అక్కడ ఒక మంచి బోటింగ్ సిస్టం ఈ టూరిజం ద్వారానే ఏర్పాటుచేసినట్లయితే ఆ కోటిపల్లి ప్రాజెక్టుకిగాని, ఆ చుట్టుపక్కల డెవలప్ అవుతుంది. అక్కడ అనంతగిరి గుట్ట కూడా తలమానికం లాంటి ప్రదేశం. మీ ప్రాంతం కూడా అదే. మీకు కూడా తెలుసు. కాబట్టి టూరిజం ద్వారా కోటిపల్లి ప్రాజెక్టుని డెవలప్ చేసి, బోటింగ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. భూక్యా మురళీ నాయక్:- ధన్యవాదాలు అధ్యక్షా. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో కొరివి వీరభద్రుడి ఆలయం, అదే విధంగా భద్రకాళి చెరువు ఉంటుంది. స్కందగిరి పర్వతం దగ్గర గతంలో మునులు, రుషులు యజ్ఞాలు చేసినట్లుగా చెబుతారు. అక్కడ ఒక టూరిజం హోటల్, అదే విధంగా భద్రకాళి చెరువులో బోటింగ్ ఏర్పాటుచేస్తే, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఆఫీసుకి సమీపంలో ఉన్న ఆ ప్రాంతంలో టూరిజం డెవలప్ చేయడానికి అవకాశాలు చాలా మెరుగ్గా ఉన్నాయి. అది గిరిజన ప్రాంతం. అదే విధంగా ఏ దేవాలయానికి వెళ్లినా, ఏ దర్గాకి వెళ్లినా ఏ సమ్మక్క, సారక్క జాతర అయినా గాని మా గిరిజనులే దాదాపు నలభై శాతం మా బంజారా సోదరులే అటెండ్ అవుతుంటారు. కాబట్టి ఈ

ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా డెవలప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజ్‌ఠాకూర్‌గారు మాట్లాడుతూ గోదావరిఖనిలో ఉన్నటువంటి బోట్‌ను షిఫ్ట్ చేయడం జరిగిందని ప్రస్తావించారు. వాస్తవంగా ఈ బోట్ అనేది కోటి యాభై మూడు లక్షలతో స్వదేశీ దర్శన్ క్రింద ట్రైబల్ సర్క్యూట్ కోసమని చెప్పి ఇవ్వడం జరిగింది. అయితే కొంత ఆడిట్ అబ్జెక్షన్ రావడం వలన దాన్ని అక్కడ నుండి షిఫ్ట్ చేయడం జరిగింది. అలాగే గోదావరి పరీవాహక ప్రాంతాలకి సంబంధించి బోటింగ్‌కి సంబంధించి, కోటి లింగాలలో ఆల్‌రెడి వే సైడ్ రెస్టారెంట్ ఉన్నది.

వేములవాడలో హరిత హోటల్, ధర్మపురిలో మరొక హరిత హోటల్, కాళేశ్వరం మరియు భద్రాచలంలో కూడా ఈ హరిత హోటల్స్ ఉన్నాయి. పర్ణశాలలో కూడా ప్రసాద్ స్కీం కింద టేకప్ చేయడం జరిగింది. అలాగే స్వదేశీ దర్శన్ కింద ఈ ట్రైబల్ సర్క్యూట్‌లో భాగంగా రకరకాలుగా వారు కోరినటువంటి ఇష్యూస్ ఉన్నాయి. ఈ బోట్ అక్కడ నుండి షిఫ్ట్ చేసినా కూడా దానికి ప్రత్యామ్నాయంగా మళ్లీ కొత్తగా బోట్ తీసుకువచ్చే ప్రయత్నం చేయడం జరుగుతుంది అధ్యక్షా.

అలాగే గౌరవ సభ్యులు కూనంనేని సాంబశివరావు గారు మాట్లాడుతూ కిన్నెరసాని గురించి, జూపార్కు గురించి, డీర్ పార్క్ గురించి చెప్పారు. ఆది శ్రీనివాస్‌గారు వేములవాడ, మిడ్ మానేర్, బోటింగ్ గురించి చెప్పారు. నాంపల్లి గుట్ట గురించి, హరిత హోటల్ గురించి, వేములవాడ రాజన్న దేవాలయం గురించి, భీమారం గురించి వారు ప్రస్తావించారు.

12.00 మ. భూపతి రెడ్డిగారు పోచంపాడు, ఎకో టూరిజం గురించి, డిచ్‌పల్లి రామాలయం గురించి, అడ్వెంచర్ టూరిజం గురించి, శ్రీరామ్ సాగర్ గురించి, రాముడుగు గురించి మాట్లాడడం జరిగింది. తాండూర్‌కి సంబంధించి మనోహర్ రెడ్డిగారు, వికారాబాద్ జిల్లాలో కోటిపల్లి ప్రాజెక్టు గురించి, మన్నెంగూడెంలో జరిగిన సంఘటన గురించి మాట్లాడి బోటింగులు కావాలని అడిగారు. అట్లాగే రామచందర్ నాయక్ గారు మహబూబాబాద్ కొరవి వీరభద్రుడు గురించి, పర్వత ఏరియాకి సంబంధించిన అంశాల గురించి ప్రస్తావించడం జరిగింది.

వాస్తవంగా టూరిజం అనేది రాష్ట్రానికి ఆదాయాన్ని మరియు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే శాఖ అని చెప్పవచ్చు. గడచిన 10 సంవత్సరాల నుండి ఒక టూరిజం పాలసీ అంటూ లేదు. ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితుల్లో టూరిజం డిపార్ట్‌మెంట్ స్వతహాగా వందల కోట్లు ఖర్చు పెట్టి వసతులను కల్పించడం జరగదు కాబట్టి, ఈరోజున పాలసీని తీసుకొచ్చిన దానిలో భాగంగా చాల అంశాలున్నాయి. గౌరవ సభ్యులు కోరిన ప్రతిదానిని పారదర్శకంగా ఈ పాలసీలో పొందుపరిచి ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్యం ద్వారా బోటింగ్ కావచ్చు.., గతంలో ఉన్న సుమారుగా 30 హరిత హోటల్స్ పూర్తిగా డీఫంక్ట్ అయినందున, ఇవి ఎకనామిక్‌గా వయబుల్ కావాలంటే ఎవరైనా లాభార్జనతోనే తీసుకుంటారనే విషయాలను కూడా ఆలోచించి కొత్త పాలసీని తీసుకొచ్చినందుకు ఏ చర్యలైనా తీసుకుంటాము. హరితా హోటల్స్ అవసరం చాలా ఉన్నందున క్లోజ్ అయిన వాటిని ఓపెన్ చేయించడం, కొత్తగా నిర్మాణాలు చేయడం కోసం కావలసిన చర్యలన్నింటిని తీసుకోవడానికి ఏర్పాటు చేస్తున్నాము. గతంలో ఆంజనేయరెడ్డిగారు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు టూరిజం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఆస్తులను బ్యాంకులో తాకట్టు పెట్టి లోన్ తీసుకొని వాటిని డెవలప్ చేసి, ఆ లోన్సను కూడా మొత్తం రీపేమెంట్ చేసి టూరిజం డిపార్ట్‌మెంట్‌కు ఆస్తులను అప్పగించడం జరిగింది. అదే పద్ధతిలో డెవలప్ చేయడానికి కావలసిన పెట్టుబడులను ఏ విధంగా ప్రొక్యూర్ చేయాలనేది ఒక అంశం కాగా, జాతీయ, అంతర్జాతీయ స్థాయి నుండి టూరిజానికి రప్పించడం కోసం అవసరమైన నిధులలో ప్రైవేటు వారు పాల్గొనాలి కాబట్టి, రకరకాలుగా మెగా, మీడియం ప్రాజెక్టులను రూ. 10 కోట్ల నుండి రూ. 1000 కోట్ల వరకైనా వచ్చి పెట్టుబులు పెట్టేవారినందరినీ ఆకర్షించడం కోసం రకరకాల ఇన్సెంటీవ్‌లను కూడా దీనిలో పొందుపరచడం జరిగింది. గౌరవ సభ్యులు కోరినటువంటి కాటేజీలు, బోట్స్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ టూరిజం, హరితా హోటల్స్ వంటి వాటన్నింటి గురించి కూడా.., ఈ పాలసీ కేబినేట్‌లో అమోదం పొంది 3 రోజుల క్రితమే జీ.ఓ ఇచ్చినందున దీనికి అనుగుణంగా సభలో అడిగిన సభ్యులు, అడగని సభ్యులందరికీ రాష్ట్రంలో ఉన్నటువంటి గోదావరి, కృష్ణా, ఇతర రిజర్వాయర్స్, దేవాలయాలన్నింటిని టూరిజం డెవలప్‌మెంట్ కోసం పెద్దెత్తున కార్యక్రమాలు చేస్తున్నాము. మా లక్ష్యం కూడా మొత్తం 5 సంవత్సరాల కాలంలో

వేల కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం ఇన్వెస్టర్లను ఆకర్షించి తద్వారా సుమారుగా 3 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆలోచిస్తున్నాము. ఈ శాసనసభ సమావేశాలు ముగిసిన తదుపరి ఈ ప్రాంతాలన్నింటిని అధికారులతోపాటు ప్రజాప్రతినిధులను తీసుకొని వారి వారి నియోజకవర్గాలలో ఉన్న వాటిని సందర్శించి ఏ విధంగా చేయాలో నిర్ణయించి, ఓపెన్‌గా ఆన్‌లైన్ టెండర్లను పిలిచి నేషనల్, ఇంటర్నేషనల్ పెట్టుబడిదారులను ఆకర్షించి అంతర్జాతీయ స్థాయిలో టూరిజంను అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నందున ముఖ్యమంత్రిగారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందున మీరు అడిగినటువంటి అన్ని సమస్యలను వీలైనంత తొందరలో.., ఎందుకంటే రెవెన్యూ జనరేట్ కావాలంటే టూరిస్టులను ఆకర్షించాలంటే పెట్టుబడులు పెట్టాలి. పెట్టుబడులు పెట్టాలంటే ప్రైవేటు ఇన్వెస్టర్లను ఇన్వాల్వ్ చేయవలసిన పరిస్థితి ఉంది కావున, వీటన్నింటిని క్రోడీకరించి వీలైనంత తొందరగా రాష్ట్రంలో ఉన్న టూరిజం డెవలప్‌మెంట్, ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, మెడికల్ టూరిజంలను పెద్దెత్తున రాష్ట్రానికి తీసుకొచ్చి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, అన్ని అంశాలను అమలు చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ, ముగిస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- సమయం 12 గంటలు దాటిపోయింది. ప్రశ్నోత్తరాల సమయానికి 2 గంటల పైగా తీసుకోని దానిని ముగించుకున్నాము. Question Hour is over. All the remaining questions are deemed to have been answered. Zero Hour mentions.. జీరో అవర్‌కి 30 నిమిషాలు తీసుకోవడం జరుగుతుంది. దీనిలో కొత్త సభ్యులకు ఎక్కువగా అవకాశం ఇవ్వబడుతున్నందున దయచేసి సీనియర్ శాసన సభ్యులు మళ్లీ, మళ్లీ అవకాశం ఇవ్వాలని వేలు చూపించకుండా కొత్త సభ్యులకు అవకాశం ఇవ్వండి.

జీరో అవర్

శ్రీమతి యశస్వినీరెడ్డి మామిడాల:- నాకు ఈరోజు కాలువల్లోని పూడిక తీసే అంశం గురించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి ఎక్కడి కాలువలలో కూడా పూడికను తీయించలేదు. మేము సొంతంగా చాలా కాలువల్లో ఉన్న పూడికలను తీయించడం జరిగినప్పటికీ ఇంకా ప్రతి ఊరిలో ఈ సమస్య ఉన్నది. ఒకవేళ కాలువల్లో పూడిక తీయించకపోవడం వల్ల నీళ్లు వదిలినప్పుడు ఆ వేగంతో వెళ్లడం లేదనేది అందరికీ ఉన్న సమస్య. మన ప్రజా ప్రభుత్వం అధికారంలోవచ్చింది కాబట్టి, ఓఎన్‌ఎమ్ క్రింద కాలువల్లో పూడికను తీయించాల్సిందిగా మీ ద్వారా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను.

మరొక విషయానికి వస్తే.. మొన్న నేను మాట్లాడితే దానికి మీ ప్రభుత్వాన్ని వీళ్ల ఎమ్మెల్యేలే అడుగుతున్నారని అంటున్నారు. అడుగుతాము. ఎందుకంటే 10 సంవత్సరాలు మా ప్రభుత్వమే అధికారంలో ఉండి ఉంటే ఆ తీరు వేరుగా ఉండేది. వారు చేసి ఉంటే ఆ పరిస్థితి అనేది ఉండకపోయేది కదా! దాని గురించి ఆలోచించాలని వారిని కోరుతున్నాను. మీ ప్రభుత్వం అధికారంలో ఉండి చేయలేదు కాబట్టే, ప్రజలు మాకు అధికారాన్ని ఇవ్వడం వల్లనే మేము అడుగుతున్నాము. ఇండ్ల మీద వెళ్లే 11 కేవీ లైన్స్‌ను షిఫ్ట్ చేయడానికి నిధులను విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

మా పాలకుర్తి నియోజకవర్గంలో పాలకుర్తి, కొడగండ్ల మరియు దేవరుప్పలలో ఏదో ఒక మండలానికి డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా గతంలో వారు చేసిన, చేయని విషయాలను ప్రక్కన పెడితే అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో మన ప్రజా ప్రభుత్వం ముఖ్యంగా విద్యా రంగంలో అన్ని ప్రణాళికలకు అనుగుణంగా 40 శాతం మెస్ ఛార్జీలను, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచి ప్రతి చిన్న విషయాలను కన్సిడర్ చేసి వేటిని కూడా వదిలిపెట్టకుండా అమలు చేస్తుంటే ఇంక కూడా లోటు జరిగినట్లు చెడు ప్రచారాలు చేయడానికి తప్ప వారు దేనికి ఓర్చుకోలేకపోతున్నారు. మేము చెయ్యలేనిది వీరు మంచి చేస్తున్నారని సంతోషించకుండా వారికి కళ్లు కుడుతున్నాయి. అక్కడిక్కడ వాళ్లని, వీళ్లని ఎగేసి పంపించడం తప్ప వాళ్లు ఏం చేయడం లేదని నేను ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను.

12.10 మ. వారు అన్ని చేస్తే, మా వాళ్ళు సామాన్లు ఎత్తుకెళ్ళి ఇంట్లో పెట్టుకోలేదు అధ్యక్షా. వారు ఎక్కడైనా బిల్డింగులు నిర్మించి ఉంటే, మేము కూలగొట్టలేదు. ఒకరిని అనే ముందు,

వారు ఒకసారి ఆలోచించాలి. అంటే ఒకరిని క్రిటిసైజ్ చేస్తే వారు సంతోషంగా ఉంటారంటే, we are leaving it up to their wisdom.

ప్రజా ప్రభుత్వం అన్ని చేస్తుంది. ఇది వారు గమనించాలి. ముఖ్యంగా మహిళలను ముందంజలో తీసుకెళుతోంది. నేను ఒక ఊరికి వెళ్ళినప్పుడు, మహిళలు అక్కడికి వచ్చారు. నేను వారిని వడ్డీలేని రుణాలు వస్తున్నాయా మీకు అని అడిగితే, వస్తున్నాయని అన్నారు. నాకు చాలా సంతోషం కలిగింది. వడ్డీలేని రుణాలు ఎవరెవరికి వచ్చాయో చెప్పండి అని అడిగితే, అక్కలు రుణాలు తీసుకుంటారు కానీ, నోరు మాత్రం కదపరు. వడ్డీలేని రుణం తీసుకున్నవారు లేచి చెప్పాలంటే, అందులో ఒకరు లేచి రూ.8లక్షలు పెట్టి హోటల్ పెట్టుకున్నానని, ఒక పెద్దమ్మ బట్టల దుకాణం పెట్టుకున్నానని చెప్పడం జరిగింది. నాకు చాలా సంతోషం కలిగింది. ఈ విధంగా మన ప్రజా ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ఎంతో మంది మహిళలు చిన్న చిన్న చిరువ్యాపారాలు చేసుకుంటున్నందుకు తవు ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ పి. సంజీవ రెడ్డి:- అధ్యక్షా, మాట్లాడేందుకు సమయమిచ్చినందుకు ధన్యవాదాలు. టూరిజంపై నా క్వశ్చన్ ఉండే అధ్యక్షా. అప్పుడు మాట్లాడేందుకు అవకాశం రాలేదు. అందుకు నాకు ఎక్కువ సమయమివ్వాలని ముందే తమరిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సంజీవ రెడ్డి గారూ ఇది జీరో అవర్.

శ్రీ పి. సంజీవ రెడ్డి:- నేను టూరిజంపై మాట్లాడలేదు. నా క్వశ్చన్ ఉంది.

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషం ఆగండి. మీ నియోజకవర్గానికి సంబంధించి గాని, రాష్ట్రానికి సంబంధించి గాని ఒక్కటే ప్రశ్న అడగండి.

శ్రీ పి. సంజీవ రెడ్డి:- టూరిజంపై క్వశ్చన్ లేని వారికి కూడా తమరు మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. నా క్వశ్చన్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని తమరిని కోరడం జరిగింది. ఎందుకంటే, టూరిజం చాలా ముఖ్యమైనది. చాలా దేశాలు రెవెన్యూపై ఆధారపడి ఉన్నాయి. నా నియోజకవర్గంలో నల్లపోచమ్మ టెంపుల్ మహారాష్ట్ర, కర్ణాటక బార్డర్‌లో ఉంటుంది. ఆ టెంపుల్‌కు ప్రతిరోజు దాదాపు రెండు వేల మంది భక్తుల తాకిడి ఉంటుంది. తిరునాలు జరిగేటప్పుడు దాదాపు 2 లక్షల మంది వస్తారు. ఇది మంజీర నది తీరాన వెలసింది. అక్కడ ఐదారు వందల సంవత్సరాల కంటే ముందు నిర్మించబడిన సంగమేశ్వరస్వామి ఆలయం ఉంది. అక్కడ యజ్ఞ, యాగాలు ప్రతిరోజు జరుగుతాయి. అదేవిధంగా మంజీర బ్యాక్ వాటర్ కూడా ఉంది. అయితే దానికి దగ్గరలోనే అటవీ భూమి, వంద ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్కడ డెవలప్‌మెంట్‌కి చాలా స్కోప్ ఉందని నేను మంత్రి గారికి ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. అయితే, Inspectionకి పంపించి మొత్తం డీపీఆర్ పూర్తి చేశారు కాని, కారిడార్ మిగిలిపోయింది. మెదక్ చర్చి 40 కి.మీ., బీదర్‌ఫోర్ట్ దాదాపు 40 కి.మీ.దూరంలో ఉంది. మంజీర పరీవాహక ప్రాంతంలో చాలా టెంపుల్స్ ఉన్నాయి. ఇక్కడ మంచి రిసార్ట్స్‌కు అవకాశం ఉంది. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, బోటింగ్ వాటర్ స్పోర్ట్స్‌కు అవకాశం ఉంది. కాబట్టి కొన్ని నిధులను కేటాయిస్తే, కనీసం రూ.10, 15 కోట్లు కేటాయిస్తే బాగుంటుంది.

మా నియోజకవర్గం చాలా వెనకబడి ఉండడంతో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉంది. అక్కడ ఇండస్ట్రీలు లేవు కాబట్టి, చాలా మంది నిరుద్యోగులు ఉన్నారు. టూరిజం అభివృద్ధి చెందితే, చాలావరకు నిరుద్యోగ సమస్య తీరేటువంటి అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళుతున్నాను. ఈ ప్రాజెక్టుకు చాలా స్కోప్ ఉంది. కాబట్టి, దీనికి డీపీఆర్‌ను పొందుపరిచి ఖచ్చితంగా దీనిని టేకప్ చేయాలని తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఇదొక్క నియోజకవర్గమే కాకుండా ఆందోళ్, నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన విషయం కూడా ఉంది. బసవేశ్వర ఇరిగేషన్ ప్రాజెక్టును టేకప్ చేస్తున్నారు. అది కూడా అట్రాక్టివ్ పాయింట్‌గా ఏర్పడబోతుందని తమద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకుపోతున్నాను. ఇంకొక రిక్వెస్ట్ ఏమిటంటే, క్వశ్చన్ అవర్‌లో మాకు మాట్లాడేందుకు అవకాశం రావడం లేదు. రాకపోతే దానికి తగిన సమాధానం రావడం లేదు. ఎల్‌పీ మినిస్టర్

గారిని కోరేదేమంటే, సంబంధిత మంత్రుల ద్వారా మాకు సమాధానం పంపివ్వగలరని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. నోట్ చేసుకున్న వాటిని తప్పకుండా పరిశీలించే కార్యక్రమం చేస్తాము.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آج میرا ایک بہت ہی اہم مسئلہ ہے صاحب۔ میں خاص طور پر ڈپٹی سی ایم صاحب سے یہ کہنا چاہتا ہوں۔ میں چاہتا ہوں کہ وہ تھوڑا توجہ سے سنیں۔ صاحب! رمضان کا یہ مہینہ ہمارے لئے بہت ہی مقدس مہینہ ہے۔ جب بھی رمضان کے روزے شروع ہوتے ہیں، ہر سال حکومت اس سے پہلے ایک میٹنگ منعقد کرتی ہے۔ سارے محکموں کو بلا کر یہ کہا جاتا ہے کہ رمضان میں مسلمانوں کو کوئی تکلیف نہ ہو۔ اس طرح سے یہ کام کیا جاتا ہے۔ مگر مجھے افسوس کے ساتھ ڈپٹی سی ایم صاحب سے یہ کہنا پڑ رہا ہے کہ کل رات برقی کی سربراہی کا جو حال تھا، وہ سب کے سامنے ہے۔ رات کے بارہ بجے بارش شروع ہوئی تو سارے پرانے شہر کے علاوہ نئے شہر میں بھی، جیسا کہ میرا حلقہ یاقوت پورہ ہے، میرے بازو چندرائن گٹہ ہے، چار مینار ہے، ایسے ہی کاروان، بہادر پورہ، نامپلی وغیرہ ہیں، سب جگہ رات میں جو برقی کی سربراہی منقطع ہوئی تو سحری کے وقت تک بھی بحال نہیں کی گئی۔ اس کے علاوہ ہمارے پاس رمضان کے آخری عشرہ میں طاق راتیں ہوتی ہیں جن میں مساجد میں تراویح کے علاوہ تہجد کی نماز منعقد کی جاتی ہے۔ خاص طور پر مکہ مسجد اور شاہی مسجد حکومت کی نگرانی میں کام کرتی ہیں۔ کل رات شاہی مسجد میں بھی لائٹ بند تھی۔ رمضان سے پہلے محکمہ اقلیتی بہبود نے وہاں پر ایک جنریٹر رکھنے کی بات کی تھی، لیکن وہ لوگ صرف دس دن تک اس جنریٹر کو وہاں پر رکھ کر پھر لے کر چلے گئے۔ رات بھر نمازیں پڑھنے کے لئے مصلیوں کو تکلیف ہوئی۔ ہمیں اس پر بھی غور کرنا چاہئے۔ صبح ساڑھے چار بجے چند علاقوں میں برقی کی سربراہی بحال کی گئی، لیکن چند علاقوں میں ابھی تک بھی برقی کی سربراہی بحال نہیں کی گئی۔ صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ کیا آپ کے پاس کوئی میکانزم ہے یا نہیں۔ اگر بارش ہو تو برقی کی سربراہی کے لئے آپ کے پاس کیا میکانزم ہے؟ یہ ہمیں سوچنے کی ضرورت ہے۔ ایک معمولی بارش میں پورا حیدرآباد پریشان ہو جاتا ہے۔ ساری مسلم قوم رات بھر پریشان تھی۔ سحری سے پہلے ان کو پکانے کے لئے اور آج کے روزہ کے لئے سحری کرنے کے لئے ان کو پریشانی ہوئی۔ اس مجبوری کی حالت میں کل ہمارے پورے ایم ایل ایز، کارپوریٹرس اور کارکن سب فیلڈ پر تھے۔ صاحب! میں آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب سے یہ کہنا چاہتا ہوں کہ اس طرح کام کیسے چلے گا۔ اس کے لئے آپ کو کسی نہ کسی میکانزم کی بہت ضرورت ہے۔ ہماری پارٹی کے فلور لیڈر ہمیشہ کہتے ہیں کہ برقی کی سربراہی کو سدھارنا ضروری ہے کیونکہ ایک معمولی بارش میں یہ مسئلہ پیش آتا ہے۔ تو میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ آپ اس پر خاص توجہ دیجئے۔ اس میں آپ صرف نوٹ مت کیجئے بلکہ کچھ جواب دیجئے جو پبلک سننا چاہتی ہے۔ بہت بہت شکریہ صاحب۔ شکریہ۔

جناب جوپلی کرشنا راؤ(JANAB JUPALLY KRISHNA RAO): محترم ممبر نے جو کچھ مسائل اٹھائے ہیں اور جس تکلیف کے بارے میں بتایا ہے، ہم اس تکلیف کو دور کرنے کے لئے پوری پوری کوشش کریں گے اور متعلقہ محکمہ کو احکامات جاری کریں گے کہ آئندہ اس طرح کی کوئی تکلیف نہ ہو۔ We will take care. Thank you.

శ్రీ జి. వివేక్ వెంకటస్వామి:- చెన్నూర్ నియోజకవర్గంలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఎల్లంపల్లి నుండి 2 టీయంసీల నీటిని విడుదల చేయాలని మంత్రి గారిని కోరడం జరిగింది. గత సంవత్సరం ఎల్లంపల్లిలో 8 టీయంసీల నీరు నిలవ ఉండగా, ఈ సంవత్సరం 12 టీయంసీల నీరు నిలవ ఉంది. రెండు టీయంసీల నీటిని త్వరగా విడుదల చేస్తే పంటలను కాపాడుకోవడం జరుగుతుంది. దీనికి సంబంధించి త్వరగా ఆదేశాలివ్వాలని తమ ద్వారా ఇరిగేషన్ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. దుబ్బాక నియోజకవర్గంలో ముఖ్యంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మ నుండి కాలవ ద్వారా సాగునీరు వస్తాయి. 10th, 11th, 12th, 13th ప్యాకేజీలు ఉంటాయి. అందులో ఉప్పరపల్లి కెనాల్, శంకరంపేట కెనాల్, రామాయంపేట కెనాల్, సిద్ధిపేట కెనాల్స్‌కు సంబంధించి మెయిన్ కాలవలు తవ్వడం జరిగింది. మెయిన్ కాలవలు పూర్తయ్యాయని, చిన్న పిల్ల కాలవలను కూడా త్రవ్వుతారనే ఆశతో చాలా మంది రైతులు నాట్లు వేసుకున్నారు. ఆ పిల్ల కాలవల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. కాలవలో నుండి నీరు పారుతున్నాయి కాని, బాటిల్‌నెక్స్ లాగా అక్కడక్కడ డిస్టర్బ్ అవుతోంది. అధికారులతో పురమాయించి తక్కువ బడ్జెట్‌తో.., చాలా గ్రామాలు చెరువులు, కుంటల్లో నీరు నింపుకోవడానికి చాలా మంచి అవకాశం సార్. దీనిని దృష్టిలో పెట్టుకొని మెయిన్ కెనాల్ నుండి సబ్ కెనాల్‌కు వాటర్ పోయే విధంగా 15 రోజుల్లో పూర్తి చేస్తే బాగుంటుంది. కొన్ని వందల, వేల ఎకరాలు పంటలు ఎండిపోతున్నాయి.

12.20 మ. దుబ్బాక మండలం, అచ్చుమాయపల్లి, పోతారం మధ్యలో మా రైతులే స్వయంగా డబ్బులు వేసుకొని, బ్లాస్టింగ్ చేసుకొని, మిషన్లు పెట్టుకొని, టిప్పర్లు పెట్టుకొని కాల్వలు త్రవ్వుకుంటున్నారు. దానికి కూడా మీ డిపార్టుమెంట్ సహకరించడం లేదు. మరి నిన్న రాత్రి త్రవ్విన కెనాల్ మట్టిపోస్తే కూడా కొట్టుకొని పోయింది. దాన్ని పునఃనిర్మించుకోవాలంటే వాళ్ళ వల్ల కావడం లేదు. నిన్న గౌరవ మంత్రి గారిని కూడా కలిశాను. అధికారులతో మాట్లాడారు. ఇప్పటి వరకు కూడా

మేధా కన్‌స్ట్రక్షన్ కంపెనీ/ ఏజన్సీకి పనులు ఇచ్చారు. వాళ్లు పట్టించుకోవడం లేదు. అధికారులు తన్నులాడుతున్నారు కానీ ఎక్కడా కూడా పనులు అవడం లేదు. దయచేసి జిల్లా స్థాయిలో మీటింగ్ పెట్టి ఏ కాల్వలో ఎక్కెడెక్కడ ఏ సమస్యలు ఉన్నాయో చూసి పూర్తి చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని, డిపార్టుమెంట్‌ను కోరుతున్నాను.

ఇంకొక చిన్న విషయం అధ్యక్షా. కరెంట్ మోటర్లు కాలిపోతున్నాయి, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి, మళ్లీ కరెంట్ పోల్స్ సరిగ్గా ఇవ్వడం లేదు. డిపార్టుమెంట్‌కు ఫోన్ చేస్తే మా స్టోర్‌లో మెటీరియల్ లేదని అంటున్నారు. స్టోర్‌లో మెటీరియల్ లేదని అనడం వల్ల వైర్ కావాలన్నా, ట్రాన్స్‌ఫార్మర్ కావాలన్నా, చిన్న చిన్న ఫ్యూజులు కావాలన్నా, కరెంట్ పోల్స్ కావాలని ఏ సబ్ స్టేషన్‌కి ఫోన్ చేసినా, ఏ అధికారికి ఫోన్ చేసినా స్టోర్స్‌లో మాకు బడ్జెట్ లేదు, మెటీరియల్ లేదని చేతులెత్తేస్తున్నారు. మరి చాలా గ్రామాల్లో రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం డీడీలు కట్టారు. ఆ డీడీలు కట్టిన వాటికి ఇప్పటికీ కూడా వందల వేలల్లో డీడీలు పెండింగ్‌లో ఉన్నాయి. కట్టిన వాటికి కూడా ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం లేదు. లైన్ చేయడం లేదు. ఇటువంటి చాలా సమస్యలున్నాయి.

ఇంకొక చిన్న విషయం సార్. మా దుబ్బాక టౌన్‌లో ఒకే ఒక మున్సిపాలిటీ ఉంటుంది. గతంలో మేము టియుఎఫ్ఐడిసిలో రూ.20కోట్లకు శాంక్షన్ ఇస్తే మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ 20కోట్లు క్యాన్సిల్ చేశారు. దానికి వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, టౌన్ హాల్, రోడ్లు వంటి అన్నింటికీ కూడా మేము ప్రొసీడింగ్‌లో ఇచ్చిన తరువాత కూడా క్యాన్సిల్ చేశారు. దయచేసి ఈ మూడు విషయాల మీద తొందరగా పరిశీలించి మా అన్ని మండలాలకు నీరు అందించే విధంగా, సబ్ కాల్వలను పూర్తి చేసే విధంగా, కరెంట్‌కు సంబంధించి, రైతులకు సంబంధించి, టియుఎఫ్ఐడిసి సంబంధించిన తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా సంబంధిత మంత్రులను, అధికారులను కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ:- ధన్యవాదాలు అధ్యక్షా, మా ఇందూర్ మండలంలో వెయ్యి సంవత్సరాల చారిత్రాత్మక కట్టడమైన రఘునాథ ఆలయం నేడు శిథిలావస్థలో ఉంది. మీ ద్వారా కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రముఖమైన ఆలయాలు వేములవాడ రాజన్న దేవాలయం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, ఇంకా తెలంగాణలో ఉన్న అనేక దేవాలయాల లాగానే చారిత్రాత్మక వైభవానికి చిహ్నంగా, ఆధ్యాత్మిక చింతనకు ఆనవాలుగా ఉన్న ఈ ఖిల్లా రామాలయంలోని రాముల వారిని దర్శించుకోవడానికి ఉత్తర తెలంగాణలోని ప్రజలు, మహారాష్ట్ర మరియు ఇతర జిల్లాలలోని వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఒకనాడు ఎంతో అంగరంగ వైభవంగా ధూపదీప నైవేధ్యాలతో పూజలకు శ్రీరామస్వామి కళ్యాణోత్సవాలు ఎంతో ఘనంగా జరిగేవి. అలాంటి దేవాలయం నేడు శిథిలావస్థలో ఉందని మీ ద్వారా మరొకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇకపోతే ఇందూర్ పట్టణంలో ఉన్న రఘునాథ స్వామి ఆలయానికి ఒక ఘనమైన చరిత్ర ఉంది. అది ఈ రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆనాడు రాష్ట్రకూటుల వంశానికి చెందిన ఇంద్రుడు క్రీ.శ 914-28 మధ్య కాలంలో ఇందూర్‌ను పాలించినప్పుడు ఆ కోటను నిర్మించడం జరిగింది. 400 సంవత్సరాల క్రితం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ గురువర్యులైన సద్గురు సమర్థ్ రామ్‌దాస్ మహారాజ్ గారు ఆ ఆలయం నిర్మాణం చేయడం జరిగింది. ఈ దేశంలో మొఘలులు వచ్చిన తరువాత ఏ రకంగానైతే హిందు దేవాలయాలను ధ్వంసం చేశారో , అదే విధంగా 1862 సంవత్సరంలో నిజాం నవాబ్ అక్కడున్న కోటను కేంద్ర కారాగారంగా మార్చి అక్కడ దేవాలయంలో పూజలు నిషేధించి ఖైదీలతోబాటు రాముల వారిని కూడా బంధీ చేయడం జరిగింది. ఇది ఎంత దుర్భరమైన చర్యనో, దుర్మార్గమైన చర్యనో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ విమోచన కోసం పోరాటం చేసిన దాశరథి కృష్ణమాచార్యులు, మట్టకొండ అల్వార్ స్వామి వారు వంటి మహనీయులు ఎందరో ఆ ఖిల్లా జైలులో బంధీలుగా ఉంటూనే తమ రచనల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచి నిజాం తెలంగాణ విమోచన కోసం పని చేసిన దాశరథిగారు రాసిన

'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అనే పదాలు ఈ రోజు కూడా 8వ గదిలో గోడల మీద రాసి పెట్టి ఉన్నాయి. ఎత్తైన ప్రదేశంలో కుర్నా పీఠంపైన సాక్షాత్తు సీతారాములవారు ప్రత్యక్షమై భక్తులకు దర్శనమిస్తూ, మనకు కనిపిస్తారు. పవిత్రమైన కోనేరు, ధ్యాన మందిరం, సీతారామ కళ్యాణ వేదిక ఇలా దాదాపు అరవై ఎకరాల విస్తీర్ణంలో రఘునాథ ఆలయం కట్టబడి ఉన్నది. ఇది పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ రోజు శిథిలావస్థలో ఉంది. ఇలాంటి వెయ్యి సంవత్సరాల చరిత్ర గల కోట, వందల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన దేవాలయం, దాశరథి మట్టకొండ అల్వార్‌స్వామి వారిని, తెలంగాణ విమోచన పోరాట యోధులు ఎందరో మహనీయులు గడిపిన ప్రదేశాన్ని, ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఏమి కావాలో మాత్రం స్పష్టంగా అడగలేదు.

శ్రీ విజయుడు:- అధ్యక్షా, మొదటిసారి మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. జోగులాంబ తల్లి ఆశీస్సులతో, మా అలంపూర్ ప్రజల దీవెనలతో ఈ అసెంబ్లీకి వచ్చాను. నన్ను అసెంబ్లీకి పంపించిన అలంపూర్ ప్రజలకు పేరు పేరున హృదయపూర్వక పాదాభివందనలు చేస్తున్నాను.

అలంపూర్ జోగులాంబ తల్లి దేవాలయం రాష్ట్రంలో ఏకైక శక్తి పీఠం. అలంపూర్ దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయవల్సిందిగా మా జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారిని కోరుతున్నాను. అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు, ఉద్యోగస్తులకు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌లో ఆరోగ్య శ్రీని వర్తింప చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా, నా నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. అక్కడున్న రోడ్లకు పెద్దఎత్తున నిధులను మంజూరు చేసి వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరిన జోగులాంబ అమ్మవారి శక్తి పీఠాన్ని తప్పకుండా అభివృద్ధి చేసే కార్యక్రమం చేపట్టబడుతుంది. మిగతా అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ తూడి మేఘా రెడ్డి: అధ్యక్షా, ధన్యవాదాలు. మన రాష్ట్రంలో మున్సిపాలిటీలకు సంబంధించి ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను 25% డిస్కౌంట్‌తో ఈ నెల ఆఖరు వరకు పెట్టాము. ఈ స్కీమ్‌కు సంబంధించిన ప్లాట్ ఓనర్లు కానీ, వాళ్ళ పిల్లల చదువులకు అమ్ముకోవడానికి కానీ, ఇళ్ళు కట్టుకోవడానికి పర్మిషన్ లేక చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్నారు. ఆ పర్మిషన్ ఇచ్చినందుకు ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ మార్చి నెలాఖర్లో ప్రభుత్వ ఉద్యోగులు కానీ, ఇన్‌కమ్ ట్యాక్స్ అస్సెసీస్ కానీ కొంచెం ట్యాక్స్ కట్టవలసి ఉంటుంది కాబట్టి, ఆ స్కీమ్‌ను ఏప్రిల్ నెలాఖరు వరకు అంటే ఒక నెల పొడిగిస్తే వారందరికీ పర్మిషన్ తీసుకోవడానికి ఈజీగా ఉంటుంది. దానితోబాటు ఈ హైదరాబాద్ జిహెచ్ఎంసీలో ఓటిఎస్ స్కీమ్ ఇచ్చారు. ఆ స్కీమ్‌ను కూడా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోన్ని మున్సిపాలిటీలకు కూడా ఇస్తే అది కూడా అందరూ ఉపయోగించుకుంటారు కాబట్టి ఆ విషయాన్ని కూడా మన ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

దానితోపాటు వనపర్తి నియోజకవర్గంలో కెనాల్స్‌కు సంబంధించి డి-ఏ, డి-5 బుద్దారం రైట్ కెనాల్, ఘనపురం రైట్ కెనాల్‌కు సంబంధించిన కెనాల్స్ అన్నింటిలో ఎండా కాలంలో టెయిలెండ్ వరకు వాటర్ పోవడం లేదు కాబట్టి, ఆ సిల్ట్ తీసేసి జంగిల్ క్లియరెన్స్ చేసే అంశాన్ని గౌరవ మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా, పెబ్బేరు కొత్త రెవెన్యూ డివిజన్ అడిగాము. కొన్ని మండలాలు అడిగాము వాటిని కూడా కొన్ని కన్సిడర్ చేయమని అడుగుతూ, వనపర్తి నియోజకవర్గంలో బైపాస్ రోడ్డు గానీ, ఖాన్ చెరువు పెద్దగూడెం, నవాయిగూడెనికి సంబంధించిన కెనాల్‌కు ఫారెస్ట్, రెవెన్యూ ఇష్యూ ఉంది. దాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

దానితోబాటు, జెఎన్‌టియూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన పన్నెండు స్కూల్స్ ప్రైవేట్ ఆర్గనైజేషన్‌లో ఉన్నాయి. దానికి సొంత భవనాలు చేయాలని కోరుతున్నాను. దానితోపాటు ఒక్క ముఖ్య విషయం ఎంటంటే.., మా డెప్యూటీ సియం గారు ఇక్కడ ఉన్నారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల హైడ్రా ఆపరేట్ చేస్తున్నారు. వనపర్తిలోని పెబ్బేర్ సంత ఆసియా ఖండంలోని అతి పెద్ద సంత. దాని భూమి మీద కొంత మంది కబ్జా పడి

కబ్జా చేశారు. దానితోపాటు వనపర్తిలోని టెంపుల్ ల్యాండ్ కబ్జా అయింది.

12.30 మ. వనపర్తి జిల్లాకు సంబంధించి చాలా సమస్యలు వున్నాయి. గౌరవ మంత్రివర్యులకు రాతపూర్వకంగా ఇస్తాము. అన్ని పనులను చేయాలని కోరుకుంటున్నాను, థాంక్యూ.

శ్రీ జూపల్లి కృష్ణారావు:-గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు:- ధన్యవాదాలు అధ్యక్షా. పినపాక నియోజకవర్గం, కరిగూడెం మండలంలోని పులుసుబొంత ప్రాజెక్టు చాలా కాలం నుంచి పెండింగ్‌లో వుంది. గతంలో కూడా అనేకసార్లు చెప్పడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పులుసుబొంత ప్రాజెక్టుకు సంబంధించి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు గారికి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారికి ఈ విషయం తెలుసు. ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకెళ్లాం. వర్షాధారంపైన పంటలు పండించే మండలం కరిగూడెం మండలం, పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం, ఆదివాసీలు వున్న ప్రాంతం, పేద రైతులున్న ప్రాంతం. సరైన రిజర్వాయర్లు గాని, చెరువులు గాని లేవు. వర్షాధారంపై ఆధారపడ్డ ఈ మండలానికి పులుసుబొంత ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని గతంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాం, సానుకూలంగా స్పందించారు. పులుసుబొంత ప్రాజెక్టుకు నిధులను మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. నెలరోజుల ముందువరకు ఫోర్త్ సిటీ అనే వాళ్లం. ఇప్పుడు అది ఫ్యూచర్ సిటీ అంటున్నాము. ఏడు మండలాలు, 54 గ్రామాల పరిధిలో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. మహేశ్వరం, కందుకూరు, యాచారం, మంచాల్, ఇబ్రహీంపట్నం, కడ్తాల్, ఆమన్‌గల్ ఈ ఏడు మండలాలు దీంట్లో 54 గ్రామాలను తీసుకుంటామని ప్రకటించారు. బీఆర్ఎస్ హయాంలో ఏడు మండలాల్లో నాలుగు మండలాలలో దాదాపు రూ.1,500 కోట్లు పెట్టి 14 వేల ఎకరాల భూమిని సేకరించాము. నాకు అర్థమైంది ఏమిటంటే, బీఆర్ఎస్ హయాంలో సేకరించిన భూమి వరకే ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నారని అర్థమవుతోంది. ఇక్కడున్న గ్రామస్తులందరూ ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు కందుకూరు మండలం 30, 40 సంవత్సరాల నుంచి ఒక్కటిగా వుంటే 35 గ్రామ పంచాయతీల్లో 26 గ్రామ పంచాయతీల్లో ఫ్యూచర్ సిటీ అంటున్నారు. మిగిలిన 9 గ్రామ పంచాయతీలు అవి నెదనూర్, జైత్వారం, బాచుపల్లి, పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, దౌలత్‌గూడ, పెద్దమ్మతండా. ఈ గ్రామాల ప్రజలంతా ఆందోళన చెందుతున్నారు. రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీ బాగా అభివృద్ధి చెందితే మేమంతా దీపం చుట్టూ చీకటిలా మా పరిస్థితి అవుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వానికి నా విన్నపం ఏమిటంటే, సేకరించిన భూమి వరకే ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఈ ఏడు మండలాలను ఫ్యూచర్ సిటీగా ప్రకటించాలని ఆటోమేటిక్‌గా ఆ మండలాలన్నీ అభివృద్ధి చెందడానికి అవకాశం వుంటుందని అక్కడున్న ప్రజలందరూ ఆశిస్తున్నారు కాబట్టి దాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ఎందుకంటే డ్రోన్ ద్వారా సర్వే చేస్తూ ఎక్కడెక్కడైతే భూమి వుందో అక్కడ మాత్రమే భూమిని తీసుకున్నట్లు సమాచారం వుంది. దయచేసి దీనిని పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం ఏ ప్రాతిపదికలో తీసుకుందో కూడా అర్థం కావడంలేదు. గూగుల్ మ్యాప్ పెట్టి డ్రోన్ ద్వారా సర్వే చేసి తీసుకున్నారు, అట్లా కాకుండా ఒక ప్రాతిపదికన అన్ని మండలాలు, అన్ని గ్రామాలను కలిపి తీసుకుంటే అక్కడ వున్న వాళ్లకు ఆందోళన లేకుండా వుంటుందని మరొక్కసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సిటీకి గతంలో HMDA విధివిధానాలుండేవి, ఇప్పుడు వాటి విధి విధానాలను కచ్చితంగా చెప్పాలి.

రెండవ అంశం–ఫ్యూచర్ సిటీకి కొంగర్‌కలాన్ నుంచి 300 ఫీట్ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వేస్తామని అంటున్నారు. నిజానికి ఈ రోడ్డు అవసరం లేదు, ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ భూముకి ఇరువైపులా శ్రీశైలం హైవే వుంది, నాగార్జున సాగర్ రోడ్డు వుంది. అదేకాకుండా

200 ఫీట్ల రోడ్డును ఇదివరకే నిర్మించాము, పెద్ద రోడ్డు వేశాము. ఈ భూమికి చుట్టూ 10, 15 రోడ్లు వున్నాయి. అన్నీ కూడా డబుల్ రోడ్లు కావాలంటే ఆ రోడ్లను అభివృద్ధి చేయండి. 300 ఫీట్ గ్రీన్ ఫీల్డ్ అవసరం లేదు, దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. అదేకాకుండా 10, 15 వేల ఎకరాల భూమిని సేకరించాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి వుందని అక్కడ ప్రచారం జరుగుతోంది, ఇప్పటికే 2,500 ఎకరాల భూమికి నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రభుత్వం దగ్గర ఇప్పటికే 14,000 ఎకరాల భూమి వుంది. యాచారం మండలంలో ఒక గ్రామాన్ని తీసుకున్నారు, నా నియోజకవర్గంలో మూడు గ్రామాలను తీసుకున్నారు. ఉదాహరణకు తిమ్మాపూర్, ఇది కిషన్‌రెడ్డిగారి గ్రామ పంచాయతీ. ఇక్కడ 600 ఎకరాలు తీసుకున్నారు. మొండిగౌరెల్లిలో 800 ఎకరాలు, తిమ్మాయిపల్లిలో 800 ఎకరాలు, రావిర్యాలలో 300 ఎకరాలు.. ఇట్లా మొత్తం మళ్లీ 3000 ఎకరాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పటికే 14,000 ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో వుంది. కాబట్టి ఈ భూ సేకరణను విరమించాలని కోరుతున్నాను. ఇదే కాకుండా 15,000 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరిస్తుందని పబ్లిసిటీ చేస్తున్నారు. దయచేసి భూములను సేకరించకుండా వుంటే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు ముఖ్యంగా 15 నెలల నుంచి వున్న ఒక సమస్య పరిష్కారం అయింది. దాంట్లో మీ కృషి కూడా వుంది, రాష్ట్ర ప్రభుత్వ కృషి ఉంది. 15 నెలల నుంచి మీరు, గౌరవ ముఖ్యమంత్రిగారు, రాష్ట్ర ప్రభుత్వం అందరూ కృషి చేయడంతో టి.టి.డి. లెటర్ల సమస్య పరిష్కారమయ్యింది. ఎమ్మెల్యేలంతా చాలా ప్రశాంతంగా వున్నారు. దీనికి కృషి చేసిన మీకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన చంద్రబాబు నాయుడుగారికి, పవన్ కళ్యాణ్‌గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా...

(అంతరాయం)

అధ్యక్షా నేను ప్రశాంతంగా వున్నాను. ప్రతి నియోజకవర్గంలో ప్రతి శాసన సభ్యుడు ఎదుర్కొన్న సమస్య టి.టి.డి లెటర్స్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారిని మీరు ప్రత్యేకంగా వెళ్లి కలిశారు. ప్రతి ఎమ్మెల్యేకు వందల కొద్దీ ఫోన్లు వస్తున్నాయి.

(అంతరాయం)

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు అని చెప్పాను కదా... మీరు మారరు, మారేటట్లు లేరు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ గారికి, లోకేష్ గారికి, ప్రత్యేక ధన్యవాదాలు.

రెండవది-గడిచిన సంవత్సరం సిడిఎఫ్ నిధులు రాలేదు. ఈ సంవత్సరం అయినా ఇస్తారా, ఇవ్వరా? మూడవది- ఆర్మూర్...

(అంతరాయం)

విమర్శించుకునేందుకు గంటలు, గంటలు మాట్లాడుతారు. మీరు ఇంత తిన్నారు, మీరు ఇంత తిన్నారు.. నాలుగు నిమిషాలు ప్రజల గురించి మాట్లాడితే ఇంత నొప్పి ఎందుకు అవుతుంది? లక్షల కోట్ల అప్పు చేశారని మీరు అంటారు. గంటల కొద్ది చేస్తారు. తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి చెబుతున్నాను. ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చింది. లెటర్లు ఎందుకు అడుక్కుంటున్నారని రాశారు. ముఖ్యమంత్రిగారే వెళ్లి కలిశారు, ముఖ్యమంత్రిగారే లెటర్ రాశారు. మళ్లీ ఒక సమావేశంలో .. మన దగ్గర YTD వుంది, టి.టి.డి లెటర్ ఎందుకు అడుక్కోవడమని అంటున్నారు. ఒరిస్సా వాళ్లు మన యాదగిరి గుట్టకు వస్తున్నారు, వేములవాడ రాజన్న ఆలయానికి వస్తున్నారు. ఈ ధర్మం, ఈ మతం ఒకరికి సంబంధించింది కాదు. ఈ రాష్ట్రం వాళ్లు ఆ రాష్ట్రానికి వెళతారు, ఆ రాష్ట్రం వాళ్లు మన రాష్ట్రానికి వస్తారు. ఇట్లా అంటే వాళ్లకు కారం నీళ్లు పోసినట్లు వుంటుంది లెటర్లు ఎందుకిచ్చారని. దయచేసి ఇట్లాంటి మాటలు మాట్లాడకూడదు.

ముఖ్యంగా 15 నెలలు అయింది. ముఖ్యమంత్రిగారు, మంత్రులు ఆ పదాన్ని మానివేయండి. అప్పులు, అప్పులు, అప్పులు... రాష్ట్రం అప్పులపాలైందని ప్రజలకు అర్థమైపోయింది. ప్రతి రోజు ఏ మంత్రి ఏ సమావేశంలో వున్నా అప్పుల గురించి మాట్లాడుతున్నారు, రాష్ట్ర ప్రజలు నిరుత్సాహపడుతున్నారు. ఇప్పట్లో కొన్ని పథకాలు రావని చాలా మందికి అర్థమైంది. రోజూ చెప్పాల్సిన అవసరం లేదు. నారాయణ కాలేజీ, చైతన్య కాలేజీలు ఫలితాలకు సంబంధించి నెంబర్-1, నెంబర్-1 అన్ని

చెప్పుకున్నట్లుగా ఇలా మీరు రోజూ అప్పుల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. రోజూ ఇదేనా అధ్యక్షా? అందరికీ అర్థమైపోయింది. ఇన్ని లక్షల కోట్ల అప్పుందని ప్రజలకు అర్థమైంది, ఇప్పట్లో వాళ్లు చెప్పినవేవీ రావని అర్థమైంది. రోజు అట్లా అంటే పెట్టుబడిదారులు రారు, కంపెనీలు రావు, రియల్ ఎస్టేట్ వాళ్లు ఇన్వెస్ట్ చేయరు. ఇది కూడా ఆలోచించండి, రెండు వైపులా ఆలోచించండి. ఆ అప్పు ఒక్క రోజులో తీరేది కాదు. తరువాత ఎట్లైన తీరుద్దాము, లేకపోతే భూములు అమ్మేద్దాము. నాలుగు వందలు కాకపోతే నాలుగు వేల ఎకరాలు అమ్మేద్దాము అయిపోతుంది. సమస్య అది కాదు. నా సమస్య ప్రొటోకాల్ తమరి దృష్టికి తీసుకువచ్చాను, మా ఇంఛార్జ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చాను.

12.40 మ. నా సమస్య ప్రొటోకాల్ అధ్యక్షా. మీ దృష్టికి మరియు గౌరవనీయులైన ఇంచార్జ్ మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చాను. గౌరవనీయ మంత్రివర్యులు కలెక్టర్ గారికి కూడా ఫోన్ చేయడం జరిగింది. మేము పోకున్నా గానీ కొబ్బరికాయ కొడుతున్నారని, foundation stone వేస్తున్నారని అక్కడి అధికారులు అంటున్నారు. మీరు వెళ్లకున్నా ఎలా వేస్తున్నారని నేను అధికారులను అడగడం జరిగింది. అంటే వాళ్లు ఏమని అంటున్నారంటే, రెండు మూడు సార్లు ఓడిపోయాడు పాపం, ఇంటికి వెళ్లి ఫోన్ చేస్తున్నారు అని అంటున్నారు. అధ్యక్షా, ఇది నా identityకి సంబంధించినది. ప్రజలు నాకు ఓట్లు వేసి నన్ను గెలిపించారు. ప్రభుత్వ కార్యక్రమాలన్నీ అతనే నిర్వహిస్తుంటే, ఇది జరగకూడదని గౌరవనీయ ఇంచార్జ్ మంత్రివర్యులు కలెక్టర్ గారికి ఫోన్ చేయడం జరిగింది. కానీ, కలెక్టర్ గారు ఏమని అంటున్నారంటే, మేమైతే అధికారులు పోకుండా చేస్తున్నామని అంటున్నారు. అట్ల అన్నప్పుడు పిచ్చి ఆసుపత్రిలో వేయండి. ప్రభత్వ అధికారులు లేరు, మంత్రిగారు, కలెక్టర్ గారు లేకపోయినప్పుడు... ఒకటి అధ్యక్షా. ఎర్రగడ్డలో ఆసుపత్రి ఉంది, వేయండి. కాదూ, ఇక్కడ 294 మందికి సరిపడా సీట్లు ఉన్నాయి, ఓడిపోయిన అందరినీ కూడా కూర్చుండబెట్టండి.

ఇప్పుడు గౌరవనీయ మంత్రివర్యులు చెబుతున్నారు. నేను అందరి గురించి చెబుతున్నాను. ముఖ్యంగా నా ఆర్మూర్ నియోజకవర్గం గురించి చెప్పాలని అనుకుంటున్నాను. ఉత్తర తెలంగాణలో ఒకటే Special Economic Zone ఉంది. అధ్యక్షా, నేను బ్రతిమిలాడుతున్నాను. మాకు కూడా రక్తం మరుగుతున్నది అధ్యక్షా. ముఖ్యమంత్రి గారికి మరిగినట్లు మాకు రక్తం మరుగదా. మేము ఊరికనే రాలేదు ఇక్కడికి. మేము కూడా అడవిలకెలి వచ్చినాం. కూర్చున్న సీటు ఊకూకినే రాలేదు. ముఖ్యమంత్రి గారికి ఒక్కడికే రాలేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, జీరో అవర్ పెట్టింది వారి నియోజకవర్గంలో గానీ, ఇంకా ఏదైనా సమస్య ఉంటే, ఆ ఒక్క సమస్యను చెబితే ప్రభుత్వం నోట్ చేసుకొని దానిని పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తుంది. జీరో అవర్‌లో సమస్యను పక్కకు వదిలిపెట్టి రాజకీయాలు ఆవేశంగా మాట్లాడుకొని, లేకపోతే ఇంకో రకంగా ఏదో చేయాలని అనుకుంటే జీరో అవర్ ఉద్దేశమే పక్కకు పోతుంది. గౌరవ సభ్యులకి నేను విజ్ఞప్తి చేసేది ఏమంటే, గట్టిగా ఆవేశపడి అరిస్తే సమస్యలు పరిష్కారం కావు అధ్యక్షా సభలో. వారు చెప్పాలనుకున్నది ఏమైనా ఉంటే చెప్పమనండి. వారు ఆవేశంగా మాట్లాడాలని అనుకుంటే అంతకంటే ఆవేశంగా మాట్లాడేవారు చాలామంది ఉన్నారు ఇక్కడ. That is not the solution. సమస్యను ప్రభుత్వం దృష్టికి, సభ దృష్టికి తీసుకొని వస్తే, దానికి పరిష్కారం ఏమిటనేది మంత్రిగారు చెబుతారు. కనీసం సభ decorum maintain చేయాలి.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరు ఓడిపోయిన వారిని తీసుకువచ్చి కూర్చోబెట్టారా? మీరేమైన ఓడిపోయిన వారిని తీసుకువచ్చి కూర్చోబెట్టారా? సభ గురించి తెలియకుండ మాట్లాడితే ఎట్లా? పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ఈ రన్నింగ్ కామెంటరీ ఏమిటిదీ? ఏం మాట్లాడుతున్నారు? ఏమండీ దీనికో పద్ధతి ఉంది. ఓ పద్ధతి ఉంది. సభ్యుడు కొత్తగా వచ్చాడు. ఏం మాట్లాడాలో ఆయనకు చెబుతున్నాను. మీరు కూడా అలా మాట్లాడితే ఎట్లా? మీరేమైనా గతంలో ఇలాగే చేశారా? That is not correct, all the time I have been watching you. సార్ ఇది, సభ నడుపుకోవడం ఇది పద్ధతి కాదు. సభ హుందా తనాన్ని, గౌరవాన్ని కూడా కాపాడుకోవాలి. మైక్ దొరికిందని ఆవేశపడి మాట్లాడి

రన్నింగ్ కామెంటరీ చేసుకొంటూ కూర్చుంటే, that is not correct let us debate it seriously. సభ్యులు ఆయన సమస్య ఏమి చెబుతారో చెప్పమనండి. మంత్రులు నోటు చేసుకుంటారు, చేస్తారు. ఎగతాళి మాట్లాడుకోవడానికి కాదు వచ్చింది ఇక్కడికి.

మిస్టర్ స్పీకర్:- పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ.. ఎందుకూ ప్రతి విషయంలో ఇన్‌వాల్వ్ అవుడు, running commentary చేసుడు. దయచేసి సభా మర్యాదను కాపాడండి. ప్లీజ్ కూర్చోండి, ప్లీజ్ కూర్చోండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. రాకేష్ రెడ్డి గారు దయచేసి మీ నియోజకవర్గంలో ఉన్న సమస్య మాత్రం చెప్పండి.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి :- అధ్యక్షా, నేను ఎక్కడ ఏమీ అనలేదు. టి.టి.డి.కి ధన్యవాదాలు చెప్పాను. ఇంతకుముందు శ్రీధర్‌బాబు గారు ఏమన్నారంటే, ఒక సమస్య మీ నియోజకవర్గానిది చెప్పండి, ఒక సమస్య రాష్ట్రానికి సంబంధించి చెప్పమని అన్నారు. నేను రాష్ట్రానికి సంబంధించి ఒకటి మాట్లాడాను. అది రాష్ట్రానికి అంతటికీ పనికి వస్తుంది. నేను పారిశ్రామిక వేత్తను. రాష్ట్రం గురించి మాట్లాడుతున్నాను అధ్యక్షా, పార్టీ గురించి మాట్లాడటం లేదు. నేను ఏమని అంటున్నానంటే, రోజూ అప్పులు, అప్పులు, అప్పులు అని ప్రతి మంత్రి అంటుంటే అనవద్దు అని అంటున్నాను.

రెండవది – ప్రొటోకాల్ విషయం అధ్యక్షా. ఈ విషయంలో గౌరవనీయ మంత్రిగారు స్పందించారు, కలెక్టర్ గారు కూడా చెప్పారు. మంత్రిగారు చెప్పినా, కలెక్టర్ చెప్పినా అధికారులు లేకున్నా. అధికారులు అక్కడ ఉంటలేరు సమావేశంలో. అయినాగానీ గ్రామ పంచాయతీలకు కొబ్బరికాయలు కొట్టడం. లేకపోతే సమీక్షలు... నేను ఏమంటున్నానంటే అధ్యక్షా. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు అధ్యక్షా. మేము ఏమంటున్నా మంటే, మాకు కూడా రక్తం మరుగుతదనే చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారి భాష.. మాకు కూడా రక్తం మరుగుతది అధ్యక్షా. మేము కూడా ప్రజల ద్వారా గెలిచి వచ్చాము. నేను ఏమంటున్నా, అట్లాంటివి ఏమైనా ప్రత్యేకమైన చట్టం తీసుకువచ్చి ఓడిపోయిన వారిని, ఎట్లైనా సీట్లు ఉన్నాయి అధ్యక్షా, కూర్చుండబెట్టమని అంటున్నాను.

ఇప్పటికీ పదిసార్లు చెప్పాను. మీరు దీనిమీద యాక్షన్ తీసుకోండి. నా నియోజకవర్గంలో చాలామంది బీడి కార్మికులు ఉన్నారు, ఒక apparel park అడిగాను. బాగా gulf migrants ఉన్నారు. ఒక Skill Development Centreను అడిగాను. SEZ ఉత్తర తెలంగాణలో ఒకటే ఉంది. ఉత్తర తెలంగాణలో Special Economic Zone అని లక్కంపల్లిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి రెండుసార్లు స్విట్జర్‌ల్యాండ్ వెళ్లి రెండు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారు. అట్లాంటి Special Economic Zoneలో కొన్ని అగ్రి బేస్డ్ , కొన్ని రూరల్ బేస్డ్, Textile park లాంటి వాటికి కొన్ని ప్రత్యేకమైన రాయితీలు(special incentives) ఇచ్చి, tax rebate ఇచ్చి, అక్కడికి పరిశ్రమలు తీసుకువస్తే గ్రామాలల్లో ఉంటున్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించినవారం అవుతాము. గ్రామాల్లో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు డ్రగ్స్‌కి బానిసలవుతున్నారు. కాబట్టి, దయచేసి ఒకసారి పరిశీలించాలని మీద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

12.50 మ. **SRI MOHAMMED MAJID HUSSAIN:-** Thank you Speaker Sir. Sir, I stand here to raise the issue of supply of water. In this holy month of Ramzan, in all our Assembly Constituencies such as Chandrayangutta, Yakutpura, Bahadurpura, Charminar, Nampally and Malakpet etc. we have repeatedly represented the issue of enhancement of water supply. If we have to see at Chandrayangutta, there are localities viz. Jamal Banda, Mumtaz Nagar, Baba Nagar, C-Block area, Jangammet area, Chowni, Ghulam Murtuza Colony, Bandlaguda area, Crystal Colony and other localities of Chandrayangutta where there is the need to expedite the supply of water. At Yakutpura, there are localities viz. Talab Katta, Santoshnagar, Rein Bazar and Madannapet where there is not only the problem of supply of water but also pollution. At Bahadurpura, there are localities viz. Kamatipura, Mehbub Nagar, Najam Nagar, Arsh Mahal and Hashamabad where polluted water is being supplied at the starting time of water supply for 15-20 minutes

as a result of which the people are facing inconvenience. At Bahadurpura, there is one locality by the name Arsh Mahal which is a hilly area. When booster is not functioning there, people are facing hardship to get the water and water tankers are not able to reach the hilly areas. At Charminar, there are localities such as Noor Khan Bazar, Purani Haveli, Chatta Bazar, Komatwadi, Moghalpura, Sultan Shahi and Zehra Nagar wherein there is a complaint of not only supply of polluted water but very less quantity of water is being supplied there. Sir, through you, I would like to say that at Nampally which is my Assembly Constituency, there is a sewerage line at Laxmi Nagar. The entire Water Works Department is not able to trace the outlet of that sewerage line. Since last one year, all the Engineers etc. have been unable to trace that outlet. The Managing Director of Water Works is not giving any response to us and at times expressing his inability to do the works on account of shortage of funds. Shall we have to go the people and tell them that funds are not there with the Government? We only intend to get the works done. Sir, through you, I would like to bring to the notice of the Government all these issues.

Lastly, the capacity which was fixed in our localities about 20 years back, still the same capacity is continuing as on date. Water supply needs to be enhanced after conducting a survey. Capacity of the reservoirs also needs to be enhanced keeping in view the increasing population. At Chandrayangutta, there are localities such as Balapur, Riyasat Nagar, Salala and Bandlaguda where reservoirs need to be enhanced. At Yakutpura, Santoshnagar and Aliabad, reservoirs also need to be enhanced there. At Bahadurpura, work of the reservoir near Apna Pahad Dargah is pending since last 6 years. Officers are visiting there and conducting inspections, but no sanction is being given for it. At Karwan, there are localities such as Allabanda and Bhojagutta. At Nampally, there are localities such as Asifnagar and Red Hills. There is a need to enhance the supply of water in all these localities including Moghalpura.

Sir, this is the holy month of Ramzan. At the time when water is being supplied, at that particular time there are power cuts. We have been assured that there will not be any power cuts. Sir, our localities are hilly areas and to get the water, motors are required to be put in use. At the time when there is supply of water, power cuts are being experienced at the same time, owing to which people are facing hardship in getting the water. Sir, through you, I would like to request the Government to kindly look into these power cuts. As our MLA, Jaffar Hussain saheb has said, yesterday it was the night of beginning of the Etekaaf and first *taaq raat* of the last 10 days of Ramzan wherein Tahajjud Namaz is offered. Muslims in large numbers attend the mosques to offer prayers. Yesterday, we have spoken to the Imam of Shahi Masjid, Public Gardens. Officials of the Minorities Welfare Department have removed the generator which was installed there. A meeting had been called by the Government to discuss the issues pertaining to Ramzan. In the said meeting we were assured of the supply of water. It was also assured that there will not be any power cuts. However, Muslims offering prayers were caused inconvenience yesterday night. No official was available on the field. The Officers do not lift their phones. In several mosques, Namaz Tahajjud had to be started very late. Many Muslims stay in the mosques during the last 10 days of Ramzan for Etekaaf. Due to the power cut, water was not able to be lifted into the water tanks as a result of which they had to face inconvenience for making *wuzu* (ablutions). Sir, only 10 days are left in the month of Ramzan. We request you to kindly provide us convenience and comfort. In the Ramzan Co-ordination Meeting we had represented all our issues before you. But we are facing the issues of power cuts and non-supply of water. Sir, you are required to call the concerned officials and issue them strict instructions and necessary directions as per our representation. Thank you.

SRI JUPALLY KRISHNA RAO:- Whatever has been said by the respected Member Sri Mohammed Majid Hussain, the same has been noted.

శ్రీ గండ్ర సత్యనారాయణ రావు:- అధ్యక్షా, భూపాలపల్లి నియోజకవర్గంలో గత 80 సంవత్సరాలు, 100 సంవత్సరాల నుండి రైతులు భూములు దున్నుకుంటున్నారు. నేరెడుపల్లి, కొత్తపల్లి, జగ్గయ్యపేట, గోరుకొత్తపల్లి, నిజాంపల్లి, గాంధీపల్లి, జూబీనగర్, కర్నాలగుంట, చెల్పూరు, వరికోలుపల్లి, కుమ్మరపల్లి, నయీన్‌పాక గ్రామాలలో సుమారు 10 వేల ఎకరాల భూములు దున్నుకుంటున్నారు. వారికి పాస్‌బుక్‌లు లేక బ్యాంకుల్లో రుణ సౌకర్యం గానీ, ప్రమాద బీమా గానీ, రైతు భరోసా గానీ రావడం లేదు. జిల్లా కలెక్టరుగారికి ఆదేశాలిచ్చి, అది ప్రభుత్వ భూమైనా, ఖరీదు భూమైనా వాళ్ళకు పాస్‌బుక్కులిచ్చి వెంటనే వాళ్ళకు హక్కులు కల్పించవలసిందిగా తమరిద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మాది సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా అధ్యక్షా. అక్కడ 20 వేలమంది కార్మికులున్నారు. ఒక మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీని అక్కడ ఏర్పాటు చేస్తే, కార్మికుల చదువుకునే పిల్లలకు విద్య దొరుకుతుంది. అదేవిధంగా దుబ్బపల్లిలో జెన్‌కో ఉంది. ఆ జెన్‌కో గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ క్రింద తరలిస్తామని చెప్పారు. కొండపల్లి గ్రామం, గడ్డిగానిపల్లి గ్రామాలు సింగరేణిలో పోతున్నాయి. పరశురామ్‌పల్లిని కూడా తీసుకోవాలని కోరుతూ, ఎందుకంటే, ఆ గ్రామంలో ఉండేటువంటి బాధితులను... వారు దుమ్ము, ధూళితో లంగ్స్ ఇన్ఫెక్షన్ వచ్చి చనిపోతున్నారు. కాబట్టి, తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్ అండ్ ఆర్ క్రింద ఆ గ్రామాలను తరలించి వారికి న్యాయం చేయవలసిందిగా తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

డాక్టర్ తెల్లం వెంకటరావు:- నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. భద్రాచలం ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో ఉన్నప్పుడున్న నాలుగు మండలాలు, రాష్ట్ర విభజన తరువాత కూనవరం, చింతూరు, వీఆర్‌పురం, పాసెల్లిభద్రాచలం మండలాలు ఆంధ్రాకు వెళ్ళాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు, చాలావరకు రెసిడెన్షియల్ స్కూళ్ళు ఆంధ్ర ప్రాంతంలో ఉన్నాయి. కూనవరం, వీఆర్‌పురం, ఇంకా భద్రాచలంలో రెండు వార్డులు కూడా కట్ అయ్యాయి. సెయింట్ యాన్స్, నవోదయ స్కూళ్ళు కూడా యటపాక గ్రామంలో ఉన్నాయి. అక్కడ పిల్లలు 2014 వరకు చదువుకున్నారు. వారికి లోకల్, నాన్‌లోకల్ సమస్యలొస్తున్నాయి. వాళ్ళకి ఇటు తెలంగాణలో నాన్‌లోకల్ కింద ఇస్తున్నారు, అటు ఆంధ్రాలో కూడా నాన్‌లోకల్ కింద ఇస్తున్నారు. వాళ్ళ తల్లిదండ్రులందరూ కూడా తెలంగాణలో ఉన్నారు. కానీ, పిల్లలు అప్పుడు ఆంధ్రాలో చదువుకున్న పాపానికి ఈరోజు నాన్‌లోకల్ కిందకు వస్తున్నారు. ఏ ఉద్యోగానికి గానీ, ఏ పెద్ద చదువులకోసం గానీ వాళ్ళు నాన్‌లోకల్ కిందకు వస్తున్నారు. కాబట్టి, 2014కు ముందు ఏదో ఒక కటాఫ్ డేట్ పెట్టి, వాళ్ళందరినీ లోకల్ కింద చేయాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 2017లో వాళ్ళ పిల్లల్ని లోకల్ కింద చేసుకోవడంతో, వాళ్ళకి ఉద్యోగాలు వస్తున్నాయి. కానీ, ఆరోజు అక్కడి మండలాలలో చదివిన తెలంగాణ పిల్లలందరినీ లోకల్ కిందకు కన్వర్ట్ చేసి, వాళ్ళకి ఉద్యోగాలలో గానీ, చదువులలో గానీ, ఎంబిబిఎస్ వంటి చదువుల్లో గానీ లోకల్‌గా చూడాలని కోరుతున్నాను. ఈరోజు మనం చాలా నోటిఫికేషన్లను ఇస్తున్నాం. మనం ఇచ్చే ప్రతి నోటిఫికేషన్‌లో కూడా వాళ్ళకి నాన్‌లోకల్ కింద వస్తోంది. అలా అని వాళ్ళు ఆంధ్రప్రదేశ్‌లో అప్లై చేసినా కూడా, అక్కడ కూడా నాన్‌లోకల్ కింద వస్తోంది. ఇది పరిశీలించి వాళ్ళకి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని తమరిద్వారా కోరుతున్నాను. థ్యాంక్యూ సర్.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి:- థ్యాంక్యూ సార్. ముందుగా ప్రోటోకాల్ ఇష్యూలో ఇప్పుడు రాకేష్ గారు చెప్పినట్లుగా, మీరు కూడా మా నియోజకవర్గానికి సంబంధించినటువంటి ఇష్యూలో కలెక్టరుగారిని పిలిచి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినందుకు ఈ సభద్వారా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సార్, మా నియోజకవర్గంలో నిన్న సాయంత్రం ఈదురుగాలులతో పెద్ద వర్షం కురిసింది. దానివల్ల మా మెదక్ జిల్లాకు తీవ్రమైన నష్టం జరిగింది. మరీ ముఖ్యంగా చిల్లంచేడు కుల్చారం మండలానికి సంబంధించినటువంటి పోతంశెట్టిపల్లె, అప్పాజిపల్లె, ఘన్‌పూర్, ఈ చుట్టుపక్కల గ్రామాలన్నింటిలో

కూడా ఈ ఈదురుగాలుల వల్ల పెద్ద పెద్ద చెట్లు పడిపోవడం, కరెంటు లైన్ స్థంభాలన్నీ కూడా పడిపోవడం జరిగింది. మరి ఆ చెట్లు అన్నీ తీసే వరకు కూడా ఊర్లలోకి వెళ్ళలేనటువంటి పరిస్థితి నిన్న సాయంత్రం వచ్చింది. అదేవిధంగా స్తంభాలన్నీ కూడా పడిపోవడం వల్ల నిన్నటి నుంచి ఆ గ్రామాలకు కరెంటు సప్లై లేకుండా పోయింది. దాదాపుగా 100 కరెంటు పోల్స్ పడిపోవడం జరిగింది.

కాబట్టి, కరెంటు మెటీరియల్‌కి సంబంధించి, నిన్న డీ.ఈ., ఎస్.ఈ., వాళ్ళందరూ కూడా వచ్చి చూసిపోవడం జరిగింది. ఈ పడిపోయిన పోల్స్ రీప్లేస్ చేయాలంటే వాళ్ళ దగ్గర పోల్స్ గానీ, దానికి సంబంధించిన మెటీరియల్ గానీ లేనని చెప్తున్నారు. కాబట్టి, వాళ్ళకు ఏదైతే మెటీరియల్ అవసరముందో, ఆ మెటీరియల్ అంతా కూడా ఇమ్మీడియట్‌గా ఇప్పించి, ఆ గ్రామాలకు కరెంటుని రెస్టోర్ చేయాలని ఈ సభద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా, పోతంశెట్టి పల్లె చౌరాస్తా, అంటే ఏడుపాయలకు వెళ్ళే రూటులో చాలా మంది చిన్న చిన్న హోటల్స్ పెట్టుకొని, డబ్బాలు పెట్టుకొని, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు. ఈ ఈదురుగాలుల వల్ల మొత్తం డబ్బాలన్నీ కూడా ఎగిరిపోయి, వాటి ఆనవాలు కూడా లేకుండా పోయింది. తీవ్రమైనటువంటి నష్టం జరిగింది. వాళ్ళందరూ కూడా బ్రతుకుదెరువు కోల్పోవడం జరిగింది. కాబట్టి, నేను మీద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. నిన్న కురిసినటువంటి వర్షం వల్ల ఎవరైతే నష్టపోయారో..., వాళ్ళందరికీ కూడా డిజాస్టర్ క్రింద ఆర్థిక సహాయాన్ని అందించాలనీ, తిరిగి వాళ్ళకి మళ్ళీ బ్రతుకుదెరువు కల్పించడానికి, మీరన్నట్లుగా రాజీవ్ యువ వికాసమో లేదా ఏదైనా లోన్ ఇప్పించి, వారిని ఆదుకొని వారికి మళ్ళీ బ్రతుకుదెరువు కల్పించాలని కోరుతున్నాను. వారు బ్రతుకుదెరువు కోల్పోయారు కాబట్టి, వారి బీదతనాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి ఆర్థిక సహాయం చేస్తూ, వారికి మళ్ళీ లోన్లు ఇప్పించి వ్యాపారం చేసుకునేవిధంగా చేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాలు నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కె. మదన్‌మోహన్‌రావు:- అధ్యక్షా, జీరోఅవర్‌లో నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. మాది ఎల్లారెడ్డి నియోజకవర్గం. మాది వెనకబడ్డ ప్రాంతం. ప్యాకేజ్-22 అనిచెప్పి, పోయిన గవర్నమెంటులో ఆరోజు టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు వచ్చి, లక్ష ఎకరాలకు నేను నీళ్ళిస్తానని 2018లో చెప్పి, మోసం చేసి, ఆరోజు ఓట్లేయించుకున్నారు అధ్యక్షా. మా దగ్గర గాంధారి మండలం, తాడ్వాయి మండలం, ప్రక్కనున్న సదాశివనగర్ మండలం, చిట్టిపాడు లింగంపేట మండలాలు చాలా ఘోరమైన పరిస్థితిలో ఉన్నాయి. అక్కడ 98 శాతం మంది రైతులున్నారు. ఇప్పటికీ, మా మిత్రుడు, సహచర ఎమ్మెల్యే గారికి ప్యాకేజ్-21 క్రింద రూ.4 కోట్లు వస్తే, అక్కడ వర్క్స్ ఆగిపోయాయి. రాజశేఖర రెడ్డి గారు డిజైన్ చేశారు. గత, పది సంవత్సరాలు టీఆర్ఎస్‌లో తట్టెడు మన్ను కూడా జరపలేదు. ఓట్లేయించుకున్నారు. ఈరోజు మనం 2025లో ఉన్నాం సార్. ఎంత ఘోరమైన పరిస్థితి అంటే, ఎండాకాలం, తాండాలలో నీళ్ళు లేక బిందెలు పట్టుకుని పోతున్నారు. సాగునీరు కూడా అక్కడ లేదు. కాబట్టి, నేను ఇరిగేషన్ మినిస్టరు గారిని మీద్వారా నేను ఒక్కటే కోరుతున్నాను. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేసి, అప్రూవల్ చేసి, కంపల్సరీగా ఈ ప్యాకేజ్-22 చేస్తే, నాకు లక్షా ఎనభైవేల ఆయకట్టుకు నీరు వస్తుంది. కాటేవాడి, మోతే గ్రామాలకు రిజర్వాయరు వస్తుంది.

మా దగ్గర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎక్కువగా ఉన్నారు. లోన్లకు అప్లై చేసుకున్నారు. ఈ టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏమిచేశారంటే, 2022లో.., నా దగ్గర డేటా ఉన్నది, సిద్ధిపేటలో సిరిసిల్లలో ఉన్నవారికే ఇచ్చుకున్నారు. మా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్కలోను కూడా రాలేదు. చాలామంది లోన్లు అప్లై చేసుకొని, పొద్దున్న లేస్తే నా దగ్గరికి వచ్చిపోతున్నారు. నాకు ఏమి చేయాలో కూడా అర్థం కావడం లేదు. పోయిన గవర్నమెంటులో అన్ని నియోజకవర్గాలకు ఇయ్యకుండా, వీళ్ళు ప్రత్యేకంగా సిద్ధిపేటకు, సిరిసిల్లకు, కొన్ని గజ్వేల్‌కు ఇచ్చుకున్నారు. నేను తమరి ద్వారా ఈ సభ ద్వారా అడిగేదేమంటే, ఒక్కనా ఎల్లారెడ్డి నియోజకవర్గానికే కాకుండా, మొత్తం రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎవరైతే లోన్లకు అప్లై చేసుకున్నారో వాళ్ళందరికీ లోన్లు

ఇప్పించాలని ఇండస్ట్రీస్ మినిస్టరు గారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

1.00 మ. **శ్రీ కాలె యాదయ్య**:- ధన్యవాదాలు అధ్యక్షా. హైదరాబాదు – బీజాపూర్ రోడ్డు చాలా రోజుల నుంచి పెండింగ్ ఉంది. అక్కడ మీ నియోజకవర్గం, నా నియోజకవర్గం, పరిగి, తాండూరు కూడా అదే రూటులో పోవాలి. ముఖ్యమంత్రిగారు కూడా అదే రూటులో పోవాలి. అది చాలా రోజుల నుంచి పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వారంలో మూడు, నాలుగు యాక్సిడెంట్లు అవుతున్నాయి. 5, 6 మంది చనిపోతున్నారు. బైపాస్ రోడ్డు ఏదైతే స్టార్ట్ చేశారో, దానికి మెయిన్ రోడ్డు కూడా మీరు స్టార్ట్ చేస్తే 4,5 నియోజకవర్గాలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండడానికి ఆస్కారముంటది.

అదే విధంగా, శంకర్‌పల్లి మండలం, కొండకల్ గ్రామంలో 32 ఎకరాల బిల్లదాఖల భూమి ఉంది. అక్కడునటువంటి Aparna Construction వాళ్ళుచుట్టూరా ఫెన్సింగ్‌వేశారు. అక్కడ assigned lands, PTలున్నాయి, ఆ భూములలోకి రాకుండా వారు మొత్తం చుట్టూ పెన్సింగ్ వేసుకున్నారు. అక్కడక్కడా అన్నీ పెట్టేసి ఇబ్బంది పెడుతున్నారు వాళ్ళందరినీ. ఆ 32 ఎకరాల బిల్లదాఖల భూమి గిరిజనులకు చెందవలసిన assigned lands, PT lands కూడా వారికి న్యాయంగా అందజేసే విధంగా చూడాలి. అదే విధంగా, నవాబ్‌పేట మండల్–ఎక్‌మామిడి, మున్‌చన్‌పల్లి, కుమ్మలగూడెం గ్రామంలో వంద సంవత్సరాలుగా కబ్జాలో ఉన్నటువంటి భూములకు పాస్ బుక్‌లు లేవు. ఆ పాస్ బుక్‌లు ఇప్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ మేడిపల్లి సత్యం:- అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు Speaker,Sir. ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకునే best available schoolsలో గత కొన్ని సంవత్సరాలనుంచి వాళ్ళకు సంబంధించిన బకాయిలు చెల్లించడం లేదు. అత్యంత పేదరికం నుంచి వచ్చే విద్యార్థులు చదివే ఈ best available schoolsలో, వాళ్ళు మంచి ఎడ్యుకేషన్, అదే విధంగా మంచి food and accomodation ఇస్తున్నారు. గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి ఈ బిల్లులు చెల్లించకపోవడం వల్ల స్కూల్స్ రన్ చేసే పరిస్థితి లేదు. వీరిలో చాలా మంది ఆ స్కూల్ యాజమాన్యాలు మేము వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి మేము స్కూల్స్ రన్ చేయలేకపోతున్నాం, ఎట్టి పరిస్థితిలో దీనికి సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సభ ద్వారా ఫైనాన్స్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకువెళ్ళి, తక్షణమే కొంత పార్ట్ అయినా ఆ పేమెంట్ రిలీజ్ చేసే విధంగా మీరు చొరవ తీసుకోవాలని చెప్పి నేను కోరుతున్నాను. Thank you.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ వెడ్మబొజ్జు :- జీరో అవర్‌లో గత నాలుగు రోజుల నుండి నేను కంటిన్యూగా మైక్ అడిగితే ఈరోజు నాకు అవకాశం ఇచ్చినందుకు నేను రెండు చేతులెత్తి దండం పెడుతున్నా. ఎందుకంటే, ఆదిలాబాద్ జిల్లా అంటేనే వెనుకబాటుతనం. ఖచ్చితంగా ఒక్కసారైనా మైక్ ఇవ్వాలి. ఎందుకంటే, అతిగా ప్రజాస్వామ్యం అవుతోంది అటువైపు మైకును ఎక్కువసార్లు ఇస్తున్నారు. మా పక్షాన కూడా మా వాయిస్ వినిపించేందుకు మాకు అవకాశం కల్పించాలి. ముఖ్యంగా రెండు, మూడు అంశాలు చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- ఒకటే అంశం చెప్పండి.

శ్రీ వెడ్మబొజ్జు :- ఒకటే చెబుతా..ఒక రెండు చెబుతా..నాది cow and tiger zone. ఖానాపూర్ అంతా కూడా tiger zone area. అక్కడ పులులున్నాయో లేదో తెలువదు కానీ అక్కడ అమాయకులు, ఆదివాసీలందరూ ఉన్నారు. అక్కడ ఏ చిన్న పని చేయకుండా ఈరోజు వైపేట్ నుండి వచ్చి నా ఇంటికాడ 50 మంది కూర్చున్నారు. 3 ఫేజ్ కరెంటు లైన్ పనులు చేయనిస్తలేరు. 3 ఫేజ్ కరెంటు లైన్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఎక్కడ కూడా ఇది లేదు, మొత్తం ప్లేన్ ఏరియా, 3 ఫేజ్ కరెంటు లైన్ వేస్తుంటే, మా వాళ్ళను తీసుకువెళ్ళి రేంజ్ ఆఫీసులో కూర్చోబడుతారు. అదే విధంగా కడెం గంగాపూర్‌లో

మొరిగూడలో ఆ ప్రాంతంలో 3 ఫేజ్ కరెంట్ లైన్ వేయడం జరిగింది. వేస్తే ఆ కరెంటు లైన్ అంతా తీసుకెళ్ళి ఫారెస్టు ఆఫీసులో పెట్టడం జరిగింది. అదే విధంగా, దస్తురాబాద్, దేవునిగూడలో పోచమ్మ టెంపుల్ కడితే ఈరోజు ప్రభుత్వం పరంగా శాంక్షన్ అవుతే ఆ టెంపుల్ కట్టకుండా వాళ్ళందరూ అడ్డుకుంటున్నారు. మా వాళ్ళంతా అడవిని మొత్తం నరికి వేయడం జరిగింది. అంటే, ఒకవైపు ప్రభుత్వాన్ని బద్నాం చేసినట్లు కొంతమంది ఫారెస్ట్ అధికార్లు చేస్తున్నారు. మా ప్రాంతంలో అయితే FD,PDA సాంద్రం అనే వ్యక్తి, అతి కఠినమైన చర్యలు, అంటే నిజంగా క్రింది స్థాయి బీట్ ఆఫీసర్లు పని చేయాలంటే ఇవాళ జంకు తున్నారు. అంటే, పై ఆఫీసర్లు చేసే చర్యలకు కింది వాళ్ళు ఇబ్బందిపడుతున్నారు. ఫారెస్టుకు సంబంధించిన ఇష్యూ చాలా తీవ్రంగా ఉంది.

లిఫ్ట్ ఇరిగేషన్ శాంక్షన్ అయింది, ఎలాంటి ప్రాబ్లం లేదు. కేవలం దానిని కూడా అడ్డుకుంటూ, ఇప్పటివరకూ కూడా land acquisitionకు సంబంధించిన ఇష్యూను కొంత ఇది చేస్తున్నారు. ఖచ్చితంగా అది వెంటనే అయ్యేట్లు ఫారెస్ట్ అధికార్లకు ఆదేశాలివ్వండి. ముఖ్యంగా ఆదిలాబాద్ DFO గారికి, మంచిర్యాల DFO గారికి, నిర్మల్ DFO లకు ఆదేశాలివ్వండి.

CDFతో ఎమ్మెల్యేలు పనులు చేయిస్తున్నారు. కనీసం పక్క ఊరు నుంచి ఇసుక తీసుకువస్తే కూడా ఇబ్బంది చేస్తున్నారు. ఎందుకంటే illegal విషయంలో ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవాలి, కానీ, legal గా ప్రభుత్వం తరఫున డెవలప్‌మెంట్ విషయంలో కొంత సహకారం చేయాలని కోరుకుంటున్నాను.

ఇంకొక్కటే అంశం చెబుతాను. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లున్నారు. సుమారు 2,798 ఉన్నారు. వాళ్ళకు 12 నెలలకు సంబంధించి జీతాలివ్వాలని జి.ఓ.లివ్వడం జరిగింది. జి.ఓ.నెం.1376 ఇవ్వడం జరిగింది కానీ, వారికి 12 నెలల జీతం ఇవ్వడం లేదు. వారందరూ నా దగ్గరకు వస్తున్నారు. మా అంశం మాట్లాడండి సార్ అని ప్రతిరోజు వారు వచ్చి చెబుతున్నారు. ఖచ్చితంగా 12 నెలల జీతం ఇవ్వడం తోబాటు వాళ్ళ కటోరీలోకి వచ్చేయాలి. ఎందుకంటే, ప్రతీసారి వాళ్ళను పిలుచుకువచ్చి డెమో పెడుతున్నారు. దాని వల్ల కొంత ఇబ్బంది అవుతోంది. వారందరికీ జీతాలివ్వాలని కోరుకుంటున్నాను. ఇంకొకటి అధ్యక్షా..ఈరోజు SRSP...(మైక్ కట్) సార్, సార్...

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ రాందాస్ మాలోత్:- అధ్యక్షా, వైరా నియోజకవర్గం పూర్తిగా గిరిజన నియోజకవర్గం. ఈ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఆగస్టు 15వ తేదీన వైరాలో పెద్దయెత్తున మీటింగ్ జరిపి ఈ రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల ఋణాలను మొత్తం అక్కడి నుంచే శాంక్షన్ చేసిన నియోజకవర్గం. అక్కడ వైరా ప్రాజెక్టు చాలా పెద్ద ప్రాజెక్టు. వైరా ప్రాజెక్టు కింద నుంచి ఖమ్మం నుంచి హైవే, హైదరాబాదు, ఖమ్మం, అటు పోతే రాజమండ్రి, కుడి చేతి వైపు పోతే విజయవాడ, అటు పోతే భద్రాచలం. ఈ ప్రాంతానికి సంబంధించి పెద్ద ప్రాజెక్టు.. గుట్టలున్నాయి, అడవి ఉన్నది, టూరిజంకు పర్యాటకకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. పెద్దయెత్తున రెవెన్యూ వస్తుంది. బోటింగ్, హరిత హోటలు, స్విమ్మింగ్ ఇలా అన్నీ నడుస్తాయి. అన్ని ప్రాంతాలకు సంబంధించి పబ్లిక్ 24 గంటలు నడుస్తా ఉంటారు. విశ్రాంతి తీసుకోవడానికి పనికొస్తది. రెవెన్యూ కూడా బాగా వస్తుంది. ఇదొకటి ఖచ్చితంగా కావాలని తెలియజేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ జానంపల్లి అనిరుధ్ రెడ్డి:- అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. ఇంతకు ముందు ఒక సభ్యుడు మాట్లాడుతూ చెప్పారు. టిటిడి దేవస్థానంకు సంబంధించి, చంద్రబాబు నాయుడు గారు దర్శనానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. మొట్టమొదటిసారిగా నేనడిగినది అది. తరువాత మా సీయం రేవంత్ రెడ్డిగారు, చంద్రబాబు నాయుడు గారితోని మాట్లాడి ఆమోదం తెలిపినందుకు మా సీయం రేవంత్ రెడ్డిగారికి, అదే విధంగా మా ఎండోమెంట్స్ మినిస్టర్ కొండా సురేఖగారికి ధన్యవాదాలు. అదే విధంగా మీరు కూడా మాట్లాడారు, అందుకుని మీకు ధన్యవాదాలు. కానీ, తెలంగాణ వాళ్ళం, కొంచెం ఆశ ఉంటది, మొత్తం 7 రోజులిస్తారనుకున్నాను. ఎందుకంటే, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు 294 మంది ఉన్నప్పుడు అందరికీ

VIP దర్శనానికి తెలంగాణ ప్రజలకు ఇచ్చేది. ఇప్పుడు కూడా మొత్తం ఏడు రోజులకు చంద్రబాబునాయుడు గారు అంగీకరించాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

అదే విధంగా, నా నియోజకవర్గం జడ్చర్ల. గత సంవత్సరం రెవెన్యూ మంత్రిగారికి మా ఇంటికి వచ్చినప్పుడు ఒక అప్లికేషన్ ఇవ్వడం జరిగింది. ఖానాపూర్ గ్రామం, రంగారెడ్డిగూడెం విలేజ్ ప్రక్కన ఉండే ఖానాపూర్ గ్రామం, అది కూడా మా తాత మక్తా ఊరు ఉండే. చాలా ల్యాండ్స్ సీలింగ్‌లో ఇచ్చాం. By mistake గా 250 ఎకరాలకు సంబంధించి మళ్ళీ దేశ్‌ముఖ్ అని రాశారు.

1.10 మ. తొందరలోనే దానిని పరిశీలించి, ఎంక్వయిరీ చేసి, దున్నేవారికే భూమి పట్టాలు చేసి ఇవ్వాలి. ఎందుకంటే 2007వ సంవత్సరం వరకు పట్టానే ఉంది. దాని తర్వాత బై మిస్టేక్‌గా దేశ్‌ముఖ్ అని రాశారు. ఇంతకుముందు యాదయ్యగారు కొండకల్ వెలమల గురించి మాట్లాడారు. అక్కడ మళ్ళీ భూములు జాగిర్దార్లకు, దొరలకే వెళ్ళిపోయాయి. అధ్యక్షా, ఎన్నికల సమయంలో తేది. 06.11.2023 న నేను ఈ ఇష్యూని రెయిజ్ చేశాను. వాళ్లు ఏమని రాశారంటే Ranagareddy district, Kondakal village, when these patta lands were migrated to Velimala village of Rangareddy district, అంటే బార్డర్ డిస్ప్యూట్, in the year 2011 by assigning new survey numbers and also submitted that their forefathers being illiterate. ఒక జాగిర్దారు, ఒక దొరల కుటుంబంలో ఇల్లిట్రేట్స్ ఉంటారా అధ్యక్షా? సీలింగ్‌లో భూమి ఇచ్చిన తరువాత మళ్ళీ ఆ భూములను జాగిర్దార్లకు ఎట్లా ఇస్తారు? దాదాపు 1100 ఎకరాలు ఈ కొండకల్ వెలమలలో ఉంది, అక్కడ ఎంక్వైరీ జరపాలి. ఎందుకంటే it is linked to my village Chokkampet in Tirumalapur. నా మండలంలో కూడా ఉంది అధ్యక్షా. ఇక్కడ కూడా 700 ఎకరాల భూమి.. మళ్ళా సాదా బైనామీలు, ఎక్కడా రిజిస్ట్రేషన్లు ఉండవు. పాపం మా దళితులకు గానీ, మా ఎస్.టి సోదరులకు ఎక్కడా ఇన్ఫర్మేషన్ ఉండదు. లోపల లోపలనే సాదాబైనామీలు చేసి, వాళ్ళ భూములు తీసుకుని ఆవిధంగా చేస్తున్నారు. మా జడ్చర్ల నియోజకవర్గం, రాజాపూర్ మండలం, చొక్కంపేట్, తిరుమలాపూర్ భూములకు సంబంధించి కూడా ఎంక్వయిరీ చేయాలి. అదేవిధంగా ఇంతకు ముందే యాదయ్య గారు మాట్లాడారు. కొండకల్ వెలమల భూములన్నీ ఎంక్వయిరీ చేసి దళితులకు, మా ఎస్.టి సోదరులకు వాళ్ళ భూములు వాళ్లకు ఇప్పించాలని కోరుతున్నాము. గత ప్రభుత్వంలోనే ఇవన్నీ జరిగినాయని తెలియజేస్తూ, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

SRI GADDAM VINOD :- Thank you Speaker Sir. I have a message to make to the House. Democracy is for the people, of the people and by the people. Does it mean that seniors have no right to talk? Does it mean I have no right to express what my Adilababd district is got? Does it mean that we belong to Bellampally which is SC/ST constituency does not have a right to speak. I have every reason to speak. In the last 5 days, I have been making a request and my colleague has mentioned just now that Adilabad district people do not get an opportunity to talk. We have got so many issues my dear Speaker Sir. All the Members need to know what exactly we are doing. Make the Forest department accountable. Forest department is one of the typical organization in this country. They have no reason and they are creating so much nonsense to all the Members who are sitting here. There is nothing which is happening? Please ask the Forest Department Officials to pass an order that development is first important. Whether it is TRS, BJP, AIMIM or Congress, everybody are suffering. I built a road in 2004-09 in Rajasekhara Reddy's time. Even today, if you take the road from Chennur to Bellampally, It is in such a bad shape. If a lady who is pregnant, if she has to go back to the hospital is going to be a human disorder. My submission is kindly tell the Forest department officials to wake up, make sure that all the people in Telangana get the due share of attention. I am telling all these to you because people are suffering badly. In Bellampally, everybody are having podu bhoomulu. Lot of cultivation needs is to be done there. Forest department is trying to make a havoc. I would request you to kindly tell the

Hon'ble Chief Minister and concerned Minister to kindly take up the cause in deep concern.

One more submission Sir, just because we are senior, does it mean that we are not being allowed to talk. Kindly give us a chance. We need to talk at least once in 3 days. I am not saying we need to talk every day. But we have several issues. I am only taking one part today and talking. Give me another chance. I will speak for one hour but not today. Thank you very much for giving me this opportunity.

SRI JUPALLY KRISHNA RAO:- Agony of the Hon'ble Member is noted Sir.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, పెద్దలు వినోద్ గారు మాజీ మంత్రి వర్యులు. సభా సాంప్రదాయాల గురించి, రూల్స్ గురించి నాకన్నా ఎక్కువ వారికి తెలుసు. ప్రతీ శాసన సభ సమావేశాలలో 119 మందిని మాట్లాడించే అవకాశం ఇవ్వాలని గౌరవ స్పీకరు గారు తలచుకున్నా కానీ సమయాభావం వల్ల అందరికీ అవకాశం రాకపోవచ్చు. రావాలనే రూలు కూడా లేదు. అందరికీ కూడా ఈ విషయం తెలుసు. దయచేసి సభ్యులందరూ సహకరిస్తే, ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యులు గంటలు గంటలు మాట్లాడకుండా ఉంటే మా సభ్యులందరికీ అవకాశం వస్తుంది అధ్యక్షా. నేను డిమాండ్లు ఉన్నాయి. 11 సబ్జెక్టులు ఉన్నాయి. చాలా వివరంగా మాట్లాడేది ఉంది. దయచేసి ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిపక్ష సభ్యులందరూ కూడా సహకరించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ ఈజ్ ఓవర్. వాయిదా ప్రతిపాదన.

వాయిదా ప్రతిపాదన.

శ్రీ కూనంనేని సాంబశివరావు గారు.. ప్రభుత్వం యువతకు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండరులో భాగంగా జాబ్ నోటిఫికేషన్లను విడుదల చేసి పరీక్షలను నిర్వహించలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

MR. SPEAKER: House is adjourned for Tea Break.

(The House is then adjourned for Tea Break at 1.17 PM)

2.10 మ.

(The House Re-assembled at 2.15 PM with the Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER:- First Day of voting of Demands for Grants for 2025-26.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2025-26

I request the Minister for Agriculture on behalf of the Chief Minister to move the Demand No.XXVIII (28) - Animal Husbandry and Fisheries.

SRI TUMMALA NAGESHWARA RAO (MINISTER FOR AGRICULTURE, MARKETING, CO-OPERATION, AND HANDLOOMS & TEXTILES) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1657,83,24,000/- under Demand No.XXVIII (28) - Animal Husbandry and Fisheries."

MR. SPEAKER:- I request the Minister for Agriculture to move the Demand No.XXVII (27) - Agriculture.

SRI TUMMALA NAGESHWARA RAO (MINISTER FOR AGRICULTURE, MARKETING, CO-OPERATION, AND HANDLOOMS & TEXTILES):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.18101,29,22,000/- under Demand No. XXVII (27) – Agriculture."

MR. SPEAKER:- I request the Minister for Agriculture to move the Demand No.XXX (30) – Co-operation.

SRI TUMMALA NAGESHWARA RAO (MINISTER FOR AGRICULTURE, MARKETING, CO-OPERATION, AND HANDLOOMS & TEXTILES):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.158,50,02,000/- under Demand No. XXX (30) – Co-operation."

MR. SPEAKER:- I request the Minister for Health and Medical to move the Demand No.XVI (16) – Medical and Health.

SRI C.DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.11737,14,65,000/- under Demand No. XIV (16) – Medical and Health."

MR. SPEAKER:- I request the Minister for Transport and BC Welfare on behalf of the Chief Minister to move the Demand No.XX(20) – Labour and Employment

SRI PONNAM PRABHAKAR (BACKWARD CLASSES WELFARE AND TRANSPORT) (DEPUTIZING THE CHIEF MINISTER):- అధ్యక్షా, తమరి అనుమతితో ముఖ్యమంత్రి గారి తరపున అభ్యర్థన నెం. 20 కార్మిక మరియు ఉపాధి కల్పన క్రింద రూ. 900,09,04,000/ సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయడానికి ప్రతిపాదిస్తున్నాము.

MR. SPEAKER:- I request the Minister for Transport and BC Welfare to move the Demand No.VIII (8) – Transport Administration.

SRI PONNAM PRABHAKAR (BACKWARD CLASSES WELFARE AND TRANSPORT):- అధ్యక్షా, తమరి అనుమతితో అభ్యర్థన నెం.VIII (8) రవాణా నిర్వహణ క్రింద రూ.3262,39,39,000/ కు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయడం కొరకు ప్రతిపాదిస్తున్నాము.

DEMAND NO. XXVII - AGRICULTURE

1. Sri Thanneeru Harish Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

ప్రకృతి వైపరీత్యాలు, వడగళ్ళ వానలలో పంటనష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం ఇవ్వనందుకు.

2 . To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

గత వానాకాలం రైతు భరోసా చెల్లించనందుకు మరియు రైతు భరోసా ఎకరాకు ఏటా 15 వేల రూపాయల నుండి 12 వేల రూపాలయకు తగ్గించినందుకు.

3. To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

ఋణమాఫీ పూర్తి చేయనందుకు నిరసనగా.

4. To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలో sunflower పంటను రైతులనుండి పరిమితంగా కొనడం – సెంటర్లను నిలిపి వేయడం – రూతుల ఇబ్బందులు.

5. Sri Kalvakuntla Sanjay : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

రైతులకు రైతు భరోసా క్రింద అందరికి డబ్బులు ఇవ్వకపోవడవం వలన రైతులకు ఇబ్బందులు.

6. Dr. Palvai Harish Babu : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

The allocated amount for Crop Loan waiver was insufficient and needs to be increased to accommodate all the eligible Farmers.

7. Dr. Palvai Harish Babu : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

The Non-allocation of any funds for Pradhan Mantri Fasal Bhima Yojana (PMFBGY) is a hindrance to the farmers. It's implementation needs better allocations.

8. Kunammeni Sambasiva Rao: Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా చేనేత కిర్మికులను ఆదుకోవడానికై వారికి అవసరమైన ముడిసరుకులు, రంగులు, రసాయనాలను సబ్సిడి ధరలకు అందించి సాంకేతిక మెళుకువల ద్వారా ఆయా ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యాల కల్పనలో అలసత్వం పట్ల నిరసనగా.

9. To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికి పూర్తి స్థాయిలో ఋణమాఫీని అమలు పరచనందులకు నిరసనగా.

DEMAND NO. XXVIII - ANIMAL HUSBANDARY AND FISHERIES

10. Sri Thanneeru Harish Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 1657,83,24,000/- for Animal Husbndary and Fisheries by Rs. 100/-

గొర్రెల పంపిణి పథకం నిలిపివేసినందుకు.

11. Sri Kunammeni Sambasiva Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 1657,83,24,000/- for Animal Husbandary and Fisheries by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా, సక్రమంగా అందరికీ అమలుపర్చనందులకు నిరసనగా.

12. To reduce the allotment of Rs. 1657,83,24,000/- for Animal Husbandary and Fisheries by Rs. 100/-

రాష్ట్రంలోని భూమిలేని రైతులకు ఆత్మాయ భరోసా క్రింద సంవత్సరానికి 12,500/- రూపాయలు చెర్చల్లించగలమని ప్రభుత్వం ఇచ్చిన హామీని సక్రమంగా అమలుపర్చనందులకు నిరసనగా.

13. To reduce the allotment of Rs. 1657,83,24,000/- for Animal Husbandary and Fisheries by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా పంటల బీమా పథకాన్ని సక్రమంగా అమలుపరచక పోవడం పట్ల నిరసనగా.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

14. Sri Thanneeru Harish Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

వరంగల్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయడంలో అలసత్వం.

15. Sri Kalvakuntla Sanjay : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది కొరత.

16. To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణంలో జాప్యం.

17. Smt. Patlolla Sabittha Indra Reddy : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

మహేశ్వరంకు మంజూరైన మెడికల్ కాలేజ్ బిల్డింగు పనులు ప్రారంభించక పోవడం.

18. Sri Palla Rajeshwar Reddy: Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

జనగామ జిల్లా ఆసుపత్రిలో సి.టి. స్కాన్ మెషిన్‌ను రిపేర్ చేయకపోవడం వలన పేషంట్స్‌కు జరుగుతున్న ఇబ్బందులు.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

19. Sri Thanneeru Harish Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 3262,39,39,000/- for Transport Administration by Rs. 100/-

ఆటో కార్మికులకు ప్రభుత్వం చెప్పి విధంగా ఏటా 12,000/- రుపాయలు ఇవ్వనందుకు మరియు ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనందుకు.

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

20. Sri Kalvakuntla Sanjay : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 900,09,04,000/- for Labour and Employment by Rs. 100/-

బీడీ కార్మకులకు కొత్తగా పెన్షన్‌లు మంజూరు చేయడంలో వైఫల్యం.

21. Sri Kunamneni Sambasiva Rao: Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 900,09,04,000/- for Labour and Employment by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా కార్పోరేషన్‌ల ద్వారా వేతనాలు చెల్లించడం, వారికి అవసరమైన సౌకర్యాల కల్పన చేయనందులకు నిరసనగా.

22. To reduce the allotment of Rs. 900,09,04,000/- for Labour and Employment by Rs. 100/-

లక్షలలో ఉన్నా ఆటో కార్మికుల సంక్షేమమార్థం తక్షణమే ఆటో కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.

MR. SPEAKER : The Cut Motions No. 1 to 22 are moved.

MR.SPEAKER:- All the Demands are moved. Cut Motions from 1-22 are deemed to have been moved.

Now, discussion on the Demands for Grants. మొత్తం ఆరు డిమాండ్లు ఉన్నాయి. ముగ్గురు మంత్రులు వాటికి రిప్లై ఇవ్వాలి. సభ్యులు ఐదు నుండి పది నిమిషాల లోపల బ్రీఫ్‌గా, అన్ని డిమాండ్స్‌ను కలిపి మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వాకిటి శ్రీహరి (మక్తల్) :- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ పద్దుల పైన నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పశు సంవర్ధక శాఖ అయినా, మత్స్య శాఖ అయినా ముఖ్యంగా పెద్ద మొత్తంలో వెనుకబడిన జాతులు తమ కుల దైవమయిన గంగమ్మ తల్లిని నమ్ముకుని, మత్స్య శాఖగాని లేక మా యాదవ సోదరులందరూ కూడా వారి జీవన విధానంలో ఒక ట్రెడిషనల్‌గా వస్తూ, ఆ పశువులని, గొర్రెలని నమ్ముకుని, జీవనం సాగిస్తున్న సందర్భంలో మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు మరియు మన ఉప ముఖ్యమంత్రిగారు పశు సంవర్ధక శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.1657 కోట్లను కేటాయించి, ప్రభుత్వం తన ప్రాధాన్యతను చాటుకుంది. రాష్ట్రంలో చేపల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తా ఉంది. అదే మాదిరిగా ప్రధానంగా పశువులు వ్యాధుల బారిన పడకుండా, పశు వైద్య టీకా ఉత్పత్తి కేంద్రాన్ని మరింత విస్తరింపచేసి, Veterinary Biological Research Institute ని మామిడిపల్లికి తరలించి, రూ.300 కోట్లతో భారీగా దీనిని విస్తరింపచేయడం జరుగుతున్నది. అదొక్కటే కాకుండా, కొత్త వ్యాక్సిన్ల ఆవిష్కరణ కొరకు రూ.100 కోట్లతో అధునాతనమైన యంత్రాలను తెప్పించి, ఈ పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయడం జరుగుతున్నది. అలాగే పశు వైద్యాన్ని మరింత విస్తరింపచేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు అధ్యక్షా. రాష్ట్రంలో పశువుల సంఖ్య పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామనడానికి ఇదొక సూచిక. అలాగే పాల ఉత్పత్తిని పెంచడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగులు వేస్తున్నది. ఒకసారి గతంలోకి వెళితే గత పది సంవత్సరాల్లో పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలను సర్వ నాశనం చేసి, గొర్రెలు, చేపల పేరుతో అవినీతిమయం చేశారు అధ్యక్షా.

2.20 మ. ప్రధానంగా గొర్రెల విషయంలో మా యాదవ సోదరులను ఆనాటి కేసీఆర్ సర్కారు దారుణంగా వంచించిన దానిని ఉదాహరణగా తీసుకుంటే వారు అనేక ఇబ్బందులకు గురిచేసి 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల పథకాన్ని ప్రారంభించి ఒక్కొక్క యూనిట్ విలువ రూ. 1 లక్షా 27 వేలు చేస్తూ, 93 వేలు ప్రభుత్వ పరంగా ట్రాన్స్‌పోర్టుకు రూ.6300, మందులకు రూ. 3300, బీమాకు 3440 ప్రారంభించి తీసుకుపోయే సందర్భంలోనే యూనిట్ కాస్ట్‌ను 1 లక్షా 75 వేలకు పెంచడం జరిగింది. అప్పట్లో పశుసంవర్ధక శాఖలో పనిచేసిన కీలక వ్యక్తులు ఈ దారుణాన్ని ప్రోత్సహించి ఈ దళారుల ద్వారా యూనిట్ కాస్ట్‌ను పెంచేలా చేసిన ఫలితంగా వేల కోట్ల రూపాయలు చేతులు మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 4 లక్షల 25 వేల యూనిట్ల గొర్రెల పంపిణీ చేసామని గత ప్రభుత్వాలు లెక్కలు చూపించిన ప్రకారంగా సగానికి సగం గొర్రెలు కనిపించకుండా చేసి పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందనడానికి ఇది ఒక నిదర్శనమని చెప్పవచ్చు. ఆంధ్రా మరియు మా ప్రక్కనే ఉన్న కర్ణాటక ప్రాంతంలో ఆ మధ్యకాలంలో రాత్రింబవళ్లు డీసీఎంలలో గొర్రెలను రీసైక్లింగ్ చేసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన సంఘటనను చూశాము. దీని వల్ల మన ప్రాంతంలో ఉన్న యాదవ సోదరులు నష్టపోయారు. ఎందుకంటే ఆంధ్ర ప్రాంతంలో ఉన్న గొర్రెలను తీసుకొచ్చి వాతావరణం సరిగా అనుకూలించక చాలా గొర్రెలు చనిపోయాయి. ఇది ఒక్కటే

కాకుండా గొర్రెల పంపిణీలో దాదాపు రూ. 700 కోట్లు అక్రమాలు జరిగినట్లు ఆనాడు ఏసీబీ అధికారులే గుర్తించారు. ఈ పశుగణ అభివృద్ధి సంస్థ సీఈఓగారు ఆనాటి మంత్రిగారితో ఉన్న ఓఎస్‌డి గారి పై ఏసీబీ దాడులు కూడా జరగగా, ఈ కుంభకోణంలో దాదాపు 15 మందిని గుర్తించి వారిని అరెస్ట్ చేసిన సందర్భాన్ని కూడా చూడడం జరిగింది. ఈ గొర్రెల కొనుగోళ్లలో కీలక పాత్ర వహించిన కాంట్రాక్టర్ దుబాయ్‌కి పారిపోయిన సంఘటనను, ఈ వ్యవహారంలో ఈడీ కూడా కేసులు నమోదు చేశారు. ఇంతపెద్ద ఎత్తున అవినీతి జరిగిందనడానికి ఒక నిదర్శనమని చెప్పవచ్చు.

ఆరోజు గొర్రెల ట్రాన్స్‌పోర్టు విషయంలో కేసు పెట్టినట్లు చూస్తే వారు చెప్పిన విధానంలో సైకిల్ మోటర్ల మీద, కార్లల్లో, బస్సుల్లో, అంబులెన్స్‌ల్లో కూడా ట్రాన్స్‌పోర్ట్ చేయడం జరిగింది. యాదవ సోదరులు లక్షాధికారులను చేస్తామని డబ్బులు కట్టించుకున్నారు. ఈ పథకంలో 4 లక్షల 25 వేల యూనిట్ల గొర్రెల పంపిణీకి దాదాపు రూ. 5 వేల కోట్లు ఖర్చు పెట్టినట్లు అప్పటి ప్రభుత్వం తెలిపింది.

అదేవిధంగా ఇటీవల గొర్రెల, మేకల సంఘాల సర్వేను ప్రభుత్వం నిర్వహించగా తెలంగాణాలో గొర్రెల పంపిణీ కార్యక్రమం ద్వారా కోట్ల కొద్ది పిల్లలు పుట్టడం వల్ల విపరీతంగా వాటి సంఖ్యను పెంచామని కేసీఆర్‌గారు చెప్పిన అంశం అప్పట్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. కానీ గత 5 సంవత్సరాలలో గొర్రెల సంఖ్య 32.82 శాతానికి పడిపోయింది. ఆరోజు ఇంత పెద్ద సంఖ్యలో దాదాపు 7 లక్షల గొర్రెలు ఉన్నాయని వాటికి పుట్టిన పిల్లలు ఎక్కడికి వెళ్లాయో ఇప్పటివరకు తెలియదు.

2019లో రాష్ట్రంలో 2 కోట్ల 39 లక్షల 88 వేల 70 గొర్రెలున్నట్లు లెక్క కూడా చూపించగా ఈ మధ్యకాలంలో సర్వే చేయించగా బీఆర్ఎస్ చెప్పిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో 7 కోట్ల గొర్రెలు ఉండాలని జూన్, 2024లో నిర్వహించగా 1 కోటి 61 లక్షల 97 వేల 65 గొర్రెలు మాత్రమే ఉన్నట్లు నిర్ధారించారు. దీనిని బట్టి మనం తెలుసుకోవలసిందేమంటే 25 వేల కోట్ల సంపదను సృష్టించామని చెప్పిన ఆనాటి ప్రభుత్వం గతంలో చెప్పుకున్న విధంగా సంపద ఎక్కడ సృష్టించబడిందో తెలియజేయవలసిన అవసరం ఉంది.

గొర్రెల పంపిణీ పేరుతో ఆనాటి ముఖ్య నాయకులు, వారి సహచరులు కొట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన సందర్భాన్ని నేను చూడడం జరిగింది. దీని వల్ల మన తెలంగాణలో ఉన్న యాదవ సోదరులు నష్టపోయారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం అని మరొకసారి డి.డి.లను దాదాపు రూ. 351 కోట్లను కట్టించుకొని ఏండ్లు గడిచినా గొర్రెలు ఇవ్వలేదు, చివరికి వారి డబ్బును కూడా వెనక్కి ఇవ్వలేదు.

మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్దలు ప్రియతమ నాయకులు గౌరవ రేవంత్‌రెడ్డిగారు యాదవ సోదరులు మోసపోవద్దని వారి సొమ్మును వారికి ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇంతకంటే పచ్చి మోసం ఇంకొకటి ఉండదు. ఆనాటి ప్రభుత్వం ఒక్క గొర్రెలల్లోనే కాదు ఆవుల పంపిణీలో కూడా దాదాపు రూ. 4 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలొచ్చాయి. రంగారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, నాగర్‌కర్నూల్, మహబూబ్ నగర్, పెద్దపల్లి, జగిత్యాల, తదితర జిల్లాల్లో కూడా రైతులు చిత్తూరు నుండి పొంగునూరు ఆవులను కొనుగోలు చేశారు. ఆవులు అమ్మిన అతనికి మూడు కోట్లు ఇవ్వకుండా మోసం జరిగింది. మరొక వైపు ప్రభుత్వ రంగ సంస్థలైన మదర్ డెయిరీ, విజయ డెయిరీ గానీ దాదాపు రూ. 120 కోట్లు రైతులకు చెల్లించకుండా ఆనాడు బకాయిలు పడ్డ సందర్భాలను చూశారు. పాల రైతులకు లీటరుకు రూ. 4/- పెంచుతామని ప్రభుత్వం గర్వంగా చెప్పినదంతా ఆర్భాటంగానే మిగిలిపోయింది. మూడు సంవత్సరాలు వారి ఊసే ఎత్తలేదు. దాదాపు రూ. 100 కోట్లు ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విధంగా పాల రైతులను కూడా మోసం చేశారు. 2014 వరకు మదర్ డెయిరీ లాభాల్లోనే కొనసాగింది. ఆ తరువాత ఈ సంస్థ 32కోట్ల అప్పులో ఉన్నదని తెలియజేస్తున్నాను. నెలకు వడ్డీ క్రింద 45లక్షల రూపాయలను కడుతున్నారు. మన ప్రభుత్వం మదర్ డెయిరీని లాభాల్లోకి తీసుకురావడానికి అహర్నిశలు ప్రయత్నం చేస్తుంది. ఆవులే కాదు, యాదవ కుర్మల గొర్రెలే కాదు, చేప పిల్లల విషయంలో కూడా అవినీతి జరగడం గత ప్రభుత్వంలో చూశాము. ఎందుకంటే ఆ జాతిలో పుట్టిన బిడ్డగా, మా కళ్ళ ముందే, మా దగ్గర మా నియోజకవర్గంలోని బుద్పూర్ డ్యామ్ మరియు సంగమేశ్వర డ్యామ్‌లో లక్షల చేప పిల్లలను వదిలి పెడ్తామని చెప్పి దాదాపు పది వేలు వదలడం మా కళ్ళారా చూశాము.

ఆరోజు ఏమి మాట్లాడే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2016-17లో 27 కోట్లు, 2017-18లో 51 కోట్లు, 2018-19లో 49 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో, కుంటల్లో వదిలివేశామని చెప్పుకుంటూ వచ్చారు. ఇందుకోసం మూడు సంవత్సరాల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు కానీ ఎక్కడా కూడా చేపల ఉత్పత్తి అనుకున్న విధంగా జరగలేదు.

అదే సమయంలో, రొయ్యల పంపిణి కోసం కూడా మరో రూ. 700 కోట్లు కూడా ఖర్చు చేశారు. కానీ రాష్ట్రంలో చేప పిల్లల పంపిణీ ఒక ప్రహసనంగా మారింది తప్ప ఎక్కడా ఆ జాతికి లాభం చేకూరలేదు. తెలంగాణ మొత్తం 29 చేప పిల్లల కొనుగోలు కేంద్రాలున్నాయి. కానీ గత ప్రభుత్వం ఈ కేంద్రాలను ఎక్కడా పట్టించుకోలేదు. చేప పిల్లల కొనుగోలుకు ఆర్డర్లను కూడా తెలంగాణలోని కేంద్రాలకు ఇవ్వకుండా, ఆంధ్రా ప్రాంతం నుండి చేప పిల్లలను తీసుకొచ్చారు. ఏ చెరువులోను వంద శాతం చేప పిల్లలను వదలలేదు. అదొక్కటే కాకుండా చాలా చోట్ల యాభై శాతానికంటే తక్కువ, మరి కొన్ని చోట్ల దాదాపు 35 నుండి 40 శాతం మాత్రమే చేప పిల్లలను వదిలారు. ఎక్కడా కూడా పారదర్శకంగా లేకుండా చేశారు. చేప పిల్లలను వదలకుండానే తప్పుడు లెక్కలు చూపించి కోట్లాది రూపాయల బిల్లులు వేశారు. ఒకసారి అది గుర్తు పెట్టుకోవాల్సిన అవసరమున్నది. చేప పిల్లల సైజ్‌లో కూడా.., గతంలో నేను మహబూబ్‌నగర్ జిల్లా జడ్‌పిటిసీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నాను. అప్పుడు ఉదాహరణకు చూస్తే చేప పిల్లల సైజ్ కూడా 30ఎం.ఎం సైజ్ పిల్లలను వదిలారు. నేను ఆరోజు అడిగితే నా మీద కేసు కూడా అయింది. 60 ఎం.ఎం వదలాల్సిన చేప పిల్లల సైజ్‌ని 30ఎం.ఎం సైజ్‌తో లక్ష చేప పిల్లలను వదులుతామని చెప్పిన వాటిల్లో బాక్సులను తీసి చూస్తే పదివేలకు మించి ఉండకపోయేవి. ఇలాంటి సందర్భాన్ని మనం ఎప్పుడూ కూడా క్షమించలేదు. చేపపిల్లలను ఒక్కసారి నీళ్ళల్లో వదిలితే కౌంటింగ్‌కు రాదు. ఇటువంటి కౌంటింగ్ రాని దగ్గర వేల కోట్ల రూపాయలు ఖచ్చితంగా గుడావత్ జరిగిందన్న విషయం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరమున్నది.

అదొక్కటే కాకుండా పంపిణి మొత్తం కూడా ఆంధ్ర కాంట్రాక్టర్లకే ఇచ్చిన ఘనత ఆనాటి ప్రభుత్వానిది. ఒక్క గొర్రెలు, ఆవులు, చేపలే కాకుండా రొయ్యల విషయంలో కూడా పెద్దఎత్తున అవినీతి చోటు చేసుకున్నది. కనీసం ఇరవై శాతం రొయ్య పిల్లలను కూడా వదలకుండా బిల్లులను కాజేసిన విషయం మనం చూశాము. గత పది సంవత్సరాల్లో తెలంగాణలో చేప పిల్లల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని బీఆర్ఎస్ చెప్పుకొచ్చినా కూడా ఎక్కడా కూడా ఆనవాళ్ళు కనిపించే పరిస్థితి లేదు.

2.30 మ. కానీ అంతంత మాత్రం ఉత్పత్తి పెరిగితే, ఆ రోజు వారు చెప్పిన లెక్కల ప్రకారం చేపల పిల్లల, రొయ్యల ధరలు తగ్గాల్సిన అవసరం ఉండేది. కానీ ఎక్కడ కూడా ధరలు తగ్గలేదు. అంతేకాకుండా ఆనాటి ప్రభుత్వం చేపలు, రొయ్యలు, ఆవులు, గొర్రెల పంపిణీలో జరిగిన అవినీతిని ఈ నాటి ప్రభుత్వం సరిదిద్దే ప్రయత్నం చేస్తుంది. ప్రస్తుతం చేప పిల్లల సరఫరా దళారుల చేతుల్లో కాకుండా 80% తెలంగాణ వారికే ఇచ్చే అవకాశం కల్పించింది. ఇదే సమయంలో చేప పిల్లల సైజు 30mm కాకుండా 60mm సైజు ఉన్న చేప పిల్లలనే వదులుతున్నామని గుర్తు చేస్తున్నాను. చేప పిల్లలు గాని, యాదవులకు సంబంధించిన విషయంలో దాదాపు రూ. 1657 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టి వెనకబడిన జాతుల అభివృద్ధి కోసం పాటు పడుతున్న మన ప్రభుత్వానికి పరిపూర్ణంగా అందరూ ధన్యవాదాలు తెలపాల్సిన అవసరం ఉందని తెలుపుతున్నాను.

అధ్యక్షా, చిన్న సూచన. నేషనల్ కో-ఆపరేటీవ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు లక్ష రూపాయలు ష్యూరిటీ పెట్టి ఇచ్చే అవకాశాన్ని ఇంట్రస్ట్ కట్టకుండా సకాలంలో చెల్లించే స్కీమ్‌ను గతంలో ఆపడం జరిగింది. దానిని మరొక్కసారి పునరుద్ధరించాలని తెలుపుతూ, అకాల వర్షాల కారణంగా చెరువులు, కుంటలు తెగిపోవడంతో మత్స్యకారులు చాలా ఇబ్బంది పడిన సందర్భాలను చూశాము. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువ మొత్తం నష్టపోయిన వారిని చూశాము. దయచేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం మన ప్రభుత్వంపై ఉందని తెలుపుతూ పెద్ద సంఖ్యలో ఉన్న మత్స్యకారులను చేప పిల్లల పునరుత్పత్తి ప్రకారంగా BC-D/19 నుండి BC-A/1 కి ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు మాటిచ్చారు. అది కొన్ని అకాల కారణాల వల్ల ఆగిపోయింది. గతంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు మాటిచ్చారు. ఎన్నో

సంవత్సరాల నుండి వేచి చూస్తున్నటువంటి BC-D/19 01 కి అవకాశాన్ని ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించాలని, అది కోర్టులో లేకుంటే బీసీ కార్పోరేషన్ దగ్గర ఉన్నా త్వరలోనే ఈ అవకాశాన్ని మాకు వరంగా ఇవ్వాలని కోరుకుంటూ ధన్యవాదలు అధ్యక్షా.

శ్రీ పాడి కౌశిక్‌రెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, ఇవాళ వ్యవసాయంపై, యానివల్ హస్బెండరీపై మరియు కో-ఆపరేటీవ్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఇవాళ ఈ ప్రభుత్వం ఎంత గొప్పగా వ్యవసాయంపై , రైతన్నలపై ఎంత ప్రేమ ఉందో తమద్వారా వారికి చెప్పే ప్రయత్నం చేస్తాను. గత బడ్జెట్ ప్రసంగంలో వ్యవసాయ రంగానికి రూ.72 వేల 659 కోట్లు కేటాయించామని చెప్పారు. కానీ, ఈసారి బడ్జెట్ కేవలం రూ. 24 వేల 439 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే, దాదాపు రూ. 50 వేల కోట్లు తక్కువ కేటాయించారు. ఈ తెలంగాణ రైతాంగం అంత ఎదురుచూస్తున్నది. వారు ఏమి తప్పు చేశారో, రూ. 50 వేల కోట్లు ఎందుకు తక్కువ చేశారో గౌరవనీయులైన పెద్దలు అగ్రికల్చర్ మినిస్టర్ గారు యావత్ తెలంగాణలో ఉన్న రైతాంగానికి జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. 'ఎద్దేడ్చిన వ్యవసాయం, రైతేడ్చిన రాజ్యం' ఏనాడు బాగుపడలేదనేది కొందరు కాంగ్రెస్ పెద్దలు మర్చిపోయినట్లున్నారు. దానికి ఉదాహరణ. మన జీఎస్‌డీపీ యావరేజ్‌గా 12.8% పెరుగుతుంటే, ఈసారి 10.1%కి పడిపోయింది. ఇదే ఒక పెద్ద ఉదాహరణ అని చెప్పకతప్పదు.

రుణమాఫీ విషయానికి వస్తే, ఈ బడ్జెట్ ప్రసంగంలో 14వ పేజీలో ఈ ప్రభుత్వం 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ. 20 వేల 616 కోట్లు రుణమాఫీ చేశామని చాలా గొప్పగా చెప్పారు. కానీ, బ్యాంకర్ల మీటింగ్ అయిన నాడు ముఖ్యమంత్రి గారు, భట్టి విక్రమార్క గారు వారిద్దరూ అటెండ్ అయిన నాడు రూ. 49 వేల 500 కోట్లు రుణమాఫీ చేయాలని, చేస్తేనే పూర్తిగా రూ. 2 లక్షల రుణమాఫీ అయిపోతుందని వారు ముఖ్యమంత్రి గారికి చెప్పారు. ఒక్క సంవత్సరం కడుపుకట్టుకుంటే చాలు రూ. 49 వేల 500 కోట్లు రుణమాఫీ చేయగలుగుతానని ఆ రోజు ముఖ్యమంత్రి గారు అన్నారు. కానీ, గత బడ్జెట్‌లో కేవలం రూ. 31 వేల కోట్లు బడ్జెట్ పెట్టారు. కానీ, ఈసారి బడ్జెట్‌లో రూ. 20 వేల 616 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశామని చెబుతున్నారు. ఇంకా రూ. 11 వేల కోట్లు రుణమాఫీ ఎందుకు చేయలేదని మేము అడుగుతున్నాము. వీళ్ళ దీని గురించి ఏమైనా చెప్తారేమోనని తెలంగాణాలో రైతు రుణమాఫీ కాని వారందరూ వేచి చూశారు. వారి గురించి ప్రస్తావిస్తారేమోనని చూశారు కానీ, ఎక్కడా కూడా వారి గురించి ప్రస్తావించలేదని చెప్పకతప్పదు. దీనిపై ఒర్జినల్‌గా చూస్తే, రుణమాఫీ కొన్ని ఉదాహరణలు చెప్తాను. నా హుజురాబాద్ నియోజకవర్గంలో వీణవంక సొసైటీలో దాదాపు 1070 మంది రుణం తీసుకుంటే, 10 కోట్ల 27 లక్షల 91 వేల 403 రూపాయలు తీసుకున్నారు. దీనిలో 495 మందికి 4 కోట్ల 44 లక్షల 85 వేల 740 రూపాయలు రుణమాఫీ అయ్యింది. ఇంకా 575 మందికి 5 కోట్ల 83 లక్షల 5 వేల 713 రూపాయలు రుణమాఫీ కావలసి ఉంది. అంటే, ఇది కేవలం 45% మాత్రమే మాఫీ అయ్యింది. ఇంకా 50% కాలేదని తమద్వారా వ్యవసాయ శాఖ మంత్రి గారికి తెలుపుతున్నాను. దీనితో పాటు ఇంకొక ఉదాహరణ చెప్తాను. జూపాక సొసైటీలో విజయలత గారు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ గారు లక్షా 59 వేల రూపాయల రుణం తీసుకుంటే తనకు రుణమాఫీ కాలేదని చెప్పకతప్పదు. అదేవిధంగా బీసీ బిడ్డ రాజేందర్ గారు రూ. 87 వేలు అదే సొసైటీలో తీసుకుంటే, రుణమాఫీ కాలేదు. అదేవిధంగా వీణవంక మండలంలో వల్బాపూర్ గ్రామంలో కామిడి విజయ వైఫ్ ఆఫ్ నారాయణరెడ్డి రూ. 70 వేలు తీసుకుంటే కాలేదు. అదేవిధంగా వ్యవసాయ మంత్రిగారు జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. రూ. 2 లక్షలకు పైబడి తీసుకున్న వారు కూడా పైన ఉన్న వడ్డీ కట్టండి మాఫీ చేస్తమన్నారు. ఉదాహరణకు మా వల్బాపూర్ మండలంలో వీణవంకలో బొడిగ రాజయ్య సన్ ఆఫ్ ఓదేలు రూ.2 లక్షల 15 వేలు లోన్ తీసుకుంటే, రూ. 15 వేలు లోన్ కట్టిండు కానీ, రూ. 2 లక్షల రుణమాఫీ కాలేదని చెప్పకతప్పదు. వీటన్నింటికి గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారు జవాబివ్వాలని కోరుతున్నాను. దీనితోపాటు మన మంత్రివర్యులు పదే పదే రుణమాఫీ

అయిపోయిందని చెప్తూ, భట్టి విక్రమార్క గారు నా హుజూరాబాద్ నియోజకవర్గంలో రూ. 219 కోట్లు రుణమాఫీ చేశామని అసెంబ్లీ సాక్షిగా, మీ సాక్షిగా ప్రజలందరికీ చెప్పారు. కానీ, నిన్న హుజూరాబాద్ నియోజకవర్గంలో 5 మండలాల్లో, 2 మున్సిపాలిటీల్లో ఎంత రుణమాఫీ అయ్యిందని కనుక్కుంటే, రూ. 185 కోట్లు మాత్రమేనని వారు చెప్పారు. సభా సాక్షిగా చెప్పిన రూ. 219 కోట్లు నిజమా, అధికారులు ఇస్తున్న రూ. 186 కోట్లు నిజమా ఏది క్లారిటీ లేకుండా రోజుకొక ఫిగర్ చెబుతున్నారు కాబట్టి, దయచేసి దీనిపై కూడా క్లారిటీ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

పదే పదే కేసీఆర్ గారి ప్రభుత్వం ఉన్ననాడు మేము రుణమాఫీ చేయలేదని ప్రచారం చేశారు. ఇవాళ సభ సాక్షిగా ఆనాడు కేసీఆర్ గారి ప్రభుత్వం ఉన్ననాడు ఎంత రుణమాఫీ చేశామనేది మీ ద్వారా యావత్ తెలంగాణ రైతాంగానికి చెప్పే ప్రయత్నం చేస్తాను.

2.40 మ. ఈ రోజు దాదాపు మొదటి విడతలో 35 లక్షల 31వేల మంది రైతులకు రూ. 16 వేల 144 కోట్ల రూపాయలు, రెండవ విడతలో 22 లక్షల 98వేల మందికి రైతలకు 13 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేశాము. ఈ రెండు కలిపితే కేసీఆర్ గారి హయాంలో రూ. 29వేల 114 కోట్ల రుణమాఫీ బాజాప్తుగా చేశాము.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

కేసీఆర్ గారి ప్రభుత్వం రూ. 29 వేల 114 కోట్ల రుణమాఫీ చేసిందని ఈ సభ సాక్షిగా నేను చెబుతున్నాను. మీకేమున్న అభ్యంతరం ఉంటే మంత్రివర్యులు తరువాత రిప్లైలో చెప్తారు. దానిలో విందాము. భారతదేశ చరిత్రలోనే స్వయంగా ఒక రైతే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఏ విధంగా రైతుకు లాభం అవుతుందనే దానికి ఉదాహరణే "రైతుబంధు" పథకం. భారతదేశ చరిత్రలో ఎంతోమంది ముఖ్యమంత్రులు అయ్యారు కానీ, ఏ ఒక్క ముఖ్యమంత్రి గారికి కూడా రైతుకు పెట్టుబడి సహాయం చేయాలనే ఆలోచన రాలేదు. స్వయంగా మన కేసీఆర్ గారే రైతు కాబట్టి, రైతు కష్టాలు కేసీఆర్ గారికి తెలుసు కాబట్టి, ఏ రైతు కూడా ఊరిలో ఉన్న షావుకారు దగ్గరకు పెట్టుబడి కోసం పోవద్దని, ఊరిలో పెద్ద మనుషుల దగ్గరకు పెట్టుబడి కోసం పోవద్దనే ఒక గొప్ప ఆలోచనతో రైతు బంధు అనే పథకాన్ని మొదలుపెట్టి, తెలంగాణ రాష్ట్రంలోనే 65 లక్షల మంది రైతులకి 73వేల కోట్ల రూపాయలు స్వయంగా రైతు అకౌంట్‌లో వేసింది కేసీఆర్ గారి ప్రభుత్వమని చెప్పకతప్పదు. దీని కోసం ఏ రైతు కూడా ఎమ్మార్వో దగ్గర దరఖాస్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదు, ఏ పై అధికార దగ్గరకు పోవాల్సిన అవసరం లేకుండా, హైదరాబాద్ సెక్రటేరియట్‌లో కేసీఆర్ గారు బటన్ వత్తితే టంగ్, టంగ్, టంగ్ అని రైతుల అకౌంట్లల్లో 73 వేల కోట్ల రూపాయలు ఇప్పటి వరకు పడ్డాయని చెప్పక తప్పదు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

మేము మాట్లాడిన తరువాత రిప్లైలో మంత్రి గారు మాట్లాడుతారు కదా, అప్పుడు మేము మిమ్మల్ని డిస్టర్బ్ చేయము, మీరు మమ్మల్ని డిస్టర్బ్ చేయకండి. అయితే ఇంకొకటి కూడా ఆలోచన చేయండి. ఈ రోజు కేసీఆర్ గారు ఇంత గొప్పగా చేసిన పథకాన్ని.., ఆనాడు పి.సి.సి ప్రెసిడెంట్‌గా ఉన్న రేవంత్ రెడ్డి గారు ఏమన్నారు అధ్యక్షా, కేసీఆర్ గారు భిక్షం వేసినట్టు రూ. 10,000 మాత్రమే పెట్టుబడి సహాయం చేస్తున్నారు. రేపు ఇందిరమ్మ రాజ్యం రాబోతుంది, మేము రూ. 15,000 రైతు భరోసా చేస్తామని చెప్పారు. ఇప్పటి దాకా వారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ఇది మూడవ సీజన్ అధ్యక్షా. మొదటి రెండు సీజన్లు ఎగ్గొట్టారు. ఈ మూడవ సీజన్ రూ. 15,000 ఇస్తామని చెప్పి కేవలం రూ. 12,000 మాత్రమే వేశామని సన్నాయి నొక్కులు నొక్కారు. ఈ రోజు నేను ఒక్కటే అడుగుతున్నాను. ఈ 65లక్షల మంది రైతులకు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఒక్కొక్క ఎకరానికి రూ. 17,500 బాకీ ఉన్నారని చెప్పకతప్పదు. ఖచ్చితంగా వేయాల్సిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ఒక్కసారి మీకు చెబుతాను. ఈ రోజు రైతుబంధు పడింది, పడింది అని చెబుతున్నారు. నేను చెబుతున్నాను, నా హుజూరాబాద్ నియోజకవర్గంలో మీకు వీణవంక మండలం, వీణవంక గ్రామంలో శ్రీదేవి గారు వైఫ్ ఆఫ్ గణేశ్, వారికి మూడెకరాల నాలుగు గుంటల భూమి ఉన్నది. వాళ్ళకి కనీసం ఈ రోజు వరకు కూడా రైతుబంధు పడలేదు. లక్ష్మీ వైఫ్ ఆఫ్ ఐలయ్య వారికి నాలుగెకరాల ఇరవై గుంటలు

ఉన్నది. వారికి కూడా ఈ రోజు వరకు వేస్తామన్న రైతుబంధు పడలేదు. ఈ రోజు చెల్పూర్ గ్రామంలో రాజేందర్ అనే పేద రైతు ఉన్నాడు. అతనికి కేవలం రెండెకరాలు మాత్రమే ఉంది. వారికి కూడా ఈ రోజు వరకు వేస్తామన్న రైతుబంధు పడలేదు. ఇది చెప్పింది వాస్తవం. ఇంకా చెప్పాలంటే చాలా మంది ఉన్నారు. సమయం వల్ల కొంచెం కట్ డౌన్ చేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు జనవరి 26వ తారీఖున రైతు ఫోన్లలో టకీ, టకీ, టకీ అని మోగుతుంది, మొత్తం రూ. 12,000 తెలంగాణలో ఉన్న 65లక్షల వంది రైతుల అకౌంట్‌లో పడుతుందని చెప్పారు. మళ్ళీ ఏమైందో ఏమో తెలియదు కానీ, జనవరి 26వ తారీఖు అయిపోయిన తరువాత ఈ రోజు మార్చి 22వ తేదికి వచ్చాము కానీ, నా నియోజకవర్గంలో పూర్తిగా పడలేదని నేను చెప్తున్నాను. మళ్ళీ మార్చి 31వ తేది లోపు వేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ, ముఖ్యమంత్రి గారు ఏ సంవత్సరమని చెప్పలేదు కదా, 2025, 2026 సంవత్సరమా తెలియదు కాబట్టి దయచేసి ముఖ్యమంత్రి గారిని నా చేతులు జోడించి మరీ కోరుతున్నాను, రైతులందరూ కూడా పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్నారు, దయచేసి వాళ్ళకి రూ. 15,000 రైతుభరోసా మీరు వేయండి. దీనిలో రాజకీయం వద్దు. రాజకీయంతో మాట్లాడడం లేదు. వాస్తవంగా చెబుతున్నాను. రైతుల ఆవేదన, రైతుల బాధని నేను కేవలం చెబుతున్నాను తప్పితే, ఇందులో ఎటువంటి రాజకీయం లేదు. రేపు వెయ్యక పోతే మాత్రం రాబోయే కాలంలో మీకే నష్టం అవుతుంది, మీరేదో లొల్లి పెట్టాలని లొల్లి పెడితే మాత్రం తప్పకుండా మీకే నష్టం అవుతుంది. కాబట్టి ప్రతి రైతు గురించి మీరు ఆలోచన చేయండి, మీ నియోజకవర్గాల్లో మీకు రైతుబంధు అనేది, రైతుభరోసా అనేది పట్టదా అని ఒక్క సారి మీ గుండె మీద చేయి వేసుకొని, ఆత్మవిమర్శ చేసుకోవాలని మీ ప్రతి శాసనసభ్యులను నేను కోరుతున్నాను.

అధ్యక్షా, బోనస్ విషయానికి వస్తే, పంట బోనస్ పెద్ద బోగస్ అయిపోయింది. వీళ్ళ మేనిఫెస్టోలో ..,

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- అధ్యక్షా, బోగస్ అంటే మీరు మీ దగ్గర ఉండే రైతుల వద్దకు పోయి సన్నవడ్లకు డబ్బులు పడ్డాయా లేదా అని అడగండి. మీరు రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో తిరుగుతున్నట్లుగా ఉంది. కాబట్టి, బోనస్ ఇస్తామని బోగస్ చేసింది మీరు, మీ ప్రభుత్వంలో సన్నవడ్లు పండిస్తే, వరి వేస్తే ఉరే అన్నారు, తరువాత బోనస్ ఇస్తామన్నారు, అది ఇవ్వలేదు, ఇది ఇవ్వలేదు. మేము ఇస్తున్నాం, రూ.1200 కోట్లను రిలీజ్ చేశాము, ఎక్కడన్న ఒకటి రెండు మిగలవచ్చు కానీ చాలావరకు ఇవ్వడం జరిగింది, మళ్ళీ ఒక్కసారి వెరిఫై చేసుకోవాలని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ పాడి కౌశిక్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు గారు ఈ మధ్య ఎక్కువగా హైదరాబాద్‌లో ఉంటున్నట్లుగా ఉన్నారు, ములుగు పోవడం లేనట్లున్నారు. వారికి కొంచెం సమాచారం లోపం ఉన్నట్లుంది. ఈ రోజు నేను అనేది ఏంటి అధ్యక్షా, పంట బోనస్, పెద్ద బోగస్ అని ఎందుకు చెప్పానంటే వాళ్ళ మేనిఫెస్టోలో పది రకాల పంటలకు మేము బోనసిస్తామని చెప్పారు. మరి పది పంటల రకాలకి ఎక్కడ బోనస్ ఇచ్చారా. దొడ్డు వాటికి మీరు బోనసిచ్చారా? మీరు చెప్పిన పది రకాలకు బోనసిచ్చారా? దీనికి జవాబు చెప్పాలని నేను కోరుతున్నాను.

చివరికి సన్నాలకు మాత్రమే పరిమితమై చేసి సన్నాయి నొక్కులు నొక్కారు తప్పితే అది కూడా పూర్తిగా ఇవ్వలేదు. మా హుజూరాబాద్ నియోజకవర్గంలోనిదే ఉదాహరణకు చెబుతున్నాను. ఇంకా పెండింగ్ బోనస్ రాక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి, ఇది రాజకీయ విమర్శ కానే కాదు, నాకు కింద రైతులు చెప్పింది మాత్రమే, వాళ్ళ గొంతుకగా నేను అసెంబ్లీలో మీకు చెబుతున్నా తప్పితే ఎవరిని విమర్శించడానికి కాదు, ప్రభుత్వాన్ని అసలే విమర్శించడానికి కాదు, నేను కేవలం ఏమన్న ఉంటే మీరు సరి చేసుకుంటారని మీ మంచికే చెబుతున్నా తప్పితే నేను మిమ్మల్ని విమర్శించడానికి కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రైతుకూలీలకు రూ. 12,000 చెల్లిస్తామని అన్నారు. బారాణ మందికి ఎగనామం పెట్టి చివరికి చారాణ మందికి కూడా ఇవ్వడం లేదు. ఇది గ్రౌండ్‌లో వాస్తవం. ఒక వ్యవసాయకూలీలకు భరోసా ఇస్తామన్నారు కానీ, బడ్జెట్‌లో ప్రస్తావన కూడా లేదు. పంట బీమా అన్నారు, 15 నెలలుగా పంట బీమా లేక రైతన్నలకు ధీమా కరువైందని చెప్పకతప్పదు.

అధ్యక్షా, మొత్తంగా రైతన్నల విషయంలో ముందు దగా, వెనక దగా, కుడి దగా, ఎడమ దగా, దగా దగా అన్నట్లు కాంగ్రెస్ తీరు ఉంది. రైతులందరికీ రుణమాఫీ, బోగస్, అన్ని పంటలకు బోనస్ బోగస్, పంటల బీమా బోగస్, ఎకరానికి రూ. 15,000 రైతు భరోసా బోగస్, అడుగడుగున రైతులను మోసం చేసిన కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని అనిపించుకుంటున్నారు.

(అధికార పక్ష సభ్యులు సభలో అభ్యంతరం తెలిపారు)

ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చిన తరువాత మొండి చేయి చూపించారని చెప్పి (మైకు కట్ చేయబడింది)

(అధికార పక్ష సభ్యులు సభలో ఆందోళన చేయసాగారు)

మిస్టర్ స్పీకర్:- కౌశిక్ రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి,

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- నావి మొత్తం మూడు ఉన్నాయి. పది నిమిషాల్లో పూర్తి చేస్తాను. కంక్లూడ్ చేస్తా సార్, ప్లీజ్..,

2.50 మ. **శ్రీ ఆది శ్రీనివాస్**:- అధ్యక్షా, ఎవరు మాట్లాడినా మా ముఖ్యమంత్రిగారిని ఆడిపోసుకోవడం తప్ప ముఖ్యమంత్రిగారి పై ఈర్ష్య, ద్వేషంతో మాట్లాడం తప్ప మరొకటి కనబడడం లేదు. ముఖ్యమంత్రిగారిని విమర్శించడం సరియైనది కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు బడ్జెట్ పద్దులో భాగంగా వారికి అవకాశం వచ్చినప్పుడు సూచనలు సలహాలు ఇస్తే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము. సన్న వడ్లకు మా ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలను బోనస్‌గా ఇచ్చిన మాటను, ఇచ్చిన సందర్భంలో బోనస్ అనే విషయాన్ని వారు బోగస్ అని తప్పు పడితే ఎట్లా? బోగస్ అనే మాట తప్పు. వరి వేస్తే ఉరి అనేది బీఆర్ఎస్ పార్టీ. వ్యవసాయం దండుగ అన్నది వారి పార్టీ. వ్యవసాయం పండుగ అన్నది కాంగ్రెస్ పార్టీ. రైతులకు మేలైన కార్యక్రమాలు చేస్తూ ఆనాడు జలయజ్ఞం తోబాటు, ఈరోజు ప్రాజెక్టులు, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు ప్రాజెక్టులతో ముందుకు పోతున్నాము. ధాన్యం కొనుగోలు ప్రారంభం చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే. 20,600 పైచిలుకు కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ ఇచ్చింది. 20లక్షల పైచిలుకు కుటుంబాలకు రుణమాఫీ చేశాము. ఆరోజు బీఆర్ఎస్ ప్రభుత్వం వారు పావలా, పావలా ఇచ్చి వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి రైతులను పూర్తిగా నిర్వీర్యం చేశారు.

మాగౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మేము కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నాము. రైతుబంధును రైతుభరోసాగా మార్చాము. ఈ 31 లోగా తప్పనిసరిగా ఇస్తామని మాట ఇచ్చారు. వ్యవసాయ విధానంలో మా బడ్జెట్‌లో మా భట్టీగారు ప్రవేశపెట్టిన అంశంలో వారు మాట్లాడి సూచనలు, సలహాలు ఇస్తే బాగుంటుందని నా విజ్ఞప్తి. బీఆర్ఎస్ వారు మాట్లాడితే ముఖ్యమంత్రిగారి విషయం తీసుకురావడం సరియైనది కాదు, బోగస్ అనేది సరియైనది కాదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు బోగస్ మాటలు చెప్పారు. పది సంవత్సరకాలంలో వడగండ్లవానలు వచ్చి నష్టపోయిన రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఒక్క అణా పైసా ఇవ్వలేదు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. మళ్లీ మా ప్రభుత్వం వచ్చాక మా రేవంత్‌రెడ్డి గారు వచ్చిన మొదటి సంవత్సరంలో 60 వేల కోట్ల పైచిలుకు రైతులకు మేలైన కార్యక్రమాల కోసం ఖర్చు చేశారు. అసలు పేటెంట్ హక్కు అనేది రైతులకు కల్పించిందే కాంగ్రెస్ ప్రభుత్వం. సీతక్కగారు చెప్పింది కూడా అదే. సీతక్క గారిని పట్టుకొని మీరు హైద్రాబాద్‌లో ఉంటారని అనడం కరెక్ట్ కాదు. సమావేశాలు ఉన్నప్పుడు హైద్రాబాద్‌లో ఉంటాము. ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటాము. ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటాము. భవిష్యత్తులో కూడా రైతును రాజు చేసే విధంగా రైతన్న అనేవాడి చేయి పైచేయిగా ఉండాలి, చేయి చాచే విధంగా ఉండవద్దని ఆ రోజు రాజశేఖర్ రెడ్డిగారు, ఇప్పడు నేను రేవంత్ రెడ్డి గారు చేస్తున్నారు. భవిష్యత్తులో రైతన్నను రాజుగా చేయడానికి మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఎవరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దు. ఈ బడ్జెట్‌లో కూడా మేలైన నిధులు రైతులకు/వ్యవసాయ శాఖకు కేటాయించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- కౌశిక్ రెడ్డి గారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- గౌరవనీయులు ఆది శ్రీనన్న గారు నాకు చాలా మంచి మిత్రులు. చాలా కాలం నుండి పదిహేను సంవత్సరాల నుండి మేమిద్దరం దగ్గరి మిత్రులం. ఆయన్ని నేను చాలా గౌరవిస్తాను. వేములవాడకు పోయినప్పుడు

అన్నగారే దర్శనం చేపిస్తారు. కానీ శ్రీనన్న గారు మాట్లాడుతుంటే చాలా సంతోషమనిపిస్తుంది. కానీ శ్రీనన్నా, నేను చెప్పేది నా గొంతు కాదు. కిందల రైతుల గొంతులు మాత్రమేనని చెప్పదల్చుకున్నాను. నేను మిమ్మల్ని విమర్శించడం లేదు. నేను కేవలం సూచన మాత్రమే చేస్తున్నాను. మీరు తప్పకుండా ఇవన్నీ చేస్తే మీకే బాగుంటుందని చెబుతున్నాను. లేకపోతే మీరే ఇబ్బంది పడుతారు. ఈ విషయంలో నేను ఎలాంటి రాజకీయం చేయడం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సీతక్కగారిని నేను ఏమి అనలేదు. సీతక్కగారే నన్ను హైద్రాబాద్‌లో ఉంటానని అన్నారు. తను అప్పుడు ములుగుకు ఎక్కువగా పోయేది, ఇప్పుడు తిరుగుతలేరు అన్నాను. అది తప్ప నేను వారిని నేను ఏమి అనలేదు.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉండేవారము కాకపోతే ఇప్పుడు సమావేశాలు జరుగుతున్నవి కాబట్టి ఒక మినిస్టరుగా కొంచెం ప్రిపేర్ కావలసి ఉంటుంది, కాబట్టి ఈసమయంలో ఇక్కడ ఉంటాము. నేను తిరుగతలేదుఅంటే నువ్వు ఎంత తిరిగినవు, నేను ఎంత తిరిగానో ఒకసారి నా ఏరియాకు నువ్వు రా, నీ ఏరియాకు నేను వస్తా ఎన్ని ఊర్లు తిరిగినామో తెలుస్తుంది. ఇంకొక విషయం.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.. ఎవరైతే భూమి లేనటువంటి వారు ఉన్నారో వారు మేము కొన్ని నియమ నిబంధనలు పెట్టుకున్నాము. భూమి లేనటువంటి వారికి 20 రోజులు కూలీపని చేసినటువంటి వారికి ఇవ్వడం జరిగింది. మొన్నటివరకు ఎలక్షన్ కోడ్ ఉండడం వల్ల ఇప్పటివరకు రూ. 60, 70 కోట్ల వరకు ఇచ్చాము. మిగతావి కూడా వేసే ప్రాసెస్‌లో ఉన్నాయి. మీరు వేయలేదు వేయలేదు అంటే మీ సిద్ధిపేట్‌లో కూడా వేశాము. సిద్ధిపేట లిస్ట్ ఉన్నది, కావలంటే లిస్ట్ తెప్పిస్తాము చూడండి. మీ హయాంలో రూ. 500 కోట్లు ఆసాములకు రైతు భరోసా వేశారు. గుట్టలకు, పుట్టలకు వేశారు. పేద ప్రజలు గురించి ఒక్క రోజు ఆలోచించారా? ఎట్లా బతుకుతున్నారు, మరి వారికి కూడ ఏమైనా ఇద్దామని ఇచ్చారా? మేము పేదలకు గుడిసెలలో ఉండే వారికి ఉచితంగా కరెంటు కూడ ఇస్తున్నాము. రూ. 500 భారం తగ్గించి పేదలకు ఎవరూ ఇవ్వని విధంగా 500 రూపాయలకే గ్యాస్ ఇస్తున్నాము. పేదల బిడ్డలకు ఫ్రీగా ఎర్రబస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరిగింది. దాన్ని మీరు ఓర్చుకోలేక ఉన్నారు. పైగా మీరు తిరగడం లేదు అని..... నీలైఫ్ స్టైల్‌కు, నా లైఫ్ స్టైల్‌కు చాలా తేడా తమ్ముడు. కాబట్టి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు :- గౌరవనీయులు సీతక్క గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గురించి మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు గత బడ్జెటులో 9వందల ముప్పై కోట్ల రూపాయలు భట్టీ గారు పెట్టారు. 9 వందల ముప్పై కోట్లలో ఎంత ఖర్చు చేశారు? ఇప్పుడే మీరు చెప్పారు 60 కోట్ల రూపాయలు వేశామని. పెట్టింది 9 వందల 30 కోట్లు మీరు ఇచ్చింది 60 కోట్ల రూపాయలు దాదాపు మీరు 870 కోట్ల రూపాయలు విడుదల చేయలేదు పాయింట్ నెంబర్ 1. పాయింట్ నంబర్-2. ఈ సంవత్సరంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఎంత పెట్టారంటే కొత్త బడ్జెట్‌లో 600 కోట్ల రూపాయలు పెట్టారు. అంటే దాదాపు 330 కోట్ల రూపాయలు కోత పెట్టారు. ఈ రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీలు 1 కోటి 2 లక్షలున్నారు. ఒక కోటి రెండు లక్షల మంది కూలీలకు ఆత్మీయ భరోసా ఇవ్వాలంటే 12 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. మీరు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం పెట్టింది 600 కోట్ల రూపాయలు మాత్రమే. దయచేసి ఉపాధి హామీలో నమోదు చేసుకున్న అందరి కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- వాస్తవానికి కార్డులు ఉన్న వారందరికి కాదు. రైతు భరోసా పొందనటువంటి వారికి ఇందులో ఇస్తున్నాము. పాపం అక్కడ రానటువంటి వారు ఉన్నారని కూలీలు ఉన్నారని పెట్టాము. మీకు అసలు ఆ ఆలోచనే రాలేదు. ఇప్పుడు అందరికి ఇవ్వాలంటే ఎట్లా? మీలాగా గుట్టలకు, పుట్టలకు ఇవ్వాలంటే ఎట్లా? ప్రజాధనం ఎవరికైతే అవసరం ఉందో, ఏపేదకైతే చేరాలో వారి కోసం. అదేవిధంగా రెండు దఫాలుగా ఇవ్వాలి. ఇప్పుడు ఫస్ట్ ఫేజు అవుతోంది. నెక్స్ట్ జూన్‌లో సెకండ్ ఫేజులో ఇస్తాము. ఇప్పుడు

మళ్లీ కొన్ని ఇవ్వడం జరుగుతుంది. మొన్నటి వరకు ఎలక్షన్ కోడ్ ఉండడం, తరువాత వేరే కార్యక్రమాలు ఉండడంతో ఆగినవి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా రెండు కూడా మార్చి 31 వరకు మొదటి దఫా క్లియర్ చేయడం జరుగుతుంది. మీరు కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారంటే పదిఎకరాలకు ఉన్నవారికి కూడ కార్డ్స్ ఉన్నాయి, మీరు చూడండి. మేము మొత్తం లిస్టవుట్ చేసి ఇచ్చాము. ఇంకొక డిమాండ్ ఉన్నది. ఎకరం ఉన్న వారిని, అర ఎకరం ఉన్న వారిని చేర్చాలని. అది భవిష్యత్తులో పరిశీలించాల్సిన అవసరం ఉంది కాబట్టి పరిశీలిస్తాము. కానీ కోటిమంది ఉన్నారు అంటే కోటిమందిలో లక్ష ఎత్తుకునే వారున్నారు, అర లక్ష ఎత్తుకునే వారున్నరు. ఎందుకంటే ఉపాధి హామీలో ఎండాకాలంలో పని కల్పిస్తుంటాము కాబట్టి కొంతమంది ఎండాకాలంలో పనులకు పోతుంటారు. కాబట్టి రైతు భరోసా ఎత్తుకుంటున్నారు కాబట్టి అందులో ఉన్న వారిని ఆత్మీయ భరోసాలో పెట్టలేదు.

శ్రీ టి. హరీష్‌రావు :- సీతక్క గారూ, నేను రెండే రెండు విషయాలు మాట్లాడుతాను. ఎందుకంటే మీరు పదే పదే గుట్టలకు ఇచ్చారు, పుట్టలకు ఇచ్చారని అంటున్నారు. రికవరీ చేయండి ఒకవేళ రాళ్లకు రప్పలకు ఇచ్చి ఉంటే. ఆ వివరాలు బయటపెట్టండి. రికవరీ చేయండి. రెండవది .. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో మనం కూలీకి ఇచ్చేది పన్నెండు వేలు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు ప్రభుత్వ భూములు పంచి ఇచ్చినప్పుడు తాతలకు పంచితే పిల్లలకు వచ్చేసరికి ఎంత వస్తుంది పదిగుంటలు. పదిగుంటలు ఉన్నవారికి ఎంత వస్తుంది? రైతుభరోసా మూడువేల రూపాయలు వస్తుంది. అందుకని పదిగుంటలు ఉన్న పుణ్యానికి పన్నెండువేల రూపాయలు నష్ట పోతున్నారు కాబట్టి పది గుంటలున్నా, అర ఎకరం ఉన్నా, పావు ఎకరం ఉన్నా , ముప్పావు ఎకరం ఉన్నా వారందరికి ఆత్మీయ భరోసా ఇచ్చి నిజమైన పేదలకు, ప్రజలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

3.00 సా. **శ్రీ పాడి కౌశిక్ రెడ్డి** :- అధ్యక్షా, గౌరవనీయురాలు శ్రీమతి సీతక్కగారు నాకు అక్కలాంటి వారు. వారంటే నాకు చాలా అభిమానం. సీతక్క గారు ఇంతకుముందు మాట్లాడుతూ, హుజురాబాద్‌లో నీవు ఎంత తిరిగావో రా అని అన్నారు. నేను ఆ సవాల్‌ని స్వీకరిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- కౌశిక్ రెడ్డి గారు, కౌశిక్ రెడ్డి గారు సీతక్క అక్కలాంటిది కాదు. అందరికీ అక్కనే గానీ నీవు సబ్జెక్ట్‌లోకి వెళ్లిపో.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి :- ఇంకొకటి కూడా అన్నారు సీతక్క గారు. కౌశిక్ రెడ్డి గారి life style different. నా life style different అని అన్నారు. వారు చెప్పింది కరెక్టే నేను ఏకీభవిస్తున్నాను. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఉంటున్న ఐదు ఎకరాల ఇండ్లలో తను ఉంటున్నారు. చిన్న 500 గజాలల్లో నేను ఉంటున్నాను. Yes, తన stature, నా stature ఒకటి కాదని తెలియజేస్తున్నాను.

బీఆర్ఎస్ పాలనలో రైతులకి స్వర్ణయుగం, కాంగ్రెస్ పాలనలో రైతులకి సంక్షోభ యుగం అని చెప్పక తప్పదు. ఎందుకంటే, కొన్ని ఉదాహరణలతో చెబుతాను. 2014-15లో 34,97,571 ఎకరాలకి వరి సాగు విస్తీర్ణం ఉంటే, 2023-24లో 1,18,10,992 ఎకరాలకి విస్తీర్ణం పెరిగిందని చెప్పక తప్పదు. అంటే 83,13,421 ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగిందని చెప్పక తప్పదు. ఇదే సమయంలో వరి ధాన్యం ఉత్పత్తి 2014-15లో కేవలం 68,17,273 టన్నుల నుండి ఇవాళ్ల 2,60,88,127 టన్నులకు పెరిగిందీ అంటే ఇది కెసిఆర్ గారి హయాంలో పెరిగిన మాట వాస్తవమా, కాదా ఒక్కసారి గుండెమీద చేయి వేసుకొని ఆలోచన చేయాలని కోరుతున్నాను. అంటే, 1,92,70,854 టన్నుల ఉత్పత్తి పెరిగింది. ఇది వాస్తవం. దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టింది కెసిఆర్ గారి ప్రభుత్వమని చెప్పిక తప్పదు. 2014-15లో పత్తి సాగు విస్తీర్ణం 41,83,000 ఎకరాలు ఉండేది. అది 2023-24లో 60,53,000 ఎకరాలకి ఈ విస్తీర్ణం పెరిగింది. అంటే దాదాపు 18,70,000 ఎకరాలకి ఈ విస్తీర్ణం పెరిగిందని తెలియజేస్తున్నాను. 2014-15లో పత్తి దిగుబడి 35,83,000 బేల్లు ఉండగా, 2023-24లో 63,97,000కి బేల్లు చేరుకున్నదని చెప్పక తప్పదు.

రైతుల కోసం పది సంవత్సరాల్లో కేసీఆర్ గారి ప్రభుత్వంలో రూ. 1,33,000కోట్లు రైతులకు చెల్లించి 722.92 లక్షల ధాన్యాన్ని సేకరించామని తెలియజేస్తున్నాము. అదేవిధంగా

రూ. 11,437.55 కోట్లతో ఇతర పంటలను కూడా కొన్నామని చెప్పక తప్పదు. వ్యవసాయ రంగంలో విద్యుత్ మౌలిక సదుపాయాల కోసం కేసీఆర్ గారి హయాంలో రూ. 32,700 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. భారతదేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా రైతులకి 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని ఒక గొప్ప ఆలోచనతోని పది సంవత్సరాల్లో 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించి రూ. 65,000 కోట్లు సబ్సిడీ కింద అందించడం జరిగింది. అంటే ఒక కరెంట్ మీదనే కెసిఆర్ గారు దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని చెప్పక తప్పదు.

స్వయంగా రైతే ఒక ముఖ్యమంత్రిగా ఉంటే, రైతు గురించి ఎంత గొప్పగా ఆలోచన చేస్తారో ఒక్కమాటలో తెలియజేస్తాను. రైతు బీమా అనే పథకం పెట్టారు. ఇది రైతుల కోసం మనస్సులోంచి ఆలోచించిన పథకం. దురదృష్టవశాత్తు ఎవరైనా రైతు చనిపోతే ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవడానికి, ఆ రైతు కుటుంబం రోడ్డుమీద పడకుండా, దినవారం తిరగకముందే వాళ్ల అకౌంట్‌లో ఐదు లక్షల రూపాయలు వేసి ఆ రైతు కుటుంబాన్ని ఆదుకుంటున్న పథకం రైతు బీమా పథకం అని చెప్పక తప్పదు.

దాదాపు ఈ పది సంవత్సరాల్లో రైతు బీమా పథకం ద్వారా 1,06,478 రైతు కుటుంబాలకి రూ. 5,465 కోట్లు వారి అకౌంట్స్‌లో వేయడం జరిగిందని చెప్పక తప్పదు. రైతులు పండించిన ప్రతి గింజని అధికారికంగా స్వీకరిస్తామని కేసీఆర్ గారు ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. అధ్యక్షా, ఆనాడు యూరియా బస్తాలు ఇవ్వాల్సి వస్తే పంటల సీజన్ ప్రారంభానికి ముందే మేము రైతులకు యూరియా బస్తాలు అందించేది. కానీ, ఈరోజు షార్టేజీ అవుతుంది. నా హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలం, చెల్లూరు గ్రామంలోని రైతులు చెప్పులు లైనులో పెట్టింది (ఫోటో చూపించడం జరిగింది) ఒకసారి మీరు చూడవచ్చు అధ్యక్షా. పాత కాంగ్రెస్ కాలాన్ని మళ్లీ గుర్తు చేశారు.

వివిధ రకాల పంటల కోసం రూ. 928.68 కోట్లు 39.98 లక్షల క్వింటాళ్ల విత్తనాలకు కేసీఆర్ గారు ఉన్నప్పుడు ప్రభుత్వం రాయితీపై ఇచ్చింది. నేను చెబుతున్నవన్నీ వాస్తవాలు, ఏవీ కూడా గాలి మాటలు మాట్లాడటం లేదని తెలియజేస్తున్నాను. 2014-15లో రైతుల తలసరి ఆదాయం కేవలం రూ. 1,12,162/- ఉండేది. 2023-24 వరకు రైతుల తలసరి ఆదాయం రూ. 3,17,115/-లతో ఈ భారతదేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టింది కేసీఆర్ గారని తెలియజేస్తున్నాను.

రైతుల ఆత్మహత్యలు చూసుకుంటే, ఈరోజు దాదాపు 446 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులు ఏవిధంగా ఇబ్బంది పడుతున్నారో ఒకసారి గుండెమీద చేయివేసుకొని ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ రైతులందరినీ మీరు ఆదుకోవాలని కోరుతున్నాను. కనీసం మీద్వారా సభలో మాట్లాడితే గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారని నేను అడుగుతున్నాను. దీనిని రైతుల పక్షాన అడుగుతున్నాను, ఎవరినో విమర్శించాలని కాదు రైతుల మంచి కోసం అడుగుతున్నాను. సభ్యుల నియోజకవర్గాల్లో వారికి కూడా లాభం అవుతుంది. కాబట్టి, దయచేసి కొంచెం వినండని నా చేతులు జోడించి మీ అందరినీ కోరుతున్నాను. మీరు వరంగల్ రైతు డిక్లరేషన్‌ను ఇంకా ఎన్ని సంవత్సరాల్లో అమలు చేస్తారు? అందరికీ ఋణమాఫీ పూర్తిగా ఎప్పుడు చేస్తారు? రైతు భరోసా పైసలు ఎప్పుడు వేస్తారు? అన్ని పంటలకు మద్దతు ధర ఎప్పుడు ఇస్తారు? పంటల బీమా పథకం ఎప్పుడు అమలు చేస్తారు? ఏది అడిగినా సమాధానం లేదు. ఎప్పుడు అడిగినా సమాధానం రాదని ఈరోజు అసెంబ్లీలో గౌరవ ముఖ్యమంత్రి గారిని సమాధానం అడుగుతున్నాను. వాగు దాటే దాక ఓడ మల్లన్న - వాగు దాటినాక బోడ మల్లన్న లాగా వ్యవహారం ఉందని చెప్పక తప్పడం లేదు.

(ట్రెజరీ బెంచెస్‌చే అంతరాయం)

3.10 సా. అధ్యక్షా, కంక్లూడింగ్. యానిమల్ హస్బెండరీ గురించి మాట్లాడి కంక్లూడ్ చేస్తాను. మీ మంచి కోసమే చెప్తున్నానన్నా. ప్లీజ్,

(ట్రెజరీ బెంచెస్‌చే అంతరాయం)

ప్లీజ్, ఈ కొంచెం వినన్నా. నువ్వెట్లాగా అటుండి మాట్లాడలేవు కదన్నా, శీనన్నా. నేను మాట్లాడతా, ప్లీజ్. నేను చెప్పేది విను.

అధ్యక్షా, ఇవాళ వాస్తవంగా, మా శ్రీహరి అన్న మాట్లాడు తుంటే, ఇవాళ మత్స్య కార్మికులకి ఖచ్చితంగా అడుగుతడు, వాస్తవాలు చెప్తడేమో అనుకున్నాను. కానీ, తన స్పీచ్ అంతా విన్నాను. ఏదీ కూడా అడగలేకపోయిండు. కానీ, ఇవాళ దాదాపు, యానిమల్ హస్బెండరీకి పోయినసారి బడ్జెట్‌లో కేటాయించింది రూ. 1980 కోట్లు. ఈసారి దాన్ని రూ. 1674 కోట్లకే కుదించారు. అంటే, దాదాపు రూ. 306 కోట్లు తగ్గించారు. మరి రూ. 300 కోట్లు తగ్గిస్తే, శ్రీహరి గారు దానికి ధన్యవాదాలు చెప్తున్నారు. ఇది ఎంత వరకు కరెక్టు? అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, మత్స్య కార్మికులకి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్ననాడు, కేసీఆర్ గారు ఉన్నప్పుడు, ఇది తప్పక చెప్పాలి అధ్యక్షా. ఎందుకంటే, దాదాపు ఈ 7 సంవత్సరాల నుంచి, 2016 నుంచి 2023-24 వరకు రూ. 523 కోట్లు ఖర్చు పెట్టి, 550 కోట్ల చేప పిల్లలు, రొయ్య పిల్లలను మిషన్ కాకతీయ క్రింద కేసీఆర్ గారు అద్భుతంగా చేసిన 26 వేల ట్యాంకులలో ఆ చేప పిల్లలను వేసినాం. పోయినసారి 2023 బడ్జెట్‌లో మేము పెట్టినప్పుడు చేప పిల్లలకి రూ. 86 కోట్లు పెట్టి, 86 కోట్ల చేప పిల్లలను వేసినాం. రూ. 22 కోట్లు పెట్టి 25 కోట్ల రొయ్యల పిల్లలు వేసినాం. దాదాపు రూ. 110 కోట్లు మేము ఖర్చుపెట్టినాం. కానీ, పోయిన సంవత్సరంలో వీళ్ళు మత్స్య కార్మికుల చేప పిల్లల కోసం వేసినదెంత అనంటే, కేవలం రూ. 34 కోట్లు ఖర్చుపెట్టి, కేవలం 34 కోట్ల చేప పిల్లలను మాత్రమే వేశారు. ఎందుకు 50 లక్షల చేప పిల్లలని తక్కువ వేశారు, ఎందుకు రొయ్యలే వేయలేదని నేను మత్స్య కార్మికుల పక్షాన ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దయచేసి, వాళ్ళను కూడా ఆదుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, దీని మీద ఒక చిన్నది చెప్తాను. నా హుజూరాబాద్ నియోజకవర్గంలో 304 ట్యాంకులు ఉన్నాయి. ఆ ట్యాంకులలో మా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్ననాడు 60 లక్షల చేప పిల్లను వేసినాం. మొన్న కేవలం 200ల ట్యాంకులలో వేశారు. ఆ 200ల ట్యాంకులలో కేవలం 26 లక్షల చేప పిల్లలను మాత్రమే వేశారు. ఎందుకు తగ్గించారని నేనడుగుతున్నాను. అధ్యక్షా, మా కమలాపూర్‌లో పెద్ద చెరువు ఉంటుంది. అక్కడ ముదిరాజులు ఎక్కువ. మేము 3,32,000ల చేప పిల్లలను వేస్తే, ఈ సంవత్సరంలో వీళ్ళు వేసింది కేవలం 1,66,000ల చేప పిల్లలను మాత్రమే, సగానికి సగం తగ్గించారని చెప్పక తప్పదు. మా వీణవంక పెద్ద చెరువులో మేమున్నప్పుడు 1,50,000 చేప పిల్లలను వేసినాం. మొన్న కేవలం 78,000 చేప పిల్లలను మాత్రమే వేశారు. మా జమ్మికుంట నాయిని చెరువులో మేమున్నప్పుడు 1,60,000 చేప పిల్లలను వేసినాం. మొన్న కేవలం 76,000 చేప పిల్లలను మాత్రమే వేశారు. మరి మత్స్యకార్మికులు ఏ తప్పు చేశారు? ఎందుకు తగ్గించారు? అని ఇవాళ తెలంగాణలో ఉండేటువంటి మత్స్యకార్మికులకి మీరు జవాబు చెప్పాల్సిన అవసరమున్నది.

అధ్యక్షా, ఇంతకుముందు మాట్లాడుతూ, షీప్ అనేది మనం తగ్గించామని చెప్పారు.

(ట్రెజరీ బెంచెస్‌చే అంతరాయం)

భారతదేశ చరిత్రలోనే యాదవ కుర్మల సోదరుల కోసం కేసీఆర్ గారు ఎంత గొప్ప పథకం ఆలోచన చేశారంటే, దాదాపు 82,64,592 గొర్రెలని, 3,93,552 మంది లబ్ధిదారులకి మేము పంచినం. దీని ఉత్పత్తిలో తెలంగాణలో నెంబర్-1 అయినాం. ఇది నేను చెప్పింది కాదు, మీ సోషియో ఎకనామిక్ బుక్కులో మీరు చెప్పిను. ఇది చదువుకోకుండా మీరు లొల్లిపెడితే నేనేమీ చేయలేను. ఈ అంశంలో భారతదేశానికి తెలంగాణ కాంట్రిబ్యూషన్ 25 శాతం ఉందని మీ సోషియో ఎకనామిక్ బుక్కులో మీరే పెట్టారని తెలియజేస్తూ, దీన్ని (కొన్ని పేపర్లను సభకు చూపిస్తూ) చూపిస్తున్నాను. నాకీ అవకాశమిచ్చినందుకు ప్రత్యేకంగా తమరికి ధన్యవాదాలు అధ్యక్షా.

అధ్యక్షా, ఒక్క నిమిషం. మా శ్రీధరన్నగారు ఇప్పుడొచ్చారు. మా శ్రీధరన్నగారు కూడా నాకు మొదట్నుంచీ మంచిగా సహకరించిండు కాబట్టి, మా శ్రీధరన్నకు కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇంటరప్ట్ చేయకుండా మీరు నాకీ అవకాశమిచ్చినందుకు మీకు కూడా, థ్యాంక్యూ వెరీ మచ్. కానీ, నేను మాట్లాడేటప్పుడు..., కౌశిక్‌రెడ్డి ఒక్కడు మాట్లాడితేనే, సీతక్క రెండుసార్లు లేస్తది, ఆది శ్రీనన్న ఒక్కసారి లేస్తడు, ఐలన్న ఒక్కసారి లేస్తడు... ఎందుకు? అధ్యక్షా, అని తెలియజేస్తూ, నాకీ అవకాశమిచ్చినందుకు మీకు చాలా ధన్యవాదాలు.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- అధ్యక్షా, ఆయన ఎట్లాపడితే అట్లంటే..., ఆయన ఇష్టవమున్నట్టు మాట్లాడుతుంటాడు కాబట్టి మేము మంత్రులుగా గానీ, ఇక్కడి నుంచి గానీ తప్పకుండా రెస్పాండ్ కావలసిన అవసరముంది.

ఈరోజు లైఫ్ స్టైల్ గురించి మాట్లాడినప్పుడు, వై.ఎస్.ఆర్.గారి భవన్‌లో అన్నారు. అది గవర్నమెంట్ భవన్. నేను నా కోసం కట్టుకోలేదు అది. గవర్నమెంటు ఒక దళితబిడ్డగా డెప్యూటీ సీఎం గారికి కేసీఆర్ గారు కట్టిన ఆ భవనమిచ్చారు. వై.ఎస్.ఆర్.గారు కట్టినటువంటి భవనం నాకియ్యడం జరిగింది. అది మినిస్టరు క్వార్టర్‌లాగా వచ్చింది. అంతేతప్ప, నా కోసం, నేను ఆర్భాటం కోసం కట్టించుకున్నది కాదు. అది ఐదెకరాలున్నది అని కూడా నేను అనుకోవడం లేదు. నాకు క్వార్టర్స్ ఇచ్చారు, అందులో నేనున్నాను. అంతేతప్ప అది నా స్వంతం కాదు. నేనేదో దాన్నింకా...., ఒకసారి దయచేసి కౌశిక్‌రెడ్డి గారు రావాలి ఆ క్వార్టర్స్‌కి. అందులో సీతక్క వేరే డబ్బులు పెట్టించి, ఏమైనా చేసిందా అని ఒక్కసారి చూడాలి. అది మా స్థాయికి చాలా చాలా పెద్దది అధ్యక్షా. ఇవాళ నా కొడుకు కూడా హన్మకొండలోనే ఉంటాడు. మేము, మా స్థాయికి చాలా పెద్దది అది. నా లైఫ్ స్టైల్, నా బ్యాక్‌గ్రౌండ్, నా జీవన విధానం..., నీ జీవన విధానం, నీవొచ్చినటువంటి బ్యాక్ గ్రౌండ్.... ఉన్నదని నేను మాట్లాడాను. కానీ, ఇవాళ ఆయన సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడాడు.

అధ్యక్షా, అదేవిధంగా ఆత్మహత్యలలో కూడా వారు అధికారంలో ఉన్నప్పుడు, ఈ దేశంలో నెంబర్-2, నెంబర్-3గా.... ఈ రైతాంగం పోయినటువంటి పరిస్థితి ఉంది. అదేవిధంగా మిల్లులకాడికి పోతే కోతలేకుండా రైతులు ధాన్యం అమ్ముకోలేనటువంటి పరిస్థితి. గొర్రెలలో గోల్‌మాల్. చేపలలో గోల్‌మాల్. ఇవన్నీ ఉన్నాయి. అవే విషయాలు మాట్లాడడం జరిగింది. కాబట్టి, మళ్ళీ ఒకసారి చెప్తున్నాను. వై.ఎస్.ఆర్. గారి భవనమిచ్చింది, అది గవర్నమెంట్ క్వార్టర్స్‌గానే నాకు వచ్చింది తప్ప, వేరే కాదు. నేను బీఆర్ఎస్ నాయకులని అందరినీ కూడా అ భవనంలో భోజనానికి ఆహ్వానిస్తున్నాను. ఒకసారి రండి. మీ నాయకుడు ఉన్నప్పుడు పెట్టిండో, లేదో గానీ మేము పెడతాం. నేను అందులోకి పోయిన తరువాత గవర్నమెంట్ సొమ్ముతో ఏమన్నా అదనంగా చేయించి ఉంటే, అది, నేను తప్పకుండా నా లైఫ్‌స్టైల్ ఏదో మారిందని నేనుకుంటాను. ఒక మంత్రిగా నాకు ఇచ్చిను. నేను అదృష్టంగా భావిస్తున్నాను. వై.ఎస్.ఆర్. గారి భవనంలో ఉంటున్నా. కాబట్టి, దాన్ని వేరే రకంగా డైవర్ట్ చేయవద్దని నేను కోరుతున్నాను.

(ఆ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి తమకు ఒక్కసారి మైకివ్వాలంటూ గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

శ్రీ డి.శ్రీధర్ బాబు:- అధ్యక్షా, కౌశిక్ రెడ్డి, యువ శాసనసభ్యుడు. రాష్ట్రానికి సంబంధించి, రాష్ట్ర మంత్రులకు సంబంధించిన అంశం విషయంలో, ఇదేదో మేమేదో కొత్తగా రాష్ట్రాన్ని క్రియేట్ చేసో, లేకుంటే కొత్తగా ప్రొటోకాల్‌నో, ప్రివిలేజ్‌నో క్రియేట్ చేసింది కాదు. గౌరవ మంత్రివర్యులుగా ఇక్కడున్న హరీష్‌రావు గారు గత ప్రభుత్వంలో ఉన్నారు. వారు కూడా మంత్రి క్వార్టర్స్‌లోనే ఉంటుండె.. అదేవిధంగా, సీతక్క గారు కూడా ప్రభుత్వమిచ్చిన ప్రభుత్వ క్వార్టర్‌లో ఉన్నారు. దాన్ని కూడా రాజకీయం చేయడమేంటి? అధ్యక్షా. ఇది ఎక్కడికి పోతోంది? ఇది ఏంది? ఇదా వారు నేర్పించేది? అసలేందిది? మా హరీష్‌రావుగారు ఆవిధంగా నేర్పిస్తున్నారా? ఏందో చెప్పండి. ఇదేంది? మేము కూడా ప్రభుత్వ క్వార్టర్‌లో ఉంటాము. వారు కూడా ప్రభుత్వ క్వార్టర్‌లో ఉంటారు. ప్రభుత్వం ఇచ్చిన వసతికి సంబంధించిన విషయంలో.., ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మా కౌశిక్‌రెడ్డి ఉంటాడు అధ్యక్షా. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మా కౌశిక్‌రెడ్డి ఉంటాడు. మేమంటామా? అధ్యక్షా. ప్రభుత్వం ఇచ్చింది, ప్రభుత్వానికి సంబంధించినది, ఈరోజు ఈక్వల్‌గా ఉంటుంది అక్కడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ప్రభుత్వమిచ్చిన క్యాంప్ ఆఫీసు. ఆరోజు వై.ఎస్.ఆర్. కట్టి ఉండొచ్చు. ఇంకొకటి కేసీఆర్ కట్టి ఉండొచ్చు.

అరే, ఏందయ్యా? యువకుడు. మర్యాదగా మాట్లాడాలి, సీతక్క గారికి సంబంధించి. వారు ఒక ఆదివాసికి సంబంధించి, వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజల తరపున వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారిని ఆ విధంగా మాట్లాడడం ఏంటి? No, we have to keep our record, straight. That is not fair. No, Hon'ble member should give the explanation.

(ఆ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి తమకు ఒక్కసారి మైకివ్వాలంటూ గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:- కౌశిక్ రెడ్డి గారూ, ఎల్.ఏ. మినిస్టరు గారు మాట్లాడిన దానికి జవాబివ్వండి.

3.20 సా. & 3.30 సా. **శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:-** గౌరవ శ్రీధరన్నగారంటే నాకు చాలా అభిమానం. నాకు రాజకీయం నేర్పించింది హరీష్ రావుగారు కాదు, నన్ను రాజకీయాలలోకి తీసుకువచ్చిందే శ్రీధరన్న. శ్రీధరన్నతోనే నేను నా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టినా. శ్రీధరన్నతో వేలాది కిలోమీటర్లు శ్రీధరన్న కోసం తిరిగానన్నది వాస్తవం. శ్రీధరన్నతోనే నేను రాజకీయం నేర్చుకున్నా.

రెండువది, సీతక్కగారిని నేను ఏ మాట, ఏదీ కూడా అనలేదు. నేను పర్సనల్‌గా ఏదీ అనలేదు శ్రీధరన్న.. మీరు సభలో లేరు. నన్ను సీతక్కగారే లేసి, మీ లైఫ్ స్టైల్ ఒకటి, నా లైఫ్‌స్టైల్ ఒకటి అని అంటే, నేను తప్పేమి మాట్లాడలేదు. ఉన్న వాస్తవమే చెప్పినా. ఏమని చెప్పినా.. రాజశేఖర్ రెడ్డిగారు కట్టించిన, ముఖ్యమంత్రిగారున్న భవనంలో మీరున్నారు, అది మీ స్టేచర్, 500 గజాలలో నేనున్నా అది నా స్టేచర్ అని చెప్పినా శ్రీధరన్నా. నేనెక్కడా కూడా తప్పు మాట్లాడలేదు. ఎక్కడా కూడా నేను సీతక్కగారిని insult చేయలేదని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తూ, శ్రీధరన్నగారికి.. శ్రీధరన్నగారంటే కూడా నాకు చాలా గౌరవం. సీతక్కగారంటే కూడా నాకు చాలా గౌరవమని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను. Thank you very much Sir.

మిస్టర్ స్పీకర్: మీర్ జుల్ఫికర్ అలీ సాబ్..

(అంతరాయం)

SRI MIR ZULFEQAR ALI:- Hon'ble Speaker Sir, I take the opportunity to speak on the first batch of Demands for Grants for Agriculture, Co-operation, Animal Husbandry and Fisheries, Medical and Health, Transport Administration and Labour and Employment ....

మిస్టర్ స్పీకర్:- సాబ్, ఏక్ మినట్..కౌశిక్ రెడ్డిగారు, మినిస్టర్‌గారిని మీరేదైనా అమర్యాదగా మాట్లాడి ఉంటే ఆ words withdraw చేసుకోండి, దయచేసి, ప్లీజ్..ప్లీజ్...

(అంతరాయం)

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా, నేనెక్కడా కూడా.. మీరు రికార్డ్స్ చూడండి. నేనెక్కడా కూడా ఒక్క దగ్గర కూడా నేను మాట తూలలేదు. నేను ఒక్క దగ్గర కూడా మంత్రిగారిని అవమానించలేదు. నేను ఉన్నదే మాట్లాడాను తప్పితే నేను ఎక్కడా ఒక్క మాట కూడా నేను అవమానించలేదు. నేనేమైనా తప్పు చేసి ఉంటే, మీరు డిలీట్ చేయండి అధ్యక్షా, no problem.

మిస్టర్ స్పీకర్:- మీర్ జుల్ఫికర్ అలీ సాబ్..

(అంతరాయం)

(ఈ సందర్భంలో ప్యానల్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు)

SRI MIR ZULFEQAR ALI (CHARMINAR):- Hon'ble Panel Speaker Sir, I take the opportunity to speak on the first batch of Demands for Grants for Agriculture, Co-operation, Animal Husbandry and Fisheries, Medical and Health, Transport Administration and Labour & Employment.

The amount allocated for Agriculture is Rs. 18,101.29 crores, for Animal Husbandry and Fisheries, Rs. 1,657.83 crores, for Labour & Employment, Rs. 900.09 crores, for Co-operation Rs. 158.50 crores, for Medical and Health Rs. 11,737.15 crores and for Transport Administration Rs. 3,262.39 crores. The total Budget amount comes to Rs. 3,58,017.26 crores. These 6 Demands altogether have been allocated an amount of Rs. 35,817 crores out of the total Budget expenditure of Rs. 3,04,965 crores. Thus, these 6 Demands account for 12% of the total Budget.

AGRICULTURE AND CO-OPERATION:- Agriculture and Co-operation Department has been allocated Rs. 18,216 crores. I compliment the Congress Government for implementing the Farm Loan Waiver scheme which has benefitted 25.35 lakh farmers through waiver of their loans amounting to Rs. 20,617 crores in the current financial year. Since the Hon'ble Deputy Chief Minister saheb has not made any allocation for the scheme in the next year's Budget, I assume that all eligible farmers are covered and no one is left out under Rythu Runa Maafi.

Hon'ble Panel Speaker Sir, if we have to see in the information given by you, Rs.20,617 Crores has been waived off in the current financial year, but for the next year, nothing has been mentioned here. So, I think that the total number of farmers

will be covered under it. If they are not being covered, you kindly arrange to cover them under it.

The Rythu Bharosa scheme has been re-launched on 26th January this year and an allocation of Rs. 18,000 Crores has been made for this scheme in the next year's Budget. I am sure that the Government will fulfil its promise of extending the Rythu Bharosa Scheme to the tenant farmers (Qauldars) in the ensuing financial year.

Hon'ble Panel Speaker Sir, Indiramma Athmeeya Bharosa scheme has been announced for the farm labourers' families at the rate of Rs. 12,000 annually and I hope that this scheme will be implemented from the commencement of the new financial year on 1st April, 2025.

Telangana has emerged as the highest producer of rice in the country with a record production of 260 lakh tons in 2024-25 crop year and acreage under fine rice varieties has increased to 40 lakh acres in Kharif season. Telangana Government agencies took up the record paddy procurement in 8,332 paddy procurement centres and paid a Bonus of Rs. 500/- per quintal for fine rice procurement in the current crop year.

With almost all major reservoirs in Telangana being on the verge of drying, the State is witnessing an acute water shortage for irrigation of standing crops during the ongoing Rabi season and also facing drinking water crisis in several parts of the State.

Sir, this is the problem of water scarcity even though summer season has just started. Today, almost all the borewells are being dried up in our city and people are not getting water. The water which is being supplied by you is insufficient. The allocation of water which was there 10-20 years back, the same is the allocation today also in spite of the fact that population has considerably increased as a result of which people are facing much inconvenience today. In the coming days too, people are likely to face inconvenience and hardship as all the borewells of the city are being dried up. We have to do something to solve this problem.

Hon'ble Panel Speaker Sir, Summer is yet to begin. Hyderabad has already started facing unprecedented water crisis. Lakhs of acres of Paddy and Maize crops have withered across Mandals in several districts due to severe water shortage in the ongoing Rabi season. Reports indicate the significant reduction in paddy cultivation area with nearly 6 lakh acres left idle due to the water shortage. An additional 8-10 lakh acres of standing crops across 15 districts are drying due to severe drought conditions. We demand that the Agricultural Officers should be asked to conduct field level inspections and file their reports on the measures to be taken to support farmers for losing their crops by offering compensation and arrangement for the crop insurance.

ANIMAL HUSBANDRY:- Regarding the Bird Flu in February, 2025, the Bird Flue has affected the Poultry in Andhra Pradesh and the virus has spread to Poultry in parts of Telangana also. The Poultry business was seriously affected with people avoiding chicken and eggs leading to crash in prices of chicken and eggs. I would like to know what has been the impact of the Bird Flu on the Poultry industry in Telangana and what measures have been taken by the Animal Husbandry Department to contain the virus.

MEDICAL AND HEALTH:- In the next year's Budget, the allocation for Health, Medical & Family Welfare Department has been estimated to Rs. 11,737 Crores. I would request the Medical and Health Minister, Sri Damodar Rajanarsimha saheb to ensure that all the pending dues to private hospitals in the State under Aarogyasri scheme are cleared at the earliest so that uninterrupted medical care is available to the BPL families.

Sir, our Floor Leader, Janab Akbaruddin Owaisi has raised this issue in this House several times and today I am demanding the same. The Government is required to clear all the pending bills pertaining to Aarogyasri as early as possible so that the poor people may easily get treatment for their ailments.

I welcome the decision of the Government to sanction 95 Dialysis centers in addition to the existing 102 Dialysis centers to extend help to the families of thousands of poor patients who are in dire need of Dialysis.

The Government has done a good work by establishing 95 Dialysis Centres. Today Dialysis patients have considerably increased.

Now, there are 35 Government Medical Colleges across the State with 4,090 MBBS seats. I request the Government to ensure that these Medical Colleges are provided with the required teaching and non-teaching staff, nursing and para-medical personnel and Teaching Hospitals are provided with required infrastructure and expenditure.

Sir, we have sanctioned 34 new colleges for which providing of sanction is necessary. The required posts therein may also be sanctioned. In the existing colleges and hospitals, there is a shortage of Doctors, Nurses and other staff including Class-IV staff. It is a matter of joy and happiness that we have sanctioned 34 new colleges. At the same time, I request you to kindly arrange the recruitment for the vacant posts.

Similarly, 63 Nursing Colleges and 28 Allied Health Centers which have been established recently should be provided with the required infrastructure and necessary staff without any further delay Sir.

Hon'ble Panel Speaker Sir, we have established the said 16 colleges. In addition to this, there are Allied Health and Science Colleges. I request you to kindly provide the necessary infrastructure for the same and to provide the required staff therein as early as possible.

The Government has sanctioned 3 Super Specialty Hospitals under the aegis of Telangana Institute of Medical Sciences at L.B. Nagar, Alwal and Sanathnagar apart from the hospital functioning at Gatchibowli area. The works of these new Super Specialty Hospitals should be expedited so that they become functional and ease the pressure on the existing Teaching Hospitals under Osmania and Gandhi Medical Colleges in the twin cities.

I would urge the Government to upgrade the existing facilities at Nizam's Institute of Medical Sciences, MNJ Cancer Hospital, the existing hospitals under Telangana Vaidya Vidhana Parishad, Director, Medical Education and Ayush in Hyderabad and other cities in the States. In all the Basti Dawakanas of South Zone especially in the Old City areas of Hyderabad, the Doctors posts are vacant and there is also a shortage of medicines.

There is urgent need to fill-up the vacant posts and provide required quantity of medicines.

Today, especially in the old city of Hyderabad, proper medicines are not available in Basti Dawakhanas. Patients come there for their treatment but Doctors, Nurses and Class-IV staff are not there. There is a need of the required staff there. If the required staff is not available, how will the work be done Sir? People not only of the Old City of Hyderabad but of the entire city are in distress and trouble. When poor people go to the Basti Dawakhanas, neither Doctors nor proper facilities are available there. So, how will the work be done Sir? I request the Government to do these works as early as possible.

In Barkas Hospital, posts of 5 Doctors and 10 Staff Nurses are vacant and our Floor Leader, Janab Akbaruddin Owaisi saheb raised the issue in this House and wrote letters to the Health Department officials.

Our Floor Leader has addressed many letters to the Government several times with regard to Barkas Hospital. 5 Doctors and 10 Nurses are not available there. In spite of our repeated representations, no action whatever has been taken by the Government in the matter and no one has been deputed or posted to work there. Not only in Barkas Hospital, but in all the Hospitals, there is an acute shortage of Doctors and Nurses. This has to be looked into as early as possible. In addition to this, when poor people go to the Hospitals, there are no medicines there. From where will the poor patients get the medicines? It is the responsibility of the Government to provide medicines. Neither Doctors, nor Nurses nor any medicines are available there. So, how will the poor patients get the treatment Sir?

There is a need to allot separate space for SPHU Office in Barkas cluster with the minimum facilities. The posts of Doctors and Nurses in Nizamia Tibbi College and Hospital and Unani Hospitals are vacant.

Sir, you would be surprised to know that Nizamia Tibbi Hospital is the largest Unani Hospital of Asia. The Nizam of Hyderabad had

constructed it. Today, patients come there for their treatment in large numbers but it is a matter of regret that there is a need of 360 Doctors there, while only 140 Doctors are available there as on date. Nurses are also not there in sufficient numbers Sir. There are only 12 Nurses out of which only 3 are Head Nurses in that Hospital. Class-IV staff is also not available there. No single Watchman or Security Guard is there in spite of the fact that it is such a big Hospital Sir. Recently we have requested for the same after which 2 Security Guards have been posted one for the night and the other for the day, while in that Hospital, there is a requirement of at least 4 Security Guards each for the night and the day. After my representation, when I pressurised the College officials, they informed of the same to the Commissioner, Health and Family Welfare and the Director of Ayush after which 2 Security Guards have been posted to work there. Sir, you can see the deteriorating situation there. But, I would like to thank the Government and the Hon'ble Chief Minister for having taken a bold step in a positive way, as our Floor Leader, Janab Akbaruddin Owaisi saheb has said. Immediately, a G.O. for Rs.52 crores initially has been released and works to a tune of Rs.80 crores have been taken up. I thank the Government for having taken up construction work of the Hospital on a positive note. In addition to this, we had also demanded for the hostel for girl students for which the Government has accepted the same and said that they would construct a hostel for the girls nearby. I thank the Hon'ble Chief Minister for the same.

Sir, not only in Golconda Hospital, but in all the hospitals, there is a shortage of staff. In Golconda Area Hospital, there are 20 Doctors, 18 Nurses and 11 Class-IV Staff. The Government have constructed hospitals and doing good work, but there are no Doctors, Nurses and medicines there. So, how the work will be done Sir? I have full faith in the Congress Government, our dynamic Chief Minister and the Minister for Health who are doing a very good work, that they would respond positively to all our demands and expedite the works accordingly.

Nizamia Tibbi College is a P.G.College. Due to shortage of the staff, the UG and PG seats are reduced. On account of non-availability of this staff, seats are being reduced there. Today there is a great demand for Unani treatment but seats of the students are lying vacant only due to this.

3.40 సా. There is also a need to fill up all vacant posts by de-reserving the reserved posts of SCs, STs, BCs and women because the courses of Unani medicine are imparted in Urdu i.e. Urdu Medium Sir, and the persons from reserved categories do not opt for the Unani courses. Sir, the de-reserving of seats is very important as many seats are lying vacant every year. Recently, we have demanded for de-reserving of the reserved seats on a regular basis.

During 2022-24 under the 15th Finance Commission Grants, sanction was accorded for the construction of 64 new buildings for Unani Public Health Centres (UPHCs) to provide accessible, affordable and equitable primary healthcare services to the people living in the city and in the towns. Accordingly, 37 buildings of Urban Public Health Centres have been approved for construction in the GHMC area with a sanction of Rs. 1.43 Crores for each UPHC. The funds were allocated to GHMC for the construction of the UPHCs but the GHMC has not yet started the work as a result of which the local people are facing a lot of problems. Sir, for this we have to consider that funds were sanctioned earlier on 6.9.2003. A letter was addressed to the GHMC from the Municipal Corporation. Then they addressed a letter to the Zonal Commissioner. The said letter was received there on 31.8.2023. It is a matter of regret that in spite of our receiving money in the Budget no work has been done. For all the total 61 hospitals, Rs.1,43,000 was allotted for each Centre in the Budget. In the year 2023, approval was received for 37 buildings. Our Floor Leader, Janab Akbaruddin Owaisi saheb addressed a letter to the Commissioner of Health & Family Welfare on 22.08.2024 informing that funds have been given for construction of basti hospitals through GHMC, but the work has not been done wherein he stated as follows:-

"Hence, I request the Commissioner, Health and Family Welfare and Director, National Health

Mission, Hyderabad to reallocate the works to the Commissioner, TGMSIDC so as to complete the works in time and to serve the needy people. Sir, this letter was written in the year 2024 after sanction of the same in 2023, but even today the said work has not yet been done. So, I request that the work may be reallocated to the Commissioner, TGMSIDC so as to expedite the works at the earliest. The funds have been kept in GHMC, but no work has been done. So, the said funds may kindly be transferred to TGMSIDC.

MR. PANEL SPEAKER:- Please Conclude.

SRI MIR ZULFEQAR ALI:- Sir, just give me 5 minutes. I will conclude. The funds are available with the GHMC. Hence, I request the Government to reallocate the works to TGMSIDC (Telangana Government Medical Services and Infrastructure Development Corporation) so as to complete the works in time and to serve the needy people. Our Floor Leader, Janab Akbaruddin Owaisi saheb wrote a letter to the Health Department on 28.02.2024 but there is no response till now. Sir, regarding the RTC fleet, there is a need to augment the RTC fleet. The free bus travel for the women under Mahalakshmi Scheme has been quite popular ever since it was introduced in December 2023 as part of the Congress Government's Abhaya Hastam 6 guarantees Sir. Since its launch, over 150 crore free trips have been made by the women on 7,227 buses saving them Rs. 5,600 Crores in their travel costs. To compensate the TGSRTC for this scheme, the Government has made an allocation of Rs. 3,082 Crores in the Budget for 2025-26. Sir, the TGSRTC contributes Rs.1,100 Crores to the State exchequer by way of Motor Vehicles Tax, Goods and Services Tax, Excise Duty Tax and VAT every year. Sir, the TGSRTC currently operates 9,400 buses and transports 60,00,000 passengers a day. Sir, it has planned to purchase 1,570 new buses in the year 2025-26 financial year. I welcome the decision of the Government to introduce 2,800 electric buses in Hyderabad to replace all the diesel buses in the next two years. Sir, the Transport Department's revenue collection is estimated to go up marginally by Rs.8,478 Crores in the current financial year to Rs. 8,535 crores in the next financial year basing on the economic growth and the vehicle strength in the State with thousands of vehicles being added every day. The number of registered vehicles has crossed 1,75,00,00,000 mark now with over 25,00,000 vehicles registered in the current financial year Sir. About 15,00,000 persons are obtaining driving licence every year. Sir, the Government has issued orders for 100% exemption of registration fees and the road tax on the electric vehicles. Sir, hundreds of electric vehicles are being registered every day. With old vehicles plying on congested roads and the highways, the road safety is becoming a matter of serious concern with many fatal and non fatal accidents reported every day claiming many innocent lives and causing injuries to many more persons. Sir, kindly give us some more time for our Demands.

MR. PANEL SPEAKER:- There are 10 more Members.

SRI MIR ZULFEQAR ALI:- Sir, there is a need to take up more extensive road safety awareness programmes and enforcement activities and to identify the accident prone areas and implement the strategies to reduce the accidents. Regarding the city buses Sir, despite an increase in the population and demand for the better connectivity there has not been a corresponding increase in the number of the buses and the routes. Sir, at a time when increasing traffic is a huge concern in the city, there is no increase in the number of public transport buses. Though the Hyderabad's minimum requirement is 6,000 buses, the city has only 2,800 buses which is much lower than the number of buses in the other Southern metro cities like Bengaluru which has 6,812 buses while Chennai has a fleet of 5,448 buses. Experts have said that there is a need to add 3,000 more buses in the GHMC area. Sir, according to the Union Ministry of Housing and Urban Affairs, to achieve the top most service level benchmark, there should be 60 buses per 1,00,000 population. Sir, that would mean that the city will require 6,000 more buses. Regarding the bus shelters Sir, in the GHMC area, the GHMC and Telangana Government State Road Transport Corporation are responsible for maintaining the bus shelters but many bus shelters are in a deteriorating state causing inconvenience to the passengers. There are 1,200 Bus Stops

maintained by the GHMC and the number includes only 4,410 bus shelters. With the rising summer heat and deteriorating condition, the bus shelters across Hyderabad have become a major concern for thousands of computers relying on public transport. It has become a common sight to find a bus shelter at multiple locations in the city either with a broken or missing essential infrastructure like roofs, sheets and proper shades. Despite repeated complaints, the GHMC and TGSRTC authorities are reluctant to take appropriate action. Sir, you know about the condition of the bus shelters while majority of our people travel in the buses. Sir, you may see the heat and temperature in this summer season. Near the Hi-Tech City, you have constructed air conditioned bus shelters which are well maintained, but in the Old City of Hyderabad we see that the bus shelters do not have neither any roof nor any covers on their sides. This is a step motherly treatment. Sir, you kindly construct air conditioned bus shelters in the Old City also.

I compliment the Government for extending the Social Security Scheme to the weak and platform workers in Telangana with coverage of 5,00,000 accident debt insurance by issuing G.O. in December 2023. Sir, there are 17 Employment Exchanges under the Commissionerate of Employment and Training in the State which are mandatory to register the unemployed group between ages from 14 to 54. Sir, however the Note on Demands and Outcome of the Budget Document on the Labour, Employment,Training and Factories Department does not provide any data of unemployed youth registered in the Employment Exchanges. Sir, in the 17 Employment Exchanges, the data pertaining to the unemployed youth registered therein have not been provided to us till date. What is the number of Officers working there Sir? That data may also be provided to us Sir.

The Telangana Government has sanctioned 68 Advanced Training Centres in collaboration with Tata Technologies Limited for skilling the youth for the higher employment opportunities. Out of these ATCs, 65 are attached to the Government Industrial Training Institutes and the other three were stand-alone institutions. The ITIs having numbering about 20,000 have not taken off in various States. The ATCs offer 6 long term and 23 short term courses. An amount of Rs. 2,338 Crores has been sanctioned for the construction of buildings and procurement of machinery and equipment. The Tata Technology's share is 87.25% out of the cost, and the State Government bears the remaining 12.75%. This is a welcome initiative in a private public partnership mode Sir. I thank the Honourable Speaker saheb for giving me this opportunity. Thank you very much Sir.

3.50 సా. **శ్రీ బీర్ల ఐలయ్య (గవర్నమెంట్ విప్):-** ఈ తెలంగాణ రాష్ట్రంలో నూటికి 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. దానికి అనుబంధంగా పశుసంవర్ధక శాఖ గొర్రెల, కోళ్ల పెంపకం చేస్తున్నటువంటి రైతులకు సపోర్టుగా ఉన్నది. దీనిలో ముఖ్యంగా ఈ రాష్ట్రంలో గత 2000 సంవత్సరం నుండి గోపాల మిత్ర ఏర్పడగా సుమారు 1530 మంది గత 24 సంవత్సరాలుగా పని చేస్తున్నప్పటికీ వీరికి నెలసరి భృతి రూ. 1150 వస్తుంది. ఈ విషయాన్ని చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. మొన్న మనం ఎన్నికల మేనిఫెస్టోలో ఆ గోపాల మిత్ర వారికి మన ప్రభుత్వం ఆదుకుంటుందని మాట కూడా ఇవ్వడం జరిగింది. పశుగణాభిసంస్థను ఎక్కువ అభివృద్ధి చేయడానికి వాళ్లు రోజు నాలుగైదు గ్రామాలలో తిరిగి ఆ సంస్థకు ఎక్కువగా దోహదపడుతున్నారు కాబట్టి, వారికి మన ప్రభుత్వం నుండి పెద్దపీట వెయ్యవలసిన అవసరం ఉంది. గత 24 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్నటువంటి 2134 పోస్టులకుగాను ఇప్పుడు 1491 పోస్టులను భర్తీ చేయగా 634 పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్న పోస్టులను అనుభవం ఉన్న వారితో భర్తీ చేయాలని ముఖ్యంగా మా గొల్ల కుర్మలు ఇప్పటికీ కూడా గొర్రెలను, బర్రెలను నమ్ముకొనే జీవిస్తున్నారు. గత ప్రభుత్వం గొల్లకుర్మలను పెద్దచేస్తామని చెప్పారు గానీ ఎక్కడ కూడా వారి పథకాలలో కమీషన్లకు, ఇన్స్యూరెన్సులకు, డాక్టర్లకే పోయింది తప్ప మా గొల్లకుర్మలు అభివృద్ధి చెందలేదు. ఎక్కడ ఎలక్షన్స్ వస్తే అక్కడ నగదు బదిలీ అన్నారు. మునుగోడు ఎన్నికల సమయంలో మా గొల్లకుర్మలు ఎక్కువగా ఉంటారు కాబట్టి, వారి కోసం నగదు బదిలీ అంటే

ఎంతో ఆశ పడ్డారు గానీ, ఎవ్వరికీ కూడా నగదు బదిలీ జరగలేదు. గతంలో చాలా మంది డి.డి.లు కట్టిన వారికి 3 సంవత్సరాల నుండి ఇవ్వలేదు. మన ప్రభుత్వం గొల్లకుర్మలను దృష్టిలో ఉంచుకొని వారి గురించి ఆలోచన చేసి అదే జీవనాధారంగా బ్రతుకుతూ, వ్యవసాయానికి అనుబంధంగా గొర్రెలను పెంచుకుంటున్నాము కాబట్టి, వారికి మన ప్రభుత్వం తరఫున తప్పకుండా ముందుకు వెళ్లాలని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా ఈ రాష్ట్రంలో మన ప్రభుత్వం ప్రజా పాలన వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావుగారి ఆధ్వర్యంలో వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నాము. ఈరోజు పెద్దలు పామాయిల్‌ను ఎక్కువ ఎకరాలలో వేసి ఈరోజు రైతులను అభివృద్ధి దశలో ముందుకు తీసుకువెళుతుంది. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని విస్మరించారు కానీ మా హయంలో మేమే చేశామని వారంటున్నారు. మనం చేసేవాటన్నింటిని కూడా వాళ్ల సోషల్ మీడియాలలో తప్పుగా చిత్రీకరించి సన్నవడ్లకు బోనస్ ఇస్తున్నా, ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసినా ఇంకా దుమ్మెత్తిపోస్తున్నారు. గతంలో YSR గారి సమయంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే, వాళ్లు లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి పావలా, పావలా, పావలా, పావలా నాలుగు పావలాను తప్ప ఏ రైతుకు కూడా రుణమాఫీ కాలేదు. మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నాయకత్వాన ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లతో రుణమాఫీ చేస్తే దానిని జీర్ణించుకోలేక ప్రతి ఒక్క విషయాన్ని నెగిటివ్‌గా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు కాబట్టి, మన ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకు రుణమాఫీ చేస్తున్నాము కాబట్టి, ఈ గోపాల మిత్రలో పనిచేసే 1530 మంది వ్యక్తులకు దామాషా ప్రకారం వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు కల్పించి నెలసరి వేతనం.., ఎంతో మందికి మన ప్రభుత్వం ఉపాధిని కల్పిస్తుంది, మనం అధికారంలోకి వచ్చిన తరువాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాము. వీరికి కూడా తప్పనిసరిగా నెలకు రూ.24వేలు పెంచి వారిని ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి (కామారెడ్డి): ధన్యవాదాలు అధ్యక్షా. వ్యవసాయ రంగం గురించి మాట్లాడేముందు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారికి, స్పీకర్ గారికి , 119మంది ఎమ్మెల్యేలందరికీ కూడా ఒక చిన్న రిక్వెస్ట్ ఏమిటంటే 119మంది ఎమ్మెల్యేలకు, 40 ఎమ్మెల్సీలకు సభా సమయంలో వారి వెంట వచ్చే డ్రైవర్లు, గన్‌మెన్‌లకు కూర్చోవడానికి, తినడానికి, కనీసం త్రాగడానికి మంచినీటి సదుపాయాలను స్థలంలో ఏర్పాటు చేయలేని పరిస్థితుల్లో ఉన్న విషయాన్ని ఏదో వార్తాపత్రికల్లో వచ్చిందని కాకుండా వారం రోజుల క్రితమే మీతో మాట్లాడుదామని అనుకున్నాను గానీ, సమయం అనుకూలించక జీరో అవర్‌లో మాట్లాడే సభ్యులు ఎక్కువగా ఉండడం వల్ల కుదరలేదు. ప్రశ్నోత్తరాల సమయంలో కూడా మాట్లాడే పరిస్థితి కూడా లేనందున చెప్పలేదు.

నేను చేసే రిక్వెస్ట్ ఏమిటంటే, వారికి కనీసం మంచినీటి వసతి ఏర్పాటు , ఎమ్మెల్యేలు వచ్చేవరికి 8 గంటలు వేచీ ఉండాలి కాబట్టి, డ్రైవర్లు, గన్‌మెన్‌లు ఉండడానికి ఒక హాలు, తిని రెస్ట్ తీసుకోవడానికి కుర్చీలు వీటికి కొంచెం స్థలం చూపిస్తే బాగుంటుంది. వారు రోడ్ల మీద, ఫుట్‌పాత్‌ల మీద అక్కడే తినడం, అక్కడే కూర్చోవడం, ఎండలో ఇబ్బంది పడడం, వర్షంలో ఇబ్బంది పడడం, రానున్న వర్షాకాలంలో ఇంకా ఇబ్బంది అవుతుంది కాబట్టి, వారు పడుతున్న ఇబ్బందులను నా ఫోన్‌లో తీసుకున్న ఫోటోగ్రాఫ్స్‌ను గౌరవ స్పీకర్‌గారికి ఇచ్చి శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రిగారు దీని గురించి ఏర్పాటు చేస్తారని కోరుకుంటున్నాను.

(సంబంధిత ఫోటోలను గౌరవ ప్యానల్ స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది.)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వెంకట రమణారెడ్డిగారు చేసిన ప్రస్తావనను తప్పకుండా పరిశీలన చేస్తాము. శాసన సభ నిర్వహణ ఎప్పటి నుండి జరుగుతుందో ఆనాడున్న 294 మంది సభ్యులతోపాటు ఈరోజు తెలంగాణ రాష్ట్ర శాసన సభలో ఉన్న 119 మంది శాసనసభ్యులు, మీరు కూడా అనేకమార్లు ఈ శాసనసభకు వస్తున్నారు. ఇక్కడ వారితోపాటు గన్‌మెన్‌లకు గానీ, వ్యక్తిగత సిబ్బందికి గానీ సంబంధించి అన్ని తీరులుగా చర్యలు తీసుకుంటాము. ఎక్కడో ఒకరోజో, రెండు రోజులో.., మీరు చెప్పిన ప్రతి అంశాన్ని కూడా పరిశీలిస్తాము. ఇది రొటీన్‌గా

జరుగుతున్న అంశం. వారు ప్రత్యేకంగా చెబుతున్నారు కనుక, తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి:- ధన్యవాదాలు. ఇకపోతే బడ్జెట్ విషయానికి వస్తే బడ్జెట్ ప్రిపరేషన్ చేయడం ఇంచుమించుగా అందరికీ తెలిసిందే. దాని గురించి పెద్దగా అనేంత అవసరం లేకుండా ఉండవచ్చు. రెవెన్యూ రిసీట్స్, క్యాపిటల్ రిసీట్స్, బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ అంటే రెవెన్యూ ఎక్స్‌పెండిచర్, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఆర్టికల్ 265, 266, 112 ప్రకారంగా Taxable, Non-Taxable and others ఇవన్నీ కూడా అంకెల సమాహారంతోనే తయారు చేసినటువంటి బడ్జెట్ అధికారులు ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ముఖ్యమంత్రిగారు అందరూ కలిసి తయారు చేస్తున్నటువంటిదని అందరికీ తెలుసు. ఆర్థిక సూచికలు ముఖ్యమైనవే గానీ దాని ద్వారా మనకు పాక్షిక సత్యమే తెలుస్తుంది. అంకెలు చూడడానికి ఎంత ఆకర్షణీయంగా ఉన్నా సామాన్య ప్రజల జీవితాల్లోని వేదనను, కష్ట నిష్టూరాలను అవి దాచిపెడతాయని డాక్టర్. అబ్దుల్‌కలామ్‌గారు అన్నారని అందరికీ తెలుసు.

4.00 సా. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3 లక్షల 4వేల 965 కోట్లతో శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు సభలో ప్రవేశపెట్టడం జరిగింది. గత సంవత్సరం బడ్జెట్‌తో పోల్చి చూసినట్లైతే, ఆ సంవత్సరం రూ.2 లక్షల 91 వేల 159 కోట్లతో ఇస్తే, ఈసారి రూ. 13 వేల 600 కోట్లు అదనంగా ప్రవేశపెట్టడం జరిగింది. వాస్తవంగా 2014 నుండి ఇప్పటివరకు మొత్తం అన్ని బడ్జెట్ అంచనాలు, ఖర్చు పెట్టింది చూసినట్లైతే, ఆర్థిక రంగంపై ప్రభుత్వం ఇచ్చిన శ్వేత పత్రం ఆధారంగా నేను రాసుకున్నది ఏమిటంటే, 2014-15లో 61.9% అయితే 2015-16లో 84%, 2016-17లో 93%, 2017-18లో 80%, 2018-19లో 77.6% 2019-20లో 97.5%, 2020-21లో 86.1% ఈ విధంగా తగ్గుతూ వచ్చింది. ఇప్పటి పూర్తి బడ్జెట్ అంచనాను చేరింది లేనే లేదు. ఈ సంవత్సరమైనా పూర్తి అంచనాలకు చేరుతుందని ప్రభుత్వంలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మంత్రులందరికీ నేను విన్నవించుకుంటున్నాను.

అలాగే, సంక్షేమ అభివృద్ధి సమపాలల్లో రంగరించి అని భట్టి విక్రమార్క గారు అన్నారు. కానీ, సగంపాలల్లో రాయవలసి ఉండేదని నాకు అనిపిస్తుంది. ఎందుకంటే, ఇప్పటి వరకు కొన్ని సగం సగమే చేరాయి, కొన్ని మొత్తం చేరాయి. దీనిలో విమర్శించాల్సిన అవసరం లేదు. చేరిన వాటిని చేరినవని, చేరని వాటిని చేరలేదని చెబుతున్నాము. ఏమి చేరాయి ఏమి చేరలేదు అనేది మంత్రులకు, ప్రభుత్వంలో ఉన్న ప్రతినిధులందరికీ తెలుసు. దీని గురించి వివరించి చెప్పాల్సిన అవసరం లేదు. వేరే విధంగా ఆలోచించాలనే ఆలోచన ఏ మాత్రం లేదు.

నీకు కనిపించిన బలహీనుడైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో, నువ్వు తీసుకున్న చర్య అతనికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వు ప్రశ్నించుకో అని చెప్పిన మహాత్మాగాంధీ గారు మనకు స్ఫూర్తి అని గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారన్నారు. నిజంగానే అందరూ కూడా ఆ ముఖం పెట్టుకునే చూస్తున్నది నిజం. రూ.2500/- వస్తాయేమోనని ఎదురుచూస్తున్న ఆడబిడ్డ ముఖం గాని, రూ.4000/- పింఛన్ వస్తుందేమోనని ఎదురుచూస్తున్న తాత లేదా అవ్వ ముఖం గాని, స్కూటీల కోసం ఎదురుచూస్తున్న చదువుతున్న ఆడ కూతుర్ల ముఖం గాని, అలాగే పీఆర్‌సీలు, డీఏలు అందక, పెండింగ్ బిల్స్ అందక ఎదురుచూస్తున్న ఉద్యోగి ముఖం గాని, దీనంగా మారిన రిటైర్డ్ ఎంప్లాయిస్ ముఖాలుగాని, టీఏ బిల్స్ అందని పోలీసులు, సరెండర్ లీవ్ అందని పోలీసుల ముఖాలను ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని సభా నాయకున్ని, అలాగే ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను.

వ్యవసాయం గురించి మాట్లాడితే ప్రతి ఒక్కరు వ్యవసాయాన్ని రైతుని పొగుడుతూ, రైతునే ఆదర్శంగా తీసుకుంటూ, రైతు గురించి మనం ఎన్నో కష్టాలు పడుతున్నాము. రైతు సంక్షేమమే మన ధ్యేయమని ప్రతి రాజకీయ పార్టీ, నాతో సహా ప్రతి నాయకుడు మాట్లాడుతూనే ఉంటారు, రైతు గురించి చెబుతూనే ఉంటారు. కానీ, రైతుకు నిజంగా కావలసింది ఏమిటి? నిజంగా రైతు ఎక్కడ ఇబ్బంది పడుతున్నాడు? రైతుకు కావలసిన అనుకూల పరిస్థితి ఏమిటని ఎవరు ఆలోచించరు. కానీ అందరూ కూడా మేము ఇది ఇస్తాము, అది ఇస్తాము, అది పెంచుతాం, ఇది పెంచుతాం, వారి కంటే వీరు, వీరి కంటే వారు ఎక్కువ ఇస్తామని

మాట్లాడుతారు తప్ప, గ్రామాల్లో రైతుకు ఉన్న పరిస్థితి గానీ, పండే పంటకు గానీ, పండిన పంటకు గిట్టుబాటు గానీ, గిట్టుబాటు అమ్మకానికి కూడా అనుకూలం ఉన్నదా లేదా అని చూడాల్సిన అవసరం ఉంది. అందరూ రైతే రాజు అని మాట్లాడతారు. కానీ, రైతును రాజులా చేద్దామని ఎవరూ ఆలోచించరు. రైతు రాజులా అయితే, నిజంగా సుభిక్షంగా ఉండే పరిస్థితి ఉంటుంది. రైతు పంట పెట్టినప్పటి నుండి పంట పండి ఇంటికి చేరేవరకు, ఇంటికి వచ్చిన తరువాత అమ్ముకోవడానికి సరైన ధర దొరికేవరకు రైతుకు గ్యారంటీలేని జీవితం ఉందంటే రైతుదేనని తెలుపుతున్నాను. దీనికి కూడా రైతును రాజు అని మనం పొగుడుతుంటాము. ఏ ప్రభుత్వమైనా, ఏ రాజకీయ పార్టీ అయినా పంట పెట్టుబడి సహాయమని కొందరు, రుణమాఫీ అని కొందరు రైతు భరోసా అని కొందరు, రైతుబంధు అని కొందరు, కౌలు రైతులకు ఇస్తామని కొందరు, రైతు కూలీలకు ఇస్తామని కొందరు, రైతు బీమా ఇస్తామని కొందరు రైతును ఊరిస్తూ యాచకున్ని చేస్తున్నాము తప్ప, రైతుకు ఖచ్చితమైన ధైర్యాన్ని మనోబలాన్ని.., వారు భవిష్యత్తులో యువతరం కూడా డిగ్రీ చదివిన తరువాత పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత కూడా ఏ చదువు చదువుతావని అడిగితే, నేను అగ్రికల్చర్ బీఎస్సీ చేస్తాను. నువ్వు ఏం చేస్తావు నాయన అని అంటే, నేను వ్యవసాయం చేస్తానని చెప్పే పరిస్థితికి తీసుకురావడానికి నాతో సహా ఎవరూ కూడా ఆలోచించడం లేదు. ఇది విమర్శగా నేను భావించడం లేదు. రైతుల కోసం ఆలోచించాల్సిన పని ఏంటని అంటున్నాను. అందరూ మేమిచ్చాము మేమిచ్చామని అంటున్నారు. గత ప్రభుత్వం రూ. 18, 20 వేల కోట్లు ఇచ్చామని అంటున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం రూ. 20, 30 వేల కోట్లు ఇచ్చామని అంటున్నారు. మేమిచ్చాము మేమిచ్చామని అంటే, ఇవి అధికారుల పైసలా? ప్రజాప్రతినిధుల పైసలా? ప్రభుత్వం పైసలా? ఇవి ప్రభుత్వం పైసలే. ప్రభుత్వం పైసలు ప్రజలకు ఇచ్చేటప్పుడు మేమిచ్చాము మేమిచ్చామని మాట్లాడు తున్నప్పుడు అది ఎంతవరకు సద్వినియోగం అవుతుంది, ఎంత వరకు వారు సంతోషంగా ఉన్నారు, నిజంగా వారి కాళ్ళ మీద వారు నిలబడేట్లు రైతును తయారు చేస్తున్నామా? రైతును ఇంకా దీన స్థితికి దిగజారుస్తున్నామా అనేది అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది.

కోట్లకు కోట్లు రైతులకిచ్చామని చెప్పుకుంటున్నారు, కాదని నేనడం లేదు. కానీ, రైతు నాకు ఇది కావాలి, అది కావాలి, రుణమాఫీ చెయ్యి, పంట పెట్టుబడి సహాయం చెయ్యి, నాకు అది చెయ్యి, ఇది చెయ్యి రైతు ఏనాడు ఎక్కడా ఏ ప్రజాప్రతినిధిని డిమాండ్ చేయలేదు. ఫర్టిలైజర్ అందకపోతే, పంట నష్టం జరిగితే, పంటకు గిట్టుబాటు ధర రాకపోతేనే రైతు ధర్నా చేసిండు తప్ప, రోడ్డు ఎక్కి నాకు ఇది కావాలి, అది కావాలని యాచకుని లాగా ఎన్నడు అడగలేదు. కాని, ప్రజాప్రతినిధులు రాజకీయంగా ఆలోచిస్తూ, ఓట్ల కోసం మనం చెప్పే మాటలే రైతున్ని యాచకున్ని చేస్తుందనేది నా అభిప్రాయం. ఇప్పుడు రైతు పండించిన పంటలు ఏదనుకున్న ప్రభుత్వమంటే ప్రజలని నేను అనుకుంటున్నాను. ప్రజలు గ్రామీణ ప్రాంతంలో 65% ఉంటారు. ఈ 65% ఉన్న ప్రజల్లో 60% మంది ప్రజలు రైతులు, రైతు కూలీలే ఉంటారు. వీరు పండించిన పంటలు వరి, నూనె గింజలు, పప్పు దినుసులు, ఆకు కూరలు, కూరగాయలు, కోళ్ళు, గొర్రెలు, మేకలు, పశువులు, చేపలు, రొయ్యలు, ఈ విధంగా చివరికి గుమ్మానికి కట్టే గుమ్మడి కాయ నుండి దేవుని గదిలో కొట్టే కొబ్బరికాయ వరకు కూడా రైతు పండించిందే తప్ప, ఆర్టిఫిషియల్‌గా తయారైంది ఏది లేదు. ఇది రైతు కష్టం ద్వారా వచ్చింది. కాని, ప్రజలందరూ ఏమనుకుంటారంటే, ట్యాక్స్ పేయర్స్ వల్లే ఈ లోకం నడుస్తున్నది. ఇన్‌కం ట్యాక్స్, జీఎస్టీ కట్టడం వల్ల ఈ ప్రభుత్వాలు నడుస్తున్నాయి, ఈ ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నామని అందరూ అంటూ ఉంటారు. కాని, ఈ ట్యాక్స్ పేయర్లు గాని, ఈ ప్రభుత్వానికి జీఎస్టీ కట్టేవారు ఎక్కడ నుండి కడుతున్నారనేది ఒకసారి ఆలోచిస్తే, దానికి మూలం రైతు అనే విషయాన్ని ఆలోచించాలి. ఉదాహరణకు పప్పు దినుసులు తీసుకుంటాము. రా-మెటీరియల్ రైతు పండిస్తే, అది దళారుల ద్వారా దాల్ మిల్లుకు వెళ్ళి, పప్పు దినుసులుగా తయారై, అది మళ్ళీ మార్కెట్‌లోకి వచ్చి, ఆ విధంగా పది రకాలుగా చేతులు మారి ఇన్‌కం ట్యాక్స్ కడితే, ఎమ్మార్పీలపై జీఎస్టీ కట్టుకుంటే వస్తే అది ఇక్కడ ధనంగా మారి ప్రభుత్వ ఖజానా నిండుతోంది.

అదేవిధంగా నూనె గింజలు తీసుకున్నట్లైతే, అది ఆయిల్ మిల్లుకు పోతుంది. వరి తీసుకుంటే రైస్‌గా బయటికి వస్తుంది. బన్ తిన్నా, ఛీజ్ తిన్నా, గీ తిన్నా, ఏ రా ఫుడ్ తిన్నా, జంక్ ఫుడ్ తిన్నా అది రైతు స్వేదం నుండి వచ్చిన పంట తప్ప, ఏ వ్యాపారి స్వయంగా తయారు చేసింది కాదు. కాబట్టి, దీనికి మూలమైన రైతు పండించిన పంటను వేలాది మంది, లక్షలాది మంది వ్యాపారం చేస్తూ, వారు కట్టిన ట్యాక్స్ వల్ల జమ అయిన డబ్బును తిరిగి రైతుకు మనం యాచకునికి వేస్తున్నట్లే మాట్లాడుతున్నాము తప్ప, పర్మినెంట్ సొల్యూషన్‌ను రైతుకు కావలసిన అవసరాన్ని ఎవరూ గుర్తించడం లేదనేది నా అభిప్రాయం.

ఇకపోతే ఏది జరిగినా 5 సంవత్సరాలకొకసారి ప్రభుత్వం మారుతుంది, లేదా కంటిన్యూ అవుతుంది. కాని ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రం ఎలక్షన్లు వస్తుంటాయి. ఎలక్షన్లు వచ్చినప్పుడు రైతులు జ్ఞాపకానికి వస్తారు, ఉచితాలు జ్ఞాపకానికి వస్తాయి. ఉచితాల గురించి చెప్పేటప్పుడు 5 సంవత్సరాల పదవీలో ఉండే మనం వారికి ఒకసారి ఇచ్చే రుణమాఫీ, రైతు బంధు, వివిధ రకాలైన పథకాలు కావచ్చు. ఒకసారి ఇచ్చేదాని కోసం మనం 5 సంవత్సరాలు పదవీలో ఉండి వారికి ఇస్తే, సంవత్సరానికి రెండు పంటలు పంటకు రూ. 30 వేలు ఖర్చు అయితే ఒక వేళ లాభం వస్తే రూ. 30 వేలు వస్తాయి లేకపోతే రూ. 60 వేలు నష్టపోయే పరిస్థితిలో రైతు ఉన్నాడు తప్ప, రైతుకు ఏం కావాలో ఆలోచించలేని పరిస్థితిలో ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఉన్నారనేది నా అభిప్రాయం.

4.10 సా. స్వామినాథన్ గారి కమిషన్ అయినా, ఇంకేదైనా కొత్తగా ఇంకో రైతు కమిషన్ ఏదైనా వేసినా, ఏదైనా సరే నిజంగా రైతుకు కావాల్సింది ఏంటి అంటే, భవిష్యత్తు తరాల వారు నేను వ్యవసాయం చేస్తా అనే పరిస్థితికి వ్యవసాయాన్ని తీసుకురావాలనేది నా కోరిక. అయితే ఇక్కడ రైతుకు ఏదన్న చేయాలంటే నిజంగానే రైతుకు అగ్రికల్చరల్ కొల్లేటరల్ తీసుకోవాలి.

ఒక వ్యాపారికి ఒక ఎకరం ఉంటుంది, అ పక్కనే వ్యవసాయదారునికి ఒక ఎకరం ఉంటుంది. రెండింటిలో పంట పండుతుంది. కానీ వ్యాపారి నాలా కన్వర్షన్ చేస్తే పది లక్షల రూపాయల భూమి ఇరవై లక్షల వాల్యూకు వస్తుంది. అదే ఇరవై లక్షల భూమిని బ్యాంకులో కొల్లేటరల్ పెడితే వ్యాపారికి ఇన్‌కమ్ ట్యాక్స్ పేయర్‌గా ఎల్జిబిలిటి ఉంది కాబట్టి అతనికి ఇరవైలక్షల లోన్ ఇస్తారు. కానీ ఆ పక్కనే రైతు ఉంటాడు, అతని భూమి కూడా ఇరవై లక్షలే ఉంటుంది కానీ, అతనికి లక్ష రూపాయలే లోన్ ఇస్తారు. రైతుకు ఒక లక్షనే ఎందుకిస్తారంటే, పంట మీద ఇస్తారు. మరి పాస్ బుక్‌ను పెట్టుకుంటారు. పంటను గ్యారెంటీగా పెట్టుకోవాలని కానీ పాస్ బుక్‌ను గ్యారెంటీగా పెట్టుకొని ఇచ్చే క్రాప్ లోన్ ఒక లక్ష వరకే లిమిట్ ఉంటుంది. అంతకన్న ఎక్కువ ఇవ్వరు. ఇది నిజం.

మరి వ్యాపారిలో ఉన్న ఉన్నతమైన గుణమేంటి, రైతుకు ఉన్న లోపభూయిష్టమైన పని ఏంటో అర్థం కానీ పరిస్థితి. ఎక్కడైనా సరే ఇవాళ ఆ కొల్లేటరల్‌ను మనం తీసుకున్నా గానీ క్రాప్ వాల్యూ, మార్కెట్ వాల్యూగా తీసుకొని దాన్ని ఆపు చేసినా కానీ రైతుకు కనీసం ఎకరానికి రెండు లక్షల రుపాయలను సెక్యూరిటీగా తీసుకొని ఓ.డి. ఫెసిలిటీలిచ్చినా ఎవర దగ్గరకు వెళ్ళడు. బ్యాంకులకు మిత్తి వస్తుంది, ఖచ్చితంగా వారికి ఫైనాన్షియల్ స్టేటస్ దొరుకుతుంది, ధైర్యంగా పంట వేసుకోగలుగుతాడు, మునిగినా కానీ నష్టపోయే పరిస్థితి ఉండదు, క్రాప్‌కు ఇన్సూరెన్స్ ఉంటుంది. సీడ్ కంపెనీలకు పర్మిషన్లు ఇచ్చేటప్పుడు విత్ సీడ్ మరియు ఇన్సూరెన్స్‌తో సహా సీడ్ సేల్ చేయాలని సీడ్ కంపెనీలకు చెప్పాలి గానీ నకిలీ విత్తనాలని చెప్పి దొంగ కంపెనీలన్నీ వస్తూ, ఏ దానికి ఇన్సూరెన్స్ ఉండదు గానీ విత్తనాలు మాత్రం మార్కెట్‌లో అమ్మేస్తారు. సమయానికి రైతు నష్టపోతే మళ్ళీ దాని గురించి మాట్లాడే వ్యక్తులు ఉండరు, ఆ సీడ్ కంపెనీల మీద వారేమి తీసుకోరు. అట్లాగే పండించిన అన్ని పంటలను పూర్తిగా కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటామని చెప్పాల్సిన అవసరమున్నది. అప్పుడు పంట మార్పిడి వస్తుంది, భూమి సారవంతం అవుతుంది, పంట మార్పిడి వల్ల ఎక్కడా మార్కెట్‌లో ఇమ్‌బ్యాలెన్స్‌డ్ పొజిషన్ ఉండదు. పప్పు దినుసులు గానీ, నూనె గింజలు గానీ ఏవైనా సరే ఇమ్‌బ్యాలెన్స్ అయ్యే అవకాశం ఉండదు. ధరలు పెరిగే అవకాశం ఉండదనేది నా ఆలోచన.

ఇలాగైతే ఒక వేళ అమ్మకానికి పెట్టినా, ధర రాకున్న స్టోరేజ్ గోడౌన్స్ ఏర్పాటు చేస్తే వాళ్ళు స్టోరేజ్ తీసుకుంటారు, క్రాప్

మీద లోన్ తీసుకుంటే మళ్ళీ పంట పెట్టుబడికి వారికే వచ్చే అవకాశముంటుందనేది నా అభిప్రాయం. అలాగే వ్యవసాయ యాంత్రీకరణ, ప్రతి పంటకు బీమా, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్, వ్యవసాయ శాఖను విస్తరించడం, 24/7 నాణ్యమైన ఉచిత విద్యుత్తును ఇవ్వడం, ఎక్కడికక్కడ నీటి నిల్వ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి రైతుకు 365 రోజులు నీరు అందుబాటులో ఉండేటట్లు గ్రౌండ్ వాటర్ లెవల్ పెరిగేటట్లు చేయడం వల్ల వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా మార్చి, వ్యవసాయదారులను పారిశ్రామికవేత్తలుగా చేస్తే వ్యవసాయం బాగుంటుందనేది నా అభిప్రాయం.

అధ్యక్షా, ఎవరైన సరే వ్యవసాయం చేస్తున్నారంటే పిల్లనిచ్చే పరిస్థితిలో కూడా లేరు. వ్యవసాయదారుడే వ్యవసాయం చేస్తున్న వారిని అల్లునిగా స్వీకరించే పరిస్థితిలో లేడు. కానీ అందరం వ్యవసావయదారుల గురించే మాట్లాడుతాం. వ్యవసాయదారుని కన్నీళ్ళు మనం చూసి ఓదార్చడం తప్ప చేయగలిగే పని ఏమీ లేదు. అందుకే ఇటువంటి స్కీములన్నీ మనం పెట్టి వ్యవసాయదారుడ్ని యాచకునిగా మారుస్తున్నాము కాబట్టి ఇప్పుడున్న ఈ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులందురూ ఇకనైనా, ఇకముందైనా రైతులకు కావాల్సింది ఏంటో ప్రాక్టికల్‌గా, ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్‌తో వ్యవసాయాధికారులతో మాట్లాడి వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేసి అది ఒక వ్యవసాయ పరిశ్రమగా విస్తరించే స్థాయికి తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను.

అలాగే ఫిషరీస్, యానిమల్ హస్బండరీ క్రింద.. సరే కోళ్ళు, గొర్రెలు, చేపలు వంటివి ఏవైనా ఇవ్వు, ఇవ్వద్దని నేను అనడం లేదు. కానీ ఇచ్చే దాని ప్రతిఫలం ఎంత ఉంది, నాణ్యత ఎంత ఉంది, క్వాలిటీ ఎంత ఉంది, వేసిన చేప పిల్లలు ఎన్ని బ్రతుకుతున్నాయి, ఎన్ని పోతున్నాయి అసలు ఎట్లా ఉంది అనేది కూడా మనం చూసుకోకుండా ఎవరికో ఒకరికి కాంట్రాక్ట్‌కి ఇస్తే కాంట్రాక్టర్ చేస్తున్న పనులు నేను కళ్ళారా చూశాను కాబట్టి చెబుతున్నాను, కొంచెం వాటి మీద కూడా ఫోకస్ చేయాలని యానిమల్ హస్బండరీ డిపార్టుమెంట్ తరపున వ్యవసాయ శాఖామంత్రి గారు కొంచెం దాని మీద అధికారుల మీద దృష్టి పెడితే బాగుంటుందనేది నా అభిప్రాయం.

వైద్యం, ఆరోగ్యం విషయానికి వస్తే .. ఈరోజు వైద్య, ఆరోగ్యశాఖామంత్రి గారికి, ఇక్కడున్న అధికారులకు చెప్పేది ఏంటంటే ప్రైమరీ హెల్త్ సెంటర్, సిహెచ్‌సీలు గానీ అట్లాగే డిస్ట్రిక్ట్ హాస్పటల్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్స్ వంటి అన్నీ హాస్పటల్స్ మండల్ లెవల్ నుంచి క్లస్టర్ల వరకు ఇక్కడ ఏరియా హాస్పటల్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ మెడికల్ కాలేజీలు ఉన్న దగ్గర ఉంటాయి. నా నియోజకవర్గంలోనే ప్రభుత్వ ఆసుపత్రికి ఈ పదిహేను నెలల్లో నేను పన్నెండు సార్లు వెళ్ళి ఉంటాను. ఒకసారి ఉదయం 9.00 గం.లకు, ఒకసారి మధ్యాహ్నం 2.00 గం.లకు, ఒకసారి సాయంత్రం 4.00 గం.లకు, ఒకసారి డ్యూటీలు అయిపోయిన తరువాత నైట్ విజిట్ కూడా పట్టిగా చూసివచ్చాము. ఏదో అధికారులను బెదిరించాలనో, ఇబ్బంది పెట్టాలనో కాదు. కానీ అసలు ఏమి జరుగుతుందో తెలుసుకోవాలని ఉత్సాహంతో ఎన్నోసార్లు వెళ్ళాము. అక్కడ గత ఎండాకాలంలో వాటర్ లేదనే సమస్యను చెప్పితే, సొంతంగా నా సొంత డబ్బులతోనే వెయ్యి ఫీట్ల బోరు వేయించి, మోటర్ ఫిట్ చేయించి, మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టించి, ఫ్లోర్‌కొక చిల్లర్ పెట్టించి ఫెసిలిటీ ఇవ్వడం జరిగింది. నేను డబ్బులు పెట్టినంత మాత్రాన గొప్పవాడినని కాదు, వారికి సేవ చేయడం అదృష్టంగానే భావిస్తున్నాను.

అక్కడ డబ్బుతో చేయగలిగిన పనులు ఇవి తప్ప డాక్టర్లను తయారు చేయలేము, నర్సులను తయారు చేయలేము, అటెండర్లను తయారు చేయలేము, స్పెషలైజ్డ్ డాక్టర్లను అరేంజ్ చేయలేము. అక్కడ మందుల షాప్‌లో మందులున్నాయా లేవా, అక్కడ నైట్ డెలివరీకి వస్తే ఎమెర్జెన్సీలో డెలివరీ చేయడానికి గైనకాలజిస్టులు ఉన్నారా లేదా, ఎక్కడున్న రోడ్డు మీద యాక్సిడెంట్ అయితే ఆర్థోపెడిషియన్ ఉన్నారా లేదా, సర్జన్ ఉన్నాడా లేదా వంటివన్నీ కూడా సమస్యలే ఉన్నాయి. మరి సమస్యలు డాక్టర్లు లేకనా, డాక్టర్ల కొరత ఉండా, చదువుకోలేకనా అంటే మెడికల్ కాలేజీలు విపరీతంగా ఉన్నాయి. సంవత్సరానికి వేల మంది డాక్టర్లు బయటకు వస్తున్నారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో పని చేయడానికి ముందుకు రావడం లేదు, ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేయడానికి ముందుకు వస్తున్నారనేది మీరు ఒక్కసారి ఆలోచించాలి. ఎందుకంటే, ఇక్కడ జీతాలు తక్కువ, పబ్లిక్ ప్రెజర్ ఎక్కువ, పొలిటీషియన్ డామినేషన్ ఎక్కువ, సుపీరియర్

ఆఫీషియల్స్ అందరూ డామినేట్ చేయడం వల్ల ప్రెజరైజ్డ్ ప్రోగ్రాం అని 60వేలకు, 70వేలకు, లక్ష రూపాయలకు జాయిన్ అయ్యే కన్నా ప్రైవేట్ ఆసుపత్రి పెట్టుకుంటే నెలకు మూడు నాలుగు లక్షలు సంపాదించుకోవచ్చనే ఒక చిన్న ఆలోచన వస్తుంది. నా సలహా ఏంటంటే.. యుజిసి స్కేల్స్ ఇస్తే డాక్టర్లు ఎమర్జెన్సీ సర్వీస్ క్రింద ఉంటారు కాబట్టి, ఇరవైనాలుగు గంటలు పని చేసే వారు ఎమర్జెన్సీ సర్వీస్‌లో ఉంటారు కాబట్టి, యూజీసీ స్కేల్ ఇస్తే ప్రైవేట్ సెక్టార్‌లో హాస్పటల్స్ తగ్గి గవర్నమెంట్ సెక్టార్‌లో సరైన హాస్పటల్స్ ఉంటాయి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ అంతా ఉంది,..,

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఒక్క నిమిషం వెంకటరమణా రెడ్డి గారు, ఇప్పుడు మొత్తం ఆరు డిమాండ్స్ ఉన్నాయి, మీరు ఇప్పటికే 20 నిమిషాలు మాట్లాడారు. దాన్ని ఒకసారి చూసుకోండి.

శ్రీ కాటిపల్లి వెంకట రమణారెడ్డి:- మీరు ఎంత టైం చెబుతారో ఆ లోపే పూర్తి చేస్తాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఒక్క పది నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి:- సరే అధ్యక్షా. నేను అనేది ఏంటంటే ఒక ప్రొఫెసర్‌కు ఒక్క పీరియడ్ తీసుకుంటే దాదాపు రెండుమూడు లక్షల జీతం ఉంటుంది. ఇదే ఎమర్జెన్సీ సర్వీస్ చేస్తూ, పబ్లిక్‌లో సర్వీస్ చేస్తూ, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆ వర్క్ ప్రెజర్‌లో ఉండి, కనీసం రోజుకు దాదాపు 1500 మందిగా పైగా పేషంట్లు ఓ.పీ.లో వస్తారు. వాళ్లందరినీ చూడాల్సి ఉంటుంది. ఇన్‌పేషంట్స్ కనీసం 600 మంది ఉండే పరిస్థితికి వస్తే 100 పడకల ఆసుపత్రిలో వరండాలో పడుకునే పరిస్థితి వస్తుంది. అంటే బిలో పావర్టీ లైన్‌లో ఆ ఆసుపత్రి అవసరం ఎంత ఉంది అనేది ఒకసారి గమనించాలని కోరుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లకు యూజీసీ స్కేల్స్ ఇస్తే బాగుంటుందని అనుకుంటున్నాము.

అలాగే ఆరోగ్యశ్రీ కి ఈ రోజు 1143 కోట్ల రూపాయలు పెట్టారు. దానిలో దాదాపు 700 కోట్ల వరకు నికరంగా అందుబాటులో ఉండి ఉండవచ్చు. కానీ ఈ పెరిగిన పాత బకాయిలు గానీ, కొత్త బకాయిలు గానీ, ఆరోగ్యశ్రీ పరిమితి 10లక్షలకు పెంచడం గానీ.., ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే వారందరికీ సర్వీస్ చేయాలంటే ఇదంతా సరిపోదని నా అభిప్రాయం.

అలాగే, ఏదైతే ఈహెచ్ఎస్ ఉందో, అది ఈ రోజు వరకు ఇంప్లిమెంట్ కావడం లేదు. ఒక్క ప్రశ్నను నేను సభకు పెట్టినప్పుడు అది ఇంప్లిమెంట్ చేస్తున్నామన్నారు కానీ ఏ హాస్పటల్ అనేది చెప్పలేదు. ఎంతమందికి అయింది అనేది చెప్పలేదు. ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీమ్ గురించి 11లక్షల మంది కాంట్రిబ్యూషన్ ఇస్తామని చెప్పినా గత సంవత్సరం పది సంవత్సరాలు కాలయాపన చేసింది. మళ్ళీ ఇప్పుడు కూడా కాలయాపన అవుతుంది కాబట్టి ఎంప్లాయిస్‌కి ఖచ్చితంగా ఈహెచ్ఎస్ మీద కాంట్రిబ్యూషన్ తీసుకొని ఇంప్లిమెంట్ చేయాలని ఈ సభ ద్వారా మీ ద్వారా ప్రభుత్వానికి తెలుపుకుంటున్నాను.

అలాగే ట్రాన్స్‌పోర్ట్ చూస్తే, ఈ రోజు మహాలక్ష్మీ పథకం వల్ల నిజంగా అక్కాచెల్లెళ్లు అందరూ కూడా తిరుగుతున్నారు. కాదని నేను అనడం లేదు. వారికి లాభం జరిగింది. అక్కడ లేని వారు ఇక్కడ నుంచి తల్లి గారింటికీ, తల్లి గారింటి నుంచి అత్తగారింటికీ, అక్కడి నుంచి చుట్టాలింటికీ లేదా ఇంకొకరి దగ్గరకు వెళ్ళే అవకాశమున్నదని మంత్రులు చెబుతుంటే నేను కూడా విన్నాను. నిజమే కాదని నేను అనడం లేదు. బస్సులన్నీ నిండు కళగా అక్కాచెల్లెళ్ళు, మహాలక్ష్ములు తిరుగుతుంటే బాగానే ఉంది కానీ, ఏదైతే అవసరమో అంతవరకే ఇవ్వాలనేది, అంటే సభాపరంగా ప్రజలకు నేను విన్నవించుకుంటున్నది ఏంటంటే ఉదయం 5.00 గంటల నుంచో 6.00 గంటల నుంచో 10.00, 11.00 గం.ల వరకు ఫ్రీ బస్సు అనేది యుటిలైజ్‌గా ఉంటుంది. కారణం ఏంటంటే పల్లెల్లో ఉన్న వారు వేరే ఊరు పోవాలన్న, లేకపోతే హౌజ్‌మెయిడ్‌గా పని చేయడానికి పట్టణానికి రావాలన్న, ప్రయాణం చేయాలన్నా గానీ 5.00 గం.ల నుంచి 10.00 గం.ల మధ్యనే ప్రయాణం చేస్తారు. ఆ ప్రయాణంలో వారు రావడం వల్ల వారికి లాభం ఉంటుంది. అక్కడ ఉన్న కూలి పనికో, ఇంటి పనికో, షాపుల్లో పని చేయడానికో, తిరగడానికో, ఉద్యోగం చేయడానికో వారికి పనికి వస్తుందనేది నా అభిప్రాయం.

4.20 సా. ఉదయం నుంచి రాత్రి వరకు అదే పనిగా వారు ఫ్రీ గా ఉండడం వల్ల మహిళలకే కాదు అక్కడున్నటువంటి మిగతా ఉద్యోగులకు మిగతా పురుషులకు అందరికి సమస్యలు పెరుగుతున్నాయి. అలా అని మహిళలను తక్కువ అంచనా వేసి మాట్లాడడం లేదు. కానీ ఉదయం ఐదు నుంచి పదివరకు, సాయంత్రం ఐదు నుండి పదివరకు రెండు పర్యాయాలు ఫ్రీగా ఇవ్వడంలో తప్పులేదు నిజంగా కష్ట జీవులకు, పేదవారికి, శ్రమటోడ్చేవారికి ఉపయోగపడుతుందని నాఅభిప్రాయం కాబట్టి ట్రాన్స్‌పోర్ట్ మంత్రి గారు, ముఖ్యమంత్రిగారు కొంచెం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుంటే ఆర్టీసీ భారం తగ్గుతుంది, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుంది. మిగతా ప్రయాణికులకు సౌలభ్యం దొరుకుతుందని నా అభిప్రాయం.

ఇకపోతే tsrtc లో ఇప్పటివరకు ఏదైతే ప్రభుత్వం ఆర్టీసీని విలీనం చేస్తామని చెప్పిందో అది ఇంకా ప్రకటించలేదు. యూనియన్‌ల పునరుద్ధరణ చేస్తామని చెప్పారు అది అలాగే ఉండిపోయింది. 2017 లో వేతన సవరణ బకాయిలు సవరిస్తామని చెప్పారు, అది అలానే ఉండిపోయింది. రిటైర్‌మెంట్ అయిన వారి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఏప్రిల్ 22 నుండి చెల్లించలేదు, వెంటనే చెల్లించాలి. ఉద్యోగ భద్రత పాత సర్క్యులర్‌లు రద్దు చేస్తూ విధివిధానాలు కొత్తవి ఇవ్వమని కోరడం అవుతుంది. చట్ట వ్యతిరేక పనులను రద్దు చేసి పనిభారాన్ని ఉదయం నాలుగు నుండి అంటే పద్నాలుగు, పదిహేను గంటలు డ్యూటీగా ఉంటుంది కాబట్టి అది కూడా ఒకసారి చూడాలని కోరుతున్నాను. మహాలక్ష్మీ పథకం గురించి చెప్పడం జరిగింది అలాగే ఆర్టీసీ పద్దులు దాదాపు 600కోట్ల రూపాయలు ఉన్నాయి. అవి ప్రభుత్వం చెల్లించాలని కోరుకుంటూ, అదేవిధంగా వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద ఉద్యోగంలో తీసుకుంటుంది. గతంలో హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగం కోల్పోయిన ఉద్యోగులను ప్రభుత్వం రాకముందు ప్రకటించిన విధంగా ఆర్టీసీ విషయంలో కూడా చెప్పడం జరిగింది.

ఇకపోతే ఆఖరున ఎంప్లాయిమెంట్ విషయం గురించి.. అన్నా, నేను ఒక్కటే నిమిషం మాట్లాడుతాను, ఎక్కువ మాట్లాడాలని లేదు. నేను కూడా ఎవరికి తెలియని విషయం మాట్లాడడం లేదు, కానీ అన్నీ అందరికి తెలుసు. అన్నీ అందరికి తెలిసినా అనలేని వాళ్లే అందరూ. అనగలిగే వారు కొందరే, ఆ కొందరిలో నేను అనుకొని చెబుతున్నాను. ఎక్కడో ఒక మాట ముందుకు వస్తేనే ముందుకు వస్తుంది. ఎవరో ఒకరు ఒక అడుగు ముందుకు వేస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది. ఎంప్లాయిమెంట్ విషయానికొస్తే ఇప్పటివరకు యాభైవేల ఉద్యోగాలు ఇచ్చామని మనం చెబుతున్నాము. సంతోషం.. ఇవ్వలేదని నేను అనడం లేదు. మీరు ఇస్తున్నారు, నేను కూడారోజు పేపర్‌లో చూస్తున్నాను కనిపిస్తుంది. కానీ ఏదైతే రిటైర్డ్ ఎంప్లాయిస్‌ను కంటిన్యూ చేస్తూ పోతా ఉంటే, CMO నుండి మొదలు పెడితే అసెంబ్లీ వరకు రిటైర్ అయిన ఎంప్లాయిస్‌ను కంటిన్యూ చేస్తూ పోతుంటే ప్రమోషన్లు రాని వారి గుండె బాధ ఎంత ఉంటుందో ఒకసారి చూడాలి. CMOలో కూడా పేర్లు చెప్పాల్సిన అవసరం లేదు. ఉపముఖ్యమంత్రి దగ్గర కానీ, మంత్రుల పేషీల దగ్గర నుండి మొదలు పెడితే పంచాయితీ, ఇరిగేషన్, మెడికల్‌హెల్త్, ఆర్ అండ్ బి వరకు కంటిన్యూ చేస్తూ ప్రతీ దగ్గర పది సంవత్సరాలు, ఎనిమిది సంవత్సరాలు, పద్నాలుగు సంవత్సరాలు, శిల్పారామంలో కూడా ఆఖరికి పదహారు సంవత్సరాల నుండి కంటిన్యూ చేస్తూ పోతున్నారు. దీనివల్ల ప్రమోషన్ రావాల్సిన వారికి ప్రమోషన్లు రావు. ఒక్కరు రిటైర్ కావడం వల్ల అదే జీతంలో నలుగురు రిక్రూట్‌మెంట్ అయి ఉపాధి దొరికే అవకాశం వస్తుంది. రిటైర్‌మెంట్ వల్ల కొత్త రిక్రూట్‌మెంట్స్ అవుతాయని నేను ఘగాడంగా నమ్ముతున్నాను. నేను ఎవరికి వ్యతిరేకం కాదు, నేను ఎవరి పేరు తీసుకోవడం లేదు. అక్కడ మొదలు పెడితే ఇక్కడ మనమున్న అసెంబ్లీలో కూడా పదహారు మంది రిటైర్ అయిన వారు కంటిన్యూ అవుతూనే ఉన్నారు. కొత్త వాళ్ల దగ్గర తెలివి లేదనా? పాత వారితోనే సభ నడుస్తుందనా, పాతవారితోనే సిఎమ్ఓ నడుస్తదనా, పాతవారితోనే పేషీలు నడుస్తాయనా, పాత వారితోనే డిపార్ట్‌మెంట్ నడుస్తుందనా? వారికి పెన్షన్ కాక జీతం ఇస్తూ యువకులను , తెలివైన వారికి, కొత్త జనరేషన్‌లో ఎవరికి కూడా ఉద్యోగాలు రాని పరిస్థితి ఉంటే ఏవిధంగా ఉంటుందో ఆలోచించాలి. అన్నా, 57 మంది కొత్త ఎమ్మెల్యేలం వచ్చామంటే పాత ఎమ్మెల్యేలు పోతేనే కొత్త ఎమ్యేల్యేలు వచ్చామని నేను నమ్ముతాను. అలాగే పాతనీరు పోతేనే కొత్త నీరు వస్తది. ఎప్పటికప్పుడు అదే అనుభవం

వస్తుంది. అనుభవం కాలమే నేర్పిస్తుంది. అనుభవమే ప్రాతినిధ్యంగా తీసుకొని కంటిన్యూ చేస్తే ఏది శాశ్వతం కాదు. రిటైర్ అయిన వారిని ఎక్కడా కూడా కంటిన్యూ చేయమని ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు చెప్పారు. వాళ్లంటే నాకు పగ కాదు శత్రుత్వం కాదు. ఎందుకంటే, ఎవరము ఏస్థాయిలో ఉండాలో ఆస్థాయిలో ఉండి మన సమయం అయిపోయాక మనం అక్కడి నుండి నిష్క్రమిస్తే చాలా బాగుంటుందని ఆలోచించే వ్యక్తిగా మీకు ఎంప్లాయిమెంట్ గురించి చెప్పాను. ఇంకా మాట్లాడలంటే చాలా ఉంది. మాట్లాడే సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు. జైహింద్! జైభారత్!

శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (గవర్నమెంట్ విప్):- అధ్యక్షా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. 2014 నుండి 2023వరకు నా నియోజకవర్గంలో ప్రాథమిక సొసైటీలున్నాయి. ప్రాథమిక సొసైటీలన్నీ కూడా రైతుల యొక్క డబ్బులతో, భద్రతపరచుకొని వారే ప్రాథమిక సొసైటీ అధ్యక్షులుగా ఎన్నుకొని వారి అవసరాల నిమిత్తం ప్రభుత్వ సహకారంతో సొసైటీలు నడుపుతున్నారు. నా నియోజకవర్గానికి వస్తే 2014 నుండి 2024 వరకు ప్రాథమిక సొస్తైటీ అధ్యక్షులుగా ఎన్నికల ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం వారే కొనసాగుతున్నారు. నేను నా నియోజకవర్గంలో ఎన్నికైన తరువాత మొత్తం రైతుల డబ్బు ఎంత ? పెట్టే ఖర్చు ఎంత, పెట్టే ఖర్చు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖర్చు పెడుతున్నారా, లేక మీ ఇష్టానుసారం ఖర్చు పెడుతున్నారా అని అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరి గారికి ఉత్తరం రాశాను. ఉత్తరం రాస్తే దాని మీద అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు ఎంక్వయిరీ చేశారు. ఆరు బృందాలుగా ఎనిమిది సొసైటీలకు సంబంధించి ధర్మపురం సొసైటి, పెగడపెల్లి ప్రాథమికసొసైటీ, గొల్లపల్లి ప్రాథమికసొసైటి, మిగతా సొసైటీల మీద కూడా పూర్తిగా సొసైటీ డబ్బు ఎంత ? ఎంత ఖర్చు పెట్టారనేది మొత్తం లెక్క తీశారు. నేను రిప్రజెంటేషన్ 5.09.2024 రోజున ఇచ్చాను. 9.09.2024 రోజున ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఆదేశాలు ఇచ్చారు. వారు పంపించిన టీమ్ 3.09.2024 రోజు వరకు సుమారు 14 రోజులు సొసైటీకి సంబంధించిన లెక్కలు కూడా రాష్ట్రానికి సంబంధించిన సొసైటీ అధికారులు, రాష్ట్రంలో ఉన్న అసిస్టెంట్ రిజిస్టర్ స్థాయిలో ఉన్న అధికారులు, వేరే జిల్లాలో డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ అధికారులు, మా జిల్లాకు సంబంధించిన సొసైటీ అధికారులు మా నియోజకవర్గానికి సంబంధించిన లెక్కలన్నీ తేల్చడం జరిగింది. దాంట్లో తేలిస్తే ధర్మపురి ప్రాథమిక సొసైటీకి సంబంధించి 16 లక్షల 14 వేల 178 రూపాయలు , పెగడపల్లి ప్రాథమిక సొసైటీలో 1 కోటి 81 లక్షల 45 వేల 68 రూపాయలు, గొల్లపల్లి సొసైటీలో 53 లక్షల 58 వేల 9 రూపాయల మిస్ అప్రాప్రియేషన్ కింద ఎంక్వయిరీకి సంబంధించిటువంటి పూర్తి రిపోర్టు 23వ తారీఖు రాష్ట్ర కో-ఆపరేటివ్‌కు సంబంధించిన ప్రిన్సిపల్ సెక్రటరీకి సబ్‌మిషన్ చేశారు.

4.30 సా. అధ్యక్షా, చేసిన వెంటనే 25 తారీఖు కోర్టును అప్రోచ్ అయ్యారు వారు. వారు ఏమని అప్రోచ్ అయ్యారంటే, మా ఆడిట్ లెక్కలు అన్నీ కరెక్టే ఉన్నాయి. ఎమ్మెల్యే గారు మామీద ఉద్దేశ్య పూర్వకంగా పెట్టినారు. మా లెక్కలే అడగవద్దు, అసలు ఆడిటింగే చేయవద్దని కోర్టుకు పోయినారు. అధ్యక్షా, ఎంత దురదృష్టకరమైన పరిస్థితి అంటే, ప్రజలతో ఎన్నుకోబడ్డ శాసనసభ్యుడిగా రైతులకు సంబంధించిన డబ్బుల విషయంలో లెక్కలు అడిగితే కూడా లెక్కలు అడగవద్దని నామీద కోర్టులో వాళ్ల అడ్వకేట్ ద్వారా పిటీషన్ వేసి ఆర్గుమెంట్ చేయడం జరిగింది. ఆర్గుమెంట్ చేస్తే దాంట్లో వారికి స్టే వచ్చింది. స్టాండింగ్ కౌన్సిల్‌కు సంబంధించిన అడ్వకేట్ గారికి, శాఖా మాత్యులైన పెద్దలు తుమ్మల నాగేశ్వర రావు గారికి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారి వద్దకు వెళ్లి ఒకటే మాట చెప్పాను. ప్రభుత్వం తరపున, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సొసైటీలకు సంబంధించిన విషయంలో లెక్కలు అడిగాం తప్ప, వేరే అభియోగం ఎవరిమీద చేయలేదు. మా ఉత్తరం కూడా క్లియర్‌గా ఉన్నది. సొసైటీలో డబ్బులు ఎవరికీ ఎంత ఖర్చు అవుతున్నాయి? ఏం ఖర్చు అవుతున్నాయి? అనే విషయాలు అడగడం జరిగింది.

వారి అభియోగం ఏందంటే, మేము మా సొసైటీ డబ్బులు మా ఇష్టానుసారం ఖర్చు పెడతాం. ఎవరికీ లెక్క చెప్పాల్సినటువంటి అవసరం లేదని. ఎంత బాధాకరం అంటే, పెగడపల్లి ప్రాథమిక societyలో, సుమారు కోట్లాది రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. అది మొత్తం మారుమూల ప్రాంతం. అంత ఆధునీకీకరమైన షాపింగ్

కాంప్లెక్స్‌లో కిరాయి తీసుకోవడానికైనా ఎవరు రావడం లేదు. మొత్తం రైతుల డబ్బులతోటి ప్రాథమిక society complex కట్టడం జరిగింది. అదేవిధంగా గోడౌన్స్. ఇష్టానుసారంగా గోడౌన్స్ నిర్మాణం చేశారు. గోడౌన్స్ నిర్మాణం చేసినప్పుడు, ప్రభుత్వం డబ్బులు తీసుకున్నప్పుడు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా టెండర్ పిలిచి, టెండర్ నిబంధనలకు అనుగుణంగా జరగాలి. అలా ఎక్కడ కూడా జరగలేదు.

వాళ్లు మాట్లాడే వర్షన్ ఏమిటంటే, ఇష్టానుసారంగా మా సొసైటీకి సంబంధించిన డబ్బులు ఖర్చు పెట్టే అధికారం మాకే ఉందని చెప్పి మాట్లాడుతారు. చివరికీ ఏమైందీ అంటే, వాళ్ల టర్మ్ అయిపోయింది. ప్రభుత్వం ఎక్స్‌టెన్షన్ ఇచ్చింది. ఎక్స్‌టెన్షన్ ఇస్తే తప్పేమి లేదు. ప్రభుత్వానికి అధికారం ఉందీ, ఇచ్చింది. ఇచ్చిన తరువాత పర్సన్ ఇంచార్జీగా మనం వేసుకోవాలని చెప్పి మంత్రిగారిని అడిగితే పర్సన్ ఇంఛార్జీగా మంత్రిగారు ఇచ్చారు. దానిమీద కూడా వాళ్లు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.

జిల్లాకు సంబంధించిన Co-operative అధికారులు. District Co-operative Officers సంవత్సరాల కొద్దీ జిల్లాలోనే ఉంటున్నారు. వాటి ద్వారా ఆ ప్రాథమిక సొసైటీలో పనిచేసే CEOs కూడా సుమారుగా 20 సంవత్సరాల నుండీ అక్కడనే పని చేస్తున్నారు. దయచేసి ఇవన్నీ ప్రక్షాళన జరగాలంటే, వారిని shuffling చేయాలని కోరుతున్నాను. shuffling చేసి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మొత్తం ఆడిట్ చేపించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రానికి సంబంధించిన Co-operative Soicietiesకి సంబంధిన అధికారులతోని పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోరుకుంటున్నాను. ఒక్కొక్క సొసైటీలో CEOs ఉంటారు. వడ్లకొనుగోలు వద్ద మిల్లర్లతో వాళ్లే వెళ్లి మాట్లాడుతారు. ప్రభుత్వపరంగా వారిని బదిలీలు చేయకుండా 15, 20 సంవత్సరాలు వాళ్లు ఉన్న చోటనే ఉండడం వల్ల జిల్లా అధికారులతో వాళ్లకు, వాళ్లకు understanding ఉంటుంది. రాష్ట్రం నుండీ అధికారికంగా ఏ ఆర్డర్స్ ఇచ్చినా దానిపరంగా కోర్టుకు వెళ్లడం జరుగుతోందని మీద్వారా మనవి చేస్తున్నాను. కాబట్టి, జిల్లాలో long standingగా ఉన్నటువంటి అధికారులను మరియు రాష్ట్రంలో ఉన్నటువంటి Co-operative అధికారులను కూడా తక్షణమే బదలీ చేసేవిధంగా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

(ప్యానల్ స్పీకర్ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం):- అధ్యక్షా, ప్రధానంగా కార్మిక, వ్యవసాయ, ఆరోగ్య, వైద్య మరియు రవాణా అంశాలపైన బ్రీఫ్‌గా మాట్లాడాలని నేను భావిస్తున్నాను. చేనేత రంగానికి సంబంధించిన సమస్యలకు కొంత పరిష్కారం లభించినట్లుగానే భావిస్తున్నాను. ఇంకా 60 లక్షల మందికి చీరలు నేయడానికి అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం నిర్ణయం చేసింది. అది అమలులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు. అలాగే టెక్స్‌టైల్‌కు సంబంధం లేకుండా చేనేత రంగాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడం కోసం వారికి రూ. 1,000 కోట్ల నిధిని ఏర్పాటు చేసి వ్యవసాయ రంగంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగం అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం కాబట్టి, ముఖ్యంగా సిరిసిల్ల, వేములవాడ ఆ ప్రాంతాల్లో....

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- ఈ డిమాండ్స్‌లో టెక్స్‌టైల్స్ లేదు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- టెక్స్‌టైల్స్ లేదు, కోఆపరేటీవ్ మరియు వ్యవసాయం, ఇతరత్రా ఉన్నాయి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- సరే, వ్యవసాయ రంగానికి సంబంధించి నిన్న కొంత ప్రస్తావన చేశాం. ముఖ్యంగా ఇప్పుడు కేటాయించిన నిధులు సరిపోవని చెప్పి, వ్యవసాయ రంగంలో పని చేసేటువంటి ఆ సంఘాలు రైతుల తరపున కోరుతున్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 18,101 కోట్లు కేటాయించడం జరిగింది. దానికి అదనంగా మరొక రూ.5,000కోట్లు కేటాయిస్తే అందులో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీం గానీ, పంటల బీమా పథకానికి గానీ, ధరల నియంత్రణకు సంబంధించి కొంత జోక్యం చేసుకొనే అవకాశం ఉంటుందని రైతులు కోరుతున్నారు. కాబట్టి, మరికొంత కేటాయింపులు చేస్తే బాగుంటుంది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- (మైకు లేకుండా) సార్, కోరమ్ లేదు సార్.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- సరిపోయేంత ఉన్నారు. ఉన్న దాన్ని లేరని అనేస్తే ఎలా మీరు. మహేశ్వర్ రెడ్డి గారు కోరమ్ ఉంది. కొంతమంది బయట టీ త్రాగడానికి పోయి ఉండవచ్చు.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, ఋణమాఫీకి సంబంధించి చాలామేరకు గతంలో కంటే చాలా బాగా చేశారు. కాకపోతే రెండు లక్షల లోపు ఉన్నటువంటి వారు ఇంకా కొంతమంది పలు కారణాలతో మిగిలిపోయి ఉన్నారు. వాళ్లకి ఏదో పద్ధతిలో న్యాయం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, మీరు చాలా పెద్ద ఎమౌంట్ చేశారు. ఒకటేసారి రూ. 20,611 కోట్లు అనేది చిన్న విషయం ఏమీ కాదు. అలాగే బోనస్ విషయంలో కూడా రైతులు చాలా సంతోషపడ్డారు. రైతు కళ్లాల దగ్గరకు వెళ్లినప్పుడు నేను చూశాను. ఈ ఋణమాఫీ గురించి అలజడి జరుగుతున్న సమయంలో బోనస్ రావడంతో ఒక్కొక్క ఎకరాకి దాదాపు రూ. 10,000/-. అంటే ఒక క్వింటాకి రూ.500/- బోనస్ ఇవ్వడంతో సంతోషపడ్డారు. ఇక ఈ అంశం కూడా ఏమేరకు మీకు అవకాశం ఉన్నా పరిశీలన చేయవలసిందిగా మంత్రి వర్గాన్ని మీద్వారా కోరుతున్నాను.

అలాగే రైతు బీమాకు సంబంధించి రూ. 11,000 కోట్లకు పైచిలుకు కేటాయించారు. అది సరిపోతుందో, లేదో తెలవదు. కానీ, రైతు బీమా అనేదానికి ఫిగర్ ఏమీ ఉండదు. ఆయా సందర్భాల్లో జరిగే దురదృష్టకర సంఘటనలను బట్టి ఉంటుంది. కాబట్టి, పంటల బీమాకు సంబంధించి మాత్రం చాలా శ్రద్ధ పెట్టాలి. పేరుకు పంటల బీమా అని వినటం తప్పితే, నాకు తెలిసీ పంటలు నష్టపోయిన ప్రాంతాల్లో నేను చాలాసార్లు చూశాను. దానికి బీమా అనేది ఎప్పుడూ రాలేదు. ఎక్కడ వస్తుందో, ఎవరికి వస్తుందో నాకు తెలవదు. కొన్నిచోట్ల తెలివిగల వారికి వస్తుందో, ఏమో తెలవదు. పంటల బీమా అనేది మాత్రం పని చేయడం లేదు. ఇంతకుముందు రైతులకు లోన్స్ ఇవ్వాలంటే, బ్యాంకుల్లో దీనికింద మినహాయించుకొని ఇచ్చేవారని, అసలు మాకు ఏ బీమా వద్దని రైతుల్లో ఆందోళన కూడా ఉంది. అందుకని దానిని జాగ్రత్తగా చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

4.40 సా. ప్రతిదానికీ బీమా ఉంది అధ్యక్షా. మోటార్ సైకిల్ యాక్సిడెంట్ అయితే బీమా ఉంది, ట్రాక్టర్ యాక్సిడెంట్ అయితే బీమా ఉంది, ప్రతిదానికీ ఉంది. కానీ, రైతుకు మాత్రం లేదు. రైతు చనిపోతే అతనికి బీమా ఉంది గానీ, రైతు పంటకు బీమా లేదు. అది ఉన్నా, ఉన్నట్లు కాదు. కాబట్టి, దానిమీద శ్రద్ధ పెట్టాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, దాదాపు 22 లక్షల మంది కౌలు రైతులున్నారు. ఈ కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాల్సిందే. అదేవిధంగా రైతుబీమా కూడా కౌలు రైతులకి వర్తింపజేస్తే సంతోషంగా ఉంటుంది. ఎలా దాన్ని అడ్జెస్ట్ చేయాలనే విషయంలో వాళ్ళకి, వాళ్ళకి కాకుండా, మీరొక పద్ధతి ఫాలో అయ్యి, ఆయా రైతు సంఘాలను పిలిచి ఆ ప్రాబ్లమ్ రాకుండా చూసుకోవాలి. ఎందుకంటే, కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మేమందరం బోనకల్‌కి వెళ్ళాం. అప్పుడు నేనే కౌలు రైతులకు కూడా ఇవ్వాలి సార్, అని బాగా వత్తిడి చేశాను. కౌలు రైతులకు ఎక్కడా లేదు, అలవాటు లేదు, అదంతా మోసం జరుగుతుందని ఆయనన్నాడు. అన్న తరువాత అక్కడున్న రైతులని ఎవరిని అడిగినా వాళ్ళు మేము కౌలు చేస్తున్నామనే చెప్పారు. నువ్వెన్ని ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నావంటే, 20 ఎకరాలనీ, స్వంతమా అంటే కాదు కౌలు అనీ, అసలు రైతు ఎక్కడుంటాడని అడిగితే ఖమ్మంలో అని సమాధానమిచ్చారు. అప్పుడు, మీ జిల్లా వాతావరణం వేరుగా ఉందని, మీకు ఇస్తామని, అప్పటికప్పుడే జీవో, సర్క్యులర్ ఇష్యూ చేయించారు. సరే, అది ఎట్లా అడ్జెస్ట్ అయ్యింది, ఇచ్చారో, లేదో నాకు తెల్వదు గానీ, అప్పుడైతే జరిగింది. దాని వలన కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేవిధంగా చేయాలని కోరుతున్నాను.

గోపాల మిత్రకు సంబంధించి, ఇంతకుముందు ఐలయ్య గారు చెప్పినట్లుగా, చాలా మంది నాకు రిప్రజెంట్ చేశారు. వాళ్ళు పనిచేస్తున్నారు గానీ, వాళ్ళకొక భద్రత లేదు. వాళ్ళకి వేతనం పెంచాలని వాళ్ళ కోరిక. ఇది, వ్యవసాయరంగానికి సంబంధించి.

ఈరోజు ఆరోగ్య, వైద్య రంగం చాలా పెద్ద వ్యవస్థ. ఎవ్వరికీ లేనంత పెద్ద పెద్ద ఆస్తులున్నాయి. కానీ, గవర్నమెంట్ హాస్పిటల్స్‌కి వెళ్తే, ఎవ్వరికీ కూడా దానిపైన విశ్వాసం లేదు. ఎందువల్ల లేదంటే, మందులు లేవంటారు. ప్రమాదవశాత్తు అర్ధరాత్రి వెళ్తే, మా దగ్గర ఏమీ లేదు అని వాళ్ళకంటే చిన్న హాస్పిటల్ దగ్గరికి పంపిస్తున్నారు. చిన్న, చిన్న ప్రైవేటు హాస్పిటల్స్. వీళ్ళు తీసుకోకపోబట్టి, వాళ్ళ

దగ్గరకు వెళ్తున్నారు. మందులు లేవంటున్నారు. ఇప్పుడు పెరాలసిస్ వచ్చిందంటే, దానికి అసలు మందే లేదు. పాము కాటు వంటి పాయిజన్ కేసు ఏదైనా వచ్చిందంటే, దానికి మందే లేదు. మామూలు మందులు కూడా లేవు. ఎక్స్‌రే వంటివి కూడా సరైన పద్ధతుల్లో పనిచేయవు. గవర్నమెంట్ నుంచి అన్నీ అందుతున్నాయి. కానీ, వాళ్ళతో పని చేయించుకోవడంలో మాత్రం, డాక్టర్లతో పని చేయించుకోవడమా, లేదా సిబ్బందిని పూర్తిగా నియామకం చేయకపోవడమా, లేదా ఏ కారణమైనా గానీ..., డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని విమర్శలు. నాకు సంబంధించి రెండు హాస్పిటల్స్ ఉన్నాయి. ఎమ్మెల్యే ఏమీ పట్టించుకోవడం లేదనే అంత వచ్చేసింది, నాకు. మళ్ళీ మాకు మాత-శిశు ఆసుపత్రి కూడా ఉంటుంది. అక్కడికి తల్లి-బిడ్డ క్షేమం కొరకు వెళితే, ముగ్గురు నలుగురు చనిపోయారు. అంటే, ప్రసవం సుఖంగా జరుగుతుంది, దాంతో సేఫ్‌గా ఉంటుందని అక్కడ చేరితే, చనిపోవడం కూడా జరిగింది. ఇటువంటి విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

నిమ్స్, గాంధీ, ఉస్మానియా వంటి పెద్ద హాస్పిటల్స్ ఉన్నాయి. అలాగే, జిల్లా కేంద్రాలలో కూడా పెద్ద ఆసుపత్రులు ఉండడం మనకి ఒక వరం. వాటిని బాగా ఎఫీషియంట్‌గా పని చేయించగలిగితే చాలా గొప్ప. ఇప్పుడైతే మా దామోదర రాజనరసింహ గారు బాగా కష్టపడుతున్నారు. నేను చూశాను. మాకైతే ఇంతకు ముందు 5 డయాలసిస్ సెంటర్లే ఉండేవి. ఇవాళ, నేను ఒకటి రెండుసార్లు వారిని రిక్వెస్ట్ చేస్తే, వారు పాల్వంచకు ఒక 5 డయాలసిస్ సెంటర్లు, కొత్తగూడెంకి ఇంకో 10 డయాలసిస్ సెంటర్లు, మా నియోజకవర్గంలోనే ఇంకో 15 ఇచ్చారు, మా జిల్లా కేంద్రం కూడా కావడంతో. ఇంకొక 5 కూడా అడుగుతున్నాం. డయాలసిస్ అనేది పెద్ద సహాయం. ఆవిధంగా ప్రాథమికంగా మౌలిక సదుపాయాలు ప్రొవైడ్ చేస్తున్నారు. ఇంకా చేయాల్సినవి కూడా ఉన్నాయి. అన్ని జాగ్రత్తలు కూడా తీసుకుంటే బాగుంటుంది. హెల్త్, మన జీవనవిధానంలో ప్రధాన భాగస్వామి. దానిపైన మరింత శ్రద్ధ పెట్టాలి.

అలాగే, నేను నిన్న ప్రస్తావన చేసినట్లుగా, ఇన్సూరెన్స్..., ప్రతి ఒక్కరూ కూడా ఆ రంగంలో కవర్ అయ్యేవిధంగా, ప్రతీ వ్యక్తికీ ఇన్సూరెన్స్ కవర్ అయ్యేవిధంగా జాగ్రత్తపడాల్సిన అవసరముంది. కార్మిక రంగానికి సంబంధించి..., మొన్న ఈ ఆటోవాళ్ళు హైదరాబాద్ నగరంలో సమ్మెకు పిలుపిచ్చారు. ఆ సంఘంతో నాకు ఎక్కువ సంబంధాలుంటాయి కాబట్టి, నేను కోదండరామ్ గారిని కూడా పిలిచి, ప్రభాకర్ గారు కూడా నాకు సన్నిహితంగా ఉంటారు. చాలాసార్లు వారు కూడా ఒక మంత్రిగా కాకుండా, ఒక స్నేహితునిలాగానే దీన్ని సెటిల్ చేద్దామని చెప్పారు. రెండు మూడుసార్లు కూర్చొని, ఆటోవాళ్ళను సంతృప్తి పరిచేవిధంగా వారి బాధలేవైతే ఉన్నాయో, వాటిలో కొన్ని సమస్యల్ని పరిష్కారం చేయడానికి అంగీకరింపజేశాం. కాకపోతే, పన్నెండు వేలు అనేదానిని అమలు చేయమని వారు కోరారు. అది త్వరితగతిన అమలు చేయాల్సిన అవసరముందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొంతమేరకు అయ్యింది. కానీ, ఈ బస్సులు..., దీంతో ఆ ఇచ్చిన హామీ..., 12 వేలు చేస్తే,ఆటోవాళ్ళ ప్రధాన సమస్య పరిష్కారమవుతుంది. అలాగే, ఆటో కార్మికులకు ఒక సంక్షేమ బోర్డుని కూడా ఏర్పాటు చేయాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా, 50 ఏళ్ళు దాటిన ఆటో కార్మికులకు పెన్షన్ వంటి సౌకర్యము మరియు ఇటువంటి సౌకర్యాలు దానిద్వారా కలిగేవిధంగా శ్రద్ధ పెట్టాలని తమరిద్వారా కోరుతున్నాను.

ప్రధానంగా, నిన్న నేను చెప్పినట్లుగా దాదాపు 2 కోట్ల మంది అసంఘటితరంగంలో పని చేస్తున్నటువంటి వాళ్ళున్నారు. రాష్ట్రంలో సగం మంది జనాభా ఉన్నారు. వారి సమస్య పరిష్కారం కొరకు ప్రభుత్వం శ్రద్ధ పెట్టట్లేదనేది నా ఆరోపణ. ఆ సమస్య పరిష్కారం చేయకుండా, మనం ఎన్ని బడ్జెట్‌లు పెట్టుకున్నా ఫలితం ఉండదని నా ఆరోపణ. దానిపైన ఏమి చేస్తారు? ఎలా చేయాలనేది... ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలి. దానిలో కాంట్రాక్టు ఎంప్లాయీస్, ఔట్‌సోర్సింగ్, ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, డైలీ వేజెస్, ఎస్ఎమ్ఆర్‌లు, మల్టీపర్పస్ వర్కర్లు, హోమ్ గార్డులు, అంగన్‌వాడీలు, మిడ్‌డేమీల్ వర్కర్లు, విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్లు, ఆశ, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లు, ఇమామ్స్, మౌజమ్‌లు, టెంపుల్ ఎంప్లాయీస్, ఫ్యాకల్టీ, సీనియర్ రెసిడెంట్స్, గోపాల మిత్ర, స్పెషల్ పోలీస్ ఆఫీసర్లు, సాంస్కృతిక సారథి ఆర్టిస్టులు... ఇటువంటివారు 4,68,000ల మంది గవర్నమెంట్ సెక్టార్‌లో ఉన్నారు. ఇక్కడే, ఇప్పుడు నేను వచ్చేటప్పుడే నాకొక కాగితం కూడా వచ్చింది. 62 మంది తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ లైఫ్

ఇన్సూరెన్స్ డిపార్ట్‌మెంట్‌లో అనేక సంవత్సరాల నుంచి ఔట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. కానీ, వాళ్ళకు పని భద్రత లేదు. ఇప్పుడు వాళ్ళని తీసేస్తాం అంటున్నారట. ఈ విషయాన్ని నోట్ చేసుకోవలసిందిగా ప్రభాకర్ గారిని కోరుతున్నాను. తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్‌ను తీసేస్తామని అంటున్నారు. అది ఒకటి మీరు చూడాల్సిన అవసరముంది.

అలాగే, ఔట్‌సోర్సింగ్‌కు సంబంధించి మన అసెంబ్లీలోనూ, మన సెక్రటేరియట్‌లోనూ, మనమున్నచోటే అతి తక్కువ జీతాలతో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అనేక మంది ఉన్నారు. వాళ్ళకు సంబంధించి మినిమమ్ వేజ్ ఉండే విధంగా గవర్నమెంట్ శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను. అలాగే, జర్నలిస్ట్‌లు కూడా దీని కిందకే వస్తారు. జర్నలిస్ట్‌లకు కూడా కనీస భద్రత లేకుండా, వాళ్ళు కూడా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. వాళ్ళ సమస్యను కూడా పరిష్కారం చేయాలని నేను మీద్వారా కోరుతున్నాను. అదేవిధంగా, సింగరేణికి సంబంధించినటువంటి వాళ్ళు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారు. వాళ్ళకి జీ.ఓ.నెం.22 అమలు చేస్తే.., అది ప్రభుత్వానికి భారం పడదు. సింగరేణే భరిస్తుంది. 30 వేల మంది జీవితాలలో వెలుగు చేరుతుంది. ఈ విధంగా 73 జీ.ఓ.లున్నాయి. 73 జీ.ఓ.లని గత ప్రభుత్వం అమలు చేద్దామనుకొని 5 జీ.ఓ.లని విడుదల చేసింది. ఆ జీ.ఓ. నెంబర్లు... 21, 22, 23, 24 మరియు 25 లను విడుదల చేసింది. కానీ, గెజిట్‌లో ఎక్కియ్యలేదు. ఈ 5 జీ.ఓ.లని వారు గెజిట్‌లో ఎక్కించి ఉంటే ఈపాటికి వాళ్ళకి మినిమమ్ వేజ్ వచ్చేది. నేను చెప్పేదేంటంటే, ఈ 73 రకాల జీ.ఓ.లని మీరు గనుక అమలు చేయగలిగితే..., ఇది..., ఒక కోటి ఇరవై లక్షల మంది ఉన్నారు. ఇందాక నేను చెప్పినట్లు గవర్నమెంట్‌లో పని చేసేటువంటి వాళ్ళు నాలుగున్నర లక్షల మంది ఉన్నారు. ఇ-శ్రమ అని కేంద్రానికి సంబంధించిన దానిలో ఉండేవాళ్ళు, వ్యవసాయ కూలీలతో కలిపి, వాళ్ళొక 40 లక్షల మంది ఉన్నారు.

4.50 సా. ఆ తరువాత ఇతర భవన నిర్మాణం, ఇంకా వేర్వేరు రంగాలు కలిపి అదొక 30 లక్షల మంది ఉన్నారు. మొత్తం 2 కోట్ల మంది దాటి ఉన్నారు. దానిలో కొంతమంది రిపీట్ అయి ఉండొచ్చు. కానీ, ఖర్చు లేనిది, అతి తక్కువ ఖర్చు, ఎందువల్లనంటే కాంట్రాక్టర్లు వచ్చి గొడవ చేయడం, ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్లో లేకపోతే ఇతర కాంట్రాక్టర్లో, ప్రాథమిక కాంట్రాక్టర్లు ప్రభుత్వాల దగ్గరకు వచ్చి, minimum age పెంచితే మాకు నష్టం వస్తుందని మంత్రులతో చెప్పడం, లేకపోతే ప్రభుత్వంతో చెప్పడంతో వీరు మొహమాటం పడుతున్నట్లున్నారు. అందువల్ల, దీనిని మీరు గాని చేయగలిగితే minimum age ఇవ్వగలిగితే, నిజంగా ఈ రాష్ట్రం అద్భుతంగా ముందుకు వెళుతుంది. Purchasing capacity పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ రొటేట్ అవుతుంది. అందువలన సీరియస్‌గా దృష్టిపెట్టి ఆ విధంగా చేయాలని చెప్పి నేను వారిని కోరుతున్నాను.

అదే విధంగా, ఆర్.టి.సి.కి..రవాణాకు సంబంధించి preliminary గా కొంత నేను, కోదండరాం గారు, ప్రభాకర్‌గారితోటి discuss చేశాం. పరిష్కారం అయ్యేట్లు లేదు. ఏదోక పద్ధతుల్లో దానిని బ్రతికించమని నేను మీ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే, మనకున్నటువంటి ప్రతిష్టాత్మకమైన సంస్థల్లో సింగరేణి, జెన్కో, ఆర్.టి.సి. ఉన్నాయి. ఆర్.టి.సి.కి సంబంధించి కొన్ని లక్షల కోట్లు విలువ కలిగిన సంపదుంది. అనవసరంగా అది ఎవరో చేతికి వెళిపోతుందనే భయం మాకుంది. తాత్కాలిక ప్రయోజనం చేకూరుతుందనే ఆలోచన మీకుండొచ్చు. ఎలక్ట్రికల్ బస్సులు ఇవన్నీ.. మొన్న వచ్చి వాళ్ళు కూడా కండీషన్లు పెడుతున్నారు. మా బస్సు వాళ్ళకివ్వండి అంటున్నారు, వాళ్ళే ప్రైవేటు వాళ్ళకు పెట్టేస్తున్నారు. డిపోల నుండి ఇవ్వట్లేదన్నారు. కానీ, gradual గా మొత్తం ప్రైవేటు వాళ్ళకివ్వడం అన్నారు. అటు సింగరేణీ పోయి, ఇటు ఇదీ పోయి, విద్యుత్తు పోయి, ఇక మనం ప్రభుత్వంగా ఏం చేస్తాం. ఒకొక్కటి ప్రైవేటు వారికి ఇచ్చేసుకుంటే, చివరికి.. ఆఖరికి ఇక్కడ కూడా అంతా ప్రైవేటే కదా? ఇక్కడ కూర్చున్న ఉద్యోగస్తులు కూడా ప్రైవేటే. అసలు మనం చేసేదేమిటని నాకర్థం కావట్లేదు. అందువలన, కొంత మనం జాగ్రత్తలు తీసుకొని ఖచ్చితంగా మన పెద్దలు సంపాదించిన ఆస్తులవి, వాటిని మనం కాపాడుకోవాల్సిన అవసరముంది. అందువలన, ఆర్.టి.సి.కి సంబంధించిన వాళ్ళని పిలవండి, ప్రెస్టీజ్ ఫీల్ కావద్దు. పిలిచి, ఎందుకంటే సహజంగా ఒక కార్మికుడు అనుకునేవాడు, మనకి రాజ్యాంగమే ప్రసాదించింది, సమ్మె చేసే హక్కుంది, లేకపోతే

సమ్మె నోటీసు ఇచ్చే హక్కుంది, ఆందోళన చేసే హక్కుంది, ధర్నాలు చేసే హక్కుంది. ధర్నాలు చేసేవాళ్ళందరు మనకి ఓట్లు వేసేవాళ్లే. మిత్రపక్షంగా మనమీ ప్రభుత్వానికి మీకందరికి ఓట్లు వేసిన వాళ్లే. వాళ్ళు అడుగుతారు, అడిగినప్పుడు మనం చేయగలిగింది ఇది, చేయలేనిది ఇది అని వాళ్ళకి నచ్చచెప్పండి. ఆ విధంగా సమస్యలు పరిష్కారం చేయవలసిన బాధ్యత మీపైనుంది. ఆర్.టి.సి.ని బ్రతికించవలసిన బాధ్యతుందని తెలియజేస్తున్నాను.

జెన్కోకు సంబంధించినదొకటి చెప్పి నేను సలవు తీసుకుంటాను. జెన్కోకు సంబంధించి అక్కడొక 30 వేల మంది ఆర్టిజన్స్ పేరుతో ఉన్నారు. పని అందరిలాగా రెగ్యులర్‌గా వాళ్ళు చేస్తారు. పేరు మాత్రం ఆర్టిజన్. ఆ పేరెందుకు పెట్టారో తెలువదు. ప్రతి పేరు వెనుక ఒక మాయ ఉంటుంది. ప్రతి పేరు వెనుక ఒక దోపిడీకి అందమైన పేరు పెడ్తారు. ఆ ఆర్టిజన్ అనే పేరు పెట్టి, ప్రధాన స్రవంతిలో ఉన్న కార్మికుల నుంచి వారిని ప్రక్కన పెట్టేసి, వీళ్ళకి వచ్చే బెనిఫిట్స్ ఏవీ రాకుండా, వాళ్ళకి ఆ విధంగా చేస్తా ఉంటారు. జెన్కో అయినప్పటికీ కార్మిక రంగంగా, కార్మిక శాఖ మంత్రిగా కార్మిక శాఖగా దానిపైన మీరు బాధ్యత తీసుకొని ఎందుకంటే అది లేబర్ డిపార్ట్‌మెంట్‌కే వస్తుంది. కార్మికులుగా ఆ జెన్కోలో ఉన్నటువంటి ఆర్టిజన్స్ కూడా పర్మనెంట్‌గా, రెగ్యులర్‌గా చేయవలసిన అవసరముందని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా కొన్ని ఇతర సమస్యలు చాలా ఉన్నాయి. మీరు టైం ఇస్తే..

EPF సంబంధించిన వారు కోటి 7 లక్షల మంది ఉన్నారు. వాళ్ళకి చివరికి వచ్చేసరికి ఏదైనా పెన్షన్ సౌకర్యం కల్పించడానికి ప్లాన్ చేయమని కోరుతున్నాను. ఇప్పటికిప్పుడు మీరేమీ చేయలేరు. కొంత వారు కట్టుకోడానికి సిద్ధంగా ఉన్నారు. కొంత వాళ్ళు ఎక్కడ పనిచేస్తున్నారో, వారితో కలిపితే, వారికి ప్రభుత్వ ఉద్యోగుల్లాగా పెన్షన్ సౌకర్యం ఉంటుంది. హమాలీలు, భగీరథలో పని చేసే వాళ్ళు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఇలా అనేక మంది ఉన్నారు. GHMC, నగర కార్పొరేషన్, మున్సిపాలిటీలు, అదే విధంగా, ఇంతకు ముందు హెల్త్‌కు సంబంధించినటువంటి హెల్త్ వర్కర్లు, ANM, II ANM లు, GNM లు ఇలా చాలా మంది ఉన్నారు. అదే విధంగా, ముఖ్యంగా గ్రామ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు సంబంధించి, అంగన్‌వాడీవాళ్ళు, మధ్యాహ్న భోజనం వర్కర్లు, ఆశా స్కీములు, గ్రామీణ పేదల నిర్మూలన సంస్థ, ఆరోగ్యశ్రీ ఉద్యోగస్తులు, RMP డాక్టర్లు.. RMP డాక్టర్లకు సంబంధించి కూడా కొన్ని సమస్యలున్నాయి. అవన్నీ వాళ్ళను పిలిపించి, ప్రైవేటు మెడికల్ డాక్టర్ల అసోసియేషన్లు వాళ్ళందరినీ పిలిపించి ఆ సమస్యలను పరిష్కారం చేయడానికి కొంత సమయం పడుతుంది. ఇక్కడ అసెంబ్లీలో మాట్లాడడం వలన కొంత సమస్య పరిష్కారం అవుతుందని నేను చెప్పను కాని, మీరు ఎవరెవరికి ఏయే వర్గంలో ఏయే రంగంలో సమస్యలున్నాయో, వాళ్ళను మీరు పిలిపించుకొని, కూర్చోబెట్టి వారు అడుగుతున్నదేమిటి, మీరు ఏం చేయగలుగుతారు, చేయలేనివేమిటని కూడా వాళ్ళకు అర్థమయేట్లు చెప్పి ఆ విధంగా పరిష్కారం చేయాల్సిన అవసరముందని తెలుపుతున్నాను.

ఆఖరుగా, పంచాయతీ కార్మికులకు సంబంధించి గత 5 నెలల నుంచి జీతాలందడం లేదు. చాలా మందికి అతి తక్కువగా, వీళ్ళు ఇస్తున్న జీతాలుకూడా ఇవ్వకుండా, ఇంతకు ముందు ఇచ్చేవి కూడా ఆపేస్తున్నారు. ఇటువంటి వాటన్నింటి మీద శ్రద్ధ పెట్టి కార్మికవర్గంగా.. ఇంతకు ముందు చెప్పిన రవాణాకు, వ్యవసాయానికి సంబంధించి, హెల్త్, వీటి మీద కొద్దిగా బ్రీఫ్‌గా చెప్పాను, దీనిని మనం సీరియస్‌గా తీసుకొని మంత్రివర్గం జాగ్రత్తగా చేస్తే, మంత్రివర్గానికి మంచి పేరు వస్తుంది, మంత్రి వర్గానికి మంచి పేరొస్తే మాకు కూడా మంచి పేరొస్తుంది. ఎందుకంటే, ఇద్దరం కలిసే ఉన్నాం కాబట్టి.. మంచి ఉద్దేశ్యంతో చెబుతున్నాను. పాజిటీవ్‌గా తీసుకోమని మీ ద్వారా వారిని కోరుతూ, సమయమిచ్చినందుకు మీకు నమస్కారాలు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- శ్రీ కె. శంకరయ్యగారూ... కొంచెం తక్కువ టైం తీసుకోండి.

శ్రీ కె.శంకరయ్య:- ఎట్లా అధ్యక్షా..

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మాట్లాడండి కానీ, కొంచెం తక్కువ టైం తీసుకోండి, ఇంకా చాలామంది సభ్యులున్నారు..

శ్రీ కె.శంకరయ్య(షాద్‌నగర్):- డిమాండ్‌పై మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా..రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీటం వేసిన

ముఖ్యమంత్రిగారికి అదే విధంగా ఆర్థిక శాఖామాత్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నిజంగా, ఈ దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మా భారతదేశ జనాభాకు తగ్గట్లుగా ఒక బహుళార్థక ప్రాజెక్టుల నిర్మాణం చేయాలని చెప్పి అప్పటి ప్రధాన మంత్రి జవహార్‌లాల్ నెహ్రూగారు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం లాంటి, నాగార్జున సాగర్‌లాంటి ప్రాజెక్టులు తేవడం వల్లనే ఇవాళ రైతు స్వేచ్ఛగా, రైతు రాజ్యంగా ఆరోజు నుంచి కూడా కాంగ్రెస్‌పార్టీ అండగా నిలబడ్డందుకే, రైతు ఈ దేశంలో బ్రతకగలిగిండని చెప్పి ఈ దేశానికి 'జై జవాన్, జై కిసాన్' అనే ఒక నినాదం ఏదైతే ఉందో, అది నిజంగా నిరూపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. అదే విధంగా, ఇవాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా వ్యవసాయాన్ని అన్ని రంగాలల్లో ముందుకు తీసుకుపోవాలని ఒక దృఢసంకల్పంతోని రైతు కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డ రేవంత్ రెడ్డిగారు కాబట్టి, ఇవాళ వ్యవసాయానికి పెద్దపీట వేయడం జరిగింది. ఇవాళ 24 వేల కోట్ల రూపాయలతోని ఈ బడ్జెట్ పెట్టడం జరిగింది. అదే విధంగా, రైతు ఋణమాఫీ కూడా రూ. 21 వేల కోట్లు ఇచ్చి, దాదాపు 25 లక్షల మంది రైతులకు ఒక మేలు జరిగే విధంగా కూడా ఈ ప్రభుత్వం పని చేసింది. చాలా సంతోషం. అదే విధంగా, రైతుకు ఎంత చేసినా ఈ రాష్ట్రంలో తక్కువనే. మనమందరం రైతు కుటుంబాల నుంచే వచ్చిన వారం. రైతు ఎప్పుడు వాస్తవానికి, అప్పుల కుప్ప అయిందంటే గత ప్రభుత్వం ఆశపెట్టి, ఆశల పల్లకిలో దింపి, రైతు ఋణమాఫీ ఇస్తామని చెప్పి, ఆశలు పెట్టి సరైన రీతిలో ఋణ మాఫీ చేయలేకపోవడం వల్ల ఈ రాష్ట్రంలో ఎన్నో అప్పులు కుప్పలుగా మారి ఆత్మహత్యలు జరిగినాయి.

5.00 సా. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికే రుణమాఫీ చేయడం జరిగింది. రైతుభరోసా.. మా నియోజకవర్గంలో రుణమాఫీ చేశాము.90 శాతం రుణమాఫీ జరిగిందనేది వాస్తవం. ఇంకా పది శాతం ఉన్నదనేది కూడా వాస్తవమే అధ్యక్షా. ఆ పది శాతం కూడా ఇస్తాము. రైతులకి ఎన్నో పథకాలు చేపడతావున్నాము. అందులో రైతులకి ఇస్తే తప్పులేదు. రైతులు అందరి పక్షాన ఉంటారు కాబట్టి, కొంత టెక్నికల్‌గా అక్కడక్కడ రైతులకు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అది ఒకసారి పునఃపరిశీలిస్తే బాగుంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. ఈరోజు కొందరు పెద్ద పెద్ద మాటలు చెప్తున్నారు అధ్యక్షా. కొందరు తప్పును ఒప్పుగా చేస్తున్నారు. వాస్తవానికి ఎవ్వరికీ రాని ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి రావడం చాలా సంతోషం. గ్రామీణ ప్రాంతాలలో.. మన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యుపిఏ ఛైర్ పర్సన్ సోనియాగాంధీగారు, మన్మోహన్ సింగ్ గారు తెచ్చిన ఈ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఉపాధి హామీ పథకంలో ఈ ఆత్మీయ భరోసా తేవడం.. అక్కడ కూలీలకు, వ్యవసాయం లేని కూలీలకు ఈ పథకం చాలా వర్తిస్తుంది. 20 రోజులు పనిదినాలు చేసిన వాళ్ళను తీసుకోవడం జరిగింది. ఉపాధి జాబ్ కార్డులు చాలా ఎక్కువగా ఉన్నాయి. గతంలో కొందరికి పని కల్పించలేకపోయినపుడు, ఎక్కడైతే పనిదినాలు ఉన్నాయో అక్కడ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వచ్చింది. ఈ పథకానికి ఇంకా కొద్దిగా నిధుల అవసరం కూడా ఉంది కాబట్టి, భవిష్యత్తులో కొన్ని బడ్జెట్‌లో కొంత కేటాయిస్తే బాగుంటుంది అధ్యక్షా.

వ్యవసాయ రంగం - మా పాలమూరు ఎత్తిపోతల పథకానికి సాగునీరు ఏర్పాటు చేస్తే కరువు తీరుతుంది. వలసలు ఆగుతాయని నీళ్ళు, నిధులు, నియామకాల మీదనే తెలంగాణ తెచ్చుకున్నాము. పాలమూరులో మా నియోజకవర్గం చేవెళ్ళ గానీ, పరిగి గానీ, మహేశ్వరం గానీ, ఇబ్రహీంపట్నం గానీ వీటన్నిటికీ సాగునీటి వసతి లేదు. గొప్పలు చెప్పేటోళ్ళు.. ఒక నియోజకవర్గానికి లక్ష ఎకరాలు నీరు పారిస్తాం, లక్ష ఎకరాలకు నీళ్ళు అందిస్తాం అని కొందరు చెప్పారు. మోసం చేశారు. మోసం చేసి మా నియోజకవర్గంలోని పరిగి, చేవెళ్ళ, వికారాబాద్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి .. లక్ష్మీదేవిపల్లి నుంచి లిఫ్ట్ ఏర్పాటు చేసినట్లయితే గ్రావిటీ వల్ల సాగునీరు వస్తుందని అప్పటి ముఖ్యమంత్రి పదేపదే పెద్ద పెద్ద సభలల్లో చెప్పి, అసెంబ్లీలో కూడా చెప్పారు. కానీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయరు ఊసే తీసుకోలేదు అధ్యక్షా. అంటే రైతాంగాన్ని, పాలమూరు రైతాంగాన్ని మోసంచేశారు.

మా నియోజకవర్గంలో పాడిపశువులకు, వీర్యపశుగణా భివృద్ధికి ఫ్రోజన్ బుల్ సెంటరు ఒకటి ఏర్పాటు చేయడం

జరిగింది. అక్కడ 36 ఎకరాలు ఆ మేలు జాతి రకం పశుకేంద్రం తీసుకురావడం జరిగింది. దీనివల్ల రైతులకు చాలా మేలు జరుగుతుంది. అంటే మేలురకం జాతిని ఉత్పత్తి చేసే కేంద్రం కాబట్టి మేలురకం పశువులను ఉత్పత్తి చేయడానికి అక్కడ 36 ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వం కొన్ని నిధులను కేటాయించింది. కానీ అది అసంపూర్తిగా ఉంది. దాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవడానికి మొన్న బడ్జెట్‌లో రూ.21 కోట్లు కేటాయించడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రిగారికి, ఉప ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రైతులకు సాగునీరు అందిస్తామని మోసం చేసింది గత ప్రభుత్వం. లక్ష్మీదేవిపల్లి లిఫ్ట్ సాగునీటిని తీసుకురావడానికి ఈ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి, బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా ప్రాంతం షాద్‌నగర్ ప్రాంతం ఎత్తైన ప్రాంతం. ఎక్కడా ఒక వనరు కూడా లేదు, కనీసం ఒక వంద ఎకరాల ఆయకట్టు కూడా లేదు. ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టి దానిని కార్యరూపం దాల్చుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అధ్యక్షా.

అదేవిధంగా రైతులకు, ఈరోజు మా దగ్గర సాగునీరు లేక పాడిపశువుల మీదనే రైతులు ఎక్కువ ఆధారపడి ఉంటారు. రైతులందరూ కూడా వ్యవసాయంతోపాటూ దానికి అనుబంధంగా పాడిపశువులను పోషించుకుంటారు. ఈ పాడిపశువులకు.. గతంలో మా దగ్గర యానిమల్ హజ్బెండరీ డిపార్టుమెంటు డెప్యూటీ డైరక్టరు కార్యాలయం ఉండేది. గత ప్రభుత్వం జిల్లాలు మారుస్తున్నప్పుడు ఆ కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి షిఫ్ట్ చేశారు. అది మాకు చాలా అవసరం ఉంది అధ్యక్షా. ఈరోజు వెటర్నరీ డిపార్టుమెంటు కనుమరుగైపోయింది. పూర్తిగా కనుమరుగైపోయింది. మరి రిక్రూట్‌మెంట్ లేకనో, వెటర్నరీ డాక్టర్లు లేకనో గానీ రైతులు పూర్తిగా ఆందోళనలో వున్నారు. వారు చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈరోజు కొద్దోగొప్పో సాయం జరుగుతుందంటే గోపాలమిత్ర.. మా ఐలన్న చెప్పినట్లు, ఈరోజు గోపాలమిత్ర సభ్యులు లేకపోతే కూడా చాలా ఇబ్బందులు వస్తున్నాయి. తప్పకుండా గోపాలమిత్ర సభ్యులెవరైతే, ఉద్యోగస్తులెవరైతే ఉన్నారో వారిని రెగ్యులర్ చేస్తే చాలా ఉపయోగం ఉంటుంది అధ్యక్షా. అదేవిధంగా ఈరోజు వెయ్యి పశువులకు కనీసం ఒక డాక్టరు లేని పరిస్థితి ఉంది. మరి ప్రభుత్వాలు దీనిమీద ఎందుకు దృష్టి పెట్టడం లేదో? గత ప్రభుత్వం కానీ.. మన ప్రభుత్వం కూడా దృష్టి పెట్టాలి అధ్యక్షా.

రైతులకు చేస్తామని అంటున్నారు. వెటర్నరీ డాక్టర్లు లేక రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు అధ్యక్షా. ఖచ్చితంగా ఆ వెటర్నరీ డాక్టర్ల ఆసుపత్రులు కానీ, రిక్రూట్‌మెంట్‌కానీ తప్పకుండా.. రైతుల గురించి మీరు ఇంత శ్రద్ధ చూపిస్తున్నారు కాబట్టి తప్పకుండా రైతులకు మేలుచేసిన వారవుతాం. ఈ ఆసుపత్రులు కానీ మా ప్రాంతంలో యానిమల్ హజ్బెండరీ డిప్యూటీ డైరెక్టర్లు..

అదేవిధంగా ఈరోజు విజయ డెయిరీ ఉంది. షాద్‌నగర్ నియోజకవర్గంలో పాల ఉత్పత్తి చేస్తున్నారు. విజయ డెయిరీకి గత ప్రభుత్వంలో కొద్దిగా ఇన్సెంటివ్‌లు ఇచ్చారు. విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారులకు ఇన్సెంటివ్‌లను ఇస్తే బాగుంటుంది. ఈ విజయ డెయిరీ ప్రొడక్టులు అన్నీ.. ఈ రైతులే ఇందులో పాల ఉత్పత్తిదారులు కాబట్టి, ఈ పాల ఉత్పతులను ప్రభుత్వ కార్యాలయాలల్లో వినియోగించుకోవడం వల్ల భవిష్యత్తులో కూడా చాలా బాగుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు డెయిరీలను తెచ్చి, అధికారంలో ఎవరు ఉంటే ఆ డెయిరీలను మెయింటెయిన్ చేస్తున్నారు. విజయ డెయిరీని ఇబ్బందులు పెడుతున్నారు. కాబట్టి మనం ఒక రెగ్యులేటరీ అథారిటీని ఏర్పాటు చేస్తే విజయ డెయిరీకి, పాల ఉత్పత్తిదారులకు మేలు జరుగుతుంది. విజయ డెయిరీ రైతులకు చిన్న చిన్న పెండింగులు ఉన్నాయి. తప్పకుండా ఆ పాల ఉత్పత్తిదారుల పేమెంట్లు సకాలంలో ఇచ్చేట్లు చూస్తే బాగుంటుందని మీద్వారా నేను కోరుతున్నాను అధ్యక్షా.

5.10 సా. అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఆత్మహత్యలు జరగలేవు, ఇప్పుడే ఆత్మహత్యలు జరుగుతున్నాయి అని కొందరు సత్యవంతుల మాటలు మాట్లాడుతున్నారు. వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లు, ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లను కనీసం పరామర్శించలేదు వాళ్లు. రైతులకు బేడీలు వేశారు.

కనికరం లేని వాళ్లను ఎంతోమందిని చూశాము కాని, ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. గ్రామాలల్లో వారు అన్నట్లు కాదు, వారి ఆలోచనల ప్రకారం కాదు అధ్యక్షా, రైతులు చాలా బాగున్నారు. రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. మరి పదేళ్ల నుండి వాళ్లు రైతులకు అన్నీ చేస్తే నేడు ఈ రుణ మాఫీ ఎందుకుంటది, ఈ విధంగా రైతులు ఎందుకు ఇబ్బంది పడతారు, వాళ్లని ఇబ్బంది పెట్టారు కాబట్టి, వాళ్లకు సరైన రుణ మాఫీ చెయ్యలేదు కాబట్టి ఈ ప్రభుత్వం మీద అది పెద్ద భారమై కూర్చుంది. ఈ భారాన్ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మోసి, ఆ రైతులకు రుణమాఫీ 25 లక్షల మంది రైతులకి రుణ మాఫీ జరిగింది కాబట్టి, చాలా సంతోషంగా ఉంది. ఈ సభా సాంప్రదాయాల ప్రకారం సభ్యులు మంచి సత్ప్రవర్తనతో ఉంటే బాగుంటుంది. మీ అందరి సమక్షంలో చెబుతున్నాను. అక్కడ కామెంట్ చేసినప్పుడు, ఇక్కడి నుండి మేము కూడా కామెంట్ చేయవలసి వస్తుంది కాబట్టి వారు హుందాగా ఉంటే, మేము కూడా హుందాగా ఉంటాము. ఈ సభా సమయం వృథా కాకుండా ఉంటుంది, ఈ సభ పని తీరు ప్రజలకు సద్వినియోగం అవుతుంది కాబట్టి, మీ ద్వారా మరొకసారి కోరుతూ, విరమించుకుంటున్నాను.

డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి (నాగర్‌కర్నూల్):- నమస్కారం అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడం, అందులోనూ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయడం చాలా సంతోషం అధ్యక్షా. మూడు లక్షల, నాలుగు వేల, తొమ్మిది వందల అర్వై ఐదు కోట్ల రూపాయలతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను రూపొందించిన మన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సభాముఖంగా ధన్యవాదాలు తెలుపుతూ, ముఖ్యంగా నేనీరోజు ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు మాట్లాడుకునేందుకు మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఇరవై సంవత్సరాలు ప్రాక్టీస్ చేసి, కాలేజిలో ప్రొఫెసర్‌గా పనిచేసి, మొదటిసారి ఈ అసెంబ్లీలో మాట్లాడుతున్నప్పుడు నాకు మెడికల్ సబ్జెక్టు ఇవ్వడము సంతోషకరంగా ఉంది. ప్రజల ఆరోగ్యం పెంపే లక్ష్యంగా మన ప్రభుత్వం పని చేస్తుంది, ఇందుకు నిదర్శనమే ప్రస్తుత బడ్జెట్‌లో వైద్య,ఆరోగ్య శాఖకు చేసిన కేటాయింపులే. మీ అందరికి తెలుసు అధ్యక్షా. 2025-26 వార్షిక బడ్జెట్‌కి సంబంధించి వైద్య,ఆరోగ్యం, కటుంబ సంక్షేమం శాఖలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రూ. 12,393 కోట్లు కేటాయించింది. ప్రజా ఆరోగ్యం పైన గత పదేళ్లు పూర్తి నిర్లక్ష్యం వహించారు. 2014-15 బడ్జెట్‌లో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు కేవలం రూ. 4,477 కోట్లు కేటాయించారు. 2020-21 లో ఈ శాఖకు రూ. 6,487 కోట్లు మాత్రమే కేటాయించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 2022-23 బడ్జెట్ భారీగా పెంచారు. అందుకు విరుద్ధంగా మా ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనే రూ. 12,393 కోట్లను కేటాయించింది. రాష్ట్రంలో పేదలు, మధ్య తరగతితో పాటు ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా గత ఏడాది ములుగు, గద్వాల, నర్సంపేట, నారాయణపేట, మెదక్, కుత్బుల్లాపూర్, మహేశ్వరం, యాదాద్రి భువనగిరిలో 8 మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ప్రారంభించింది. ఆ కాలేజీలకు కొత్తగా బిల్డింగులు, హాస్టళ్లు, ఇతర వసతుల కల్పనకు మా ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 3,011 కోట్లు కేటాయించింది. ప్రజారోగ్యం పై మా ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని ఈ కేటాయింపులు అద్దం పడుతున్నాయి. కొత్తగా వచ్చిన 8 మెడికల్ కాలేజీలు కాలేజీకి 50 సీట్ల చొప్పున 400 ఎంబిబిఎస్ సీట్లు తెలంగాణ బిడ్డలకు మన ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. కొత్తగా వచ్చిన ఈ 400 సీట్లతో కలిపి తెలంగాణ ప్రభుత్వ మెడికల్ కాలేజిల్లో ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య 3690 నుండి ఇప్పుడు 4090కి పెరిగింది. 50 అదనపు పి.జి. సీట్లను మంజూరు చేయడంతో, రాష్ట్రంలో పి.జి. సీట్ల సంఖ్య 1191 కి పెరిగింది. అలాగే వికారాబాద్ జిల్లాలో కొడంగల్‌లో 58 ఎంబిబిఎస్ సీట్లతో మెడికల్ కాలేజీ, 50 సీట్లతో ఫిజియోథెరపి కాలెజి, 30 సీట్ల కెపాసిటీతో పారా మెడికల్ కాలేజీల ఏర్పాటుకు మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 26 కాలేజీల్లో విద్యార్థులకు అనుమతులిచ్చేందుకు రంగం సిద్ధం చేసింది.

కొడంగల్‌లో 50 beded hospital లో 2200 beded hospital గా మన ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. ఈ ఆసుపత్రిలో

స్పెషాలిటీ వైద్య సేవలు వికారాబాద్ జిల్లా ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. అలాగే మంచిర్యాలకు చెందిన 600 beded Super Speciality hospital లో మన ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 2014 నుండి 2023 అక్టోబర్ వరకు అప్పటి ప్రభుత్వం నెలకు సగటున రూ.52 కోట్లు ఖర్చు చేస్తే, మన ప్రభుత్వం వచ్చిన తరువాత 2023 డిసెంబర్ నుండి ఇప్పటివరకు సగటున నెలకు రూ.76 కోట్లు ఖర్చు చేస్తున్నది.

అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద అప్పటివరకు ఉన్న ఉచిత వైద్య పరిమితి రూ.5 లక్షలయితే, మన ప్రభుత్వం వచ్చిన తరువాత దాన్ని రూ. 10 లక్షలకు పెంచడం జరిగింది. 11 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఆరోగ్యశ్రీ చికిత్సల ధరల పెంపు సమస్యను ఆరు నెలల్లోనే మా ప్రభుత్వం పరిష్కరించింది. ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే 1375 వైద్య చికిత్సల ధరలను సుమారు 20 నుండి 25 శాతం వరకు మా ప్రభుత్వం పెంచింది. ధరల పెంపుతో ఆరోగ్యశ్రీకి ప్రజా ప్రభుత్వం పునర్జీవం పోసింది. కొత్తగా 163 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి మా ప్రభుత్వం తీసుకొచ్చింది. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ క్రింద అందే చికిత్సల సంఖ్య 1835 కి పెరిగింది. నేనీ సభాముఖంగా ఈ విషయాన్ని గర్వంగా చెప్పగలుగుతున్నాను అధ్యక్షా. ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు మా ప్రభుత్వం దీని ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం బడ్జెట్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కొరకు రూ. 1143 కోట్లు కేటాయించింది. అంటే సుమారు నెలకు వంద కోట్లు పేద ప్రజలకు మనం ఇస్తున్నాము. ప్రభుత్వ దవాఖానాల్లో ఖాళీలను భర్తీ చేయడంలో పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 8387 ఖాళీలను భర్తీ చేయడం జరిగింది. అందులో స్టాఫ్ నర్సులు, సివిల్ అసిస్టెంట్ సర్జెన్లు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఫుడ్ సేఫ్టి ఆఫీసర్లు, అదే విధంగా యోగా ఇన్‌స్ట్రక్టర్లు. తొందరలో మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా మరో ఆరు వేల పైచిలుకు పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది. జూనియర్ డాక్టర్లకి చెందిన స్టైఫండ్ చెల్లింపులు పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలన్నింటిని ప్రజా ప్రభుత్వం పరిష్కరించింది.

ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల కొరకు కొత్త హాస్టల్ భవనాలు మన ప్రభుత్వం మంజూరు చేసింది. అతి త్వరలో ఈ భవనాలు రూ.205 కోట్ల వ్యయంతో నిర్మించే బాధ్యతను ప్రభుత్వం చేపట్టింది.

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల ఏర్పాటు కొరకు మన ప్రభుత్వం నడుం బిగించింది. ఏడాది కాలంలోనే 16 నర్సింగ్ కాలేజిలు, 28 పారా మెడికల్ కాలేజీలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఒక్క నర్సింగ్ కాలేజీలో 60 సీట్ల చొప్పున మొత్తం 960 సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో పారా మెడికల్ కాలేజీలో 60 సీట్ల చొప్పున మొత్తం 1600 మంది విద్యార్థులు పారా మెడికల్ విద్యను అభ్యసించబోతున్నారని నేనీ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

ఉస్మానియా జనరల్ ఆసుపత్రి విషయానికి వస్తే, ఊహించని విధంగా అతి త్వరలో అధునాతనంగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి కట్టబోతున్నాము. మీ అందరికీ తెలుసు, Osmania Hospital is the symbol of Telangana Health Care system. రూ. 2700 కోట్ల ఖర్చుతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనం నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 26 ఎకరాల గోషామహల్ స్టేడియం స్థలంలో 2000 beded hospital అతి త్వరలో కట్టబోతున్నాము. అందులో 28 వైద్య విభాగాల సేవలు ప్రజలకు అందనున్నాయి. అందులో నాకు సంబంధించిన డెంటల్ కాలేజీ కూడా రాబోతుంది. దాని ఫౌండేషన్‌కు మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహగారు, అదే విధంగా మన హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ఆ రోజు ఆహ్వానించబడ్డారు. మేము కూడా ఆరోజు ఈ కార్యక్రమంలో భాగస్వాములం అయినందుకు వారికి మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

రాష్ట్రంలో డయాలసిస్ పేషెంట్ల సంఖ్యకి అనుగుణంగా మన ప్రజా ప్రభుత్వం కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేసింది. ఇప్పటికే ఉన్న వాటితో కలిపి మొత్తం 89 డయాలసిస్ సెంటర్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. అందులో

భాగంగా మా నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో ఇంతకుముందు 5 beded డయాలసిస్ ఆసుపత్రి ఉంటే, దానిని మా ప్రభుత్వం వచ్చిన తరువాత మరొక 5 బెడ్స్‌ను పెంచడం జరిగింది. దాంతో ఇప్పుడు మొత్తం పది బెడ్లు అయినాయి.

5.20 సా. డయాలసిస్ సెంటర్లలో సర్జరీలు చేయడానికి సుమారు రూ. 33 కోట్లతో వాస్కులర్ సెంటర్లను మన ప్రభుత్వం మంజూరు చేసింది. హైదరాబాద్‌లోని నిమ్స్, గాంధీ, ఉస్మానియా, వరంగల్‌లోని ఎంజియం, ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మహబూబ్ నగర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, అదిలాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లలో వాస్కులర్ సెంటర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనది.

పేద మరియు మధ్యతరగతి కుటుంబాల వారికి మాతృత్వం కోసం చేసే ఖర్చు పెద్ద భారంగా మారడం వల్ల వీరికి అండగా మాతృత్వం కోసం తపిస్తున్న దంపతులకు లక్షల ఖరీదైన IVF సేవలను ఉచితంగా అందజేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం గాంధీ, పేట్లబురుజు హాస్పిటల్‌లో IVF సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. వరంగల్ ఎంజీఎంలోనూ ఈ సేవలను ప్రారంభించబోతున్నాము. నేను ఆరోగ్య శాఖ మంత్రిగారితో కలిసి సర్‌ప్రైజ్ విజిట్‌గా గాంధీ హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు చూశాను, స్టేట్ ఆఫ్ ఆర్ట్ IVF సెంటర్ ఎంతో బాగుంది. అది ఒక మంచి అనుభవమని చెప్పవచ్చు. మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేసేదేమంటే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కూడా మంచి సేవలతో IVF ను ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ ప్రభుత్వం ఉచితంగా చేస్తూ, ఒక్క నిమ్స్ హాస్పిటల్‌లోనే ఈ ఏడాదిన్నర కాలంలో 80కి పైగా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ ఆపరేషన్లు చేయడం జరిగిందని తెలియజేస్తూ, దేశంలోనే తొలిసారి ఒకేసారి ఒకేవ్యక్తికి కాలేయం, గుండె సర్జరీ చేసిన నిమ్స్ వైద్యులు రికార్డ్ సృష్టించారు. దానికి I congratulate the team of Doctors who have done this surgery.

రోడ్డు ప్రమాదంలో ఇతర అత్యవసర సమయంలో బాధితుల ప్రాణాలు కాపాడడానికి రాష్ట్ర జాతీయ రహదారి పై ప్రతి 30 కిలోమీటర్లకు 1 చొప్పున 74 ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు రూ. 1000 కోట్లతో రెండు సంవత్సరాల్లో ట్రామా సెంటర్లలలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. మా విన్నపమేమిటంటే మేము నాగర్‌కర్నూల్ వెళ్లాలంటే శ్రీశైలం రోడ్డును ఉపయోగిస్తాము. అతిత్వరలో కల్వకుర్తి, సోమశిల రోడ్డు రెడీ అయ్యి ఇటు తెలంగాణ నుండి ఆంధ్రాకి బ్రిడ్జి వచ్చిందంటే అది చాలా రద్దీ ప్రదేశంగా మారుతుంది. కాబట్టి మా నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించి ట్రామా సెంటర్లు స్ట్రాటజిక్ పాయింట్లలో రావాలని ఆరోగ్య శాఖ మంత్రి గారికి విన్నపం చేసుకుంటున్నాను.

రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర సమయాల్లో బాధితులను నిమిషాల వ్యవధిలో ఆసుపత్రికి తరలించేలా 108 అంబులెన్స్ సంఖ్యను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా 213 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. బిపి, షుగర్, క్యాన్సర్ పెషంట్లకు చికిత్స అందించేందుకు ప్రతి జిల్లాలో నాన్‌కమ్యూనికబుల్ డిసీజ్ క్లినిక్‌లను ప్రారంభించడం జరిగింది. ఈ క్లినిక్‌ల ద్వారా సుమారు 50 లక్షల మందికి చికిత్స అందించడం జరిగింది.

అలాగే ట్రాన్స్‌జెండర్లు ఆత్మగౌరవంగా బ్రతికేందుకు వారికి ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుంది. అంతేకాదు, వారి కోసం ప్రత్యేకంగా ప్రతి జిల్లాలో మైత్రిట్రాన్స్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్లినిక్‌లలో పూర్తిగా మహిళా డాక్టర్లు, సిబ్బందిని నియమించి వైద్య సేవలను అందిస్తోందని నేను ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అలాగే, మన ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలో 950 కోట్ల రూపాయలను సియంఆర్‌ఎఫ్‌ను ఇవ్వడం జరిగింది. ఎల్‌ఓసిలకు సంబంధించి ఈ పదిహేను నెలల్లో 140 సర్జరీలు చేయడం జరిగింది. మాకు సంబంధించి నాగర్‌కర్నూల్‌లో మా దగ్గర మెడికల్ కాలేజీ వచ్చింది కానీ తగిన ఆసుపత్రి లేదు, అతి త్వరలో ఆసుపత్రికి ఫౌండేషన్ వేయాలని మేము వైద్య శాఖామంత్రి గారిని అడుగుతూ, వస్తుందని మనసారా కోరుకుంటున్నాను.

అదే విధంగా, మా జిల్లా మంత్రివర్యులు మా ఆసుపత్రిలో సమస్య ఉన్నప్పుడు వారి ఫండ్ నుంచి 50 లక్షల రూపాయలు

కేటాయించినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజల ఆరోగ్యమే రాష్ట్రాభివృద్ధికి మూల స్తంభం. ఈ నిధుల మంజూరుతో తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య రంగంలో దేశానికి ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ప్రతి గ్రామానికి, ప్రతి మనిషికి నాణ్యమైన వైద్య సేవలందాలనే సంకల్పం ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వంలో కార్యరూపం దాలుస్తుంది. ఆరోగ్యంగా ఉన్న ప్రజలు మాత్రమే బలంగా ఉండగలరు, బలమైన ప్రజలతోనే బలమైన రాష్ట్రమవుతుంది. దీనితో Sir, I just wanted to quote "He who has Health has Hope and He who has Hope has Everything" ఇది ఒక అరేబియన్ Proverb. అంటే దీని అర్థం మనిషి ఆలోచించాలన్నా ఆరోగ్యం బాగుండాలి.మనిషి అనే వాడు ఆశాజీవి. ఆయన జీవించాలంటే ఆరోగ్యం బాగుంటేనే ఆలోచన వస్తుంది. ఆలోచన వస్తేనే బాగా జీవిస్తాడని చెప్పడం జరిగింది. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మీరు కొంచెం టైం చూసుకోండి. పది నిమిషాలు.,

డా. కల్వకుంట్ల సంజయ్:- తప్పకుండా అధ్యక్షా,

(కొంచెం టైమివ్వండి అధ్యక్షా.. అని బీఆర్ఎస్ సభ్యులన్నారు.)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్ రావు గారూ, మొత్తం మీ టైం అంతా కౌశిక్ రెడ్డి గారే తీసుకున్నారు, సంజయ్ గారిది, ప్రశాంత్ రెడ్డి గారిది ఇద్దరి టైం తీసుకున్నారు.

(30 నిమిషాల్లో పద్దుల మీద మాట్లాడాలంటే ఏమి మాట్లాడుతారు అని బీఆర్ఎస్ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు గారు అన్నారు.)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- కరెక్టే, మీరు మొదట కౌశిక్ రెడ్డిగారికి చెప్పాల్సింది, టైం మెయిన్‌టెయిన్ చేయమని. మొత్తం సభ్యులందరి సమయం వారే తీసుకున్నారు. Please, 10 minutes,

డా. కల్వకుంట్ల సంజయ్ (కోరుట్ల):- ధన్యవాదాలు అధ్యక్షా, ఎల్.ఏ. మినిస్టర్ గారు కూడా ఉన్నారు కాబట్టి, మీ ద్వారా చిన్న రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి పద్దులున్నప్పుడు ఒక్క రోజు రెండో, మూడో పద్దులు పెట్టండి. ఆరు పద్దులు పెట్టి సాయంత్రం 5.30 అవుతోంది, పొద్దున 9.30కి వచ్చి ఇక్కడ కూర్చున్నాము, దయచేసి మీరు కూడా ..., ఎందుకంటే, it's good to discuss for long because... రెండో పెద్ద ప్రాబ్లమ్ నాకు ఇప్పుడు. ఇక్కడ కూర్చున నా మిత్రుడు రాజేష్ నాకు క్లోజ్ ఫ్రెండ్, చాలా సేపు మాట్లాడారు. రాజేష్ ప్రభుత్వానికి ఒక్క సలహా కూడా ఇవ్వలేదు. రాజేష్ కేవలం కొంచెం సేపు డప్పు కొట్టాడు, కూర్చున్నాడు. good, I mean it you supposed to do that but.....

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మీరు మీ టైం వేస్ట్ చేసుకుంటున్నారు.

డా. కల్వకుంట్ల సంజయ్:- Thanks Sir, I will start Sir మొదట నేను ప్రారంభించక ముందు ఆరోగ్య శాఖా మంత్రి గారు ఇక్కడ లేరు కానీ, వారికి మా పార్టీ వైపు నుండి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే, గత బడ్జెట్‌లో వారు కేసీఆర్ కిట్ గురించి ప్రస్తావించలేదు, కానీ ఈసారీ పేరు మార్చారు, యంసిహెచ్ కిట్ అని చేశారు, మాకు ఏ మాత్రం ప్రాబ్లమ్ లేదు, కేసీఆర్ గారు ఎప్పుడూ చెప్పేది అదే, నా పేరు వద్దు, తెలంగాణ వచ్చింది దాని కంటే నాకు ఏమి అవసరం లేదని పదిసార్లు చెప్తారు. అప్పటి నుంచి వాళ్ళేమో మమ్మల్ని క్రిటిసైజ్ చేస్తున్నారు. కానీ మేము మాత్రం ఓపెన్‌గా ఆరోగ్య శాఖామంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వందకు వంద శాతం ఈ మధ్య రాజకీయాలంటే పగలు, ప్రతీకారాలు తీర్చుకోవడానికి సరిపోతున్నాయి. కానీ ఆరోగ్య శాఖామంత్రి గారు తెలంగాణ బిడ్డల సమస్యలు, తెలంగాణ మహిళల సమస్యలు తెలిసిన వారు కాబట్టి పట్టు బట్టి మళ్ళీ ఈరోజు కేసీఆర్ కిట్‌ను తీసుకొచ్చారు. మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కిట్ అని పేరు మార్చారు. ఏమి ఫర్వాలేదు, వారికి మాత్రం ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రెండవది, గత ప్రభుత్వం చేసింది ఒక్కటే నిమిషంలో చదువుతాను. నేను యాక్చువల్లీ చదవద్దని అనుకున్నాను. కానీ మా మిత్రులు అక్కడ మొదలు పెట్టినప్పుడు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు కాబట్టి ఒక్కటే ఒక్క నిమిషంలో నేను చెప్పేసి, తరువాత నేను ఎక్కువ వరకు సలహాలివ్వబోతున్నాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- ప్రవోక్ చేయకుండా కంపేరిజన్ ఇచ్చుకోండి. ఫర్వాలేదు. ప్రవోక్ చేయకుండా మాట్లాడండి.

డా. కల్వకుంట్ల సంజయ్:- I will never provocate it, I will strict to my subject Sir నేను ఆరోగ్య శాఖా మంత్రిని పొగుడుతూ మాట్లాడాను. Sir, I am not comparing also. గత ప్రభుత్వం ఏమి చేసిందో చెప్తాను. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు, తెలంగాణ రాకముందు తలసరి ఆరోగ్య బడ్జెట్ రూ.923 ఉంటే 2023వ సంవత్సరం కల్లా తలసరి ఆరోగ్య బడ్జెట్ రూ.3,522 ఉంది. అంటే నాలుగు రెట్లు పెరిగింది. 2014కి ప్రభుత్వ ఆసుపత్రుల్లో 17,000 పడకలుంటే, 2023కి 34,000 పడకలయ్యాయి. అంటే రెండు రెట్లు పెరిగాయి. 2014కి కేవలం 1400 ఆక్సిజన్ పడకలుంటే 2023వ సంవత్సరం కల్లా 34,000కు పెరిగాయి.
5.30 సా. 2023వ సంవత్సరానికి 34 వేలు ఆక్సిజన్ బెడ్లు అంటే, 30 రెట్లు పెరిగింది. 2014లో 5 ఉంటే, 2023వ సంవత్సరానికి 26 ప్రభుత్వ వైద్య కళాశాలలు అంటే, 5 రెట్లు పెరిగింది. 2014లో ఎంబీబీఎస్ సీట్లు 2,850 ఉంటే, 2023వ సంవత్సరానికి 8,515 సీట్లు పెంచడం జరిగింది. డయాలసిస్ కేంద్రాలు చాలా బాగా పెట్టారని మా మిత్రులు రాజేష్ మాట్లాడుతూ అన్నారు. అధ్యక్షా ఆనెస్ట్‌గా చెబుతున్నాను. నేను కూడా హైదరాబాద్‌లో ప్రాక్టీస్ చేశాను. దాదాపు 20 సంవత్సరాలు.., నా ఊరు ఇక్కడ నుండి 250 కి.మీ. దూరంలో ఉంది అధ్యక్షా. డయాలసిస్ అవసరమొస్తే, మెట్‌పల్లి నుండి బయలుదేరి హైదరాబాద్‌కి రావాలి. కొన్నేళ్ళ తరువాత కరీంనగర్‌లో మొదలైంది. 2014లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం 3 డయాలసిస్ కేంద్రాలుంటే, ఈనాడు మా ఆరోగ్య శాఖ మంత్రి గారు 15, 20 డయాలసిస్ కేంద్రాలిచ్చారు. మేము ప్రభుత్వం నుండి దిగిపోయేనాటికి 82 డయాలసిస్ సెంటర్లు ఉన్నాయి. intrinsic areas. I am talking from the data Sir.. ఒక lower middle class family...Sir they are disturbing, I am finishing it very fast... మన సమాజంలో According to data, lower middle class family BPL Below Poverty Line one of the main reason is Emergency Health Care అంటే చాలా వరకు ICU Care అలాంటి ICUలు 2014లో మన రాష్ట్రంలో కేవలం 5 ఉన్నాయి. 2023 వరకల్లా 83 ICUలు వచ్చాయి. ఇంకా చాలా ఉన్నాయి కాని, నేను ముగిస్తాను. అక్కడ నుండి మా శ్రీధర్ అన్న ఆపమని చెప్పారు.

నేను బడ్జెట్ అలకేషన్‌లోకి పోను. ఇప్పుడే ఫైనాన్స్ మినిస్టర్ వచ్చారు కానీ, దాని గురించి ఎక్కువ డిస్కస్ చేయదలచుకోలేదు. 2023-24లో రూ.12 వేల 161 కోట్లు కేటాయించబడింది. గత సంవత్సరంలోనే వారు తగ్గించారు కాని, రూ. 11 వేల 881కి తీసుకొచ్చారు. ఇప్పుడు ఈ సంవత్సరం ఇంకా వారు పెట్టిన అంచనాలో రూ. 11 వేల 737 కోట్లు కేటాయించారు. ఫైనాన్స్ మినిస్టర్ గారికి ఆరోగ్య శాఖపై ఎందుకు ప్రయారిటీ లేదో నాకు అర్థం కావట్లేదు. వారు బడ్జెట్ తగ్గిస్తున్నారు. ఎస్టాబ్లిష్‌మెంట్ కాకుండా నేను చెబుతున్నాను. మన బడ్జెట్‌లో కేవలం 2% మాత్రమే ఆరోగ్య శాఖకు పెట్టారు. దయచేసి వచ్చేసారైనా ఆరోగ్య శాఖపై దృష్టి పెట్టి.... Healthy people make a Healthy State.. అప్పటి నుండి వారు చెబుతున్నారు కదా అప్పుల పాలైందని ఎందుకంటే ఆదాయం తగ్గిపోతుంది హెల్తీ పీపుల్ తగ్గుతున్నారు కాబట్టి, ఆరోగ్య శాఖపై ఎక్కువ ఖర్చు పెడితే, Healthy people will make a Healthy State. I request them to spend more మన స్థూల ఉత్పత్తి, పర్‌క్యాపిటా ఇన్‌కం, మన రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ఫైనాన్స్ మినిస్టర్ గారికి చెబుతున్నాను. My biggest issue ఎందుకు చెబుతున్నానంటే, కేసీఆర్ కిట్‌ను వాపస్ తీసుకొచ్చారు కాబటి, biggest problem ఏమిటంటే, when a new Government comes.. everybody has a policy, పాలసీ ఎందుకు చేయాలి, సమస్య ఏమిటి? ఆ పాలసీ outcome ఏమిటి అనేది చూడాలి. నా బాధ ఏమిటంటే, ఖర్చు ఎంతైనా పెట్టండి వెయ్యి కోట్లు, పెడతారా, 2 వేల కోట్లు పెడతారా, ఎందుకు ఖర్చు పెడుతున్నారనేది ముఖ్యమైనది? ఇప్పటి వరకు నిజంగా చెబుతున్నాను పాలసీ ఫ్రేమ్ వర్క్ జరగలేదు. ఏదైన ఒకటి ముఖ్యంగా particularly you should take up a cause కేసీఆర్ కిట్ గురించే చిన్న ఉదాహరణ చెప్తాను. కేసీఆర్ కిట్ రాకముందు మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం 30% డెలివరీలు మాత్రమే అయ్యేవి. I am only speaking data sticking to the subject... కేసీఆర్ కిట్ వచ్చిన తరువాత మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో 70% డెలివరీలు అవుతున్నాయి. ఎందుకు అలా అయిందో

చెబతాను. దానివల్ల main outcome ఏందంటే, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు అవడం మొదలుపెట్టిన తర్వాత కేసీఆర్ కిట్ ద్వారా మూడు సార్లు డబ్బులిస్తారు. దానితో డెలివరీ అయ్యి బాబు పుట్టిన తర్వాత కేసీఆర్ కిట్ అని ఇస్తారు. మామూలుగా ఈ ఆలోచన ఎవరికీ రాదు అధ్యక్షా. నాకు గుర్తుంది, నిన్న సాంబశివరావు గారు మాట్లాడుతూ, బడ్జెట్ చేస్తున్నప్పుడు ప్రతి మనిషిని యూనిట్‌గా తీసుకొని ఆలోచన చేసి చేయాలని వారన్నారు. కేసీఆర్ ఆలోచన విధానం కూడా exactly అలాగే ఉంటుంది. ఒక మహిళకు ఏం అవసరం, మహిళ ఉంటే ఇంట్లో ఏమేమి అవసరాలుంటాయి. ఆ బిడ్డ పెళ్ళి చేయాలి. కేసీఆర్ గారు ఏ మేనిఫెస్టోలో చెప్పలేదు కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేస్తానని చెప్పలేదు. వారే స్వయంగా ఆలోచించి ఆ పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఒక మహిళ పెళ్ళి తరువాత గర్భవతి అయితే.., మన తెలంగాణ సమాజం ఏం అవుతోంది. High Maternal Mortality Rate గర్భవతి అయినప్పుడు గాని, డెలివరీ అయినప్పుడు మాతృ మరణాల విషయంలో తెలంగాణ రాష్ట్రం 11వ స్థానంలో ఉంది. ఆ రోజు కేసీఆర్ గారు ఆలోచన చేసి దీనికి ఏం చేయాలని ఆలోచించి..,

(ఈ సందర్భంగా అధికార పార్టీ నుండి.. సబ్జెక్ట్ డీవియేట్ అయ్యి మాట్లాడుతున్నారు అని అన్నారు.)

అధ్యక్షా ఇప్పటి వరకు నేను సబ్జెక్ట్ డీవియేట్ కాలేదు. అధ్యక్షా, సహనం అవసరం. దయచేసి if I am deviating please stop me.... కేసీఆర్ గారు ఆలోచించి గర్భవతి సమయంలో మహిళలకు చాలా సమస్యలు వస్తున్నాయి. చాలా మంది మహిళలు even in last trimester పని చేస్తూ ఉంటారు. వారు కొంతమంది కూలిపకి వెళతారు, బీడీ కార్మికులున్నారు. వీరందరు గర్భవతి అయినప్పటి నుండి ప్రసూతి అయ్యే వరకు పని చేస్తూనే ఉండటంతో Maternal Mortality Rate పెరుగుతుంది. అప్పుడు సహకారంగా డబ్బులివ్వాలని compulsory ante-natal checkups డబ్బులిస్తున్నారు కాబట్టి, వారందరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకుంటే 30%, 70% డెలివరీలు పెరిగితే, Maternal Mortality Rate దేశంలో మనం 3rd best rate కి వచ్చాము. from 11th or 12th we came to 3rd best ఎందుకు చెబుతున్నానంటే, ఎవరైనా Now, I am giving suggestion to the Government.....

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీరు సమయం చూసుకొని మాట్లాడండి.

డా. కల్వకుంట్ల సంజయ్:- పాలసీ చేసుకొని ముందుకెళితే, అప్పుడు తప్పకుండా outcomes ఉంటాయి. నా రిక్వెస్ట్ ఏమిటంటే, I am coming down to the subject, coming to Budget. గతసారి, ఈసారి కూడా బడ్జెట్‌లో పెట్టారు. We were spending money on TIMS Hospital, we are spending money on Warangal MGM Hospital.. దయచేసి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రీధర్ బాబు గారు నోట్ చేసుకొండి, దయచేసి మీరు చెప్పాలి. నేను వరంగల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో వారం రోజులు ఉన్నాను. రోజు ఎంజీఎం హాస్పిటల్ నుండి వెళ్ళినప్పుడు చూస్తే, ఒక ఇటుక పెళ్ళ కూడా పడట్లేదు. ఆ హాస్పిటల్ కన్‌స్ట్రక్షన్ అక్కడే ఆగిపోయింది. టిమ్స్‌లో కొద్ది కొద్దిగా పనులు కొనసాగుతున్నాయి కానీ, MGM is completely.. it's a wonderful super specialty hospital ఎందుకంటే, పాలసీస్‌లో భాగంగా నేను ఇంతకు ముందే చెప్పాను. హైదరాబాద్ హాస్పిటల్స్ మీద సూపర్ స్పెషాలిటీ లోడ్ పడకూడదు. మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉస్మానియా, గాంధీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ ఉండేవి. అందుకే కేసీఆర్ గారు TIMS Hospitals in every corner of the Hyderabad and one MGM in Warangal.. ఎందుకంటే హైదరాబాద్ మీద లోడ్ పడకూడదు. అందరూ హైదరాబాదే రాకూడదు. దయచేసి నా రిక్వెస్ట్ ఏమిటంటే, wonderful! You started a new Osmania, Congratulations on that మంచి పనిచేశారు. దయచేసి ఎంజీఎం హాస్పిటల్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ఆల్‌మోస్ట్ స్ట్రక్చర్ అయ్యింది. You have to put some more money, let us finish the Hospital దయచేసి ఎంజీఎం హాస్పిటల్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో ఉన్న హాస్పిటల్ గురించి చెబుతాను. శ్రీధర్ అన్న చూసి ఉంటారు. నా ఇంటి ముందు ప్రభుత్వ

ఆసుపత్రి ఉంటుంది. నా అడ్రస్సే అపోజిట్ సివిల్ ఆసుపత్రి. ప్రతి రోజు పొద్దునలేచి చూస్తే ఒక స్కెలిటన్ కనపడుతోంది. ఒకప్పుడు మా ప్రభుత్వ ఆసుపత్రిలో గత ప్రభుత్వం ఉన్నప్పుడు నెలకు 200 డెలివరీలు అయ్యేవి. గత నెలలో 50 మాత్రమే అయ్యాయి. So what is the drop.. only 50 డెలివరీలు అయ్యాయి. ఒకటేమో building skeleton..

(అంతరాయం)

రామ్మోహన్ అన్న కొద్దిగా ఓపిక పట్టే నువ్వు. ఎప్పుడు లొల్లి చేస్తుంటావు నువ్వు. మా పాత ప్రభుత్వ హాస్పిటల్ పెచ్చులు ఊడుతోంది. అప్పుడు కేసీఆర్ గారి ప్రభుత్వమే 30 పడకల ఆసుపత్రికి శాంక్షన్ చేయడం జరిగింది. గత 15 నెలల నుండి దానిలో ఇటుక పెళ్ళ పడట్లేదు. దయచేసి..

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మీరు రిపీట్ చేస్తున్నారు. మీ సమయమైపోతుంది. మాట్లాడండి నేను వద్దని అనడం లేదు. కానీ ఎందుకు రిపీట్ చేస్తున్నారని అంటున్నాను. మాట్లాడండి, నేను వద్దని అనడం లేదు. కానీ ఎందుకు రిపీట్ చేస్తున్నారని అంటున్నాను.

డా. కల్వకుంట్ల సంజయ్:- నేను పాయింట్‌కి వస్తున్నాను. దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఆ హాస్పిటల్‌కి ఫండ్స్ ఇచ్చి, త్వరగా పూర్తి చేయాలి. 200 డెలివరీల నుండి 50 డెలివరీలకు వచ్చింది. కేసీఆర్ కిట్‌కి నిధులు కేటాయించి మంచి పని చేసినందుకు ధన్యవాదాలు.

5.40 సా. ఆసుపత్రి నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తే we will be very thankful to the Government, Speaker Sir. బస్తీ దవాఖానాల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. దయచేసి ఆరోగ్య శాఖా మంత్రి గారు బస్తీ ధవాఖానాల మీద concentrate చేయాలని కోరుతున్నాను. ఈ మధ్య ఒకసారి ముఖ్యమంత్రి గారి నోటి వెంట విన్నాను. Family Physician should increase the number అని వారి నోటి ద్వారా విన్నాను. బస్తీ ధవాఖానా అంటేనే ఫ్యామిలీ ఫిజిషియన్ అధ్యక్షా. అది పేద వారికి సహాయపడుతుంది. అలాగే తెలంగాణ డయాగ్నిస్టిక్స్ కూడా అదే పరిస్థితి ఉన్నది. ఆరోజు ఒకటే చోట 136 పరీక్షలు చేయడానికి తెలంగాణ డయాగ్నిస్టిక్స్‌ను మొదలుపెట్టాము. ఈ రోజు ఎప్పుడూ వెళ్ళినా కూడా మాకు కెమికల్ లేదు, మాకు ఈ టెస్టులు అవ్వడం లేదు, మా మెషీన్స్ పాడయ్యాయి అని చెబుతున్నారు. దయచేసి తెలంగాణ డయాగ్నిస్టిక్స్ మీద కూడా వెంటనే concentrate చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, పోయినసారి కూడా వారికి నేను సజెస్ట్ చేశాను. మళ్ళీ ఈ రోజు ఒకసారి సజెస్ట్ చేస్తాను. ఎన్నికల సమయంలో మహారాష్ట్రలో, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మొన్న వాళ్ళు cervical cancer vaccination will be provided అని పెట్టుకున్నారు. I advised you last time also and again I am repeatedly advising you, you will be etched in history forever. So kindly take it up Sir. I tell you the other reason from what I know is the Central Government is planning to take it up. కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తుందనేది మీకు తెలియనిది కాదు. వాళ్ళు రూ. 50 పెట్టి మీ చేత రూ. 500 పెట్టిస్తారు. మీకు నేను ఏమి చెబుతున్నానో అర్థమయింది అనుకుంటాను. వాళ్ళు రూ. 50 ఇచ్చి మాకు ఓటు వేయ్యండి అంటారు. Before they do I want మీకు మంచి పేరు రావాలని నేను కోరుకుంటున్నాను. దయచేసి వాళ్ళు అనౌన్స్ చేయకముందే మీరు అనౌన్స్ చేయండి. లేకపోతే వాళ్ళిచ్చే రూ.50కి ఓటు అడుగుతారు. దయచేసి మిమ్మల్ని చేయమని నేను advice ఇస్తున్నాను.

అధ్యక్షా, biggest problem, ఈ రోజు చాలా మంది ఆత్మహత్యల గురించి మాట్లాడారు. (మైక్ కట్ చేయబడింది).

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మక్కన్ సింగ్ గారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా కోరారు)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్ :- మీకు 10 సమయం ఇచ్చాను. 15 నిమిషాలయ్యింది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ టి.హరీష్ రావు:- (మైక్ లేకుండా) ఒక్క చిన్న పాయింట్ ఆఫ్ ఆర్డర్:

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మీరెట్ల పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబుతారు, మీ సభ్యులే మాట్లాడుతున్నారు కదా.

శ్రీ టి.హరీష్ రావు:- పద్దుల మీద చర్చ జరుగుతోంది. ఎక్కడ సార్, ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ లేడు, అక్కడ ఆఫీసర్లు లేరు, ఇక్కడ మినిస్టర్లు లేరు, ఎవరికీ డిస్కషన్? ఈ ప్రభుత్వానికి ఏమైనా బాధ్యత ఉందా లేదా, Panchayat Raj is an important department.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- ఇంత సేపు ఉన్నారు, ఇప్పుడే వెళ్ళారు.

SRI T. HARISH RAO:- Neither the Transport Minister nor the Transport Secretary was present, I am saying. మంత్రులు లేకుండా, సెక్రటరీలు లేకుండా ఇంత ప్రధానమైన ప్రతిపక్షం మాట్లాడుతుంటే, సభలో మంత్రులు లేకపోవడం పూర్తిగా బాధ్యతా రాహిత్యం. ఎల్‌పి మినిస్టర్ గారూ...., (మైక్ కట్ చేయబడింది).

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు వారికి మైకు ఇవ్వవలసిందిగా సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- సభ్యులు హరీష్ రావు గారు చెప్పారు కదా, రికార్డ్ అయింది, మీరు టైం వృదా చేస్తున్నారు రాజేశ్వర రెడ్డి గారూ..,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా సభకు అంతరాయం కలిగించసాగారు)

ఒక్క సభ్యుని గురించి మీరింత మంది కౌంటర్ మాట్లాడుకుంటూ కూర్చుంటే ఎలా? నేను పది నిమిషాలు అన్నాను, పదిహేను నిమిషాలు అయింది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా సభకు అంతరాయం కలిగించసాగారు)

డా. కల్వకుంట్ల సంజయ్:- అధ్యక్షా, సారీ అధ్యక్షా, నిజంగా ఈ రోజు చాలా బాధపడుతున్నాను. ఇంత ముఖ్యమైన సబ్జెక్ట్ మీద మాట్లాడుతూ ఒక్క విషయం డీవియేట్ అవ్వలేదు. అధ్యక్షా, బూతులు మాట్లాడడానికి, అసభ్యంగా మాట్లాడడానికి అసెంబ్లీలో మైకులు వాడుతున్నారు. నేనేమో ఒక్కపదం పక్కకు పోలేదు, డీవియేట్ కాలేదు. మీరు నా మైక్ కట్ చేశారు అధ్యక్షా, బాధేస్తుంది. Sorry to say that.

అధ్యక్షా, నేను ఇంకొక రెండు నిమిషాలు ఎక్స్‌ట్రా తీసుకుంటాను. శ్రీధర్ బాబు గారు రెండు నిమిషాలు మాట్లాడుతాను. శ్రీధర్ బాబు గారు నాకు చాలా సంవత్సరాలుగా తెలుసు. నిజంగా చెబుతున్నాను. వాళ్ళు నాకు చాలా సంవత్సరాల నుంచి తెలుసు. వారికి నా మీద చాలా ప్రేమ కూడా ఉంది. వారెప్పుడూ నాకు రాజకీయాల్లోకి రాకముందు ఒక విషయం చెప్పేవారు. "Sanjay! You don't change, be the gentleman" అని ఎప్పుడూ చెప్పేవారు అధ్యక్షా. నేను నిజంగానే ఇప్పటి వరకు పదిహేను నెలల్లో ఒక్క అసభ్య పదజాలం కూడా వాడలేదు. Even during the election campaign, get and check my election campaign record Sir, నా అపోజిషన్ పార్టీ వాళ్ళు బూతులు తిట్టినా కూడా వాళ్ళ గురించి అసభ్యంగా మాట్లాడలేదు. ఈరోజు నేను మంచి మాటలు మాట్లాడుతుంటే మైకు తీసుకుంటారేంటి అధ్యక్షా. మంచి మాటలు చెబుతుంటే.., శ్రీధర్ బాబు గారు మీరు మారారు, నేను మారలేదు. నా మైక్ కట్ చేయిస్తున్నారు మీరు.

అధ్యక్షా, సారీ అధ్యక్షా, నేను suggestion చేశాను. I already made a suggestion for cervical cancer vaccination దయచేసి అది చూడండి. రెండవది, మెంటల్ హెల్త్ విషయానికి వస్తే గత సంవత్సరం నుంచి చూస్తున్నాం, విద్యార్థుల ఆత్మహత్యలు, ఆటో కార్మికుల ఆత్మహత్యలు అని చూస్తున్నాం. నేను మీ ద్వారా ఆరోగ్య శాఖా మంత్రి గారు కోరేది ఏంటంటే Mental health is the biggest problem we are facing today. దయచేసి మెంటల్ హెల్త్ మీద concentrate చేయండి, దానికి కొంత డబ్బులు అలాట్ చేయండి, దానికి అందరూ కూడా ఏకీభవిస్తారని చెప్పి ఆశిస్తున్నాను.

అధ్యక్షా, at the same time, we have to spend money on drug de-addiction. డ్రగ్స్ మీద ఏదో కేవలం లంబా లంబా స్పీచ్‌లు ఇస్తున్నారు, ఊక దంపుడు ఉపన్యాసాలు let us have a comprehensive system where even the doctors are involved in drug de-addiction Sir. దయచేసి మీ ద్వారా ఆరోగ్య శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. డ్రగ్ డీ-ఎడిక్షన్‌కు కూడా మన ఆరోగ్య శాఖ నుంచి డబ్బులు అలాట్ చేసి, సైకాలజిస్టులను పెట్టి, అడ్వైజర్లను పెట్టి, కౌన్సిలర్లును పెట్టాలని కోరుతున్నాను.

చివరిగా, మన రాష్ట్రంలో దాదాపు 25% మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు stunted growth ఉంది. ఎందుకంటే వాళ్ళకి సరిగ్గా ఆహారం దొరకడం లేదు. Stunted growth అంటే ఆ వయస్సుకు ఉండాల్సిన హైట్ గానీ, ఆ వయస్సుకు ఉండాల్సిన బరువు గానీ లేకపోవడం అధ్యక్షా. దయచేసి మరలా ఆరోగ్య శాఖామంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఏదైతే సి.యం బ్రేక్‌ఫాస్ట్ ఉన్నదో దాన్ని ఆపేశారు. మళ్ళీ వెంటనే విద్యార్థులందరికీ బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వాలని కోరుతున్నాను.

అధ్యక్షా, కార్మిక శాఖ గురించి రెండే రెండు మాటలు మాట్లాడి పూర్తి చేస్తాను. దీనిలో నిజంగా చెప్పాలంటే 'చెబితే రామయణం అంత, వింటే భారతం అంత' ఉంది. వెంటనే పూర్తి చేస్తాను. I come from a Constituency where majority of the people are beedi workers. నా నియోజకవర్గంలో మెజారిటీ ఉండేది బీడీ కార్మికులు అధ్యక్షా. ఇప్పటికీ 2024-25లో కూడా దేశంలో బీడీ కార్మికులకు జీవనభృతిచ్చిన ఏకైక రాష్ట్రం, ఏకైక మనిషి కేసీఆరు గారు.

(బీఆర్ఎస్ సభ్యులు బల్లలు చరిచారు)

దయచేసి మీ ద్వారా కోరేదేమిటంటే అధ్యక్షా, ఇంకా కొంత మంది రావాల్సిన వాళ్ళు ఉన్నారు. స్పెషల్‌గా బీడీ కార్మికుల గురించి మాట్లాడుతున్నానంటే .., బీడీ కార్మికుల గురించి మాట్లాడుకుంటూ పోతే రాత్రి అయిపోతుంది. బీడీ కార్మికులు పడే కష్టాలు వర్ణనాతీతం. అది వారికి కూడా తెలుసు. వాళ్ళు ఏమనుకుంటుంన్నారంటే పదిహేను నెలలు అయింది కానీ, అసెంబ్లీలో బీడీ కార్మికుల గురించి ఊసు ఎవరూ ఎత్తడం లేదు ఎందుకు అని అడుగుతున్నారు. అప్పుడప్పుడు అనిపిస్తుంది అధ్యక్షా, తెలంగాణ సమాజంలో ఏమున్నది తేవడానికి , కేసీఆర్ గారుంటే బాగుండేది అని అనుకుంటారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

అధ్యక్షా, ఆశా వర్కర్ల జీతాలు పెంచాలి, నేను పోయిన బడ్జెట్‌లో చెప్పాను, మీళ్ళీ ఆశా వర్కర్ల జీతాల గురించి చెబుతున్నాను. అన్నింటి కంటే బాధాకరం ఇంతకు ముందే చెప్పాను. నా ఇంటి ముందు ఇటు ప్రభుత్వ ఆసుపత్రి ఉంటుంది, ఇటు పక్కన ఆటో స్టాండ్ ఉంటుంది. రోజు పొద్దున ఆటో కార్మికులను కలిసిన ప్రతి సారి బాధ వేస్తుంది, దయచేసి నిజంగా వారు కష్టాలు పడుతున్నారు, స్కూల్ ఫీజులకు డబ్బులు లేవు, తినడానికి డబ్బులు లేవు, దయచేసి వారికి వెంటనే ప్రామిస్ చేసిన రూ.12,000 ఇవ్వాలని కోరుతున్నాను.

గిగ్ వర్కర్స్‌కు సంబంధించి, మీరు ప్రామిస్ చేసిన విధంగా వారికి సోషల్ సెక్యూరిటీ ఇవ్వాలని, రాహుల్ గాంధీ గారు వచ్చి వారికి ప్రామిస్ చేశారు కాబట్టి, వారి మాట నిలబెట్టడానికన్న మీరు గిగ్ వర్కర్స్‌కు చేయాలని కోరుతున్నాను.

చివరికి, రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి, దయచేసి మీరందరూ కూడా I humbly request you Sir.. ఎంత బాధ వేస్తుందంటే నేను ఎప్పుడూ కామెంట్ చేయలేదు కానీ, ఇప్పుడు కామెంట్ చేస్తున్నాను. మీరు ఏమైనా ఏమంటున్నారు, మా దగ్గర రూ. 8,000 కోట్లు ఎక్కడున్నాయని అంటున్నారు. ఏమైతుందో చెప్తాను, మాకు కమిషన్ ఇవ్వండి మీకు ఇప్పిస్తామని అంటున్నారంట.., దయచేసి ఆ పరిస్థితి రాకుండా (మైక్ కట్ చేయబడింది)

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మీరు కూర్చోండి ప్లీజ్..,

డా. కల్వకుంట్ల సంజయ్:- కంక్లూడ్ చేస్తున్నాను అధ్యక్షా, అలానే వీఆర్ఏ రెగ్యులరైజేషన్‌కు సంబంధించి, గత ప్రభుత్వంలో 17,000 మందికి రెగ్యులరైజేషన్ జరిగింది. ఒక 3,000 మంది మిగిలి ఉన్నారు. వాళ్ళకు కారుణ్య పద్ధతిలో ఇవ్వాలి కాబట్టి వాళ్ళు మిగిలి ఉన్నారు. ఫైనల్‌గా మా శ్రీధర్ అన్నను కోరేదేమంటే 2021-22లో 33% of the employment was generated in IT in Telangana and in 2022-23, 44% of IT jobs were generated in Telangana. దయచేసి మీరు ఇంకా కొంత కష్టపడి, ఇంకా పెంచి ప్రైవేట్ ఎంప్లాయిమెంట్ పెంచాలని కోరుతున్నాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మక్కన్‌సింగ్ రాజ్ గారు పది నిమిషాలు

శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ (రామగుండం) :- థ్యాంక్యూ అధ్యక్షా, ఈ రోజు దేశ నిర్మాణంలో కర్షకులు,

కార్మికులు చాలా కీలకం అధ్యక్షా. దేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా. ఈ రోజు మా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కార్మికుల సంక్షేమం కొరకు 909 కోట్ల రూపాయలను కేటాయించి, ప్రత్యేకంగా కార్మికుల పక్షాన పక్షపాతిగా ఈ ప్రభుత్వం నిలిచింది.

5.50 సా. ధన్యవాదాలు అధ్యక్షా, ఈ దేశ నిర్మాణంలో కర్షకులు, కార్మికులు చాలా కీలకం. దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు కార్మికుల సంక్షేమం కొరకు రూ. 909 కోట్లరూపాయలను కేటాయించి ప్రత్యేకంగా కార్మికుల పక్షాన వుండి, కార్మికుల పక్షపాతిగా వ్యవహరించారు. ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత నెల రోజులలోపే రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించే కార్యక్రమాలను తీసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరికీ అందించే కార్యక్రమం దానితోబాటు ప్రమాద, ఆరోగ్యశ్రీని కల్పించిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. మనమందరం గమనించాలి, ఎక్కువ సమయం లేదన్నారు కాబట్టి మాట్లాడుతున్నాను. ప్రత్యేకంగా రామగుండం ప్రాంతం కార్మిక క్షేత్రం. మా రామగుండం ప్రాంతంలోనే NTPC, సింగరేణి, కేశోరాం, జెన్‌కో ఇతరత్రా కంపెనీలు వున్నాయి. అదే మాదిరిగా రైతు కార్మికులు కూడా వున్నారు. వీరి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించింది. మనమంతా గమనించాలి, బీఆర్ఎస్ నాయకులు హరీష్‌రావుగారు వెళ్లిపోయారు. సింగరేణికి సంబంధించిన వ్యవస్థలో శాశ్వత కార్మికులతో సమానంగా కాంట్రాక్టు కార్మికులు 40 వేల మంది పని చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులకు మొన్నటివరకు గుర్తింపు లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్‌గారు సింగరేణిలో ప్రైవేటు కార్మికులే లేరని చెప్పారు. అలాంటిది మా మంత్రిగారు శ్రీధర్‌బాబు గారు వారిని గుర్తించి, ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు భట్టి విక్రమార్కగారు కనీవినీ ఎరుగని రీతిలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా లాభాల వాటాలో వారికి భాగస్వామ్యం కల్పిస్తూ రూ. 5,000లు ఇచ్చి కాంట్రాక్టు కార్మికునికి గౌరవం కల్పించిన చరిత్ర ఈ ప్రభుత్వానిదని గర్వంగా తెలియజేస్తున్నాను.

(ఈ దశలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ రకంగా చెప్పుకుంటూ పోతుంటే మన చరిత్ర వుంది. ఈ ప్రాంతంలో చదువుకున్న వాళ్లు కూలీ పనుల కొరకు ముంబాయి వాళ్లు చెప్పే భాషలోనే బొగ్గు బాయిల.... వాళ్లు దుబాయ్, మస్కట్ దేశాలకు వెళ్లి కూలీలుగా పనులు చేసేవారు. ఐటిఐ చేసిన వారందరికీ ప్రత్యేక కార్యాచరణ తీసుకొని కార్మికుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచింది. చదువుకున్న వారికి, డిగ్రీలున్నా ఏ ఉపాధి చేసుకోలేని పరిస్థితి వుంది కాబట్టి వారికి ఉపాధి కల్పించే విధంగా... గతంలో ప్రధాని నెహ్రూగారు ఐటిఐలను ప్రారంభించారు. ఐటిఐల ద్వారా మన దేశంలో కోట్లాది మంది చదువుకొని ఉద్యోగాలు సంపాదించిన చరిత్ర మన దేశానికి వుంది. ఈ రోజుకు వచ్చేసరికి టెక్నాలజీ పెరిగింది, పాత కోర్సులు పనికిరాకుండా పోతున్నాయి. ఆ ఐటిఐలను టాటా కంపెనీ వారితో కలిసి దాదాపు మూడు వేల కోట్ల రూపాయలతో ఏటిసి సెంటర్లు (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు)గా ఏర్పాటు చేసి ప్రతి ప్రాంతంలో కూడా ఏర్పాటు చేస్తూ కొత్త కొత్త కోర్సులను తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చరిత్ర మన భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం చేసిందనే విషయాన్ని సభ్యులంతా గమనించాల్సిన అవసరం వుంది. అందుకుగాను ముఖ్యమంత్రిగారికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఉపాధితోబాటు కార్మికులందరికీ వైద్యం విషయంలో ఇఎస్ఐ ఫండ్స్‌తోబాటు ఇఎస్ఐలో చికిత్స. దాదాపు 75 లక్షల మందికి ఇఎస్ఐలో చికిత్స జరిగింది. దాంట్లో నేని వారికి ప్రభుత్వం పరంగా ఇచ్చే ఆరోగ్య శ్రీ ఇస్తున్నాము. ఇటీవల మంత్రి శ్రీధర్‌బాబు గారు ముఖ్యమంత్రిగారితో చర్చించారు. అర్హత గల వారికి పూర్తిగా ఇండ్లు లేని వారికి ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు కూడా కాంట్రాక్టు కార్మికులకు, చిన్న చిన్న ఉపాధి చేసే కార్మికులకు ఇచ్చే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా వుందనే విషయాన్ని చెప్పడం జరిగింది. నాకు చాలా సంతోషంగా వుంది. బీఆర్ఎస్ నాయకులు చాలా మాట్లాడుతున్నారు నాకు చాలా బాధ అనిపిస్తుంది. ఎవరైతే గట్టిగా మాట్లాడుతున్నారో ఎవరైనా మాట్లాడితే వారిపైన తిరగబడే మాటలు నోరు విప్పితే అబద్ధాలు మాట్లాడుతున్నారు. లేకుంటే ఏదో నీతులు చెప్పినట్లు మాట్లాడుతున్నారు. గత పది సంవత్సరాలు ఎవరు మాట్లాడితే

వాళ్లను సన్నాసులు అన్నారు. ఈ రోజు కూడా ఒక నాయకుడు అంటున్నారు. వెళ్లి కలిస్తే అక్కడ గెలిచిన నాయకుడు ఒక సన్నాసి అని అన్నారు. ఇక్కడ కూర్చొని అరిచే వాళ్లు, సభా మర్యాదలను పాటించని వాళ్ల సన్నాసులు ఏందనే విషయాన్ని... నన్ను అంటే మొత్తం నా నియోజకవర్గ ప్రజలందరినీ అన్నట్లే. వారంటే మాకు గౌరవ మా నాయకులకు లేదు అనేక సార్లు ముఖ్యమంత్రిగారు శాసన వ్యవహారాల శాఖ మంత్రిగా శ్రీధర్‌బాబుగారు, ఉప ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాల్లో చెప్పారు. ఒక శాసన సభ్యుడిగా ప్రజలు తీర్పు ఇచ్చిన తరువాత గౌరవించాల్సిన బాధ్యత మనకుంది. అది ఇవ్వకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం మొదలుపెడుతుంటే వీళ్లందరి కంటే ఎక్కువ మాట్లాడే దమ్ము, సత్తా ఇక్కడున్న వాళ్లందరికీ వుందనే విషయాన్ని గమనించాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో చిత్తశుద్ధితో ముందుకు పోతుంది. ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు పోతుంది. ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి రాష్ట్రాన్ని బొందలగడ్డ చేసిన బీఆర్ఎస్ నాయకులు ఈ రాష్ట్రాన్ని అగ్రస్థాయిలో నంబర్ వన్ చేసే దిశగా ప్రపంచ స్థాయిలో ముందుకు వెళుతుంది. అదే అధికారులు అప్పుడు వున్నారు, మా మంత్రి శ్రీధర్‌బాబుగారు దావోస్ పర్యటనలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఎట్లా తీసుకువచ్చారు? బీఆర్ఎస్ నాయకులు ఎందుకు తీసుకురాలేకపోయారు. ఈ రోజు మన దేశంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తున్నాము, ఉపాధి కల్పిస్తున్నాము, వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ఇప్పించే కార్యక్రమం చేస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెడుతున్నాము, అన్ని రకాలుగా చేసుకుంటూ ముందుకు పోతుంటే ఓర్వలేక, కళ్లుమండి, బీపీ, షుగర్లు ఎక్కువయ్యి ఇష్టమొచ్చినట్లు మాట్లాడేవారికి ఇప్పటికే ప్రజలు జవాబు చెప్పారు. పెద్ద గుండు సున్నా ఇచ్చారు. మళ్లీ భవిష్యత్తులో కూడా అదే జరగబోతుంది తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రప్రభుత్వం కార్మికుల పక్షాన పూర్తిగా చిత్తశుద్ధితో వున్నది. గౌరవ మంత్రి శ్రీధర్‌బాబు గారు సభలోనే వున్నారు. వారికి ఒక్క కోరిక కోరుతున్నాను. సింగరేణి కార్మికుల పక్షాన డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చారు. ఆ కార్మికుల పిల్లలు వాళ్లందరికీ కూడా.... చాలా తక్కువ మంది వున్నారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చారు. ఇంకా మూడు, నాలుగు వందల మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి (పరిగి):- వ్యవసాయ పద్దులపైన మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. సింధు నాగరికత నది పరివాహక ప్రాంతాల నుంచి ప్రారంభమైందని మనం చిన్ననాటి నుంచే చదువుకోవడం జరిగింది. పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారు సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలుగా భావించి నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభం చేసినప్పుడు చెప్పడం జరిగింది. అదే విధంగా హరిత విప్లవాన్ని తీసుకురావడం జరిగింది. పంచవర్ష ప్రణాళికలను కాంగ్రెస్ ప్రారంభించింది. మన దేశానికి స్వాతంత్ర్యం కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చింది. తెలంగాణ రాష్ట్రాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఈరోజు సభ లోపల బీఆర్ఎస్ సభ్యులు ఎన్నో అబద్ధాలు మాట్లాడి మీడియా ద్వారా ప్రసారం చేసుకొని సభలో లేకుండా బయటికి వెళ్లడం, మా మంత్రులు అధికారులతో కలిసి ఏవిధంగా ప్రణాళికలు చేయాలని చాంబర్‌లో ఉంటే మంత్రులు లేరని దుర్భాషలాడి పక్కకు తప్పుకున్న పరిస్థితి చూస్తున్నాం. ఈవిధంగా వారి నోటికి ఏది వస్తే అది మాట్లాడి మళ్లీ బయటికి పోయి వేరే విధంగా చేస్తున్నారు.

6.00 రా. ఒకసారి మనం ఆలోచిస్తే, ఒక్క సభ్యుడు కూడా లేడు. మన తెలంగాణ రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల సాధనకు మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, వ్యవసాయ మంత్రిగా శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు అపారమైన అనుభవం ఉన్నటువంటి వ్యక్తి. వారు మా నియోజకవర్గానికి వచ్చి అక్కడి రైతుల ఆర్థిక స్థితిగతులు చూసి అక్కడ ఏ పంటలు వేయాలి? ఏవిధంగా soil testing చేసుకోవాలి? పామాయిల్ ఏవిధంగా వేయాలి? మాదగ్గర పండ్లను గానీ, కూరగాయల్లో గానీ ఏవిధంగా మార్కెట్ ఎస్టాబ్లిష్ చేయాలని రైతులకు దశ, దిశ నిర్దేశించినటువంటి మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

Telangana Rising-2050 అనే ప్రణాళికతో మాయొక్క ముఖ్యమంత్రి ముందుకు నడిపిస్తూ, ఆర్థిక వ్యవస్థ పరిమాణం 200 బిలియన్ డాలర్లు. రాబోయే పదేండ్ల కాలంలో

దీనిని 5 రేట్లు అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్. అంటే, ట్రిలియన్ డాలర్ వ్యవస్థగా రూపొందించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుంది.

అదేవిధంగా రెండు లక్షల లోపు ఋణాలు ఏవైతే ఉన్నాయో, 25,30,000 మంది రైతులకు రూ. 20,616.89 కోట్లు ఏక కాలంలో మాఫీ చేసినటువంటి ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, తుమ్మల నాగేశ్వర్ రావు గారికి దక్కుతుంది. దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఎక్కడ కూడా సింగిల్ టైమ్ ఋణమాఫీ జరిగిన సంఘటనలు జరగలేదు.

వారు అధికారంలో ఉన్నప్పుడు 2014లో గానీ, 2018లో గానీ వాయిదాల పద్ధతి తీసుకువచ్చారు. చారానా, చారానా, చారానా అని అసలు చారానా ఎగ్గొట్టి అదొక వడ్డీ మాఫీ పథకంగా చేశారు తప్ప, ఋణమాఫీ పథకంగా జరగలేదు. అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే, గతంలో కూడా శ్రీమతి సోనియా గాంధీ గారు యుపిఏ అధ్యక్షురాలిగా ఉన్నప్పుడు, డా. మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఏక కాలంలో ఋణమాఫీ చేయడం జరిగింది. అప్పుడు దీర్ఘకాలిక ఋణాలు గానీ, స్వల్పకాలిక ఋణాలు గానీ ఏక కాలంలో చేసినటువంటి ఘనత జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది. రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

రైతు ఋణమాఫీతోపాటు రైతు భరోసా పథకంలో భాగంగా రూ. 12,000/- ప్రతి ఎకరానికి ఇవ్వాలని, ఎంత వ్యవసాయం చేస్తే, అంత వ్యవసాయానికి ఇవ్వాలని, రాళ్లు, రప్పలు, గుట్టలు, రైస్ మిల్లులు తప్పా, మిగతా వాళ్లందరికీ ఇవ్వాలని చెప్పి రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసి రైతులందరికీ కూడ రూ. 12,000/- ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే రైతు భరోసా వేయడం జరుగుతోంది. ఇప్పటికే దగ్గర, దగ్గరగా రూ. 4,500కోట్లు పడ్డాయి. ఇంకా మిగతావి కూడా పడబోతున్నాయి.

మన వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయం, సాగునీరు, ఉచిత విద్యుత్‌కి మన ప్రభుత్వం రూ.62,756కోట్లు కేటాయించింది. గత ప్రభుత్వంలో వాళ్లు ఏమన్నారంటే, వరి వేస్తే ఉరి అన్నారు. గతంలో రైతులను ఉద్దేశించి కెసిఆర్ ఏమన్నారంటే, వరి పంట వేస్తే ఉరేసుకొని చచ్చిపోవాలని ఆరోజు పత్రికా ప్రకటనలో, స్వయంగా ముఖ్యమంత్రే అధికారులతో రెవ్యూ చేసి, సోమేశ్ కుమార్ లాంటి అధికారులను కూర్చోబెట్టుకొని మీరు ఈ విషయాన్ని జిల్లాలకు తీసుకువెళ్లండి, వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు తీసుకువెళ్లండని, రైతులందరు కూడా వరి పంట వేయవద్దని చెప్పి హితబోధ చేయడం జరిగింది.

గతంలో నా నియోజకవర్గంలో మన ఊరు- మన పోరు అనే కార్యక్రమాన్ని పెట్టి, అప్పుడు పిసిసి అధ్యక్షులుగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి గారిని పరిగికి పిలిచి, పరిగిలోని రైతులందరినీ సమీకరించి వరి పంట వేయాలి. మీకు అండగా నేను ఉంటాను అని చెప్పి మన నాయకుడు రేవంత్ రెడ్డి గారు రైతులకు భరోసా ఇచ్చారు. ఏవిధంగానైతే కెసిఆర్ ఆయన వ్యవసాయ క్షేత్రంలో వరి పంట వేసుకుంటాడు, మనల్ని ఎందుకు వరి పంట వేయవద్దని అంటడు, మనం పండించిన పంటను తీసుకువెళ్లి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రం వద్దనే, వారి ఫాంహౌజ్ వద్దనే మన వడ్లు ట్రాక్టర్, లారీలల్లో తీసుకొనివేద్దామని రైతులందరికీ ధైర్యం ఇచ్చి వరి పంట వేయడానికి ఊపిరిలు ఊదినటువంటి వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

ఆరోజు వాళ్లు రైతులను ఆత్మహత్యలకు ప్రోత్సహించే విధంగా, గతంలో 9,700 మంది రైతులు బిఆర్ఎస్ పాలనలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అదేవిధంగా నేను మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు అప్పుడు 2014 శాసనసభలో ఉన్నాం. ఆరోజు ఖమ్మంలో మిర్చీ రైతులకు బేడీలు వేసి జైళ్లల్లో వేసినటువంటి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం. శాసన సభలో ఎవరూ లేకుండా పారిపోయి మాపైన దుర్భాషలాడటం చాలా బాధాకరం.

అదేవిధంగా రూ. 3,04,000 కోట్ల మన బడ్జెట్‌లో 2 శాతం నిధులు వ్యవసాయానికే ఖర్చు చేస్తుంది మన ప్రభుత్వం. అందుకే మాది రైతు ప్రభుత్వం, మాది రైతు రాజ్యం, రైతే రాజు అనేవిధంగా మేము పని చేస్తామన్న దానికి ఇదే నిదర్శనం. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు, రైతు కూలీలకు, రైతు కుటుంబాలకు రైతు భరోసాను అందిస్తున్నాము. అందుకే తెలంగాణ రైతులు రాష్ట్రంలో రికార్డు పంటలు పండిస్తున్నారు. వరి సాగులో

2024-25లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. Rice Bowl of India అంటే తెలంగాణలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నిదర్శనం. మన రైతు దేశానికి వెన్నుముకగా ఉన్నారని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాను.

సమైక్య రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రారంభించినటువంటి వ్యవసాయానికి ఉచిత కరెంట్ నిరంతరంగా కొనసాగిస్తున్నాము. ఆరోజు వ్యవసాయ దారులు బషీర్‌బాగ్ దగ్గర ఉదంతం జరిగి చనిపోయినటువంటి సంఘటనలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగానికి ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం ఉచిత కరెంట్ ఫైల్ మీద పెట్టడం జరిగింది. మా పరిగిలో ఉన్నటువంటి వెంకటేశ్వర్ అనే ఏ.డి. గారిని నిన్ననే అడిగాను. సాధారణంగా కనీసం ఒక్క మోటరున్న ఒక్కొక్క రైతు 2014 నుండి ఈరోజు వరకు దగ్గర, దగ్గరగా రూ.12.00లక్షల వరకు కరెంట్ బిల్లు చెల్లించేవాడని చెప్పి మా ఏ.డి. చెప్పిన వాస్తవాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కరెంట్ బిల్లు రూపంలో కూడా ఒక్కొక్క రైతుకు రూ.12.00లక్షల ఆదా కలిగించింది కాంగ్రెస్ ప్రభుత్వమనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

రోజు, రోజుకు వ్యవసాయ ఉత్పత్తుల డిమాండ్ పెరుగుతున్నప్పటికీ, రైతులకు అండగా ఉండేందుకు, వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ. 11,500 కోట్లు సబ్సిడీ రూపంలో భరిస్తోంది. మా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగం అభివృద్ధికి రూ. 70,000 కోట్లు ఖర్చు చేయడం మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. దేశంలో ఒక్క ఏడాదిలో రైతుల కోసం ఇంత భారీ మొత్తంలో నిధులను ఖర్చు చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఒకటే అధ్యక్షా. ఆరోజు కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకువస్తే, రైతుల తరపున నాయకత్వం వహించి, పోరాటం చేసి బీజెపి ప్రభుత్వం మెడలు వంచి ఆ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వాపస్ తీసుకునే విధంగా చేశారు పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నటువంటి మా యువనేత రాహుల్ గాంధీ గారు.

రాహుల్ గాంధీ గారు తెలంగాణలోని వరంగల్‌కు వచ్చి రైతులకు దశ, దిశ నిర్దేశం చేసి రైతు డిక్లరేషన్ ప్రకటించారు. ఆ రైతు డిక్లరేషన్‌లో రైతులందరికీ రూ. 2,00,000/- ఋణమాఫీ ప్రకటించడం జరిగింది. రాహుల్ గాంధీ గారు ప్రకటించిన ఋణమాఫీని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అమలు పరిచారు. రైతులకు రూ. 2,00,000/- ఏక కాలంలో ఋణమాఫీ చేయడం జరిగింది.

అదేవిధంగా రైతు భరోసా. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. వ్యవసాయానికి ఉచిత విద్యుత్. ధాన్యం కొనుగోలులో సన్నవడ్లకు రూ. 500/- చొప్పున బోనస్. ఈ విధంగా ప్రభుత్వం రైతులకు అన్ని పథకాలను అమలు చేస్తుంది. తొలివిడతగా ఏక కాలంలో రూ. 2,00,000/- లోపు ఋణాలను మా ప్రభుత్వం మాఫీ చేసింది. ఋణమాఫీకి దాదాపు రూ. 21,000 కోట్లు ఖర్చు చేసింది. 25.35 లక్షల కుటుంబాలకు అప్పుల నుండి విముక్తి చేసింది. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆర్థిక మరియు సామాజిక స్థితిగతులను మెరుగుపరిచింది. రైతులు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసేందుకు పెట్టుబడి సహాయంగా మా ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుంది. ఏడాదికి ఎకరానికి రూ. 12,000/- చొప్పున రైతుల ఖాతాలో జమచేస్తుంది. ఈ ఏడాది బడ్జెట్‌లో మా ప్రభుత్వం రైతు భరోసాకు రూ. 18,000 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అవకతవకలకు అడ్డుకట్ట వేయడానికి సాగుకు యోగ్యమైన భూములన్నింటినీ గుర్తించి రైతు భరోసా ఇస్తున్నాము. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించాం. ఎవరైతే కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకం కింద పని చేస్తారో వారి ఇంట్లో ఉన్న మహిళ పేరుమీదకి ఈ అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతోంది.

6.10 సా. సన్న వడ్లకు ప్రతి క్వింటాలుకు రూ.500లు చొప్పున బోనస్ చెల్లిస్తున్నాం. అందుకు రాష్ట్రంలో ఈరోజు సన్నరకం వడ్ల సాగు గణనీయంగా పెరిగింది. గత వానాకాలంతో పోలిస్తే, సన్నరకం వడ్ల సాగు విస్తీర్ణం 25 లక్షల ఎకరాల నుండి 40 లక్షల ఎకరాలకు పెరిగింది.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- రామ్మోహన్ రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి.

డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి:- అదేవిధంగా వానాకాలం లోపల రాష్ట్రంలో సన్నాలు పండించిన రైతులకు మొత్తం రూ. 1206.44 కోట్లు రైతులకు బోనస్‌గా ప్రభుత్వం చెల్లించింది. వడ్ల కొనుగోలుకు రాష్ట్రంలో గతంలో కంటే ఎక్కువ 8,332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నెలకొల్పింది. 2024-25 ఖరీఫ్ సీజన్‌కు రూ.12,511 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- రామ్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్...

డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి:- సాగుని విస్తరించే లక్ష్యంతో... (బెల్) (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, మీరు 5 నిమిషాలడిగారు. దయచేసి, 5 నిమిషాలలో కంక్లూడ్ చేయండి.

(అధికారపక్ష సభ్యులు డా. రామ్మోహన్ రెడ్డి గారు తమకు కొద్ది నిమిషాలు మాట్లాడేందుకు మైకివ్వాలని గౌరవ ప్యానెల్ స్పీకర్ గారిని కోరారు)

హరీష్ రావు గారూ, ఒక్క నిమిషం. రామ్మోహన్ రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి. ప్లీజ్...

డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి:- ఆయిల్‌పామ్ సాగుని విస్తరించే లక్ష్యంతో ప్రోత్సాహక సబ్సిడీని అందిస్తున్నాం. కస్టమ్స్ శుంకాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడంతో ఆయిల్‌పామ్ రైతులకు టన్నుకు రూ. 2000లు అధికంగా రావడానికి మా వ్యవసాయశాఖామంత్రి గారు కృషిచేస్తున్నారు. 2014లో మొత్తం నాలుగు విడతల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేసింది. 2014-15 ఒకసారి, 2015-16 ఒకసారి, 2016-17 ఒకసారి, 2017-18 ఒకసారి, 2018-19 ఒకసారి అధ్యక్షా. మొత్తం కలిస్తే, నాలుగేళ్ళలో మొదటి విడత ప్రభుత్వం వచ్చినప్పుడు రూ.16,143 కోట్లు ఖర్చు పెడితే, మళ్ళీ 2018లో అధికారంలోకి వచ్చిన తరువాత, 2018లో ఒక్క రూపాయి ఇవ్వలేదు. 2019లో ఒక్క రూపాయి ఇవ్వలేదు. 2020-21లో రూ. 408 కోట్లు ఖర్చుపెట్టారు. (బెల్) అదేవిధంగా 2021-22లో రూ. 1,339 కోట్లు ఖర్చు పెట్టారు. 2023-24లో రూ. 10,000 కోట్లు ఖర్చు పెట్టారు. మొత్తం రూ. 11,909 కోట్లు ఖర్చు పెట్టారు. అదే మన ప్రభుత్వం... (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- రామ్మోహన్ రెడ్డి గారూ మీకు పది నిమిషాల సమయమిచ్చాను, ప్లీజ్..

డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి:- (మైకు లేకుండా)అధ్యక్షా, వాళ్ళు ఏదైతే చెప్పారో, కౌశిక్ రెడ్డి గారు ఏదైతే చెప్పారో దానికి కౌంటర్ ఇవ్వాల్సిన బాధ్యత అధికార పక్షం మీద ఉంది అధ్యక్షా. 5 నిమిషాలు అవకాశమివ్వండి. సమాధానమిస్తాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- రామ్మోహన్ రెడ్డి గారూ, మంత్రి గారు జవాబిస్తారు. మీరు కంక్లూడ్ చేయండి.

డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి:- నాకు 5 నిమిషాలివ్వండి. నేను చెప్తాను. ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో రుణమాఫీ చేశారు. కానీ, అక్కడ ఎక్కడా కూడా మనలాగా సింగిల్‌టైమ్ రుణమాఫీ చేయలేదు. వాళ్ళదంతా మల్టిపుల్ రుణమాఫీ అధ్యక్షా. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గంలో, గతంలో 2018లో వాళ్ళు రుణమాఫీ చేసినప్పుడు 25,790 మంది రైతులకు రూ. 143 కోట్లు రుణమాఫీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుగారి నియోజకవర్గంలో రూ. 143 కోట్లు రుణమాఫీ చేస్తే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తరువాత తుమ్మల నాగేశ్వరరావు గారి నాయకత్వంలో రూ. 240.57 కోట్లు రుణమాఫీకిచ్చాం. అంటే, గతంలోకంటే మనం పెద్ద ఎత్తున ఎక్కువ డబ్బులు రుణమాఫీ కింద రిలీజ్ చేశాం. ఇది రుణమాఫీ పథకం క్రింద చేశాం. అదేవిధంగా సిద్ధిపేట నియోజకవర్గానికి గతంలో 2018లో 16,197 మంది రైతులకు రూ. 96 కోట్లు వాళ్ళ ప్రభుత్వంలో రుణమాఫీ చేస్తే, మన ప్రభుత్వంలో రూ. 180 కోట్లు సిద్ధిపేట నియోజకవర్గానికి ఇచ్చాం. సిరిసిల్ల నియోజకవర్గానికి గతంలో రూ. 101 కోట్లు ఇస్తే, రూ. 177 కోట్లు... (మైకు కట్ చేయబడింది)

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్‌రావు గారిచే అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ మీకు ఐదు నిమిషాల సమయమిచ్చాను, దయచేసి 5 నిమిషాలలో కంక్లూడ్ చేయండి.

(అధికారపక్ష సభ్యులు డా. రామ్మోహన్ రెడ్డి గారు తమకు మరి కొద్ది నిమిషాలు మాట్లాడేందుకు మైకివ్వాలని గౌరవ ప్యానెల్ స్పీకర్ గారిని కోరసాగారు)

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట):- అధ్యక్షా, నేను సబ్జెక్ట్ లోకి వెళ్ళిపోతా. ఇప్పుడు గౌరవనీయులు రామ్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, సిద్ధిపేట నియోజకవర్గంలో రుణమాఫీ ఎంతయిందో చెప్పారు. నేను నిన్ననే చెప్పినా..., నా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 20 వేల మంది రైతులకు, కానటువంటిది 22 వేల మంది రైతులకు. రుణ మాఫీ అయ్యింది తక్కువ, కానటువంటి రైతుల సంఖ్య ఎక్కువ. నేను అంతటితో వారి విజ్ఞతకి వదిలేస్తా అధ్యక్షా. మీరు నాకు సమయమిచ్చినందుకు ధన్యవాదాలు.

(అధికారపక్ష సభ్యులు డా. రామ్మోహన్ రెడ్డి గారు నేను కంక్లూడ్ చేయబోతున్నానంటూ తమకు మరి కొద్ది నిమిషాలు మాట్లాడేందుకు మైకివ్వాలని గౌరవ ప్యానెల్ స్పీకర్ గారిని కోరసాగారు)

అధ్యక్షా, మా పొన్నం ప్రభాకరన్న ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ పద్దు కూడా ఈరోజు ఉంది. ఎవ్వరూ కూడా ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ గురించి మాట్లాడుతలేరు. మా పొన్నం ప్రభాకరన్నగారు ఏమైనా చిన్నబోతారేమో! నేను మాట్లాడదా మని అనుకున్నా. అయితే అధ్యక్షా, ముఖ్యంగా... (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ..., ఒక్క నిమిషం. వారు కంక్లూడ్ చేస్తామంటున్నారు. రామ్మోహన్ రెడ్డి గారూ, మరి మీరు క్లోజ్ చేయండి.

డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి:- మేము మా ప్రభుత్వంలో... హరీష్‌రావు గారూ...,

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మళ్ళీ కౌంటర్ వద్దు.

డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి:- హరీష్‌రావు గారూ..., మేము మా కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ నియోజకవర్గానికి ఎన్ని డబ్బులిచ్చాము, మీరు మీ ప్రభుత్వ హయాంలో మీ నియోజకవర్గానికి ఎన్ని డబ్బులిచ్చారో చెప్పండి. రైతులకు వాళ్ళ ఖాతాలలో అకౌంట్స్ మిస్టేక్ ఉండొచ్చు, డేటా నాట్ ఫౌండ్ ఉండొచ్చు, ఆధార్ మిస్‌మ్యాచ్ ఉండొచ్చు, టెక్నికల్ మిస్టేక్స్... మీ ప్రభుత్వంలో కూడా రుణమాఫీ కాని వేల అకౌంట్లున్నాయి, మీ నియోజకవర్గంలో, మీ ప్రభుత్వంలో కూడా. కాబట్టి, అది విషయం కాదు.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- ఓకే రామ్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్...,

డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి:- సబ్జెక్ట్ ఏందంటే? మీ నియోజకవర్గానికి ఎన్ని కోట్ల రూపాయలు కాంగ్రెస్ గవర్నమెంట్‌లో వచ్చినాయి? (బెల్) (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ ఇక మీ సబ్జెక్ట్‌లోకి వెళ్ళండి.

(అధికారపక్ష సభ్యులు డా. రామ్మోహన్ రెడ్డి గారు తమకు కంక్లూడ్ చేసేందుకు మైకివ్వాలని గౌరవ ప్యానెల్ స్పీకర్ గారిని కోరసాగారు)

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌లోకి వెళ్ళిపోతా. మా ప్రభుత్వంలో ఎప్పుడూ...., కరోనా వచ్చినా, ఆర్థికమాంద్యం వచ్చినా ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టినం తప్ప, రైతులకు రైతుబంధు ఆపలేదు. కానీ, మీరొచ్చిన తరువాత మొన్న వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టిను. యాసంగి రైతుబంధు నగమే వేసిను. సబ్జెక్ట్‌లోకి పోతే చాలా ఉందిగానీ, నేను దానిలోకి పోదలచుకోలేదు. నాకు స్పీకర్ గారు ఆర్టీసీ మీద మాట్లాడమని టైమిచ్చారు.

అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవనీయులు పొన్నం ప్రభాకర్ గారు చాలా ఎనర్జిటిక్ మినిస్టర్. వారి గురించి ఎవరూ ఏమీ మాట్లాడడంలేదు, ఒక కార్మిక నాయకులుగా మా కూనంనేని గారు కొంత మాట్లాడినట్లున్నారు. అధ్యక్షా, రెండు విషయాలు... ఆర్టీసీ అండ్ ట్రాన్స్‌పోర్ట్.

ముఖ్యంగా ట్రాన్స్‌పోర్టు విషయంలో మంత్రిగారితో నాది ఒకటే సూచన. కొంత కాలుష్యకారక వాహనాలు సిటీలో పెరుగుతూ ఉన్నాయి. దాన్ని తగ్గించడానికి టెస్ట్‌లు చేయడమూ, అంటే, ఆ కాలుష్యాన్ని నియంత్రణ చేయడానికి, కొన్ని వాహనాలు మనం రోడ్డుమీద ప్రయాణిస్తుంటే చాలా దట్టమైనటువంటి పొగ వస్తున్నటువంటి వాహనాలు, అవి ప్రైవేటు వాహనాలు కావచ్చు, ప్రభుత్వ వాహనాలు కూడా

కనబడుతున్నాయి. దానిమీద కొంత దృష్టి పెట్టి, కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ప్రధానంగా, ట్రాన్స్‌పోర్టు విషయంలో, అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో వారొక నాలుగైదు హామీలిచ్చారు. వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇంతవరకు అమలు కాలేదు. కనీసం, ఆ ప్రయత్నం కూడా ప్రారంభం కాకపోవడం కొంత బాధ కలిగిస్తోంది. ముఖ్యంగా, మొట్టమొదటిది, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీన ప్రక్రియ చేసి, రెండు పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లిస్తాము. ఇది కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో మొదటి హామీ. వచ్చే పీఆర్సీ పరిధిలోకి ఆర్టీసీ కార్మికులని తెస్తాము. మూడవది, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వసతులు, సదుపాయాలు కల్పిస్తాము. నాల్గవ హామీ, ఆర్టీసీలో యూనియన్‌ను పునరుద్ధరిస్తాము.

సరే, ఈ మాటలు నమ్మి కార్మికులు అంతా కూడా మీకు ఓట్లు వేశారు. మీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారు ప్రయత్నం చేశారు. నేను కొత్తగా ఏమీ చెప్తలేను. మీ మ్యానిఫెస్టోలో చెప్పిన విషయాలే చెప్తున్నాను. ఇందులో ఏ ఒక్కటన్నా అమలు చేశారా? కనీసం అమలుకు సంబంధించిన కార్యాచరణ ఏమైనా ప్రారంభమైందా? ఎప్పటిలోగా చేస్తారో గౌరవనీయులైనటువంటి మంత్రిగారు చెప్పాలని మీద్వారా వారిని కోరుతున్నాను అధ్యక్షా.

మా ప్రభుత్వమున్నప్పుడే ఈ ఆర్టీసీని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ, ఆరోజు మేము నోటిఫికేషన్ ఇచ్చాం. దురదృష్టవశాత్తు, అప్పుడున్న గవర్నరు గారు సహకరించకపోవడం, చాలా రోజులు ఫైలు పెట్టుకోవడం, అంతలో ఎలక్షన్ నోటిఫికేషన్ రావడంతో ఉత్తర్వులు ఇచ్చాం, జీఓ ఇచ్చాం గానీ, అమలు డేట్‌ను ప్రకటిస్తూ, దాన్ని చేయలేక పోయాము మేము. సరే, మరి మీరు ఎప్పటి నుండి చేస్తారు? ఒక ఖచ్చితమైన డేట్‌ను..., ఎందుకంటే, ఆరోజు నిర్ణయమైపోయింది, అసెంబ్లీలో బిల్లు కూడా పాసైంది, గవర్నరు ఆమోదం కూడా తెలిపింది. సో, అపాయింటెడ్ డేట్ ఎప్పుడిస్తారు? ఎప్పటి నుండి వాళ్ళను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు? మీ మ్యానిఫెస్టోలో కూడా మీరు వారికి మాటిచ్చారు గనుక, దాన్ని ఖచ్చితంగా చెప్పాలని నేను గౌరవనీయులైన మంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే, పీఆర్సీ పరిధిలోకి కార్మికులను తెస్తామన్నారు. దానిపైన నిర్ణయం తీసుకున్నారా? ఎప్పటిలోగా చేస్తారో చెప్పండి. తరువాత, ఆర్టీసీలో చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చే అవకాశం గతంలో లేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత వాళ్ళ పిల్లలకు ఉద్యోగాలిస్తూ, కారుణ్య నియామకాలు చేబట్టాం. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ కారుణ్య నియామకాలను ఏం చేసిందంటే, మూడేళ్ళపాటు వాళ్ళు ట్రైనీగా పని చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆరోజు మేమేమో ఈ ట్రైనీ అనేటువంటిది వద్దు, కన్సాలిడేటెడ్ పే వద్దు, మొదటి రోజే పర్మనెంట్ ఉద్యోగాలియ్యాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, వాళ్ళను మూడేళ్ళపాటు వెట్టిచాకిరీ చేసుకునే విధంగా ఆ కార్మికుల పిల్లల్ని ఈరోజు ట్రైనీగా కన్సాలిడేటెడ్ పే మీద చేయిస్తున్నారు. దయచేసి, దానిని పునఃపరిశీలించి వారందరినీ కూడా పర్మనెంట్ చేయాలనిచెప్పి మీద్వారా గౌరవనీయులైన మంత్రిగారిని మేము కోరుతున్నాము.

ఇకపోతే, ఆధునీకరణ అనిచెప్పి ఈమధ్య ఎలక్ట్రిక్ బస్సులు తెస్తున్నారు. మంచిదే. కానీ, ఆధునీకరణ పేరిట మొత్తం ప్రైవేటీకరణ జరుగుతోంది. ఒక్కొక్క డిపోను పూర్తిగా ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్తున్నారు. హైదరాబాదులో అప్పజెప్పారు. కరీంనగర్‌లో ఒక డిపోనిచ్చారు. ఇంకా వరంగల్‌లో ఇస్తున్నట్లుగా....

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో గౌరవ రవాణాశాఖామాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు లేచి నిలబడుతూ, తాము స్పందించేందుకు తమకు మైకివ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

(మైకులేకుండా) సార్, ఆన్సర్‌లో చెప్పొచ్చు కదా!

(గౌరవ రవాణాశాఖామాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

శ్రీ పొన్నం ప్రభాకర్:- ఆన్సర్‌లో ఇస్తాను. కానీ, ఒక తప్పుడు ప్రచారం..., సార్, ఈవీ బస్సులకు సంబంధించి..., కొత్తగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకం క్రింద తీసుకురావడానికి హైదరాబాద్ మొత్తానికి ఏయే బస్సులు కావాలో, ఆ ప్రయత్నాలు చేస్తున్నాం. దానికి సంబంధించి, డిపోలు ప్రైవేటైజేషన్ అనే ముచ్చట లేనేలేదు. అయితే, ఈ కరీంనగర్ కావచ్చు, లేకపోతే హన్మకొండ, లేకపోతే హైదరాబాద్ డిపోలకు సంబంధించి ఈవీ

బస్సులకు సంబంధించిన ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నాము. ఇది ప్రైవేటైజేషన్‌కు సంబంధం లేదు. అదికూడా, ఈ అగ్రిమెంటు కూడా వాళ్ళున్నప్పుడే జరిగింది. నేను వచ్చి కొత్తగా చేసిందేమీ లేదు. అది వారికి తెలుసు. గౌరవ సీనియర్ మంత్రి వారు. జస్ట్, రాంగ్ అప్రెహెన్షన్ క్రియేట్ చేద్దామని చెప్తున్నారు.

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్‌రావు గారికి మైకు ఇవ్వడం జరిగింది)

6.20 సా. **శ్రీ టి. హరీష్‌రావు**:- అంటే, ఒకొక్క డిపోను పూర్తిగా ప్రైవేటు వాళ్ళకి అప్పచెబుతూ ఈ మధ్య మీరిస్తున్నారు. దాని వల్ల కార్మికుల్లో కొంత ఆందోళన ఉన్నది. అంటే ఇలా మొత్తం అన్ని డిపోలు పోతాయా అని ఒక ఆందోళన. హైదరాబాదులో డిపోలు అప్పజెప్పిన తరువాత హైదరాబాదులో పని చేస్తున్న కార్మికులని జిల్లాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. వాళ్ళ పిల్లలిక్కడ చదవుకుంటుంటారు, వారు సడన్‌గా జిల్లాల్లోకి పోయి పని చేయాలంటే వాళ్ళకు కూడా ఇబ్బందవుతోంది, ఫ్యామిలీ మొత్తం షిఫ్ట్ చేయాలంటే ఇబ్బందవుతుంది, దయచేసి కార్మికులకు ఇబ్బంది కాకుండా డిపోలు ప్రైవేటు పరం చేయకుండా ఆలోచనలు చేయాలనిచెప్పి నేను వారిని కోరుతా ఉన్నాను.

మహా లక్ష్మీ పథకం పెట్టారు, చాలా సంతోషం. దానిని మేము ఆహ్వానిస్తున్నాం, అభినందిస్తున్నాం. దానిలో రెండవ అభిప్రాయమేమీ లేదు. నాదొకటే రిక్వెస్ట్ మహాలక్ష్మీ కింద గౌరవ మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ప్రతి నెల ఎంత చెల్లించాలి, ఇప్పటి వరకూ ఎంత చెల్లించారు? ఇంకా ఎంత రాష్ట్రప్రభుత్వం ఆర్.టి.సి.కి బకాయిబడి ఉంది? నాకు తెలిసి దాదాపు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్.టి.సి.కి ఇవ్వలేదు. ఇవ్వకపోవడం వల్ల ప్రతి నెల ఆర్.టి.సి. కార్మికులకు జీతభత్యాల విషయంలో చాలా ఇబ్బంది జరుగుతా ఉంది. ఏ నెలలో ఎంతిచ్చారు, ఇంకా ఎంత బకాయి ఉంది? స్పష్టంగా మంత్రిగారు చెప్పాలని చెప్పి మేము కోరుతున్నాం.

అదే విధంగా, ఆ మధ్య ముఖ్యమంత్రిగారు నెక్లెస్ రోడ్డులో కొత్త బస్సులు ప్రారంభించే సందర్భంగా ఒక చెక్ ఇచ్చారు. కార్మికులకు పీఆర్‌సీ అరియర్స్ ఇచ్చే విషయంలో మీకు ఈరోజే చెక్ ఇస్తున్నానని ముఖ్యమంత్రిగారు చెక్ ఇచ్చారు. ఆ చెక్ ఈరోజుటికీ కూడా పాస్ కాలేదు. ఆ చెక్ చెక్‌గానే ఉందనేది నా అభిప్రాయం. చెక్ అయితే పాస్ కాలేదు, మీరు ఆర్.టి.సి. ఉద్యోగుల సేవింగ్స్ డబ్బులు కానీ, సొసైటీ డబ్బులు గానీ, వివిధ డబ్బుల నుంచి కార్మికులకు డబ్బులిచ్చారు తప్ప ముఖ్యమంత్రిగారు ఇచ్చిన చెక్ అయితే పాస్ కాలేదనేది నాకున్న సమాచారం. పాస్ అయితే పాస్ అయిందా? ఎప్పుడు పాస్ అయిందో మంత్రిగారు సమాధానం చెప్పాలని నేను కోరుతున్నాను.

ఇకపోతే మొన్న ఈ మధ్య బడ్జెట్ ప్రసంగంలో కూడా ఆర్.టి.సి.ని బిలియన్ డాలర్ కార్పొరేషన్ చేస్తామని చెప్పి హామీ ఇచ్చారు, చాలా సంతోషం మీరు చేయాలని కూడా మేము కోరుకుంటున్నాం. కానీ ఆ ప్రాసెస్‌లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి, కార్మికులకు కూడా న్యాయం చేయండి. నిర్లక్ష్యం చేసి ఆర్.టి.సి. కార్మికుల భవిష్యత్తును, ఆర్.టి.సి. భవిష్యత్తును

(బెల్)

మిలియన్ డాలర్ల ప్రశ్నగా చేయొద్దని చెప్పి కోరుతా ఉన్నా..

(మైక్ కట్)

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- దయచేసి పూర్తి చేయండి.

శ్రీ టి. హరీష్‌రావు:- Just two minutes అధ్యక్షా.(మైక్ లేకుండా)

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- ఓ.కె. పూర్తి చేయండి.

శ్రీ టి. హరీష్‌రావు:- ఎవరు బాధపడకున్నా, పొన్నమన్న బాధపడుతారు సార్.. just two minutes Sir.

ఇకపోతే, మహాలక్ష్మీ పథకం వచ్చిన తరువాత ట్రాఫిక్ పెరిగింది, ORR పెరిగింది. కానీ, విద్యార్థులకు చాలా ఇబ్బందవుతాఉంది.విద్యార్థులకు ప్రయాణికుల సంఖ్య కనుగుణంగా కొత్త బస్సులు పెంచండి. ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తా ఉన్నారు. బస్సు పైన ఎక్కి ప్రయాణం చేస్తా ఉన్నారు. మీరు కొంచెం ఆలోచించి కొత్త బస్సులు కొనే విధంగా బస్సుల సంఖ్య పెంచే విధంగా ప్రయత్నం చేయండి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఏడాదికి రూ. 1500 కోట్లు బడ్జెట్‌లో పెట్టి గ్రాంట్‌గా ఆర్.టి.సి.కి ఇచ్చేవాళ్ళం. ఆర్.టి.సి.ని

కాపాడాలని every year Rs.1,500 Crore పెట్టి గ్రాంట్‌గా మేము ఇవ్వడం జరిగింది. అట్లే దివ్యాంగులు, విద్యార్థులు, జర్నలిస్టులు, ఉద్యోగులకు ఇచ్చే రాయితీ కూడా ప్రభుత్వం నుంచి విడుదల కాక ఆర్.టి.సి. ఇబ్బంది పడుతా ఉంది. అవి విడుదలైనాయా? కాలేదా? ఎంత డ్యూ ఉందో కూడా చెప్పాలని కోరుతా ఉన్నాం.

జర్నలిస్టులు కూడా ఇందాక బయట నన్ను అడుగుతా ఉన్నారు. ఇంతకుముందు జర్నలిస్టులు ఆర్.టి.సి.లో ప్రయాణం చేసేటప్పుడు 1/3rd టికెట్ మాత్రమే తీసుకునే వాళ్ళు, ఈమధ్య ఏదో 2/3rd టికెట్ తీసుకుంటున్నారు, రిజర్వేషన్ చేసేటప్పుడు కూడా ఆప్షన్‌లో 2/3rd అని చూపిస్తా ఉంది అని చెప్పి జర్నలిస్టులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఒకవేళ 1/3rd టికెట్ ఉంటే సంతోషం, లేకపోతే రెవ్యూ చేసి గతంలో ఉన్న పద్ధతిని కొనసాగించాలని గౌరవనీయులైన మంత్రిగారిని కోరుతా ఉన్నాం.

Labour Department Rules ప్రకారం 8 గంటలు మాత్రమే డ్రైవర్లు, కండక్టర్లు పని చేయాలి, కానీ ఈ మధ్య overload అయిపోయి, చాలామంది డ్రైవర్లు, కండక్టర్లు 16,18 గంటలు పని చేసి బాగా శ్రమకు లోనవుతున్నారు. బస్సు నడుపుతూ heart-attack వచ్చి ఒక డ్రైవర్ చనిపోయిన ఘటన మనం పత్రికల్లో చూశాం. ఈ overload వల్ల ఇవాళ ఉదయం కూడా ఒక ఆర్.టి.సి. బస్సు ఢీకొని Additional S.P. గారొకరు మన హైదరాబాదు నగరంలో చనిపోవడం జరిగింది. (బెల్) దీనిని దృష్టిలో పెట్టుకొని వర్కింగ్ అవర్స్ మీద కూడా..(మైక్ కట్).

శ్రీ టి. హరీష్‌రావు:- Just one minute, Speaker Sir (మైక్ లేకుండా).

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- అయిపోయింది, 3 minutes అయిపోయింది. పూర్తి చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- ఈ overload కాకుండా వర్కింగ్ అవర్స్‌లో ఇబ్బందిపెట్టకుండా, గంట అటూ, ఇటు అర్థం చేసుకోవచ్చుగానీ 15,16 గంటలు పని చేయడం వల్ల శ్రమ దోపిడీ జరుగుతా ఉంది. దానిని కూడా మంత్రిగారు రివ్యూ చేయాలని కోరుతున్నాను.

లాస్ట్ సార్..ఆటో కార్మికులకు రూ. 12 వేలు ప్రతి సంవత్సరం ఇస్తామని బడ్జెట్‌లో పెట్టారు. మీ మ్యానిఫెస్టోలో పెట్టారు. ఇప్పటికే చాలా మంది ఆటో కార్మికులు మరణిస్తా ఉన్నారు కనుక వాళ్ళకొక ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నిలుపే విధంగా.. ఎందుకంటే పొద్దున కూడా నా దగ్గరకు వంద మంది ఆటో కార్మికులు వచ్చి మీరు రైతుల గురించి బాగా మాట్లాడుతున్నారు గానీ, మా ఆటో కార్మికుల గురించి మాట్లాడుతలేరని ఉదయం నా ఇంటికొచ్చి వంద మంది దరఖాస్తులిచ్చిపోయారు. దయచేసి ఆ రూ. 12 వేలు ప్రతి యేటా ఆటో కార్మికులకిచ్చే పథకాన్ని తక్షణమే ప్రారంభించి ఆదుకోవాలని కోరుకుంటూ, ధన్యవాదాలు.

MR.PANEL SPEAKER:- Discussion on Demands for Grants for Demand Nos. 25 and 26 is completed. Now, the concerned Ministers will give replies on Demands for Grants. I request the Minister for Health, Medical and Family Welfare to give reply to the Demands for Grants.

శ్రీ సి. దామోదర్ రాజనరసింహ(గౌరవ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామాత్యులు):-గౌరవసభ్యులందరూ కూడా Health Department యొక్క డిమాండ్స్‌పైన వారి వారి అభిప్రాయాలు, ఆలోచనలు, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. మా గౌరవ శాసన సభ్యులు మీర్ జుల్ఫెఖార్ అలీ గారు, వెంకట రమణారెడ్డిగారు, సాంబశివరావుగారు, రాజేష్ రెడ్డిగారు, డా.సంజయ్‌గారు, మక్కన్‌సింగ్‌గారు.. వీళ్లందరూ కూడా Health Departmentకి సంబంధించిన సూచనలు అన్నీ చక్కగా ఇచ్చారు. Especially, this House is very lucky and got lot of Doctors who are MLAs.

మా సంజయ్‌గారు MCH Kitsకి సంబంధించి చెప్పారు. ఆ తరువాత Emergency Health Care, MGM Super Specialty Hospital ఆగిపోయిందని, వారి నియోజకవర్గం కోరుట్లలో హాస్పిటల్ విషయంలో ప్రస్తావించారు. It is a very good suggestion, Cervical Cancer దానికి వ్యాక్సీన్ అనే విషయం చెప్పారు. మెంటల్ హెల్త్ విషయంలో ప్రస్తావించారు.

Health services is a very fascinate profession Sir. జీవితంలో సమాజంలో ఎంతైతే విశ్వాసాలుంటాయో, ఆ విశ్వాసాలన్నింటిలో గొప్పది, ఒక సామాన్యుడు డాక్టర్ దగ్గరకుపోవడం, నమ్ముకోవడం, ఆ కుటుంబం ఆ డాక్టర్‌ను నమ్ముకోవడం, ఆ కుటుంబం మా ఫ్యామిలీ డాక్టర్ అనడం, ఆ బంధం, ఆ విశ్వసనీయత అనేది చాలా గొప్పది.

Health care sector is not just an administrative responsibility, but a mission that directly impacts the lives of the poor people. Particularly the public health which is to provide promotive, preventive curative health services. Basically, Tribal, Rural and Urban ఈ గ్యాప్‌ని ఏ రకంగా క్లోజ్ చేయాలన్నది అన్నింటిలో ప్రధానమైన అంశం. నేను ఒకసారి ఒక ఆర్టికల్ చదివాను. How a lower middle-class family or a middle-class family when they go to a big Hospital or a Corporate Hospital. ఆ చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చేవరకు అప్పులపాలవుతాడు. It is out of pocket medical expenditure. చాలా పెద్దగా అవుతుంది. ఈ సంఖ్య పెరుగుతుంది. ప్రభుత్వం ఏదైనా గానీ సామాన్యునికి సంబంధించిన రెండంశాలు, ఒకటి విద్య, ఒకటి వైద్యం. దీనికి ఎప్పటికప్పుడూ ఒక పాలసీ, ఒక విజన్, ఒక కమిట్‌మెంట్. ప్రత్యేకంగా education with skill there should not be any compromise on the quality of Medical Education. రేపు పొద్దున మెడికల్ ఎడ్యూకేషన్‌లో మనం ముందంజలో ఉండాలి, కానీ, దానికి తోడు క్వాలిటీ ఉండాలి. ఆనాడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, హెల్త్‌కు సంబంధించి, ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్.. ultimately సామాన్యునికి సంబంధించి, జనరల్‌గా మెయిన్ ఇండికేటర్స్ అనేది మనందరికీ తెలిసిన విషయమే.

6.30 సా. మెడికల్ ఎడ్యుకేషన్‌లో మనం ముందంజలో ఉండాలి. దానికి తోడూ ఆ ఎడ్యుకేషన్‌లో క్వాలిటీ ఉండాలి అధ్యక్షా. ఆనాడు రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కి సంబంధించి, ఫీజు రీయింబర్సుమెంటు ఎడ్యుకేషన్‌కి సంబంధించి.. అంటే అల్టిమేట్లీ సామాన్యునికి సంబంధించి., మెయిన్ ఇండికేటర్స్ అనేటివి మనందరికీ తెలిసిన విషయమే. ఎంఎంఆర్, ఐఎంఆర్, అండర్ 5 మోర్టాలిటీ రేటే కానీ, నియోనాటల్ మోర్టాలిటీ రేటు కానీ we are far ahead and in a better place Sir. What should be the Government policy on key issues?

అన్నిటిలో ముఖ్యమైనది ఎన్.సి.డి అధ్యక్షా. నాన్ కమ్యునికబుల్ డిసీజెస్. కాన్సర్ గానీ, డయాబిటిస్ గానీ, థైరాయిడ్ కానీ ఈ డిసీజెస్ అవగాహన లోపం వల్ల, స్క్రీనింగ్ తక్కువ ఉండటం వల్ల లేదా మన అలవాట్ల వల్ల లేదా జెనటిక్ డిజార్డర్ వల్ల సామాన్యులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. ఆ కుటుంబానికి, ఆ కుటుంబంలో ఉన్న సభ్యులకి అది సోకి అర్థమయ్యేలోపల కష్టాలపాలు అవుతాడు అధ్యక్షా. అసలు మన పాలసీలు ఏ రకంగా ఉండాలి అనేది ఒకటి.

ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే స్పూరియస్ డ్రగ్స్. Telangana is the bulk drug capital of India. A laboratory which was established about 60 years back, as the same staff ఈ మధ్యలో డ్రగ్ ఇన్స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ జరిగింది. కానీ ఈ డిపార్ట్‌మెంట్‌ని, ఈ ల్యాబ్‌ని, ఈ ఇన్స్పెక్షన్ అథారిటీ సంఖ్యని పెంచాలి. అదేవిధంగా బ్రాండింగ్ ఆఫ్ హాస్పిటల్స్ అనేది చాలా ముఖ్యం అధ్యక్షా. బ్రాండింగ్ అనేది tomorrow, the common man should own, it is mine, ఇది నాది. నేను చాలా కంఫర్టబుల్‌గా పోవచ్చు. నాకన్నీ సౌకర్యాలు ఉన్నాయి. అది హెచ్.ఆర్.ఏ కానీ డయాగ్నొస్టిక్స్ కానీ, డ్రగ్స్ కానీ అన్ని రకాలుగా కూడా నాకన్నీ సౌకర్యాలు ఉన్నాయి. ఇది నా దవాఖాన, నా హాస్పిటల్ అది ప్రైమరీ హెల్త్ సెంటరే కానీ, సి.హెచ్‌సినే కానీ, ఏరియా హాస్పిటలే గానీ, గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటలే కానీ. So, the branding is the most important concept which the Government is planning to strengthen and introduce.

ఈ ఎన్.సి.డిలో అన్నిట్లో ముఖ్యంగా ఈ హైపర్ టెన్షన్ డయాబిటిస్‌లో సంఖ్య పెరుగుతున్నది. గ్రాఫ్ పెరుగుతున్నది. రెండు రకాల డయాబిటిస్ టైప్ -ఎ, టైప్ -బి. ఈ హైపర్‌టెన్షన్ మన అలవాట్లు.. దీనివల్ల క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఎఫెక్టు అవుతున్నది. This is again leading to Dialysis. Sir, we have established 35 NCD clinics in each ఎఎఏ. కాన్సర్‌తోటి మనం పోరాడాలి. సామాన్యుడిని కాపాడుకోవాలి. ఈరోజు మన రాష్ట్రంలో సుమారు 46 వేల మంది కాన్సర్ ఎఫెక్టెడ్

పేషెంట్లు ఉన్నారు. రాబోయే కాలానికి ఇంకో నాలుగైదు సంవత్సరాలలో it will cross almost 70,000. దీనికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలి. So, early screening, detection, preventive measures, curative measures, palliative are most important things. దీనిగురించి మొబైల్ కాన్సర్ స్క్రీనింగ్ వాహనాలను ఏర్పాటు చేయాలి. తర్వాత ఈ కాన్సర్ ట్రీట్మెంట్ సెంటర్లని ఏర్పాటు చేయాలి, with bunker facilities ఒక నాలుగు ఏర్పాటు చేయాలి. Each costing nearly Rs.35 to 40 Crore with leaner accelerator ఏర్పాటు చేయాలనే ఒక ఆలోచన అధ్యక్షా.

ఇంకొకటి అధ్యక్షా. Telangana is growing కనెక్టివిటీ పెరిగింది. హైవేలు విస్తరించబడ్డాయి. దీనికి తోడు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నది. ప్రమాదాలకి గురైన ఆ వ్యక్తిని ఏ రకంగా కాపాడుకోవాలి అనేది ఒక ఆలోచన. ఈ ట్రామా సెంటరు అనేద్బి జ్యూట్లఏవరేజ్గా ఒక పాలసీ తీసుకుని for every 35 K.Ms or 40 K.Ms one Trauma Centre at the cost of say about Rs. 4.5 Crore to Rs.6 Crore. మేము సర్వే చేసి జియోగ్రాఫికల్ ప్లానింగ్ చేసుకుంటే it is coming to 74 to 80 Trauma Centres. ఎక్కడైతే యాక్సిడెంట్లు తరచుగా జరుగుతాయో ఆ బ్లాక్ స్పాట్ని గుర్తించి, అక్కడ అంబులెన్సులను ఏర్పాటు చేస్తే, ఈ అంబులెన్సుల సంఖ్యను కూడా పెంచాము అధ్యక్షా. సుమారు additionally, 136 ambulances have been introduced and another 77 ambulances are needed for Telangana. ఈరోజు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం అనేది from 18 minutes it has come to 13 minutes. అదే రూరల్ ఏరియాలల్లో it has come to 20 minutes to 14 minutes. ఇది ఇంకా తగ్గించాలి. అల్టిమేట్లీ ఆ యాక్సిడెంటుకు గురైన ఆ వ్యక్తిని within half-an-hour we should bring him to that Trauma Centre. All care should be taken. ట్రామా మళ్ళీ మూడు స్టేజీలల్లో ఉంటుంది అధ్యక్షా. లెవల్ -3, లెవల్-2, లెవల్ -1. లెవల్-3లో ట్రామా సెంటర్, లెవల్-2లో జి.జి.హెచ్, లెవల్-1లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్కి తీసుకువెళ్లడం. ఫస్ట్ మనం ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడాలి.

అదేరకంగా మనకు డయాలసిస్ సెంటర్లు ఉన్నాయి. డయాలసిస్ సెంటర్ల అవసరం ఉంది. వాస్కులర్ యాక్సెస్ సెంటర్స్. వాస్కులర్ యాక్సెస్ సెంటర్లు మనకు మూడు ఉన్నాయి అధ్యక్షా. హైద్రాబాదులోనే ఉన్నాయి. ఒక సామాన్యుడు డయాలసిస్కి సంబంధించి ఆ వాస్క్యులర్ సెంటరుకి రావలంటే హైద్రాబాదుకు రావాలి. ఆ ఇబ్బంది పడకుండా ఇంకా నాలుగు వాస్క్యులర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నాము. ఎం.జి.ఎం, ఖమ్మం, మహబూబ్నగర్ అండ్ ఆదిలాబాద్. నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్ ఇన్ తెలంగాణ, Hyderabad is having another Vascular Centre. అడిషనల్గా ఇంకొక్క 50 డయాలసిస్ సెంటర్ల అవసరం. అధ్యక్షా, మెడికల్ ఎడ్యుకేషన్ విస్తరించిన తరువాత 47 జి.జి.హెచ్ లు వచ్చాయి. ఇవన్నీ వచ్చిన తరువాత equipment also plays a very important role. Again the equipment connected to Technician. కాబట్టి ప్రధానంగా ఎక్విప్మెంట్లో సి.టి. స్కాన్., 30 నుంచి 35 కిలోమీటర్లకు ఒక సి.టి.స్కాన్ ఉండాలి.

6.40 సా. The way they are planning additional Dialysis Centres, similarly equipment. MRI గాని, CT Scan గాని, సో ultimately ఏమయింది అంటే లక్ష్యం ఏమిటి అంటే సామాన్యుడికి ఇబ్బంది కాకూడదు.

Now, we should go back to primary health centres. ఒక పిహెచ్సి క్రింద ఒక ఐదో, ఆరో సబ్ సెంటర్స్. What is the average distance between a sub centre or PHC. ఆ రకంగా తీసుకుంటే మనకు సబ్ సెంటర్లు ఇంకా చాలా అవసరం. ఆ యాంగిల్లో తీసుకుంటే ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఇంకా చాలా అవసరం. సో అల్టిమేట్లీ సామాన్యుడికి ఇబ్బంది కాకుండా నా దవాఖానాకు నేను పది నిమిషాల్లో పోతాను, 15 నిమిషాల్లో పోతాను, అక్కడ కాకపోతే PHCకి పోతాను, అది కాకపోతే నేను తాలూక ఆసుపత్రికి పోతాను లేదా ఒక గంటలోపల నేను గవర్నమెంట్ ఆసుపత్రికి పోతాననే ఒక నమ్మకం, ఒక విశ్వాసం, ఒక సౌకర్యం కల్పించాలి. ఇంకొక ప్రధానమైన అంశం అధ్యక్షా.

In vitro fertilization is a very costly affair. For any woman, Motherhood is the most precious

and fertility or fertilization in private centres is very costly affair. ఒక మూడు సైకిల్స్ యావరేజ్ అంటే , It will cost about Rs.6 lakhs. It will go to Rs.9 lakhs. అదే రకంగా intra-uterine insemination.. per cycle, it will cost about Rs. 40,000 to Rs. 50,000/- Who should fulfil the dream of that woman who belongs to a poor class ? ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి అధ్యక్షా. ఒక గాంధీ ఆసుపత్రిగాని, లేదా పేట్లబురుజు ఆసుపత్రిగాని, రేపు రాబోయే కాలంలో వరంగల్ ఆసుపత్రిగాని, నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్‌లో IVF Centres ఏర్పాటుచేసి, పర్సనల్ మానిటరింగ్, ప్రభుత్వ మానిటరింగ్ చేసి, ఒకసారి గాడిలోపడితే, we will have wonderful results. ఇంకొకటి అధ్యక్షా.

నేను చాలామటుకు Osmania Medical College Alumni ని కలుస్తుంటాను. Because even I belong to that Osmania Engineering College Alumni,. I meet them very often. They always question as to when are we going to get a new Hospital i.e. Osmania Hospital. ఎప్పుడూ ఒక డ్రీం ఉండేది. ఈ రోజు సుమారు రూ. 2700 కోట్లతో 26 ఎకరాల్లో 2000 పడకలు, 38 డిపార్టుమెంట్లతోటి ఫౌండేషన్ స్టోన్ వేశాము అధ్యక్షా. త్వరలో టెండరు, ఈ పనులు మొదలుపెడతాము. అదే రకంగా ఈ మధ్యలో MCI Norms మారినయి. ఆగస్టు నుండి. కొద్దిగా stringent అయినాయి. MCI Norms.

The entire faculty for next five years, a teaching faculty ని వాళ్లకు చూపించాలి. ABAS, CCTVs, infrastructure ఉండాలి. ఆగస్టు 2023కి ముందు NMC Norms కొద్దిగా flexible గా ఉన్నాయి. ఆ తరువాత కొద్దిగా stringent అయినాయి. సో, Ultimately, we succeeded in getting 8 Medical Colleges. మళ్లీ 16 నర్సింగ్ కాలేజీలు అధ్యక్షా. Nursing is going to play a very important role in Telangana Society in the Health field. Particularly, the girl child. అమ్మాయిలు 10th పాస్, 12th పాస్ అయితే, చాలామటుకు ఏమి ఆశిస్తారంటే నేను నర్సింగ్ ఆఫీసర్‌ని కావాలి అని. ఈరోజు 16 నర్సింగ్ కాలేజీలు with an in take capacity of 60 per college.

అలాగే ఇంకో 29 Para Medical Colleges. ఈ Para Medical Colleges, Technical Skill Development చాలా ఇంపార్టెంట్ అధ్యక్షా. జనరల్‌గా What I have understood is .. ఒక మూడు, నాలుగు డిపార్ట్‌మెంట్లు చాలా ఇబ్బందిగా ఉంది. Cardiology, Radiology, Cardiothoracic తరువాత Anaesthesia. ఇది కొద్దిగా స్టడీ చేస్తే ఇందులో intake సంఖ్య పెంచవలసి ఉన్నది. ఎందుకంటే ప్రైవేట్ కార్పొరేట్ ఆఫీసుల్లో డిమాండ్ బాగా ఉన్నది. లేదా ఇంకో అంశం ఏమిటంటే, హాస్పిటల్స్‌కి సంబంధించి ఇది నాలుగో అంశం. Infrastructure, Branding , HR, drugs, diagnostic.. HR లో ఇంకా మనం చాలా చెయ్యాలి. At least 80% of the staff should be there. డ్రగ్స్‌లో కొత్తగా ప్రతి జిల్లాకు అడిషనల్ సెంట్రల్ మెడికల్ స్టోర్స్ లేవు అధ్యక్షా. ప్రతి జిల్లాకు ఒక సెంట్రల్ మెడికల్ స్టోర్‌ని శాంక్షన్ చేశాము. బిల్డింగ్స్ ఉన్నాయి, కొద్దిగా infrastrucure ని పెంచాలి. ప్రస్తుతం అవి నడుస్తున్నాయి. ఆ జిల్లా పరిధిలో ఉన్న డ్రగ్స్ ఆ ప్రాంతానికి మనం ఎప్పటికీ సప్లై చేయాలన్నది ఒక ఉద్దేశం.

Basically, we are falling short of Professors., because you cannot directly recruit Professors. It is a promotive post. Assistant, Associate and Professor. ఆ ప్రొఫెసర్లని మనం డైరెక్టుగా కూడా ఒక శాతం రిక్రూట్ చేసుకోవాలంటే సర్వీస్ రూల్స్‌లో అమెండ్‌మెంట్ తీసుకురావాలి. అది చేస్తే రేప్పొద్దున మన డిపార్ట్‌మెంట్‌లు, మన హాస్పిటల్స్, మన కాలేజీల్లో మనం అనుకున్నంత ప్రొఫెసర్ల సంఖ్య ఉంటుంది. ప్రభుత్వం ఆ కోణంలో కూడా ఆలోచన చేస్తున్నది. ఇక అపాయింట్‌మెంట్ల సంగతి మీకు తెలిసిందే అధ్యక్షా. Almost Staff Nurse, Civil Assistant Surgeons, Drug Inspectors, Food Safety Officers గాని లేదా Yoga Instructors గాని ఇవన్నీ రిక్రూట్ చేశాము. కొన్ని పోస్టులకి పరీక్షలు నిర్వహించాము, results announce చేయవలసి ఉంది. ఈ మధ్య కాలంలో Director, Public Health, Commissioner, Vaidhya Vidhana Parishad, Director General, Drug Control Authority ఈ పోస్టులు శాంక్షన్ చేశాము అధ్యక్షా. అదే రకంగా

the famous Osmania Medical College ప్రిన్సిపల్ పోస్టు శాంక్షన్ కాలేదు. అది కూడా శాంక్షన్ చేయాలి. సూపరింటెండెంట్ పోస్ట్ శాంక్షన్ చేయాలి. MGM Superintendent post కూడా శాంక్షన్ చేయాలి. This, we will take it up very shortly Sir.

ఇకపోతే ఆరోగ్యశ్రీ అనగానే మనకు రాజశేఖరరెడ్డిగారు గుర్తుకు వస్తారు అధ్యక్షా. Arogyasri is one of the most wonderful schemes meant for the common man and health. దాని రేట్లు రివైజ్ చేశాము అధ్యక్షా. An increase in by 22% and an additional expenditure on Government is about Rs.487 crore. ప్రొసీజర్స్ కూడా పెంచాము. Overall గా 1835 ప్రొసీజర్స్. దానికి తోడు ఈ ఆరోగ్యశ్రీ లిమిట్‌ను రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షలకి పెంచాము అధ్యక్షా. ఇందులో కొన్ని కాంప్లికేటెడ్ ప్రొసీజర్స్‌కి సంబంధించి సేవలు అందించాము. ఇది పెంచిన తరువాత సుమారు రూ.19 కోట్లు ఖర్చు అయింది. Treating about 240 patients, monthly payment on an average Rs. 80 crores.

ఇక మెడికల్ ఎడ్యుకేషన్ సంగతి మనందరికి తెలిసిందే. I don't want to go into them. I just want to say.....Serving the common man through this Department, is a continuous passionate commitment.

6.50 సా. The Government will a take a policy decision on that. We will take it up. రెండవ అంశానికి వస్తే Walk-in interviews అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కు సంబంధించి it will be done in the month of May ఇవన్నీ కూడా నియామకాలు ఎందుకు ఆగాయంటే, ఈ వర్గీకరణ అనేది ఒక కమిట్‌మెంట్‌తో దీనిని ఆపడం జరిగింది. We will take it up. అదే విధంగా వైద్య విధాన పరిషత్తులో కూడా 2980 ఖాళీలకు గాను, 1745 మెడికల్ ఆఫీసర్లకు Walk-in interviews మే నెలలో జరుగుతాయి. Nurses to be recruited is 332, 2077 Medical Officers, and staff nurses in Vaidhya Vidhana Parishad will be recruited in the month of May. యునాని గురించి మాట్లాడారు. దానిలో శాంక్షన్డు పోస్టులు 75 పోస్టులకు 32పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ఖాళీలు 43 ఉండగా, వీటిని ప్రమోషన్ ద్వారా చేయాలి. Medical Officers 69 posts recruited through the Board, that will be done shortly. నాన్ టీచింగ్ యునాని, ఆయుర్వేద, హోమియోలో డైరెక్ట్‌గా ఫార్మసిస్ట్‌లు లేనందున అల్లోపతి బీఫార్మ్ ఫార్మసిస్టులకు ఆయుర్వేదంలో, యునానిలో 6 నెలల ట్రైనింగ్‌ను ఇచ్చి ఇంకొక 120 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హోమియోలో మెడికల్ ఆఫీసర్లు 33 పోస్టులకు గాను, it will done by the Board. నాన్‌టీచింగ్‌లో 57 ఉండగా మొత్తం 90 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ఆయుష్ డిపార్ట్‌మెంటులో ప్రమోషన్స్ ద్వారా 54 పోస్టులను మరియు రిక్రూట్‌మెంట్ ద్వారా 141 పోస్టులు నాన్ టీచింగ్ పోస్టులు, మొత్తం కలిసి 195 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. It is a very very vast subject. ఈ సబ్జెక్ట్‌ను ఎప్పటికీ Update చేసుకోవాలి, ఆలోచన పెరగాలి, చదువుతూ ఉండాలి, Commitment ఉండాలి, సుపర్‌విజన్ ఉండాలి, ఇది ప్రభుత్వమే కాదు, Let me not say, Opposition or Ruling, everybody should have a passion and a commitment to serve the people. Any good suggestion on any policy matter, it is always welcome. This is the overall view of my Health Department. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మెడికల్ మరియు హెల్త్ డిమాండ్స్‌కు సంబంధించి ఏమన్నా ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ ఉంటే అడగండి.

DR. KALVKAUNTLA SANJAY:- Thank you Damodaranna, wonderful answer. I was actually looking for a policy. I asked for a question, you were ready to answer బ్రహ్మాండంగా చెప్పారు. I wanted to speak on NCDs. స్పీకర్‌గారు సమయపాలన విషయంలో చాలా స్ట్రిక్ట్‌గా ఉన్నారు. I wanted to speak on NCDs also today. Biggest problem going forward by 2030, it is going to explode in cities. So, good that you are taking some action. Wonderful anna. One request from you is that you haven't answered for my Metpally Hospital, and Korutla staff. Korutla Hospital was already made hundred bedded hospital. దానికి సిబ్బంది,. మెట్‌పల్లి హాస్పిటల్, కోరుట్ల స్టాఫ్, దానికి సిబ్బంది, మెట్‌పల్లిలో నిర్మాణం చేస్తున్న హాస్పిటల్ మధ్యలోనే ఆగిపోయింది. బిల్డింగ్ నిర్మాణం పూర్తి కాలేదు.

వరంగల్‌లోని ఎంజిఎం హాస్పిటల్ ఒకటి మరియు టిమ్స్ కూడా పూర్తి కాలేదు.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- మా కొత్తగూడెంకి సంబంధించి డాక్టర్ల కొరత ఎక్కువగా ఉంది. ఆ మధ్యకాలంలో ట్రాన్స్‌ఫర్స్ చేసిన తరువాత కొత్తగూడెం, పాల్వంచలలో సిస్టమ్ అంతా చాలా డిస్టర్బ్ అయినందున ఈ అంశాలను వారి దృష్టికి తీసుకొస్తున్నాను. డాక్టర్స్ నియామకాలను ఎప్పటిలోగా చేపడతారు? మెడిసిన్ సప్లై ఎప్పటిలోగా మంచిగా అందించగల్గుతారు? మెడిసిన్ చాలా చోట్ల అందడంలేదనే విధంగా ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యంగా పెరాలసిస్ వ్యాధి వచ్చిన వారికి వెంటనే వేసే ఇంజక్షన్స్ ఉండడం లేదు. ఎక్స్‌రేలు తీసే ఆపరేటర్స్ మరియు వీటికి సంబంధించిన ఇబ్బందులు చాలా ఉన్నాయి. ఎక్స్‌రేల ఎక్స్‌పర్ట్స్, నియామకాలు, ఇతర ఇబ్బందులు సంబంధించిన వాటికి సమాధానాలు చెప్తే బాగుంటుందని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్:- అధ్యక్షా, మేడ్చల్ జిల్లాకు సంబంధించినటువంటి కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ కోసం 20 ఎకరాల స్థలాన్ని కూడా సేకరించి హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న దీనికి జీఓ కూడా ఇవ్వడం జరిగినప్పటికీ అది ఇంకా అద్దె భవనంలో కొనసాగుతున్నందున దీనిని పర్స్యూ చేసి మెడికల్ కాలేజీ పనులను ప్రారంభించాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. భూక్యా మురళి నాయక్:- అధ్యక్షా, మా మహబుబాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో 2021లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీకి అనుమతినివ్వగా 2022లో దానికి సంబంధించిన పనులు ప్రారంభమవగా, ప్రతి మెడికల్ బ్యాచ్‌కు ఇతర రాష్ట్రాల కూడా 150 మంది విద్యార్థులు వస్తున్నారు. మాది పల్లెటూరు, జిల్లా హెడ్ క్వార్టర్స్ అయినా కూడా అక్కడ ఇంకా అపార్ట్‌మెంట్ కల్చర్ రాలేదు. ఇప్పటి వరకు మూడు బ్యాచ్‌ల అడ్మిషన్స్ అయిపోయినందున వివిధ రాష్ట్రాల నుండి 450 మంది విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారు. జూన్, జూలైలో ఇంకో బ్యాచ్ కూడా వస్తుంది. మే 5 తేదీన నీట్ పరీక్ష ఉంటుంది. కొత్త బ్యాచ్‌వారితో కలుపుకుంటే మొత్తం 600 మంది విద్యార్థులుంటారు. వీరికి మహబుబాబాద్‌లో హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలంటే చాల ఇబ్బంది అవుతుంది. ఈ విషయంలో సమస్యలొస్తాయని గౌరవ ముఖ్యమంత్రిగారికి, వేం నరేంద్ర రెడ్డిగారి ద్వారా అక్కడ ఉన్నటువంటి కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తే పనులు తొందరగా అవుతాయంటే 50 శాతం డబ్బులను ఇప్పించినప్పటికీ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. బాల బాలికల వసతీ గృహాలను త్వరితగతిలోనే పూర్తి చేయాలని, అదే విధంగా హాస్పిటల్‌ను కూడా ఇక్కడికి తరలిస్తే, ఇప్పుడున్న ఏరియా ఆసుపత్రిని 500 పడకగదులకు పెంచడం జరిగినందున ఇరుకుగా ఉండి ఇబ్బంది అవుతుంది. దీనిని త్వరగా షిఫ్ట్ చేయాలని, వసతి గృహాలను త్వరితగతిన పూర్తి చేస్తే నిజంగా ధన్యవంతులవుతామని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

నేను ఉస్మానియా మెడికల్ కాలేజీలో నేను చదివినప్పుడు ఆసుపత్రి వాతావరణం చాలా చక్కగా ఉండేది. మహబుబాబాద్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉంది. పిల్లలు బయట తిరుగుతూ ఉండడం వల్ల సీనియర్లకు, జూనియర్లకు గొడవలు జరిగి ర్యాగింగ్ చేసుకొని బయటి కల్చర్ వీరికి అబ్బి కొట్టుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సందర్భాలున్నాయి. కొత్త బ్యాచ్ వాళ్లకు అన్ని వసతులు ఆ క్యాంపస్‌లోనే ఉంటే వారికి డీసెంట్ అట్మాస్ఫియర్ ఏర్పడి చదువుకోవడానికి వారికి సౌకర్యవంతంగా ఉంటుందని తెలియజేస్తూ, ఈ గొప్ప అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

7.00 రా.

శ్రీ జారె ఆదినారాయణ:- ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గంలో దమ్మాయిపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో పీహెచ్‌సీ ఉంది. ఈ పీహెచ్‌సీ పరిధిలో 4 సబ్‌సెంటర్లు, 35 వేల మంది జనాభా కలిగి ఉన్నారు. రాత్రి సమయంలో రైతులు పాము కాటుకు గురైనప్పుడు గానీ, లేదా ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు గానీ, ఆ ఆసుపత్రికి తీసుకెళ్ళినప్పుడు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. ఎందుకంటే, ఆ ఆసుపత్రి 24 గంటలు పనిచేయకపోవడం వలన రైతులకు ఇబ్బందిగా ఉంటుంది. అదేవిధంగా ఈ పీహెచ్‌సీ పరిధిలో 6 గురుకుల పాఠశాలలున్నాయి. రాత్రి సమయంలో విద్యార్థులకు ప్రమాదం వాటిల్లినప్పుడు లేదా అనారోగ్యానికి గురైనప్పుడు తీసుకెళితే, అక్కడ డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాబట్టి,

ఈ ఆసుపత్రి 24 గంటలపాటు ఉండే విధంగా చూడాలని తమద్వారా మంత్రి గారికి తెలుపుతున్నాను.

శ్రీ సి.దామోదర్ రాజనర్సింహ:- అధ్యక్షా, కోరుట్ల శాసన సభ్యుడు మెట్‌పల్లికి సంబంధించిన స్టాఫ్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రస్తావించడం జరిగింది. కొత్తగూడెంలో డాక్టర్ల కొరత, మెడిసిన్ల కొరత ఉందని పెద్దలు సాంబశివరావు గారు ప్రస్తావించారు. గౌరవ సభ్యులు వివేక్ గారు కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజ్ పనులు ఎప్పుడు మొదలుపెడతారని అడిగారు. మహబూబాబాద్‌లో అకామడేషన్‌కి ఇబ్బందిగా ఉందని, 600 మంది పిల్లలున్నారని మురళీ నాయక్ గారు అన్నారు. ఆది నారాయణ గారు కూడా మాట్లాడం జరిగింది.

బేసికల్‌గా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 3 టిమ్స్ వంటి వాటిని 6 నుండి 8 నెల్లల్లో పూర్తి చేయాలనే కమిట్‌మెంట్‌తో ఉన్నాము. We will try to complete within this period. స్టాఫ్ అనేది కామన్‌గా ఉండే సమస్యే అధ్యక్షా. Over a period of time almost 80 to 90 percent staff ను నియమించాలనేది.., ఎందుకంటే ఎంత పెద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కట్టినా, ఎంత పెద్ద బంగ్లా కట్టినా, ఎంత పెద్ద ఆసుపత్రి కట్టినా స్టాఫ్ లేకుంటే ఉపయోగం ఉండదు. 2, 3 నెలల్లో అన్ని ఆసుపత్రుల్లో స్టాఫ్‌ను రిక్రూట్ చేయాలనే దిశగా ప్రభుత్వ ప్రయత్నమని తెలుపుతున్నాను. ఇకపోతే అకామడేషన్, స్టాఫ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డ్రగ్స్ వంటివన్ని కామన్ ఇష్యూస్ అధ్యక్షా. ఒక్కొక్కటి అడ్రస్ చేసుకుంటూ పోతాము. రాజన్న వేములవాడలో ఆసుపత్రి అప్‌గ్రేడ్ చేయాలని ఆది శ్రీనివాస్ గారు అన్నారు. అందరూ డాక్టర్ల సంఖ్య పెంచాలని అంటారు, మళ్లీ మా ప్రక్కనే డాక్టర్ ఉండాలని అంటారు. మెడికల్ డిపార్ట్‌మెంట్ అంటే ఆషామాషీ కాదు. సక్సెస్‌ఫుల్‌గా డాక్టర్లని ట్రాన్స్‌ఫర్ చేసి, ప్రమోషన్లు ఇచ్చి.., ట్రాన్స్‌ఫర్ చేయడంలో కొద్దిగా ఇబ్బంది కలిగి ఉండవచ్చు కాని, ఈ passionate profession లో మనం ఎక్కడికెళ్ళినా పని చేయాలని డాక్టర్లు కూడా అర్థం చేసుకున్నారు. ఆ దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్లు, రిక్రూట్‌మెంట్ ఏప్రిల్, మే నెలలో ఉంటాయి, ఎందుకంటే, ఎస్సీ వర్గీకరణ పూర్తి అయ్యింది కాబట్టి, నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. గౌరవసభ్యులందరూ ఈ కట్‌మోషన్‌ను విత్‌డ్రా చేసుకొని డిమాండ్‌ను పాస్ చేయాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER:- I request the Minister for Agriculture on behalf of the Chief Minister to give reply to Demands on Grants on Animal Husbandry and Fisheries.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (గౌరవ వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు) :- అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయం, సహకారం, యానిమల్ హస్బెండరీకి సంబంధించిన పద్దులపై సుమారు 13 మంది సభ్యులు మాట్లాడారు. వ్యవసాయానికి సంబంధించి 8 మంది మాట్లాడారు.

ముఖ్యంగా ఈ రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినటువంటి శాఖ మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయినటువంటి వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా చరిత్రలో ఇప్పటి వరకు నాకు తెలిసి ఏ రాష్ట్రంలో గానీ, భారత దేశంలో గానీ ఇంత పెద్ద మొత్తంలో మొట్టమొదటి సంవత్సరంలోనే వ్యవసాయ రంగానికి, సంక్షేమ రంగానికి ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(ఈ సందర్భంగా అధికార పక్షం వారు బల్లలు చరిచారు.)

ఈ బడ్జెట్‌లో గతంలో ఆగిపోయిన వాటిని ప్రారంభించి కొనసాగిస్తున్న అన్ని కార్యక్రమాలకు కూడా నిధులు సమకూరుస్తూనే, ప్రధానమైన సాహసోపేతమైన నిర్ణయం గతంలో జరిగిన తప్పులు గాని, ఆనాడు రైతుల పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆ పథకాలను తు.చ. తప్పకుండా అమలు చేయాలనే సదుద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీని ముందుగా తీసుకోని, ప్రభుత్వం నిర్ణయించిన మేరకే రుణమాఫీ చేయడం జరిగింది.

రైతు భరోసా విషయంలో కూడా ఆర్థికపరమైన వెసులు బాటు లేకపోయినప్పటికీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి సంవత్సరంలోనే రూ.7 వేల 625 కోట్లు., గతంలో ఆగిపోయిన రైతు భరోసాను వానకాలం పంట కోసం రైతు బంధు పేరిట ఆనాడు ఉన్న వివరాల ప్రకారం రిలీజ్

చేయడం జరిగింది. ఈ పంటకు కూడా రైతు భరోసాను విడుదల చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

అదేవిధంగా ఉచిత విద్య యథాతథంగా కొనసాగుతోంది. అధిక భారమైనప్పటికీ ఎప్పుడు లేని డిమాండ్ ఉన్నప్పటికీ, నిన్న మొన్న మీరు చూశారు. 17 వేల మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉన్నప్పటికీ, రైతుకు నిరంతరం విద్యుత్తును అందివ్వాలనే ఉద్దేశంతో భారమైనప్పటికీ, ఆ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాము. గతంలో లేనటువంటివి రైతులకు సంబంధించి కొంతమంది సభ్యులు కౌలు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందని ఆలోచిస్తే, సన్నరకాల దిగుబడి రాను రాను తగ్గిపోతుందని, అందుకే దొడ్డురకాలు పండిస్తున్నారని, వీటి కొనుగోలులో ఇబ్బంది కలుగుతోందని, సన్నరకాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బోనస్ ప్రకటించాము. అది మంచి ఫలితాలనిచ్చింది. గతంలో 20, 25% మంది రైతులు సన్నరకాలు పండిస్తే, ఇప్పుడు 40, 50% సన్నరకాలు పండించే స్థాయికి చేరుకున్నారు. దీనివల్ల వ్యవసాయం చేసే రైతులకు గానీ, కౌలు రైతులకు గానీ అనుకున్న మేరకు రూ.1200 కోట్లు బోనస్ విడుదల చేయడంతో సన్నరకాలు పండిస్తున్న రైతులు సంతోషంగా ఉన్నారని మనవిచేస్తున్నాను.

రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలిగిన వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో రైతు బీమా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము. ఈ బడ్జెట్ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వాన్ని అందరం కూడా అన్ని రకాలుగా ఈ పథకాలను అమలు చేయడం, మార్కెట్ సదుపాయలు మెరుగుపరచటం, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేయబోతున్నాము. ఈ సంక్షేమంలో ముఖ్యంగా రికార్డు స్థాయిలో ఒకే ఒక పంట కాలంలోనే రూ.32వేల 708 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

7.10 రా. దానికి రుణమాఫీకి సుమారు రూ.20వేల 616 కోట్లు చేశాము. ఇప్పటికే రైతు భరోసాకి సుమారు 1100 కోట్ల రూపాయల వరకు రిలీజ్ చేశాము. అది కాకుండా మిగతా సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ కూడా కొనసాగిస్తున్నాము.

గతంలో రుణమాఫీ జరిగినప్పుడు కొన్ని ఇబ్బందులు జరిగాయి. వాటిని తొలగించడం కోసమే, మొట్టమొదటి సంవత్సరమే దీన్ని టేకప్ చేయడానికి ప్రధాన కారణం, గతంలో ఆఖరి సంవత్సరంలో రుణమాఫీ చేయడం మూలాన ఆ రైతులకు వడ్డీలు భారమై 11వేల కోట్లు రుణమాఫీ చేస్తే అందులో సుమారు 8,500 కోట్ల రూపాయలను వడ్డీకే జమ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అంటే ఆ రుణమాఫీలో కేవలం రూ.3వేల కోట్లే రైతులకు రుణమాఫీ జరిగినట్లుగా మనం భావించాలి. అటువంటి పరిస్థితి రాకుండా ఆర్థికపరమైన వెసులుబాటు అంతంతమాత్రం ఉన్నా కూడా ముందు రుణమాఫీనే చేయాలని, మిగతా కార్యక్రమాలకు కొంత ఇబ్బంది వచ్చినా కూడా మళ్ళీ వాళ్ళకి వడ్డీ పెరిగి ఈ 20వేల కోట్లకు వడ్డీ కట్టే బదులు మొట్టమొదటి సంవత్సరమే ఆ కుటుంబాలను రుణ విముక్తులను చేయాలని 25లక్షల కుటుంబాలకి 20వేల 616కోట్లు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా, గతంలో రైతుభరోసాకు ఎకరానికి రూ. 5,000 ఉంది. దాన్ని సంవత్సరానికి రూ. 6,000 చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ రైతులకు ఎకరానికి రూ. 12,000 చొప్పున రైతుభరోసా ఇవ్వాలనేది ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యమని మీకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అదేవిధంగా, పంట నష్టపరిహారం కూడా, గత ఐదారు సంవత్సరాలుగా అకాల వర్షాల వల్ల గానీ, వడగండ్ల వాన వల్ల గానీ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అటువంటి వాటికి ప్రభుత్వ సహాయం అంతంత మాత్రంగానే ఉంది. అందుకనే ఈ సంవత్సరం ఏ రకమైన నష్టపరిహారం జరిగినా, ఎకరానికి పదివేల చొప్పున పరిహారం చెల్లించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే, చాలా సంవత్సరాలుగా వ్యవసాయ యాంత్రీకరణ కూడా ఆగిపోయింది. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాల్లో యాంత్రీకరణను ఎక్కడా కూడా మనం వాడుకోలేదు. దాని వల్ల రైతులకు ఇబ్బంది వచ్చింది. దాన్ని మళ్ళీ పునరుద్ధరించడానికి ఈ ప్రభుత్వం సంకల్పం చేసిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

గత ఐదు సంవత్సరాలుగా మైక్రో ఇరిగేషన్ కూడా ఎక్కడా అమలు జరగకపోవడం మూలాన ప్రతి పంటకు రైతులు ఈనాడు డ్రిప్ గానీ, స్ప్రింక్లర్ గానీ వాడుకునే పరిస్థితి వచ్చింది. దీని వల్ల నీటి వృధాని తగ్గించాము. వ్యవసాయాన్ని స్థిరమైనదిగా మార్చాలని డ్రిప్, స్ప్రింక్లర్‌ను పునరుద్ధరించి అన్ని పంటలకు కూడా కొనసాగిస్తున్నామని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా, తప్పకుండా కేంద్ర పథకాలన్నింటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నాము. గత ఐదు సంవత్సరాల్లో ఆర్‌కెవివై గానీ, పియంకేయస్‌వై గానీ, పికెవివై వంటి పథకాలేవి అమలుచేయకపోవడం మూలాన, మన ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం మూలాన, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 3 వేల కోట్ల రూపాయలు గత ఐదారు సంవత్సరాల్లో మనకు రాలేదని చెప్పి గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కాబట్టి వీటన్నింటినీ మళ్ళీ పునరుద్ధరించి ప్రభుత్వ పరంగా మనం ఇవ్వాల్సిన 40 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇప్పటికే ఈ పథకాలను మొదలుపెట్టామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

అందులో భాగంగానే 'ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన'ను కూడా మళ్ళీ పునరుద్ధరించాలని ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన. గతంలో ఎందుకో గానీ ఈ పంటల బీమా పథకాన్ని అవాయిడ్ చేశారు. దాన్ని అడాప్ట్ చేసుకోకపోవడం మూలాన నష్టపోయిన పంటలకు ఏ మాత్రం నష్ట పరిహారం, ఇన్సూరెన్స్ వంటివి వచ్చే అవకాశం లేకుండా పోయింది. అందుకే ఎన్ని ఇబ్బందులున్నా వీటిని మళ్ళీ మనం పునరుద్ధరించాలి. నష్టపోయిన ప్రతి రైతుకి కేవలం రూ.10,000 ఇచ్చి చేతులు దులుపుకోవడమే కాదు, ఎంత పంట నష్టపోతే అంత పంట నష్ట పరిహారం వచ్చేటట్లుగా ఈ యొక్క బీమా పథకాన్ని మళ్ళీ పునరుద్ధరించి, తప్పకుండా ఈ సంవత్సరం వానా కాలం పంట నుంచే రైతాంగం యొక్క అన్ని ఎకరాలకి, అందరి రైతులకు పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తాము. వీలైతే ఆ బీమా పథకం మొత్తాన్ని కూడా ఎక్కువ భాగం ప్రభుత్వమే భరించి కొద్ది మాత్రమే టోకెన్‌గా రైతుల మీద భారమేసి, ఆ యొక్క పథకాన్ని పునప్రారంభించాలని చెప్పి ప్రభుత్వం భావిస్తుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ఈ సన్నరకం బియ్యం బోనస్ విషయానికి వస్తే, ఈ రోజున పేద విద్యార్థులకు కావచ్చు, పేద కుటుంబాలకు కావచ్చు దొడ్డు రకం బియ్యం ఇవ్వడం వలన ఏర్పడిన ఇబ్బందులు కావచ్చు, అందులో జరిగిన అవినీతి కావచ్చు, కష్టం కావచ్చు, ఈ పథకాన్ని ఏలా కంట్రోల్ చేయాలనుకుంటే సన్న బియ్యం ఇస్తే తప్ప ఈ యొక్క బియ్యం మార్పిడి కానీ, బియ్యం మాఫీయా వల్ల జరిగే నష్టాన్ని నిరోధించవచ్చనే ఉద్దేశంతో కష్టమైన ఈ సన్నరకాలకి రూ.500 బోనస్‌ను కొనసాగిస్తామని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలన్నింటినీ కూడా ముఖ్యంగా గతంలో పచ్చిరొట్ట విత్తనాలకి కూడా పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా క్లియర్ చేశాము. ఆయిల్ ఫామ్స్‌కి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సబ్సిడీ మొత్తాన్ని కూడా క్లియర్ చేశాము. వ్యవసాయ విశ్వవిద్యాలయాలకి ఉపకులపతులను వేసి గతంలో ఉన్న పద్ధతులకు భిన్నంగా ఆ రెండు యూనివర్సిటీలను కూడా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. గతంలో సాయిల్ టెస్టింగ్ వంటి పథకాలన్నింటినీ కూడా కొంచెం జరగని పరిస్థితులుంటే వాటన్నింటినీ పునఃప్రారంభించాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయించింది. ఎప్పటి నుంచో వ్యవసాయ కమిషన్ కావాలని కూడా డిమాండ్ ఉంది. దాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

గత ప్రభుత్వంలో 'రైతు వేదికలు' కూడా నిర్మాణం జరిగాయి. అవి నిరర్ధకంగా ఉండడం బాగోదనే ఉద్దేశంతో వాటన్నింటికీ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి తద్వారా ప్రతి మంగళవారం రైతులను ఈ యొక్క టెక్నాలజీ కావచ్చు, ఫామ్ మెకనైజేషన్ కావచ్చు, ఆదర్శ రైతులు కావచ్చు శాస్త్రవేత్తల ద్వారా ప్రతి మండల కేంద్రాల్లో ఉన్న రైతు వేదికలని సద్వినియోగం చేసి రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేయడమే కాకుండా వారికి కావాల్సిన సలహాలు, సంప్రదింపులు కూడా ప్రతి మంగళవారం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వీటిని భవిష్యత్తులో పూర్తి స్థాయిలో వినియోగించుకుంటామని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అదేవిధంగా, ధాన్యం కొనుగోలు కూడా పకడ్బందిగా చేశాము. సుమారు 8,000 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను

ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్ళకు ఎక్కడా ఏ రకమైన ఇబ్బంది జరగకుండా ఈ సంవత్సరం కొనుగోలు చేయడమే కాకుండా, మూడు రోజుల్లోనే వారి ఖాతాల్లో పైసలు కూడా వేసుకునేటటువంటి పద్ధతిని కొనసాగించామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

కాబట్టి, పెద్దలు చెప్పినట్లుగా అవసరమైన ఈ వ్యవసాయ రంగాన్ని అందరూ ప్రోత్సహించి మీరిచ్చిన అమూల్య సలహాలు గానీ, సూచనలు గానీ తప్పకుండా పాటించి రాబోయే రోజుల్లో ఈ పథకాలన్నింటినీ కూడా పక్కాగా, పకడ్బందీగా కొనసాగిస్తామని మీకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యులు కౌశిక్ రెడ్డి గారు కొన్ని సమస్యలు లేవనెత్తారు. వారు మాట్లాడిన వీణవంక, జూపాక సొసైటీలకు సంబంధించి ఈ యొక్క రుణమాఫీ మీద ఆయన సందేహాలను తెలియజేశారు. వీణవంకలో సుమారు 1000 మంది రైతులున్నారు. దానిలో 980 మంది వివరాలు మాత్రమే సరిగ్గా ఉన్నాయి. అన్నింటినీ కూడా రుణమాఫీ చేసుకుంటూ 95 మందికి మాత్రం ఇంకా చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే, వివరాలు లేవు కాబట్టి, డైరెక్ట్‌గా 5.7కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది.

అదే విధంగా, జూపాక సొసైటీకి కూడా 51మంది వివరాలు అందలేదు. కాబట్టి 3.69 కోట్ల రూపాయలు ఆ సొసైటీకి చెల్లించడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. వారు రైతు భరోసాకు కొన్ని పేర్లు చెప్పారు. నేలా లక్ష్మీ, రాజేందర్, ఇర్ల రాజేందర్ అని చెప్పారు. రాజేందర్ అనే రైతుకి 2.19 ఎకరాలకి రూ.14,850 చెల్లించడం జరిగింది. ఇర్ల రాజేందర్‌కు 2.34 ఎకరాలకు రూ. 17,100 చెల్లించడం జరిగిందని మనవిచేస్తున్నాను. నేలా లక్ష్మీకి మాత్రం ఐదెకరాల చిల్లర ఉంది. అది తప్పకుండా ఐదెకరాలు వచ్చినప్పుడు చేస్తాము. ఇప్పుడు నాలుగో ఎకరం జరుగుతుంది. ఈ నెలాఖరు కల్ల ఈ ఐదెకరాల ఉన్న వారికి కూడా ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

అదే విధంగా, వెంకట రమణా రెడ్డి గారు మాట్లాడుతూ, సహాయాలన్నీ కూడా రైతులను యాచకులను చేస్తున్నాయనే ఆవేదనతో మాట్లాడారు. ఆయన కూడా రైతుల పట్ల ఉన్న అభిమానంతోనే ఆ రకంగా మాట్లాడి ఉండవచ్చు కానీ, కేంద్ర ప్రభుత్వం కూడా వ్యవసాయ శాఖని, రైతు సంక్షేమ శాఖ కూడా యాడ్ చేసి వ్యవసాయం రైతు సంక్షేమ శాఖగా భారత ప్రభుత్వమే ప్రకటించింది. ఇవన్నీ సంక్షేమంలో భాగమే తప్ప, వాళ్ళని అడుక్కునే పరిస్థితికి తీసుకురావద్దని, రైతులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, కష్టాల్లో ఉన్నప్పుడు వాళ్ళకి కొంత ఊతమివ్వాలనేదే ఈ పథకాల యొక్క లక్ష్యం తప్ప, ఇంకొక రకంగా కాదని చెప్పి గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

7.20 రా. అందుకే కేంద్రప్రభుత్వాన్ని ఈ కనీస మద్ధతు ధరను కూడా తప్పకుండా చట్టబద్ధత చేయమని రాష్ట్ర ప్రభుత్వపరంగా డిమాండు చేస్తున్నాము. అదేపద్ధతిలో హార్టికల్చర్ కు సంబంధించిన ఆయిల్‌ఫామ్‌కు కూడా గతంలో కేవలం 12 వేల చిల్లరే ఉండేది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు. దాన్ని కూడా కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఆ మంత్రిగారిని ఢిల్లీలో రెండుసార్లు కలవడమే కాకుండా హైద్రాబాదు వచ్చినప్పుడు కూడా ఒక ప్రత్యేకమైన డిమాండు పెట్టాము. ఎందుకంటే గతంలో తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఈ ఆయిల్ ఫామ్ రైతులకు మేలైన ఆదాయం ఇస్తోంది. ఎట్టిపరిస్థితులల్లో దీన్ని తెలంగాణ మొత్తం కొనసాగించాలనే ఉద్ధేశ్యంతో 33 జిల్లాలో సుమారు 32 జిల్లాలకు దీన్ని విస్తరించడం జరిగింది. దాని వల్ల అన్ని జిల్లాలలో ఈ ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావడం జరిగింది. ఇప్పటికే కొత్తగూడెం జిల్లాలో రెండు ఫ్యాక్టరీలున్నాయి. రేపు రాబోయే రోజులలో.. సిద్ధిపేట కూడా జూన్, జులైలో ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. పెద్దపల్లి, వనపర్తి, ఖమ్మం జిల్లాలలో ఈ పంట విస్తరించింది కాబట్టి ఇక్కడ నాలుగు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు ప్రారంభిస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను. నేను చెప్పినప్పుడు వేసిన గౌరవ సభ్యులందరికి కూడా పంట చేతికి వచ్చి ఇవాళ అందరూ చాలా సంతోషంగా ఉన్నారు. మొదట రెండు మూడు పంటలు కట్ చేసి ఇంకా కొత్త భూమిలో వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ హౌస్‌లో ఉన్న సభ్యులు మీరు కూడా ఈ పంట వేస్తే మీ నియోజకవర్గ ప్రజలు కూడా ముందుకు వస్తారు. నేను గత ప్రభుత్వంలో కూడా వాదించాను దాని వల్ల 32

జిల్లాలకు అవకాశం వచ్చింది. ఇప్పుడు కూడా నేను ఎక్కువ ఫోకస్ పెట్టాను.

కేంద్రంలో గతంలో 40 శాతం ఇంపోర్ట్ టాక్స్ ఉండేది. దాన్ని కేవలం మంత్రిగారు 25శాతం మాత్రమే పెంచడం మూలాన ఈ రోజు 20,871రూపాయలు టన్నుకు వచ్చింది. ఎట్టిపరిస్థితులలో ఈ పంట ఎంత పండించినా ఇబ్బంది లేదు. కావలసిన దాంట్లో మనం 3 శాతం కూడా పండించడం లేదు. వంద శాతం కావాలంటే అందులో మనం 3 శాతం కూడా మన దగ్గర లేదు. ఈ పంటకు తెలంగాణాలోనే ఎక్కువ అవకాశం ఉంది. ఈ దేశంలో ఇంత పంట వేసినటువంటి రాష్ట్రం ఎక్కడా లేదు. గతంలో మేము ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన ఈ పంటను తెలంగాణకు కూడా విస్తరించేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దయచేసి ఈ పంటను అందరూ ప్రోత్సహించండి. చాలా లాభాలున్నాయి. మొన్న కురిసినటువంటి వడగండ్ల వానకు కూడా ఆ పంటకు నష్టం జరుగలేదు. కోతుల బెడద వల్ల ఆ పంటకు నష్టం లేదు. నీటి సౌకర్యం కూడా ఎక్కువ అవసరం లేదు. ఒక ఎకరానికి కావలసిన నీరుతో నాలుగైదు ఎకరాలు ఆయిల్ ఫామ్ పండించవచ్చు. దానికి యాభై ఒక్క వెయ్యి రూపాయలు సబ్సీడీ ఇస్తున్నాము. రైతులు మూడు సంవత్సరాలు ఇంటర్‌క్రాప్ వేసుకున్నా కూడా ఆ ఇంటర్ క్రాప్‌కు కూడా సబ్సీడీ ఇస్తున్నాము. ఏ రైతు కూడా ఇబ్బంది పడవలసిన పనిలేదు. అదేవిధంగా మార్కెటుకు కూడా ఇబ్బంది లేదు. మీరు కోసి సెంటర్‌కు తీసుకువస్తే రెండు మూడు రోజులలో మీ ఎకౌంట్‌లో డబ్బులు పడే అవకాశం ఉంది. కాబట్టి ఇన్ని సౌకర్యాలున్న పంటను ప్రోత్సహిస్తే తెలంగాణ అతి కొద్ది రోజుల్లోనే.... ఈ పంటకు 20 లక్షల ఎకరాలు తెలంగాణలో అవకాశం ఉన్నటువంటి భూములు ఉన్నాయి. కాబట్టి దయచేసి అధ్యక్షా, మీదగ్గరకు వచ్చినప్పుడు కూడా చెప్పాను. మీ దగ్గర కూడా చాలా మంది వేశారు. మీదగ్గర వేసిన రైతులు ఇంకా ముందున్నారు. కొంతమంది మునగ వేశారు, కొంతమంది పసుపు, కొంతమంది మిర్చి వేశారు చాలా సంతోషమేసింది. డ్రిప్ ఇరిగేషన్ ఉండడం మూలాన కరువు ప్రాంతాలలో కొద్దిపాటి భూగర్భ జలాలతో ఈ వ్యవసాయం చేసుకొనే అవకాశం ఉంది కాబట్టి దయచేసి గౌరవ సభ్యులు ఈ పంటను ప్రోత్సహించాలని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా లక్ష్మణ్‌కుమార్ గారు కో-ఆపరేటీవ్ మీద అడిగారు ఆయన చెప్పినట్లుగా ఎంక్వయిరీ చేశాము. దాంట్లో ఎవరు దోషులో వారి మీద చర్యలు తీసుకుంటాము. తప్పకుండా చేసే ఈ రాష్ట్రంలో డిసిఓల ట్రాన్స్‌ఫర్‌లు ప్రయత్నం చేస్తున్నాము. సిఈఓ లు మాత్రం గతంలో సొసైటీల యొక్క ఆదేశాల మేరకు పని చేస్తున్నారు దీన్ని కూడా విత్ ఇన్ ది బ్యాంక్ పరిధిలో చేయాలనే ఆలోచనతో తీసుకున్నామని మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ పంటలతోబాటు ప్రాసెసింగ్ యూనిట్లు గానీ, కోల్డ్ స్టోరేజ్‌లు గానీ, గోడౌన్‌కు సంబంధించిన అంశాల మీద దృష్టి పెట్టాము. మాదగ్గర ఇప్పటికే మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేశాము. ఎక్కడ ఏ పంట పండితే ఆ పంట నష్టపోకుండా ప్రాసెసింగ్ సెంటర్లతో బాటు , గోడౌన్ సౌకర్యాలు కూడా కల్పించడానికి వేర్‌హౌసింగ్ ద్వారా ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం ఎంత వీలైతే అంత గోడౌన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాం.

అదేవిధంగా ఎరువులకు సంబంధించి ప్రయత్నం చేసి ఎక్కడా కూడా లోటు రాకూడదనే ఆలోచనతో ఉన్నాము. ఒక్క నెల మాత్రం రేకులు రాకపోవడం ఒకటి జరిగింది అది కూడా షార్టేజ్ రాలేదు. వస్తదేమో అనే ఆలోచనతో షాప్ తెరువక ముందే రైతుల రిజర్వేషన్ కోసం ఎక్కడైనా ఒక దగ్గర ఉంటే దాన్ని ప్రచారం చేసిన సందర్భం కూడా ఉంది. గౌరవ కౌశిక్ రెడ్డి గారు ఫొటో కూడ చూపించిన సందర్భం ఉంది. తప్పకుండా ఈ సంవత్సరం ఎక్కడా కూడా 40 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు తెప్పించాము. కాకపోతే ఎక్కడా కూడా ఇబ్బంది రాలేదు. ఎక్కడో ఓ చోట లేక షాప్ తెరువకముందు ఉన్న రైతులు ఉండడం తప్ప ఎక్కడా కూడా రైతులకు ఎరువుల ఇబ్బంది లేదు. మీరు చెప్పినటువంటి చెన్నూర్‌లో 21.02.2025 న 230 బస్తాల ఎరువు తీసుకువెళ్లారు, 22వ తారీఖున 230 బస్తాల ఎరువు, 23వ తారీఖున 450 బస్తాల ఎరువు తీసుకు వెళ్లారు. తప్పకుండా ఎరువులకు సంబంధించి కేంద్రప్రభుత్వం ఒక నెల మందగించినా కూడా మేము అడ్జెస్ట్ చేసి ఎక్కడైతే సర్‌ప్లస్ ఉందో ఆ జిల్లా నుండి తెల్లారేపాటికి ఆ ప్రాంతాలకు తరలించి రైతులను ఆదుకున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా సీడ్‌కు సంబంధించి పత్తిలో గానీ, మిగతా విత్తనాల విషయంలో కొన్ని కంపెనీలు మొరాయించినా గానీ

తెలంగాణ ప్రాంతంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. ఎట్టి పరిస్థితులలో కూడా తెలంగాణ రైతుకు విత్తనం ఇవ్వకుండా మీరు బయటి రాష్ట్రాలకు పంపిస్తే చూస్తు ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చి వ్యాపారం చేసుకునే విధంగా నియంత్రించడం మూలంగా ఎక్కడా కూడా కొరత రాలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పశుపోషణకు సంబంధించి ఒకరిద్దరు సభ్యులు మాట్లాడారు. దానికి సంబంధించి బర్డ్‌ఫ్లూకు ఏమేమి చర్యలు ఎంత తీసుకోవాలో తీసుకున్నాము. పక్క రాష్ట్రలలో ఉధృ తంగాఉన్న మాట వాస్తవం. మన బార్డర్‌లో కూడా ఎటాక్ అయిన మాట వాస్తవమే. వెంటనే ఆ డిపార్టుమెంట్ అప్రమత్తం చేశాము. యానిమల్ హస్బండరీకి సంబంధించి చర్యలు ఎంత వీలైతే అంత తీసుకొని ఈ ప్రభుత్వం వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన అన్ని అంశాలలో చిత్త శుద్ధితో పని చేసి రేపు రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే వ్యవసాయ రంగాలకు, అనుబంధ రంగాలకు అత్యధిక ప్రాధన్యత ఇచ్చిన రాష్ట్రంగా రైతాంగం సుఖసంతోషాలతో ఉండేవిధంగా ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- వ్యవసాయం మరియు అనుబంధ డిమాండ్స్‌కు సంబంధించి ఏమైనా ఒకటి రెండు విషయాలుంటే సభ్యులు అడగవల్సిందిగా కోరుతున్నాను.

7.30 రా. **శ్రీ పాడి కౌశిక్ రెడ్డి** :- అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు ఇంతకుముందు వీణవంక సొసైటీ గురించి మాట్లాడటం జరిగింది. నేను చెప్పిన సంఖ్య వందశాతం కరెక్ట్. ఆ సొసైటీలో 1070 మంది రైతులు రూ. 2,00,000/- లోపు ఋణమాఫీ తీసుకున్న లెక్క మీకు చెప్పడం జరిగింది. అందులో 495 మందికి రూ. 4,44,85,740/- ఋణమాఫీ అయింది. కాని వాళ్ల సంఖ్య 575 మంది, ఆ అమౌంట్ రూ. 5,83,05,713/- ఆ సొసైటీలో కాలేదు. దయచేసి ఒక్కసారి దానిమీద క్రాస్‌చెక్ చేసుకొని, క్లారిటీ ఇవ్వాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే జూపాక సొసైటీ విషయం కూడా నేను ప్రస్తావించడం జరిగింది. నేను చెప్పింది ఒక పేరు, మంత్రి గారు చెప్పింది మరో పేరు. అనుమాస రాజేందర్ గారు, వారికి రూ. 84,000/- ఋణమాఫీ కాలేదని చెప్పాడు. అది వందశాతం ఆయనకు ఋణమాఫీ కాలేదు. చెలుపూరు గ్రామానికి చెందిన శ్రీమతి విజయ లత. ఆమె కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్. వారికి రూ. 1,59,000/- లోన్ ఉంది. అది కూడా ఋణమాఫీ కాలేదు, దానిమీద కూడా క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే మేడ్చల్ నియోజకవర్గంలోని, ఘట్‌కేసర్ పిఏసి సెంటర్‌లో ఒక్కరికంటే, ఒక్కరికి కూడా ఋణమాఫీ కాలేదు. దానిపై కూడా ఒకసారి క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే ఇంతకు ముందు మంత్రి గారు ఎరువుల గురించి మాట్లాడారు. చెల్పూరు గ్రామంలో(ఫొటో చూపిస్తూ), ఇదిగోండి అధ్యక్షా. ఫొటో సాక్షిగా చూపిస్తున్నాను. షాపు కూడా తెరిచి ఉంది, అక్కడి క్యూని కూడా చూడవచ్చు. నేను చెబుతున్నది ఇది వాస్తవం, వాస్తవం, వాస్తవం. ఇదేది అబద్ధం కాదని తెలియజేస్తున్నాను. Sridevi, Veenavanka, w/o Ganeshకి వాళ్లకి పడలేదు. I am telling everything on record. 101శాతం వాళ్లకు పడలేదు. ఏదీ కూడా నేను అబద్ధం ఆడడం లేదు. నేను చెబుతున్నవి, పూర్తి వాస్తవాలు. ఏది కూడా అబద్ధం ఆడడం లేదు. దయచేసి నేను అడిగిన అంశాలపై మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్. నాగరాజు కె. :- దివంగత రాజశేఖర్ రెడ్డి గారు 2009లో మణికొండలో undevelopment land కింద 364 మంది లబ్ధిదారులకు 60 ఎకరాల్లో టెక్స్‌టైల్ పార్క్ ఇవ్వడం జరిగింది. ఈ 364 మంది లబ్ధిదారుల్లో 164 మందికి లోన్స్ వచ్చాయి, ఇంకా 200 మందికి లోన్స్ రాలేదు. అలాగే ఘర్-వాపసి కింద తీసుకువచ్చిన ఈ Textile Power Looms Cluster భారతదేశంలో మొట్టమొదటిది. కాబట్టి, వీరిని ఈసారైనా ఆదుకోవాలని కోరుతున్నాను. రూ. 8.00 కోట్లకు గానూ, రూ. 2.00 కోట్ల పెట్టుబడితో ఇప్పటికే కొంతమంది పారిశ్రామికవేత్తలు అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నారు. ప్రస్తుతం అక్కడ సుమారుగా 60 నుండి 70 యూనిట్స్ నడుస్తున్నాయి. వాటిలో రెండు వేల నుండి మూడు వేల మంది వరకు పని చేస్తున్నారు. గత ప్రభుత్వం కక్ష పూరితంగా వారిని పట్టించుకోలేదు. ఇప్పటికైనా

మంత్రివర్యులు దానిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (గవర్నమెంట్ విప్):- ధన్యవాదాలు అధ్యక్షా. ప్రాథమిక సొసైటీస్‌కి ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది. పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను పెట్టడం జరిగింది. దానిపై కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం జరిగింది. మనం వాళ్లకి వ్యతిరేకంగా ఏమీ అడగడం లేదు. ప్రభుత్వం తరపున న్యాయపరంగా కోర్టుకు అటెండ్ అయి, ప్రభుత్వ పరంగా పర్సన్ ఇన్‌ఛార్జీలను పెట్టి ప్యారలల్‌గా రైతులకు మేలు జరిగే విధంగా నిర్ణయం జరగాలని కోరుకుంటున్నాను. అవసరమనుకుంటే అమెండ్‌మెంట్ తీసుకువచ్చి ప్రాథమిక సొసైటీస్‌లో పర్సన్ ఇన్‌ఛార్జీలను ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- రైతుల ఋణమాఫీకి సంబంధించిన అంశంలో, మా ఉత్తర తెలంగాణలో గల్ఫ్‌కు వెళ్లేవారి సంఖ్య ఎక్కువ. పాస్ పుస్తకాలు తండ్రిపేరు మీద ఉంటే, ఇక్కడున్నటువంటి కొడుకు పేరుమీద తిరిగి రెన్యువల్ చేసినప్పుడు ఋణం ఇచ్చారు. భర్త గల్ఫ్‌లో ఉంటే, భార్య పేరు మీద బ్యాంకర్స్ లోన్ ఇచ్చిన వారిది సాంకేతికంగా పాస్ పుస్తకం ఒకరి పేరు మీద ఉంది, ఋణం మరొకరి పేరు మీద ఉందని రూ. 2,00,000/- లోపు ఉన్న ఋణం, ఋణమాఫీ కాలేదు. సిఎల్‌పి సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యుల దృష్టికి కూడా తీసుకొని వెళ్లడం జరిగింది. పెద్దలు శ్రీధర్ బాబు గారికి, పొన్నం ప్రభాకర్ గారికి, జీవన్ రెడ్డి గారికి కూడా చెప్పడం జరిగింది. ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కి వెళ్లిన వారి పేరు మీద పాస్ పుస్తకం ఉండి, తిరిగి వాళ్లు భార్య పేరుమీద గానీ, కొడుకు పేరు మీద గానీ, కోడలు పేరుమీద గానీ రెన్యువల్ చేసుకోవడం జరిగింది. అటువంటి వాళ్లు రుద్రంగి, ఆంధ్రబ్యాంక్ పరిధిలో ఎంతమంది ఉన్నారో పరిశీలించాలని నేను సంబంధిత బ్యాంక్ మేనేజర్‌కు తెలియజేయడం జరిగింది. వారి లిస్ట్‌ను నేను ప్రభుత్వానికి పంపడం జరిగింది. అలాగే ఉత్తర తెలంగాణలో ఇలా ఎంతమంది ఉన్నారో పరిశీలిస్తే చాలామందికి ఉపయోగం చేసినవాళ్లం అవుతాం. కాబట్టి, ఇలా కుటుంబ సభ్యుల పేరు మీద పాస్ పుస్తకం కలిగినవారికి ఋణమాఫీ చేసినట్లయితే వారికి ఎంతో మేలు చేసినవాళ్లం అవుతాం. కాబట్టి, ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు :- గౌరవనీయులు తుమ్మల నాగేశ్వర రావు గారు చాలా అనుభవజ్ఞులు. ఈ సభలోనే I think he is the most senior person. ఆయిల్‌పామ్ విషయంలో మంత్రిగారు చెప్పినటువంటి దానికి నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఆయిల్‌పామ్ మీద కొంత ఫోకస్ తగ్గింది. మీరు ప్రయత్నం చేస్తున్నారు. కానీ, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఫోకస్ తగ్గింది. ఇప్పుడు నా జిల్లాలోనే వేలాది ఆయిల్‌పామ్ మొక్కలు నర్సరీలో ఉన్నాయి. పెట్టే రైతులు లేరు. There is no drive from the Collector or Agriculture or Horticulture Department. నేను మీకు ఇచ్చే సూచన ఏమంటే, నిజానికి ఇది మంచి పంట. ఇది వేయాల్సిన అవసరం ఉంది. రైతులకు మేలు జరుగుతుంది. ఆక్సిజన్ పెరుగుతుంది, పొల్యూషన్ తగ్గుతుంది. మీరు చెప్పినవన్నీ నిజం. అయితే మొక్కలు ఉండి పెట్టలేని పరిస్థితి. మీరు గానీ, మీ సెక్రటరీ గానీ, మీ కమీషనర్ గానీ ప్రతి నెల ఒక వీడియో కాన్ఫరెన్స్ పెట్టి, కలెక్టర్లతో, వ్యవసాయ అధికారులతో రెవ్యూ చేసి monthly progress తీసుకోవడం వల్ల ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి, మన రైతులకు మేలు చేసినవాళ్లం అవుతాం. Monthly Progress Card లాగా పెట్టి పర్టికులర్ డేట్ నాడు రెవ్యూ చేయాలనేది నా సూచన.

ఋణమాఫీ విషయంలో గత ప్రభుత్వం అని మంత్రిగారు మమ్మల్ని అన్నారు, నేను అందులోకి పోను. మీరు కూడా వడ్డీలు కట్టించారు, డిసెంబర్ 7, డేట్‌తోనే మీరు ఋణమాఫీ చేశారు. మీరు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో చేస్తే, 6 నెలల కాలానికి రైతులు వడ్డీ కట్టుకుంటూనే ఋణమాఫీ జరిగింది. ఇప్పుడు ఆది శ్రీనివాస్ గారు కూడా చెప్పారు ఋణమాఫీ కాలేదని. కాబట్టి, రూ. 2,00,000/-లోపు ఋణమాఫీ కానివారు ఉన్నారు. రూ. 2,00,000/- పైన కూడా ఋణమాఫీ కానటువంటి వారు ఉన్నారు. ముఖ్యమంత్రి గారి మాట నమ్మి కొంతమంది ఆ పైన ఉన్న డబ్బులు కట్టారు. ఎప్పటిలోగా ఈ ఋణమాఫీని పూర్తి చేస్తారు? సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

పంట నష్టపరిహారం అందరికీ ఇచ్చామన్నారు. యాసంగి పంటలో నా నియోజకవర్గంలోనే వడగండ్ల వాన పడి వందలాది

ఎకరాల్లో పంటనష్టం జరిగింది. రెండు, మూడుసార్లు డిపార్ట్‌మెంట్‌కి లెటర్ కూడా వ్రాశాను. Input subsidy ఒక్క ఫస్ట్ ఫేజ్‌కి ఇచ్చారు, తరువాత ఇవ్వలేదు. దయచేసి ఆ Input subsidy ఇప్పించాలని కోరుతున్నాను. సిద్ధిపేటనే కాదు, రాష్ట్రమంతా ఇవ్వాలని కోరుతున్నాను.

పంటల బీమా విషయంలో రైతులు కొంత కట్టాలన్నారు. లాస్ట్ బడ్జెట్‌లో వందశాతం రాష్ట్ర ప్రభుత్వమే అని అన్నారు. ఇప్పటికీ మూడు పంటలు పోయినాయి. వీలైతే దయచేసి అది మొత్తం ప్రభుత్వమే కట్టేవిధంగా ప్రయత్నం చేయాలి. నా నియోజకవర్గంలో ప్రత్యమ్నాయ పంటలు వేయాలి. రెండుసార్లు వరి వేయడం ద్వారా ఇబ్బంది వస్తుందని రైతులపై ఫోకస్ చేస్తే 11,000 ఎకరాల్లో సన్‌ఫ్లవర్ వేశారు. సన్‌ఫ్లవర్‌లో ఏమౌతుందంటే, 9, 10 క్వింటాళ్ల పంట పండుతోంది. ప్రభుత్వం 6 క్వింటాళ్లే కొంటామని నిబంధన పెట్టింది. మిగిలిన 4 క్వింటాళ్లు బయట ఎక్కడ అమ్ముకోవాలి? మా జిల్లాకు అవసరమైన కోటా, గౌరవనీయులు పొన్నం ప్రభాకర్ గారి నియోజకవర్గంలో కూడా సన్‌ఫ్లవర్ ఉంది. మా సిద్ధిపేట జిల్లాకు అవసరమైన కోటా 6,500 మెట్రిక్ టన్నులు. అంటే, అంత పంట పండింది. కానీ, అలొకేషన్ 1300 మెట్రిక్ టన్నులే ఇచ్చారు. ఇప్పుడు నిన్నటినుండి కొనడం ఆపేశారు. మీ జిల్లా కోటా అయిపోయిందని అంటున్నారు. అయిపోవడం ఏముంటుంది? అది కేంద్ర ప్రభుత్వం ఇవ్వవచ్చు, మిగతాది రాష్ట్ర ప్రభుత్వం నుండి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కొనడం జరిగింది. నారాయణఖేడ్, కామారెడ్డి, సంగారెడ్డి ప్రాంతాల్లో జొన్నలు పండితే జొన్నలు కొనడం కూడా ప్రారంభించలేదు. సన్‌ఫ్లవర్‌లో కూడా ఇబ్బంది ఉంది.

7.40 రా. అధ్యక్షా, సన్‌ఫ్లవర్‌లో కూడా ఇబ్బంది ఉంది. పండిన పంట ఎంతుంటే అంత కొనాలి గానీ, ఆరు క్వింటాళ్ళనే కొంటామనడం కరెక్టు కాదు. మంత్రిగారు రైతుల కష్టాలను తెలిసిన మనిషి, రైతు కనుక మొత్తం సన్‌ఫ్లవర్, జొన్నలు, కందులు మిగిలిపోయినవన్నీ కొనే విధంగా తగిన ఆదేశాలివ్వాలని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, నేను, రైతు రుణమాఫీ కాబడింది.., సాంకేతికపరంగా ఇబ్బంది ఉన్నటువంటి గల్ఫ్‌కు సంబంధించిన సమస్యను చెప్పడం జరిగింది. ఈ సభలో, ఇప్పుడే హరీష్‌రావు గారు అవాస్తవాలు చెప్పడమూ..., అబద్ధమాడడమూ..., నిజంగా మేమంటాం, అబద్ధాలు ఆడడంలో హరీష్‌రావుగారు దిట్ట అని అనేక సందర్భాలలో అన్నాం... దానికి నిదర్శనం ఇప్పుడే, 5 నిమిషాల ముందే... ఒక్క నిమిషం, హరీష్‌రావు గారూ, నేను ఈ సభలో...

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) అబద్ధమనొద్దు మీరు, అది తప్పు.

శ్రీ ఆది శ్రీనివాస్:- అది అవాస్తవం. నేనేమన్నాను అధ్యక్షా, హరీష్‌రావు గారు మళ్ళీ అబద్ధం అనకు అంటున్నారు. అది అబద్ధం కదా. నేనేమన్నానంటే రైతు రుణమాఫీ చేసినాం. కానీ, టెక్నికల్‌గా... ఒక రైతు పాస్ పుస్తకంతో రుణము పొందిండు. కానీ, ఆ రైతు దుబాయిలోనో, గల్ఫ్ దేశాలలోకి ఇతర ఉపాధి నిమిత్తం వెళ్ళినటువంటి వాళ్ళకు రెన్యువల్ చేసుకున్నప్పుడు, ఇక్కడ భార్యనో, కొడుకో, కోడలి పేరు మీదో రుణమివ్వడం వల్ల ఇక్కడ రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వానికి వచ్చే నివేదికలో వాళ్ళు పంపకపోవడం వల్ల, ఉత్తర తెలంగాణలో గల్ఫ్‌కు సంబంధించిన వారి కుటుంబాలకు సంబంధించి ఆగిపోయి ఉన్నాయి. వాళ్ళను కూడా రైతులుగా చూసి, సాంకేతికంగా ఇబ్బంది ఉంది, అయినా పెద్ద మనసు చేసుకుని ప్రభుత్వం ఇవ్వాలనిచెప్పి మేము సీఎల్పీ మీటింగులో అన్నామని చెప్పినమాట చెప్తూ, సభ ద్వారా కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నాం. వ్యవసాయ శాఖామాత్యులకు. నేను రుణమాఫీ కాలేదని ఎక్కడ అన్నాను అధ్యక్షా. రైతు రుణమాఫీ అయ్యింది. కానీ, సాంకేతికంగా..., బ్యాంకర్ల తప్పిదమది. బ్యాంకర్ల తప్పిదంగా ఉంది కాబట్టి, ఈరోజు దానిని సరిచేసి ఆ రైతులకు ఉపయోగపడే విధంగా నిర్ణయం తీసుకోమని నేనంటే, రైతు రుణమాఫీ కాలేదని నేను అన్నట్టుగా వారు ఈ సభలో చిత్రీకరిస్తే ఎట్లా అధ్యక్షా? వారి మాటలని రికార్డుల నుంచి తొలగించవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నేను రుణమాఫీ అయ్యిందనే అన్నా. సాంకేతికంగా ఇబ్బంది ఉన్నవారిని గుర్తించమంటున్నా.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) మీ నియోజకవర్గంలో వంద శాతం రుణమాఫీ అయ్యిందా?

శ్రీ ఆది శ్రీనివాస్:- రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తిగా అయ్యింది. నేను నా నియోజకవర్గం గురించి

అంటున్నా, రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తయ్యింది అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) రాష్ట్రమంతా కూడా అయ్యిందా?

శ్రీ ఆది శ్రీనివాస్:- మీ నియోజకవర్గం, నా నియోజకవర్గం, రాష్ట్రమంతా కూడా అయ్యింది. రెండు లక్షలకు పైనున్నటువంటి వారికి కూడా ఇవ్వాలని మీరంటున్నారు. మేము కూడా మా గౌరవ ముఖ్యమంత్రి గారిని చెప్పినం. రెండు లక్షలకు పైనున్నటువంటి వారికి కూడా ఇవ్వాలని కోరినం. ఇవాళ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్యక్షా, అప్పులకుప్ప రాష్ట్రంగా వాళ్ళు మార్చిపోయారు. అదీ పరిస్థితి. వాళ్లు పావలా వంతున చేశారు, మేము ఏకకాలంలో రుణ మాఫీ చేశాం అధ్యక్షా. మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతును రుణ విముక్తి చేసిన్రు. నూతనంగా రుణాన్ని ఇప్పించాం అధ్యక్షా, మేము. మీలాగా మేము పావులా వంతున ఇయ్యలేము. రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చినాం. 20 లక్షల కుటుంబాలకు ఇచ్చినాం. ఎన్నికల ముందు ఏదైతే మాట ఇచ్చినమో, ఆ మాటకు కట్టుబడి ఉన్నాము. వాళ్ళు, వరి వేస్తే ఉరి అన్నారు, వ్యవసాయం దండుగ అన్నారు. ఇవన్నీ మళ్ళీ చెప్పుకుంటూ పోతే... కాబట్టి, దయచేసి నేను అనని మాట అన్నట్లుగా చిత్రీకరించడం కరెక్టు కాదు. ఆ విషయంలో నేను చెప్తున్నాను. అబద్ధాలను, అవాస్తవాలను చిత్రీకరించే విధంగా వారు మాట్లాడడం సరికాదు.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ ఆది శ్రీనివాస్ గారితో..., నేను రెండే విషయాలు సూటిగా..., ఎక్కువ టైమ్ తీసుకోను సార్. నా నియోజకవర్గంలో రెండు లక్షల లోపు 11 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదు. వివరాలు కావాలంటే, రేపు Monday రోజు వచ్చినప్పుడు మీకిస్తా. ఇట్లా, రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల లోపున్న వాళ్ళకి కాలేదు. రెండు లక్షలకు పైన ఉన్న వాళ్ళవి కూడా ముఖ్యమంత్రి గారు కట్టండి అనంటే, రైతులు బ్యాంకులకు పోయి కట్టి వచ్చారు. అవి ఎప్పటిలోగా చేస్తారని మంత్రిగారిని అడిగాను. వారు సమాధానం చెప్తారు.

రెండవది, గౌరవనీయులు ఆది శ్రీనివాస్ గారు, వంద శాతం రుణమాఫీ తన నియోజకవర్గంలో అయిపోయింది అంటున్నారు. వారే, ఒక నిమిషం క్రిందట లేచి, గల్ఫ్ పోయిన టువంటి వాళ్ళకు టెక్నికల్ రీజన్స్ వల్ల రుణమాఫీ కాలేదు, వాళ్ళకి చేయండి అని అన్నారు. Nothing but, కాలేదన్నట్టే కదా! కారణాలు ఏదైనా, అది గల్ఫా, ఇంకోటా, ఇంకోటా... రెండు లక్షల లోపు చాలామందికి రుణమాఫీ కాలేదు. ఈరోజు వేములవాడ నియోజకవర్గంలో కూడా రెండు లక్షల లోపు రుణ మాఫీ కానటువంటి రైతులు వేలాదిమంది ఉన్నారు. వారి మాట లిన్నారు, నా మాటలిన్నారు. వేములవాడ ప్రజలు కూడా.. రుణ మాఫీ కాని వాళ్ళ లిస్ట్ కూడా రేపు తెచ్చిస్తా, అధ్యక్షా. థ్యాంక్యూ.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- థ్యాంక్యూ అధ్యక్షా. గౌరవ మంత్రిగారిని నేను సూటిగా రెండే ప్రశ్నలు అడగదలచుకున్నాను.

అందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందని వారు చెప్పినటువంటి అంశం చాలా సత్యదూరము. ఎందు కంటే, నా నియోజకవర్గంలోని సోన్ అనే గ్రామం, అది మండల హెడ్‌క్వార్టర్స్. వారికి కావాలంటే రేపు వెరిఫికేషన్ చేసుకోమ నండి. ఒకే బ్యాంకులో 289 మంది రైతులకి అక్కడ రుణమాఫీ జరగలేదు అని నేను గతంలో కూడా వారి నోటీసుకి తీసుకె ళ్ళాను. మరొక్కసారి కూడా చెప్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా మక్కలు.., ఈ రాష్ట్రంలో ఓపెన్ మార్కె ట్‌లో మక్కలు రూ. 1800లకు మాత్రమే అమ్ముడుపోతున్న సందర్భంగా, మనం రూ. 2200ల కొనుగోలు ప్రైస్‌ని వాళ్ళకి ఆల్‌రెడీ ఇచ్చాము. మరి, మక్కల కొనుగోలు ఎందుకు మొద లుపెడతలేరు? ఎప్పటికల్లా కొనుగోలు కేంద్రాలు మొదలుపెడ తారో చెప్పాలని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను. ఇ ప్పుడు రైతులకు పంట చేతికి వచ్చి, ఓపెన్ మార్కెట్లో రూ.1800లకి అమ్ముకోలేక, ప్రభుత్వం ఎప్పుడు మార్కెట్ ఓపెన్ చేస్తుందో అని వాళ్ళు ఎదురు చూస్తున్నటువంటి సందర్భం.

అదేవిధంగా సోయా విషయంలో కూడా వారు ఇంతే కొంటామనిచెప్పి కొనుగోలుని నియంత్రణ చేయడం వల్ల కూడా చాలా నష్టం జరుగుతోంది. అన్నిటికన్నా నిన్న పడినటువంటి వడగండ్ల వాన వలన పంట నష్టం జరిగిందని వారు చెప్తున్నారు. వాస్తవంగా సాగునీరు ఇవ్వలేక 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లుగా మీ లెక్కల్లో కూడా ఉన్నాయి కదా! మరి వాళ్ళంద రికీ కూడా పంట నష్టపరిహారం గురించి ఆలోచన చేస్తున్నారా?

రైతులు కష్టపడి పంట వేసుకుంటే, నిన్న పడిన వడగండ్ల వాన వల్ల జరిగిన నష్టం విషయంలో ఎవాల్యుయేషన్ అయినా మొదలు పెట్టారా? మరి ఎప్పటి లోపల పంట నష్టం గురించి ఆలోచన చేస్తారని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, మొన్న కూడా 40 రోజులపాటు మోటార్లు పాడైపోయి నీరు ఇవ్వలేక దాదాపు 10 వేల ఎకరాల భూముల్లోని పంట ఎండిపోయి నష్టం కలగడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, వాటన్నింటికీ కూడా ఎవాల్యుయేషన్ చేసి, వాళ్ళందరికీ కూడా పంట నష్టం కింద పరిహారం ఇస్తారా? అని అడుగుతున్నాను. థ్యాంక్యూ అధ్యక్షా.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, రెండు పాయింట్స్ అధ్యక్షా. ఒకటి, పంటల ధరల నిర్ణాయక కమిషన్ అనేది, ఏ పంట? ఏ ధర? ఉండాలని నిర్ణయించేది. కర్ణాటకలో ఉంది, ఆంధ్రప్రదేశ్‌లో ఉంది, కేరళలో ఉంది. మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేసి మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ ద్వారా కొనుగోలు చేస్తే బాగుంటుందనేది సూచన. ప్రక్క రాష్ట్రాలలో ఉంది కాబట్టి, దానిపైన మంత్రిగారిని చెప్పాలని కోరుతున్నాను.

ఇంకోటి, మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్. అంటే, మార్కెట్ జోక్యం. ధరలు అటూ ఇటూ ఉన్నప్పుడు దాన్ని బ్యాలెన్స్ చేయడానికి ఒక నిధి. సరే, రూ.5000 కోట్లు అని అడిగినా, వెయ్యో రెండువేల కోట్లో పెడితే, అవసరమైనప్పుడు పంటల ధరలు లేనప్పుడు, ప్రభుత్వం కొని స్టోర్ చేసుకొని, ఆ విధంగా దానిని బ్యాలెన్స్ చేసుకోవడానికి ఉపయోగముంటుంది. అదేమైనా ఆలోచన ఉందా?

ఇక మూడవదేమంటే, ఫైనల్‌గా, కౌలు రైతులకు సంబంధించి చెప్పారు. కొంచెం క్లారిటీగా, కౌలు రైతులకు కూడా రైతుబీమా, రైతుభరోసా ఉందా? లేదా? ఈ మూడింటి మీద క్లారిటీ అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, కౌశిక్‌రెడ్డి గారు కొన్ని ఫిగర్స్ చెప్పారు. నా దగ్గర ఉన్నటువంటి ఫిగర్స్‌ను వారికి కూడా పంపిస్తాను. చెక్ చేసుకోండి. If, there is any difference we can set right. నాకు తెలిసి మా వాళ్ళు ఇచ్చినవి, రైతు భరోసాకు సంబంధించి రుణమాఫీకి సంబంధించినటువంటి డీటెయిల్స్, వీణవంక మరియు జూపాక సొసైటీలకి సంబంధించి నా దగ్గరున్నటువంటి వివరాలకూ, మీ వివరాలకూ తేడా ఉంది. ఆ కారణమేమిటో, మీకు డీటెయిల్స్ పంపిస్తా, మీరు చెక్ చేసుకోండి.

అదేవిధంగా, హరీష్ గారు పామాయిల్ మీద...., నేనందుకనే కలెక్టర్ల మీద, సెక్రటరీల మీదా.... తాత్కాలికంగా ఉండేవాళ్ళు... మనం శాశ్వతంగా ఉండాలనుకునేవాళ్ళం. మీ ప్రయత్నం ఎక్కువుండాలి. అంటే, మన ప్రయత్నం ఎక్కువుండాలి. మనం చెప్తే రైతులు నమ్ముతారు తప్పితే, తాత్కాలికంగా కలెక్టరు చెప్తేనో, సెక్రటరీ చెప్తేనో లేకపోతే డిపార్ట్‌మెంట్ చెప్తేనో అంత మూవ్‌మెంట్ రాదు. మీకు కూడా అనుభవం ఉంది. ఎవరైతే ప్రయత్నం చేశారో అక్కడ ప్లాంటేషన్ జరిగింది. తప్పకుండా, ఇప్పుడు 20,870 ఉంది. కాబట్టి, ఈ సంవత్సరం నుంచి మీకు ప్లాంటేషన్ బాగా జరుగుతుంది. రేపట్నుంచే మీరందరూ ప్రయత్నం చేయండి. తప్పకుండా, ప్రతి సంవత్సరం 2 లక్షల ఎకరాలకు తగ్గకుండా ఈ తెలంగాణలో వస్తుంది. నాలుగైదు సంవత్సరాలలోనే 10 లక్షల ఎకరాలకు దాటి వెళ్తామనిచెప్పి కూడా గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

సన్‌ఫ్లవర్‌కి సంబంధించి ఇప్పటికి సుమారు రూ.9 కోట్లు పెట్టి కొన్నాం అధ్యక్షా. ఇంకా ఎక్కడున్నా సరే, మద్దతు ధరకు అన్ని పంటలూ, ఇప్పుడు మహేష్ చెప్పినటువంటి మొక్కజొన్నలు గానీ, జొన్నలు గానీ, ఇప్పటి వరకు ఈ సంవత్సరంలో ఏ పంటను కూడా వదిలి పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం మాకు ఎక్కువ పరిమాణం ఇవ్వకపోయినా, రెండు మూడుసార్లు ఆ మంత్రిగారికి విజ్ఞప్తి చేసి, ఒకసారి సోయాకు కేంద్ర మంత్రి ఇచ్చారు. ఇంకా మన దగ్గర మిగిలిపోయింది. అయినా సరే, మేము కొనుగోలు చేశాం. రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తుందని కూడా తెలుసు. అయినా రైతులని ఆదుకోవాలని చెప్పి, ఎం.ఎస్.పి.కి తక్కువ ఉన్నప్పుడు కూడా అన్ని పంటలని కొనుగోలు చేసినటువంటి సంవత్సరం గత సంవత్సరమని గౌరవ సభ్యులకి మనవి చేస్తున్నాను. ఇప్పుడు పండేటువంటి అన్ని పంటలని కూడా మద్దతు ధరకి కొనుగోలు చేస్తామని గౌరవ సభ్యులకి మనవి చేస్తున్నాను.

7.50 రా. మక్కలే కాదు, కందులే కాదు ఏ పంట చేతికి వచ్చినా, రైతులమ్మే పంటలన్నింటినీ కూడా మద్దతు ధరకే కొనుగోలు చేస్తామనిచెప్పి అదిలాబాద్, నిజామాబాద్‌లో.. మాకు మీరు చెబితే.....

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:-జుక్కల్ నియోజకవర్గం గురించి...(మైక్ లేకుండా)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- జుక్కల్ నియోజకవర్గంలో కంప్లీట్ అయిపోయిన తరువాత లాస్ట్ డే ఒకే ఒక రోజు మార్కెట్‌కి 8 వేల క్వింటాల్స్ వచ్చినాయి. ఒకే రోజు, ఒకే రాత్రికి.. అంటే.. రైతులు తెచ్చారని మనమెలా నమ్మాలి? నేను కేంద్ర మంత్రిని అడిగితే ఆయన కూడా అదే నన్ను క్వశ్చన్ చేశారు. రైతులు తెచ్చుకుంటే రోజుకు కొంత తెస్తారుగానీ ఒకే ఒక్క రోజులో 8 వేల క్వింటాలు ఎలా తెస్తారు మంత్రిగారు, it is not correct అని చెప్పి మాకు excess permission కూడా ఇవ్వలేదు. అయినా సరే మేము కొనుగోలు చేశాం. అక్కడ పెట్టాం. మీకు తెలుసు MSP కి మార్కెట్ రేటుకి ఎంత difference వస్తుందో ఆ లాస్ అంతా కూడా రాష్ట్రప్రభుత్వమే భరించే పరిస్థితి వస్తుంది కాబట్టి, దయచేసి అన్ని పంటల్ని, అందరు రైతులను ఆదుకోవడం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాం.

సాంబశివరావుగారు అడిగినటువంటి కౌలు రైతులకి సంబంధించి.. తెలంగాణలో ఉన్న చట్టానికి, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చట్టానికి తేడా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రైతు కౌలుకిస్తే, నేను కౌలుకిచ్చానని రాసివ్వగలుగుతాడు. తెలంగాణలో ఆ ప్రకారం లేదు. ఇక్కడ కౌలుదారీ చట్టం గతంలో ఉండబట్టి, నేను రాసిస్తే భూమే పోతుందనే ఉద్దేశ్యంతోటి ఆసామి రాసివట్లేదు. అందుకనే ఎవరైతే కౌలు రైతులు భూములు లేకుండా కౌలు చేసుకుంటారో, ఆ కుటుంబానికి ఆత్మీయ భరోసా క్రింద రూ.12 వేలు ఇవ్వాలని చెప్పి ఒక పథకాన్ని ఏర్పాటు చేశాం. పంట పండించినటువంటి రైతుకు బోనస్ డైరెక్టుగా ఇస్తే పండించినటువంటి కౌలు రైతుకే అందుతుందని సన్నరకాలకు ఇచ్చాం. వీలైతే భవిష్యత్తులో మీ అందరి అనుమతి ఉండి, ఈ రాష్ట్రంలో తప్పకుండా మనకవసరమైన పంటలకు ఏదైతే పండిస్తున్నారో, వాటికే బోనస్ ఇచ్చి, పప్పు దినుసులు కావచ్చు, నూలు గింజెలు కావచ్చు, సమాజానికవసరమైన పంటలు, చిరు ధాన్యాలు కావచ్చు, ఏదైతే డిమాండ్ ఉండి, ప్రజలకు అవసరమైన పంటలేవైనా ఉంటే మీ అందరి ఆమోదంతోటి, భవిష్యత్తులో ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసి, తప్పకుండా ఈ కౌలు రైతులకు ఆ బోనస్ నేరుగా వచ్చేట్లుగా నా ప్రయత్నం కొనసాగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి.హరీష్ రావు:- ఋణ మాఫీది చెప్పలేదు సార్.. (మైక్ లేకుండా)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఋణ మాఫీకి సంబంధించి మీ దగ్గర, వీళ్ళ దగ్గర confusion ఉంది కానీ, నా దగ్గర confusion లేదు, ప్రభుత్వానికి అంతకంటే లేదు. చెప్పదలచుకుందేమిటంటే ఖాతాలు వేరు, కుటుంబాలు వేరు, మీరనుకునే వ్యవహారం వేరు, మేము చెప్పే వ్యవహారం వేరు.

(అంతరాయం)

కాబట్టి, దయచేసి గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నా, మూడు నెలలు టైం ఇచ్చి, ఇంటింటికి AEOలను పంపించా, ఫ్యామిలీ గ్రూప్ కావాలా, మీ ఆధార్ తప్పుంది, మీ పేరు తప్పుంది, మీ ఉచ్చారణ తప్పుంది, బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పుంది కాబట్టి దయచేసి చెక్ చేయండని చెప్పి బ్యాంకులు set right చేయాల్సినవన్నీ బ్యాంక్‌కు పంపించాం. మేము చేయగలిగినవన్నీ మేము చేశాం. ఇంటింటికీ తిరిగినా దొరకనటువంటి వాళ్ళున్నారు. కాబట్టి, మూడు నెలలు ప్రయత్నం చేసీ, చేసీ 3,25,000 మంది మా ఖాతాలోకి వచ్చారు. మేము దానికి 3,600 కోట్లు వాళ్ళకి పే చేయడం జరిగింది. మీకిప్పుడు ప్రత్యేకంగా చెప్పదలచుకుందేమిటంటే, ప్రభుత్వ నిర్ణయం రెండు లక్షల వరకూ ఉన్న ఋణ మాఫీ..

శ్రీ టి.హరీష్ రావు:- పైనే సార్..(మైక్ లేకుండా)

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- రెండు లక్షల పైన లేదు. రెండు లక్షల వరకు... ప్రభుత్వ నిర్ణయం చెబుతున్నా, రెండు లక్షల వరకూ.. కుటుంబానికి రెండు లక్షల లోపున్నటువంటి కుటుంబాలు, 25 లక్షలు మా దగ్గర చేరినాయి. వాటికి ముందుగానే 20,616 కోట్లు జమ చేయడం జరిగిందని చెప్పి గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాం. మీరు confuse కావద్దు, ప్రజలను confuse చేయద్దు.

(అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు:- పంట నష్టం పై అధ్యక్షా...ప్రొటెస్ట్ చేస్తాం సార్...ప్రొటెస్ట్ చేసే అవకాశమివ్వండి. Protest is our right. (మైక్ లేకుండా)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్, ప్లీజ్..

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- పంట నష్టం...గత సంవత్సరంలో..గత ఐదు సంవత్సరాలు చూడండి, నేను కూడా కొద్దిరోజులు వాళ్ళతోని సావాసం చేసిన మాట వాస్తవం. గత ఐదారు సంవత్సరాలలో పంట నష్టం ఇవ్వలేదు, ఈ సంవత్సరం మాత్రం అన్ని పంటలకీ మా దగ్గరకు వచ్చిన లెక్కప్రకారం ఇచ్చాం, ఇంకేదైనా ఉంటే ఇప్పుడు జరిగిన పంట నష్టంపై మహేశ్వర్ రెడ్డిగారడిగినట్లుగా, నిన్న మొన్న జరిగిన నష్టాన్ని కూడా అసెస్‌మెంట్ చేయమని అధికార్లను ఉదయాన్నే పంపించాం. ఎంత వస్తే అంత పది వేల రూపాయల చొప్పున ఇస్తాం. భవిష్యత్తులో ఇన్సూరెన్స్ క్రియేట్ చేసి హరీష్‌గారు చెప్పినట్లుగా భగవంతుడు కనికరిస్తే ప్రీమియం మొత్తం కూడా ప్రభుత్వమే భరించి పంటల బీమాను అమలు చేస్తామని చెప్పి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కట్ మోషన్స్‌ను withdraw చేసుకొని డిమాండ్స్‌ను పాస్ చేయమని గౌరవ సభ్యులను ప్రార్థిస్తున్నాను.

(ప్రొటెస్ట్ చేస్తామంటూ పలువురు బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

MR. SPEAKER:- I request the Minister for Transport and BC Welfare on behalf of the Chief Minister to give reply.

(అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు:- ఒక్క నిమిషం.. విత్‌డ్రా చేసుకుంటామో లేదో చెప్పాలి కదా అధ్యక్షా..One minute.. గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రివర్యులకు..One minute, protest is our right Sir...కావాలంటే ఎల్.ఎ.మినిస్టర్‌గారిని అడగండి సార్, రూల్ పొజిషన్ సార్..రూల్ సార్..(మైక్ లేకుండా)

(ఈ సందర్భంలో సభ్యులు టి. హరీష్‌రావు గారికి మైక్ ఇవ్వబడింది)

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు రెండు లక్షల రూపాయల పైన రైతు ఋణమాఫీ చేయము అని ఈరోజు మాట తప్పారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

ముఖ్యమంత్రిగారేమో..

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- ప్రభుత్వ నిర్ణయం కుటుంబానికి రెండు లక్షల వరకు ఋణ మాఫీ మాట నిలబెట్టుకొని, రెండు లక్షల లోపు ఉన్నటువంటి రైతులకు చేయటం జరిగింది.

(ప్రధాన పతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు:- ప్రొటెస్ట్ సార్..(మైక్ లేకుండా)

(ఈ సందర్భంలో సభ్యులు టి. హరీష్‌రావు గారికి మైక్ ఇవ్వబడింది)

ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు రెండు లక్షల పైన ఉన్నవారు బ్యాంకులల్లో డబ్బులు కట్టండి, మీకు కూడా ఋణ మాఫీ చేస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు చెప్పారు. వారి మాట నమ్మి రెండు లక్షల పైన ఉన్న రైతులందరూ కూడా డబ్బులు కట్టారు, వాళ్ళ ఋణ మాఫీ జరగలేదు, రెండు లక్షల లోపు ఉన్నటువంటి వాళ్ళకు కూడా లక్షలాది మందికి రాష్ట్ర వ్యాప్తంగా ఋణ మాఫీ జరగలేదు, మంత్రిగారేమో ఋణ మాఫీ అయిపోయిందని వారు ప్రకటించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, బీఆర్ఎస్ పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాం.

(ఈ సందర్భంలో ఆ సమయానికి సభలో ఉన్న బీఆర్ఎస్ సభ్యులందరూ వాకౌట్ చేశారు)

MR. SPEAKER:- I request the Minister for Transport and BC Welfare on behalf of the Chief Minister to give reply to the Demands for Grant – Labour and Employment.

I request the Minister for Transport and BC Welfare to give reply to the Demands for Grant – Transport Administration. Please...

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- రెండు ప్రధానమైనటువంటి శాఖలు. ఒకటేమో కార్మిక సంక్షేమం, మరొకటి రవాణా శాఖకు సంబంధించి, దాని మీద 13,14 మంది వక్తలు గౌరవ సభ్యులు మాట్లాడిన దాని మీద ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలపై చెప్పే అంశానికి సంబంధించి కొంత సానుకూలమైన సమయానిచ్చి, గౌరవ

సభ్యులకు తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాలపై వివరించే అవకాశమివ్వవలసిందిగా కోరుతున్నాను.

ఈరోజు కార్మిక ఉపాధి శాఖకు సంబంధించి 6 HODల ద్వారా మరియు ఇండస్ట్రియల్ లేబర్ కోర్టుల ద్వారా ఈరోజు ఇచ్చిన బడ్జెట్‌కు సంబంధించిన వాటి మీద కొన్ని కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతోంది. ముఖ్యంగా, ఈ కార్మిక శాఖకు సంబంధించి మూడు రకాల సంక్షేమ పథకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఒకటి, ఈ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది. ఒకటి, తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు, రెండు, తెలంగాణ కార్మికుల సంక్షేమ బోర్డు, మూడు, అసంఘటిత రంగ కార్మికుల కోసం తెలంగాణ సామాజిక భద్రతా బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది.

అదే విధంగా, తెలంగాణకు సంబంధించి ఇప్పటివరకూ 2.32 లక్షల మంది బోర్డులో నమోదు చేసుకున్నారు. ప్రమాదవశాత్తు మరణం, అంగ వైకల్యం, ప్రసూతి, కార్మిక అంత్యక్రియల ఖర్చు, ఆసుపత్రిలో చేరడం, వివాహ కానుక, మొదలైన వివిధ పథకాలలో 85,894 మంది లబ్దిదారులకు రూ.381.13 కోట్లు పంపిణీ చేయబడ్డాయి.

న్యాక్ సర్టిఫికేట్ మరియు నిర్మాణ పరిశ్రమ అభివృద్ధి మండల్ల ద్వారా నిర్మాణ కార్మికులు 1,33,042 మంది పిల్లలకు మెయిటెనెన్స్ విషయంలో అందించబడింది, మరియు రూ.142.40 కోట్లు ఖర్చు చేయబడింది. CSC e-Governance Services India Limited ద్వారా 9,38,640 మంది నిర్మాణ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. మొత్తం రూ.373.11 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

తెలంగాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా కూడా కర్మాగారాలు, మోటర్ రవాణా సంస్థలు మరియు దుకాణాలు మరియు సంస్థలో పని చేసే కార్మికుల ప్రయోజనం కోసం ఈ బోర్డు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. ఈ కాలమ్‌లో 152 మంది లబ్దిదారులకు వివిధ పథకాలలో స్కాలర్‌షిప్‌లు కావచ్చు, ఇతరత్రా వైద్యం కొరకు, అత్యవసర ఆర్థిక సహాయం క్రింద, 9.89 లక్షల రూపాయలు పంపిణీ చేయబడింది.

అదే విధంగా, సామాజిక భద్రతా బోర్డు ద్వారా అసంఘటిత కార్మికుల పథకాలకు సంబంధించి 44.85 లక్షల మంది అసంఘటిత కార్మికుల కోసం eShram జాతీయ డేటాబేస్ పోర్టల్ ద్వారా నమోదు చేయబడ్డాయి.

8.00 రా. ప్రస్తుతం ఈ పోర్టల్స్ నమోదు చేసుకున్న వారికి రెండు లక్షల ప్రమాద బీమా పథకం అమలు చేయబడుతుంది. ప్రభుత్వం చేపట్టిన నూతన కార్యక్రమాలలో రవాణా డ్రైవర్లు, మరియు నాన్ ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్లు, హోంగార్డులు వర్కింగ్ జర్నలిస్టులకు ఐదులక్షల రూపాయల ప్రమాదభీమా పథకాన్ని జి.ఓ.ఎం.ఎస్.నెం.31 లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా మా ప్రభుత్వం వచ్చిన తరువాత 12వ నెల 30వ తారీఖు, 2023వ సంవత్సరం నాడు దీన్ని ప్లాట్‌ఫాం కార్మికులకు విస్తరించడం జరిగింది.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద గిగ్ మరియు ప్లాట్‌ఫాం కార్మికులకు సంవత్సరానికి ప్రతి కుటుంబానికి పది లక్షల ఆరోగ్య భీమాని ప్రతిపాదించాము. తెలంగాణ ప్లాట్‌ఫాం ఆధారిత గిగ్ వర్కర్లు మరియు వెల్ఫేర్ పాలసీ కోసం ముసాయిదా చట్టాన్ని రూపొందించే ప్రక్రియ జరుగుతుంది. కార్మిక శాఖకి సంబంధించిన బడ్జెట్‌తోపాటుగా కమిషనర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్‌కు, హెల్త్‌కు సంబంధించి ఒక బీమా కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతుంది.

చేపట్టినటువంటి నూతన కార్యక్రమాలలో భాగంగా టాటా టెక్నాలజీ వారి సహకారం రూ.2874 కోట్లతో, దాదాపు రూ.2100 కోట్లతో కలిపి ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సొమ్ము రూ.729 కోట్లను కలుపుకొని ఇప్పటికే 68 ఎటిసిలను, 65 ఐటిఐలను అప్‌గ్రేడ్ చేస్తూ మరొక మూడు కొత్తగా ఇవ్వడం జరిగింది.

గ్రామీణ ప్రాంతాలలో ఈ సాంకేతిక పరమైన శిక్షణ రావాలని కొత్తగా 40 ఎటిసిలను గ్రామీణ నియోజకవర్గాలలో ప్రతిపాదన చేయడం జరిగింది. దీని రికరింగ్ కాస్ట్ పర్ ఇయర్, ఈ 68 ఎటిసిల మెయింటేనెన్సుకు కావలసిన రూ.45 కోట్లు ఖర్చును ప్రభుత్వమే భరించడానికి నిర్ణయం తీసుకున్నాము. 10 ఎటిసిలు ఇప్పటికే తయారుకావడం జరిగింది. అవన్నీ కూడా రాబోయే కాలంలో తెలంగాణకు సంబంధించి ఒక నూతనమైన శిక్షణ ఇచ్చే విధంగా, ఉపాధికి సంబంధించి దీర్ఘకాలిక కోర్సుగా

మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్‌కి ఒక సంవత్సరం, ఇండస్ట్రియల్ రోబోటిక్ డిజిటల్ తయారీకి ఒక సంవత్సరం, అధునాతన సాధనాలను ఉపయోగించి ఒక సంవత్సరం, బేసిక్ డిజైనర్ మరియు వర్చువల్ వేరియంట్ మెకానిజం రెండు సంవత్సరాలు, అధునాతన మెషీన్ టెక్నీషియన్ రెండు సంవత్సరాలు, మెకానికల్ ఎలక్ట్రికల్ వెహికిల్ రెండు సంవత్సరాలు.. ఈ విధంగా ఉపకరణాలు మరియు పరికరాలకు సంబంధించిన ఒక శిక్షణ కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతుంది. పూర్తయిన ఈ 10 ఎటిసిలకు వాటికి సంబంధించిన ట్రైయినర్లను 411 మంది బోధకులకు సంబంధించి ఇప్పటికే మూడు నోడల్ కేంద్రాలలో శిక్షణ కోసం ఎంపిక చేయడం జరిగింది అధ్యక్షా.

ప్రతి ఐటిఐకి 12 మంది బోధకులకు సంబంధించిన విషయం పురోగతిలో ఉంది. ఇప్పటికే మూడు నోడల్ కేంద్రాలలో శిక్షణ కోసం ఎంపిక చేయడం జరిగింది. రెండు సంవత్సరాల పాటూ ఈ టాటా టెక్నాలజీకి సంబంధించిన మాస్టర్ ట్రెయినర్ల ద్వారా సిబ్బంది నియామకం పురోగతిలో ఉంది అధ్యక్షా. ఈ అప్లికేషన్ల ప్రక్రియ అంటే.. 4252 సీట్లలో 3984 పూర్తై 25 ఎటిసిలలో ఇప్పటికే 2024-25 సంవత్సరంలో అడ్మిషన్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ విధంగా కార్మిక శాఖకు సంబంధించి ఇంకా కొన్ని కొత్త మార్పులు తీసుకువస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రవాణా శాఖకు సంబంధించి.. ఇది చాలా ముఖ్యమైన సంస్థ. ఎందుకంటే లక్షలాదిమంది ప్రయాణీకులతోపాటుగా కొన్ని లక్షల మంది వాహనాలకు సంబంధించినటువంటి పర్యవేక్షణ చేసే సంస్థ. ఆర్.టి.సిని తీసుకుంటే తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రయాణికుల సౌకర్యం, ఉద్యోగుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ అనే మూడు అంశాలను ఎజెండాగా తీసుకుని ముందుకు పోతున్నాము. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం మహాలక్ష్మీ పథకాన్ని డిశంబరు 9వ తేదీనాడు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు దిగ్విజయంగా తీసుకుపోయినటువంటి ఆర్.టి.సి సిబ్బందికి ముఖ్యంగా అందులో డ్రైవర్లు, కండక్టర్లకు యావత్ సిబ్బందికి ఈ సభ ద్వారా చప్పట్లు కొట్టి వారందరికీ అభినందనలు తెలుపవలసిందిగా ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. ఎందుకంటే వారందరి శ్రమ మామూలు శ్రమ కాదు. అటువంటి శ్రమకి సంబంధించి వారందరినీ అభినందించవలసిందిగా నేనీ సందర్భంగా కోరుతున్నాను.

గౌరవ హరీష్‌రావు గారు కొన్ని అంశాలను ప్రస్తావించినారు. ఈరోజు ఒక బస్సు యాక్సిడెంటు అయింది. డి.ఎస్.పి గారు చనిపోయారని చెప్పినారు అధ్యక్షా. ఆ బస్సు ఓవర్‌లోడ్ కారణంగా ప్రమాదం జరగలేదు. ఆ బస్సు మన రాష్ట్రానిది కూడా కాదు. అది ఏపిఎస్ఆర్‌టిసి వాళ్ళ బస్సు అధ్యక్షా.

కారుణ్య నియామకాలకు సంబంధించి వారొక మాట చెప్పినారు. ఈ కాపీని మీద్వారా వారికి పంపిస్తున్నాను. ఈ నిర్ణయం మేము తీసుకున్నది కాదు. 2022వ సంవత్సరంలో వారే కార్మిక నాయకునిగా ఉన్నారు. 2022వ సంవత్సరంలోపల కారుణ్య నియామకాలకు సంబంధించిన దాన్ని మేమేదో మా ప్రభుత్వం వచ్చిన తరువాత మార్చినట్లుగా, కార్మికులకు మేమేదో అన్యాయం చేస్తున్నట్లుగా చెప్పే ప్రయత్నం చేశారు. ఈ కాపీని మీద్వారా వారికి పంపిస్తున్నాను. ఇది ప్రభుత్వంలో 2022వ సంవత్సరంలోపునే తీసుకున్న నిర్ణయం.

కొత్త బస్సులకి సంబంధించి మేము అధికారంలోకి వచ్చిన తరువాత.. అసలు వాస్తవంగా ఆర్‌టిసికి సంబంధించి యాజమాన్యం అంటే అక్కడున్నటువంటి అధికారులతోటి ఆర్.టి.సి కా కామ్ ఖతమ్ హోగయా అని మాట్లాడి 59 రోజులు సమ్మె చేస్తే 40 మంది చనిపోతే కూడా పట్టించుకోనటువంటి పరిస్థితి. ఆర్.టి.సిని గాలికి వదిలేసి ఒక రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను ఎం.డిగా నియమించి, కార్మికులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.

2023వ సంవత్సరం ఎన్నికలు వచ్చే సందర్భంలో 50 వేల ఆర్.టి.సి కుటుంబాలు మా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయి, వాటిని ఏ విధంగా చేయాలనే కొంత ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకుని ఆదరాబాదరాగా ఎన్నికల షెడ్యూల్డ్ వచ్చే పది పది హేను రోజుల ముందు ఆర్.టి.సి సంస్థను విలీనం చేస్తున్నట్లుగా ప్రకటించినారు అధ్యక్షా. హరీష్‌రావుగారు ఆనాడు ఆర్.టి.సి సంఘాలకు నాయకుడు. వారి నాయకత్వంలోనే

ఆర్.టి.సి సంఘాలను సమాధి చేసినారు. ఈరోజు వారే మళ్ళీ లేచి ఆర్.టి.సి కార్మిక సంఘాల గురించి అడుగుతున్నారు. కార్మిక సంఘాల గురించి కూనంనేని సాంబశివరావు గారు అడిగారంటే ఆయనకు ఆ హక్కు ఉంది. ఆర్.టి.సి కార్మికుల సంక్షేమం గురించి మేము అనేక రకమైన కార్యక్రమాలు తీసుకువస్తున్నాము.

నేను ఇంతకు ముందే చెప్పాను. ప్రయాణికుల సౌకర్యమే ప్రభుత్వానికి ప్రధానమైన కర్తవ్యం. తద్వారా కార్మికుల సంక్షేమాన్ని నేను ఎక్కడా కూడా నిర్లక్ష్యం చేయదలచుకోలేదు. వాటన్నిటితోపాటుగా సంస్థ పరిరక్షణ, సంస్థ అభివృద్ధికి సంబంధించి బస్సుల కొనుగోలు, నూతన నియామకాలు చేపడుతున్నాం. కారుణ్య నియామకాలతోపాటుగా, ఆర్.టి.సి సిబ్బంది అసహనంతో ఉండొద్దని 2013 వ సంవత్సరంలో బాకీ పెట్టినటువంటి 280 కోట్ల రూపాయలు బాండ్ల రూపంలో మేము పేమెంటు చేశాము. కావాలంటే రికార్డు వెరిఫై చేసుకోమని గౌరవ సభ్యునికి చెప్తున్నాను. మేము ఇచ్చిన 280 కోట్ల రూపాయల బాండ్ల రూపంలో ఉన్న చెక్కు గ్రౌండు లెవెల్ నుంచీ ప్రతి పైసా ఆర్.టి.సి కార్మికునికి అందింది. 2017వ పి.ఆర్.సి కూడా క్లియరు చేశాము. 2021వ పి.ఆర్.సికి సంబంధించి కూడా వారు మాట్లాడుతున్నారు. ఇవన్నీ కూడా వారు పెట్టిపోయిన బకాయిలు.

బస్సులకి సంబంధించి కొంత డ్రైవర్ల షార్టేజీ ఉన్నప్పటికీ, ఒకవేళ బస్సు డ్రైవర్లు డబల్ డ్యూటీ చేసినట్లయితే.. డ్రైవింగ్ ఎప్పుడూ కూడా 24 గంటలు నడిపే ఉద్యోగం కాదు అధ్యక్షా. 15, 16 గంటలు డ్రైవింగ్ చేస్తే వారికి మరుసటిరోజు ఆఫ్ ఇవ్వడం జరుగుతుంది. వారికి డబల్ డ్యూటీ క్రింద కౌంటు చేసి శాలరీ ఇస్తారు. ఎక్కడా కూడా శ్రమ దోపిడీ అనేదానికి అవకాశం లేకుండా కార్మికుల యొక్క సహకారంతో.. వారి సహకారం లేకపోతే ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరిగేది కాదు అధ్యక్షా.

ఆర్.టి.సి పేమెంటుకి సంబంధించి వారు రూ. 1000 కోట్లు., రూ. 1500 కోట్లు ప్రకటించి 30 శాతం, 20 శాతం పేమెంట్లు కూడా చేయలేదు వారి ప్రభుత్వంలో. మేము గత సంవత్సరంలో రూ. 4000 కోట్లు మేము ప్రకటిస్తే రూ.3400 కోట్లు పేమెంట్లు ఇచ్చినట్లు ఆర్.టి.సిలో ఒక రికార్డు ఉంది అధ్యక్షా. కొంతమంది వ్యక్తులు తప్పుడు సమాచారం ఇస్తే, అనుభవజ్ఞులైనటువంటి శాసన సభ్యునిగా ఆయన ఈ సభలో ఆ విధంగా మాట్లాడటం పొరపాటు అధ్యక్షా.

ఎప్పటికప్పుడు నిరంతరంగా ఆర్.టి.సి కార్మికులకు సంబంధించి, బస్సులకు సంబంధించిన ఒక ప్రక్రియలో ఎప్పటికప్పుడు అన్ని రకాల పర్యవేక్షణతో అక్కడున్నటువంటి సమర్థవంతమైన అధికారులతో, రవాణా శాఖకు సంబంధించినటువంటి సెక్రటేరియట్‌లో ఉన్న అధికారులు కానీ.. క్షేత్ర స్థాయిలో మాకు 97 డిపోలు ఉన్నాయి, 341 బస్ స్టేషన్లు ఉన్నాయి. 40 లక్షల మంది కుటుంబాలు ఆర్.టి.సిలో ఉద్యోగాలు చేస్తున్నారు. లక్షలాది మంది ప్రయాణం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం వచ్చినపుడు మీకు తెలుసు, మహాలక్ష్మి పథకాన్ని హేళన చేసే విధంగా అనేక రకరకాల వీడియోలు పెట్టినారు.

8.10 రా. అధ్యక్షా, మహాలక్ష్మి పథకాన్ని హేళన చేసే విధంగా రకరకాల వీడియోలు పెట్టారు. ఇవ్వాళ దవాఖానాకు పోవాలన్నా, బిడ్డల దగ్గరకు పోవాలన్నా అనేక రకాలుగా ఈ మహాలక్ష్మి పథకం ద్వారా అక్కాచెల్లెళ్లు వాడుకుంటున్నారు. వారందరూ కూడా ఇంకా మంచి సేవలు కావాలని కొత్తగా మహాలక్ష్మి పథకానికి సంబంధించి మహిళా సంఘాలకి 600 బస్సులను వారికి కేటాయించింది. ఆర్టీసి సంయుక్తంగా మహిళా సంఘాలతో జాయింట్‌గా ఒక అగ్రిమెంట్ చేసుకుని, ఈ బస్సులను ప్రారంభించుకోవడం జరిగింది. మొన్న 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం అమలులోకి వచ్చిందని గౌరవ సభ్యులకు మరియు తెలంగాణ మహిళా సోదరీమణులందరికీ తెలియజేసుకుంటున్నాను. ఆర్టీసీ కార్మికుల పి.ఎఫ్. డబ్బును కూడా గత ప్రభుత్వకాలంలో వాడుకున్న పరిస్థితి మనం చూశాం అధ్యక్షా. వాటన్నిటిని సరిచేసుకుంటూ వస్తున్నాము, ఒకటొకటిగా. ఇవ్వాళ ఆర్టీసీని మనం అభినందించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఆర్టీసి నష్టాల నుండి బయటపడి, లాభాల దిశలో పోతున్నది. స్వయం సమృద్ధితో ఎదుగుతూ, మహలక్ష్మి పథకంతో పాటు, మిగతా సబ్సిడీలు, కన్సెషన్లు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించిన బకాయిలు కొన్ని రాకున్నా, స్వయంగా ఎదగడానికి ఆర్టీసి

కృషిచేస్తున్నది. ఆర్టీసికి చెందిన నూతన నియామకాల గురించి మాట్లాడితే, ఆర్టీసిలో 2022లో కారుణ్య నియామకాల జీ.ఓ. గురించి మాట్లాడితే లేదా ఆర్టీసికి సంబంధించి ప్రైవేటు బస్సులు అంటున్నారు. ఇది కూడా 2019లో ఆ నాడు కేంద్ర ప్రభుత్వము e-bus క్రింద కొత్త స్కీం తీసుకువస్తే, ఆ బస్సులకు electric charging ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తే, దాన్ని privatisation అంటే ఎట్లా అధ్యక్షా? నిర్ణయం జరిగింది అప్పుడు. నిర్ణయం జరిగిన తరువాత తప్పుపడుతున్నారు. ఇవ్వాళ ఎలక్ట్రిక్ బస్సుల కొరకు చార్జింగ్ వ్యవస్థను ఏర్పరచుకుంటే ఆ డిపోను ప్రైవేట్ చేస్తున్నామనే అనవసరపు ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయంలో ఆర్టీసి నుండి rejoinder కూడాఇచ్చారు. వాస్తవాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం. కార్మిక సంఘాలకు రాష్ట్ర వ్యాప్తంగా తెలుసు. ఆర్టీసి కార్మిక సంఘాలు ఎవరి సమయంలో ఎత్తివేయబడినాయి, ఎవరు అప్రజాస్వామికంగా వ్యవహరించారు, ఆర్టీసికి ఎన్నికల్లో ఓట్లు పడడం కోసం ఎవరు ఆదరాబాదరాగా విలీన ప్రక్రియ చేసి, కమిటీ వేసినారు, ఎప్పుడైతే కమిట్‌మెంట్ లేదో, కమిటీ పేరు మీద కాలయాపన చేసే విధంగా చేసి, గవర్నమెంటు మీదకు ఆర్టీసి కార్మికులను ఎగదొసి, రాజకీయ రంగు పులుముకోవడానికి ఇటు బీజేపి, అటు బిఆర్ఎస్ పార్టీలు ఆ రోజు ఆర్టీసీ కార్మికుల జీవితాలతో ఆడుకోలేదా? నేను అడుగుతున్నా ఈ రోజు కార్మిక సంఘ నాయకుడు హరీష్‌రావు గారు గాని, అందులో ఒక Executive Director, వారి సమీప బంధువు.. ఎంతో ప్రతిష్ట కలిగిన ఆర్టీసీ సంస్థకు, రెండు మూడేళ్లు ఎం.డి. లేడు అధ్యక్షా. సంస్థను నిర్వీర్యం చేశారు. పదేళ్ల పాటు సంస్థకు ఒక కొత్త బస్సు లేదు. ఈ రోజు మేము రెండు కొత్త డిపోలు ములుగు, పెద్దపల్లి జిల్లాలకు గౌరవ ముఖ్యమంత్రిగారి సూచన మేరకు, రెండుకొత్త డిపోలిచ్చి, కొత్త బస్సులను కొనడంతో పాటుగా కొత్త రిక్రూట్‌మెంట్ చేస్తూ, కారుణ్య నియామకాలు చేస్తూ, మానవతా దృక్పథంతో, ఎవరైతే గత పది సంవత్సరాల్లో ఉద్యోగాల నుండి తొలగించబడినారో, వాళ్లని కూడా సత్ప్రవర్తన వచ్చి ఉండొచ్చని, లేబర్ కమీషనర్‌తో పాటుగా ఇతర ప్రభుత్వ అధికారులతో కమిటీని వేసి, ఆ కమిటీకి వాళ్లను అప్పీల్ చెసుకోమని, వారిలో సత్ప్రవర్తన కలిగిందని, ఆ పొరపాటు క్షమించగలిగిందైతే, లేదా సీరియస్ అఫెన్స్ లేకపోతే వాళ్లందరికీ ఉద్యోగాలిచ్చే ప్రక్రియ చేస్తున్నాము. ఆ విధంగా ఉన్న సంస్థలో కొత్తగా బస్టాండ్‌లకు సంబంధించిన విషయం కావచ్చు, లేదా బస్ డిపోలకు సంబంధించిన విషయం కావచ్చు, లేదా కొత్తగా మా ఊరుకి బస్సులు కావాలని కొందరు శాసనసభ్యులు అడుగుతా ఉన్నారు. ఆ విధంగా శాసన సభ్యులు బస్సులు కావాలని డిమాండ్ చేసే పరిస్థితి ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వంలో వచ్చింది. అలాగే మహిళలు కూడా మా ఊళ్లకి బస్సులు కావాలని కోరుతున్నారు. ఇది మా ప్రభుత్వ పరిపాలన దక్షత మరియు ప్రజా రవాణా మీద ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ అని తెలియజేస్తున్నాను. అంతేకాదు, ముఖ్యమంత్రిగారు చెప్పారు– ఈరోజు ఆర్టీసికి సంబంధించి హైదరాబాద్‌లో సుమారు 800 బస్సులున్నాయి. అరవై లక్షల జనాభాకి అనుగుణంగా ఆరు లక్షల బస్సులుండాలని గౌరవ సభ్యులు ఇందాక చెప్పినారు. తప్పకుండా బస్సుల సంఖ్యను పెంచడమే కాకుండా, ఎలక్ట్రిక్ బస్సులు కూడా తీసుకువస్తామని మనవి చేస్తున్నాను అధ్యక్షా. ఈ రోజు సభ మొత్తం మా ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌ని అప్రిషియేట్ చెయ్యాలి అధ్యక్షా. దేశంలోనే మొట్టమొదటిసారిగా E.V. Policy పూర్తిగా నూటికి నూరు శాతం అన్ని రకాల వాహనాలకి రాయితీలు కల్పిస్తున్నాం. ఆ రాయితీల వలన ఇప్పటికే ప్రభుత్వం మీద రూ.140 కోట్ల భారం పడిందని తెలియజేస్తున్నాను. అయినా, తెలంగాణ రాజధాని హైదరాబాద్, దిల్లీ లాగా మారొద్దు, అక్కడ పొల్యూషన్ కారణంగా ప్రజలు జీవించే పరిస్థితులు లేవు, పాఠశాలలు మూసుకుంటున్నారు. కాని ఇక్కడ అటువంటి పరిస్థితి రావద్దనే ఆలోచనతో ఈ రోజు మనం ఇక్కడ ఈ పాలసీని తీసుకురావడం జరిగింది. ఈ విధంగా అనేకమైన కార్యక్రమాలని ముందుకు తీసుకుపోయే ప్రయత్నంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు, సహచర కేబినెట్ మంత్రులు, శాసన సభ్యులు అందరూ కూడా ఆర్టీసి ప్రగతికి అన్ని రకాలుగా సహకారం అందిస్తా ఉన్నారు. ఇది ఏ ఒక్కరో తీసుకునే నిర్ణయాలు కావు. ఇది మొత్తం రవాణా వ్యవస్థకి సంబంధించిన విషయం. ఈ రోజు సభ్యు లు పొల్యూషన్ గురించి చెప్పినారు. కొత్తగా 96 మంది అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇనస్పెక్టర్లని రిక్రూట్‌మెంట్ చేసుకుని, వాళ్ల శిక్షణలో భాగంగా కావలసిన అన్ని వసతులు కల్పిస్తున్నాము. వాహనాల పొల్యూషన్‌కి

సంబంధించి ఎక్కడికక్కడ చెకింగ్ పాయింట్స్ పెట్టి, కఠినమైన విధంగా వ్యవహరిస్తున్నాము. సభలో అందరూ దీనిని ఆమోదించాలని కోరుతున్నాను. బయట విదేశాలలో ఏ విధంగా నైతే ఉందో అలాగే ఇక్కడ కూడా, డ్రైవింగ్ లైసెన్సులకి సంబంధించి కూడా ఎక్కడైనా ఐదారు సార్లు పొరపాట్లు చేస్తే, శాశ్వతంగా వారి లైసెన్సు తొలగించే విధంగా, భవిష్యత్తులో వారి పేరు మీద వాహనం కూడా రిజిస్ట్రేషన్ కాకుండా కఠినమైన నియమ నిబంధనలు తీసుకువచ్చే విధంగా ఆలోచన చేస్తున్నాము. అంతేకాదు. ఇటీవల ఢిల్లీలో ట్రాన్స్‌పోర్టు మినిస్టర్స్ కాన్ఫరెన్స్ గడ్కరీగారి నాయకత్వంలో జరిగింది. అక్కడ ఢిల్లీలో ఉన్నటువంటి Automatic Testing విధానాలు మేము చూసి వచ్చాము. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించింది. 37 కేంద్రాలలో త్వరలోనే Automatic Testing సెంటర్లని ఏర్పాటుచేయబోతున్నాము. అంతేకాదు ఈరోజు వెహికిల్ టెస్టింగ్ కూడా, పొల్యూషన్ మరియు ఫిట్‌నెస్‌కి సంబంధించి కూడా మాన్యువల్ అయితే చాలా రకాల ఇబ్బందులున్నాయి, సిబ్బంది interference కి అవకాశం ఉంటుంది కాబట్టి, AI ని ఉపయోగించుకుని కంప్లీట్‌గా, ఆటోమేటిగ్గా ఆ వాహనం యొక్క ఫిట్‌నెస్‌ను నిర్ధారించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

15 సంవత్సరాలు పై బడినటువంటి వాహనాలు నడపరాదు అనేటటువంటి చట్టంలో భాగంగా, తెలంగాణలో Scrap Policy తీసుకువచ్చినాం. కొత్తగా మూడు సంస్థలకి నియమ నిబంధనల ప్రకారం అనుమతిచ్చినాం. అదే సందర్భంలో పోలీస్ శాఖ దగ్గర, అలాగే ఎక్సైజ్, ఫారెస్ట్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల దగ్గర పట్టుబడిన వాహనాలు అక్కడక్కడ మగ్గిపోతా ఉన్నాయో, వాటన్నిటినీ స్క్రాప్‌కి పంపించి, తద్వారా క్లియరెన్స్ చేసుకోవడం ద్వారా చర్యలు తీసుకుంటున్నాము. 15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ వాహనాలను కచ్చితంగా స్క్రాప్ కింద డిక్లేర్ చేయాలని, జిల్లాల్లో కూడా గడువు దాటిని పాత వాహనాలను వాటికి కూడా గ్రీన్ ట్యాక్స్ పేరు మీద అదనంగా కొంత ట్యాక్స్ చెల్లించి, కొత్త వాహనాలు కొనుక్కున్నట్లయితే వాటికి కూడా రాయితీలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోబడుతున్నాయి అధ్యక్షా. అలాగే రవాణాకి సంబంధించి రోడ్డు భద్రత ఉండాలని వారోత్సవాలు, మాసోత్సవాలు జరుపుతూ, ఆ కార్యక్రమానికి స్వయంగా మన రాష్ట్రగవర్నర్‌గారితో ఇనాగ్యురేషన్ చేసుకున్నాము అధ్యక్షా. వాహన సారధి అనే కార్యక్రమంలో తెలంగాణ రవాణా శాఖ కూడా అందులో జాయిన్ కావడం జరిగింది. తద్వారా దేశంలో ఉన్నటువంటి రవాణా వ్యవస్థలో తెలంగాణా కూడా పూర్తిగా లింక్ అయి, దేశవ్యాప్తంగా ఉన్న రవాణాపరమైన అన్ని అంశాలలో మనం కూడా కాంపిటిటివ్‌గా ఎదగడానికి ఆలోచన చేస్తున్నాము. సభ్యులు మహేశ్వర్ రెడ్డిగారు కూడా లేచి, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని చెప్పాలని, మీ ద్వారా కూడా ప్రజలకు తెలవాలని కోరుతున్నాను. వాళ్లు వినకుండా పోయారు. ఇప్పటిదాకా చెప్పారు. కాని రవాణా శాఖ గురించి ఎవరూ మాట్లాడలేదు. కాని ఈ రోజు నేను రవాణా శాఖకు సంబంధించి వాస్తవాలు చెబుతానని, వాటిని వినాల్సివస్తుందని వాళ్లు వెళ్లిపోయినటువంటి పరిస్థితి అధ్యక్షా.

8.20 రా. రవాణా శాఖకు సంబంధించి వాస్తవాలు చెబుతానని, అలాంటి వాస్తవాలు వినవలసి వస్తుందని వాళ్లు వెళ్లిపోయిన పరిస్థితి సభలో ఉంది. అన్ని అంశాల గురించి నేను ఏమీ సత్యదూరమైన మాటలు మాట్లడడం లేదు. వాస్తవాలు చెప్పినా గానీ అబద్ధం అంటున్నారు. వ్యవసాయ శాఖ కన్నా రవాణా శాఖ పెద్దదని, వ్యవసాయ ఉత్పత్తుల్ని కూడా రవాణా చేయవలసిన బాధ్యత రవాణా శాఖదేనని పెద్దలు తుమ్మల నాగేశ్వర రావు గారు అన్నారు. ఫిట్‌నెస్ ఉండాలని, పొల్యూషన్ ఉండకూడదని, ప్రజల ప్రాణాలు రక్షించబడాలనేటువంటి లక్ష్యాలతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రవాణా శాఖకు సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలను మీ ఆధ్వర్యంలో చేస్తున్నామని మనవి చేస్తూ, రవాణా శాఖ లేబర్ మరియు ఎంప్లాయిమెంట్ అంశాలకు సంబంధించి గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొని దీనికి సంబంధించిన పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ మంత్రిగారికి ఎందుకు తప్పించుకునే ప్రయత్నం చేశారో సమాధానాలు చెప్పలేదు కాబట్టి, మీ ద్వారా రెండే ప్రశ్నలు అడగదలుచుకున్నాను. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆర్టీసీ సిబ్బందిని మొత్తం విలీనం చేస్తామని హామీ ఇచ్చి 15 నెలలు

గడుస్తున్నప్పటికీ ఆ ప్రక్రియ ఎందుకు మొదలుకాలేదు, ఎప్పుడు మొదలుపెడతారని వారిని అడుగుతున్నాను.

ఆటో డ్రైవర్లకు ఏటా రూ. 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. వారికి బోర్డును ఏర్పాటు చేసి సామాజిక ఆర్థిక భద్రత కల్పిస్తామన్నారు. దీనికి సంబంధించిన ప్రక్రియను మొదలుపెట్టారా? మొదలు పెట్టకపోతే ఎప్పటిలోగా మొదలుపెడతారని అడుగుతున్నాను. నియామకాల విషయంలో, డ్రైవర్ల సంక్షేమం విషయంలో వారు ఓవర్ టైమ్ చేస్తే డబ్బులు ఇస్తామని చెబుతున్నారు. ఇక్కడ డబ్బుల సమస్య కాదు, వారు ఓవర్ టైమ్ చేసినప్పుడు వారు అలసట చెందినా, నిద్ర వచ్చినప్పుడు డ్రైవింగ్ చేయడం ప్రయాణీకులకు చాలా ప్రమాదం ఉన్నందున, ప్రతి డిపోలో డ్రైవర్ల షార్టేజ్ ఉంది కనుక వారి నియామకాల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- ధన్యవాదాలు అధ్యక్షా. మా ప్రభాకర్ గారు ఆర్టీసీ, కార్మిక శాఖలతో అనుబంధం ఉన్నట్లుగా, నాకు ఆ రెండు శాఖలతో అనుబంధం ఉంది. నేను కార్మిక నాయకుడిని.., ఆయన ఇబ్బంది పడకుండా ఉండాలని, ఆయాసం రాకుండా ఉండాలని శాంతంగా మాట్లాడుతాను.

కార్మిక వర్గానికి సంబంధించి దాదాపు రెండు కోట్ల మంది అసంఘటిత కార్మికులు, అధికారులున్నారని గతంలో చాలా సార్లు చెప్పడం జరిగింది. మినిమమ్ వేజ్ ఇస్తే ఎవ్వరికీ ఇబ్బంది ఉండదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. ఏ రంగంలో ఎంత మంది ఉన్నారన్న విషయాన్ని ఇందాక చెప్పాను. గవర్నమెంట్ సెక్టార్‌లో 4 లక్షల 68వేల మంది, ఈశ్రమ్‌లో 42 లక్షల 21 వేల మంది, బిల్డింగ్స్ మరియు కన్‌స్ట్రక్షన్స్‌లో 15 లక్షల మంది, వివిధ సంఘాలు 73 ఉండగా వాటిల్లో 1 కోటి 20 లక్షల మంది మొత్తం 2 కోట్ల మంది ఉన్నట్లుగా గవర్నమెంటు వారు తెలిపారు. వీరి విషయంలో నేను చెప్పే సూచనలను నోట్ చేసుకొని అమలు చేస్తే మీకు మంచి పేరు వస్తుంది. ఆయా యజమానులు, డిపార్టుమెంట్ వారు కొద్దిగా పే చేస్తే మినిమమ్ వేజ్‌ను చెల్లించవచ్చు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వారికి చెల్లించేవాటికి గవర్నమెంటు పై కొంత భారం పడుతుంది. దీని గురించి ఏమన్నా ఆలోచనలు చేస్తున్నారా? అని అడుగుతున్నాను.

గత ప్రభుత్వం జీఓ నెంబర్ 21, జీఓ నెంబర్ 22, జీఓ నెంబర్ 23, జీఓ నెంబర్ 24, జీఓ నెంబర్ 25, అనే 5 రకాల జీఓలను విడుదల చేసినందున వారి పై ఒత్తిడి పెరిగి వాటిని గెజిట్‌లో చేర్చలేదు. It is an open fact . అప్పుడున్న కాంట్రాక్టర్లు, యజమానులు, పారిశ్రామికవేత్తలు, they have put up some pressure on the earlier Government, with that, they have gone back. అందుకని అవి చేస్తే 77 రకాల ఉద్యోగాలన్నింటికి ఒకేరకమైన వేతనం వస్తుందని అటువైపుగా మీరు ఏమన్నా ఆలోచన చేయగల్గితే మీకు, కార్మికులకు, మనందరికీ కూడా మంచిది.

లేబర్‌కు సంబంధించిన విషయానికి వస్తే, ఆటోడ్రైవర్లకు సంబంధించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో మీకు పెద్ద ఖర్చు కూడా కాదని, ఆ విధంగా చేయడం వల్ల సాధికారత సాధించి వారికి ఆత్మవిశ్వాసం ఏర్పడుతుంది కావున, హమాలీలకు కూడా సంక్షేమ బోర్డు, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేస్తే మీపైన చాలా భారం తగ్గుతుందని కార్మిక శాఖ మంత్రిగారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

రవాణా శాఖకు సంబంధించిన విషయానికి వస్తే, ఈ విషయంలో మనిద్దరికీ ఆలోచనలలో కొంత తేడా వస్తుంది. ఇప్పటి వరకు చెప్పిన విషయాలలో మీకు కొద్ది భారంతో.., పెద్దలు తుమ్మల గారు, శ్రీధర్ బాబుగారు వినాలని.., ఈ విషయాలను నేను పదే పదే చెబుతున్నాను. ఎందుకంటే మనం రైతుల మీద రైతు కూలీల మీద శ్రద్ధ పెడుతున్నాము తప్పులేదు కానీ, వీరు అతి తక్కువ వేతనాలతో ఉండేవారు దాదాపు 2 కోట్ల మంది ఉన్నారు, మీకు అతి తక్కువ ఖర్చుతో చాలా ప్రయోజనాలు వస్తాయి కాబట్టి, మీరు కార్మిక సంఘాలతో, మాలాంటి వారితో మీటింగ్ ఏర్పాటు చేసి చర్చిస్తే మనం ఒక ముగింపుకు రావచ్చని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆర్టీసీ సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండే ఒక వ్యవస్థ ఇది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశంలోనే ఒకనాడు ఇది అత్యుత్తమ సంస్థగా పేరు గాంచింది. మీరు చాలా పనులు

చేస్తున్నందుకు నేను మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. Without involving working classes, without involving workers, you yourself or your Government itself is doing. You are thinking that you can do everything, without the involvement of the working class. ఇది మీ తప్పు కాదు. ఇక్కడి నుండి వెళ్లినవారు ఉన్నారే వారు చేసిన తప్పు ఇది. అప్పుడు నాకు అనుభవంతో.., కొద్దిగా మిత్ర పక్షం లాగా అవ్వబోయాము. హుజూర్ నగర్‌లో ఉపఎన్నిక జరిగినప్పుడు ఆ సమయంలో, we extended our support to the BRS, తరువాత ఆర్టీసీ సమస్యలపైన పెద్ద గొడవ జరిగింది. I sat for indefinite hunger strike for seven days. తరువాత 7,8 మంది చనిపోయారు. ఖమ్మంలో శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కాల్చుకొని చనిపోయాడు. ఇంకా చాలా సంఘటనలు జరిగాయి. ఆ తరుణంలో మేము, we withdrew our support, which was given to the TRS Party. సరే అప్పుడు వాళ్లే గెలిచినట్టున్నారు. అంత పెద్ద సంఘటన జరిగింది. ఈ మధ్య రేవంత్‌రెడ్డిగారు కలిసినప్పుడు యూనియన్లు ఉండాలని అన్నారు. మేము అడిగేదేమంటే యునియన్ల వల్ల మీకు ఏం నష్టం లేదు, వీలీన ప్రక్రియ ఒక వేళ ఆలస్యం అవుతుంది అనుకుంటే it was a demand which was accepted by the earlier Government. ఇంకా ఇక్కడ అంగీకరించలేదు గానీ, ఆంధ్రప్రదేశ్‌లో అంగీకరించారు. నష్టం ఏం లేదు. మీకు మంచి జరుగుతుంది. విలీనం చేసి వారికి ఆసోసియేషన్ పెట్టుకోవడానికి అవకాశం ఉంటే మన సంస్థ మరింత కాలం బ్రతుకుతుంది. I tell very frankly, అధికారులు కూడా గమనించాలి. ఒక్క ఖమ్మం జిల్లాకే కాదు మొత్తం తెలంగాణ రాష్ట్రానికి ఇప్పుడు నేను వారికి కార్మిక నాయకుడిని అయిపోయాను. ఎందుకంటే వాళ్ల యూనియన్ ఉండేది పది సంవత్సరాలే. అది పుట్టిన దగ్గర నుండి ఆర్టీసీలో మా యూనియనే AITUC. అందుకని ఏ ఇబ్బంది వచ్చినా ఆర్టీసీ కార్మికులు అధికారుల దగ్గరికి వెళ్లలేక నా దగ్గరికే వస్తున్నారు. దీనిని avoid చేయాలంటే యూనియన్స్‌ను ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. రెండు పీఆర్సీలు గత ప్రభుత్వం వారు చెల్లించాలి, ఇప్పుడు ఇచ్చారు ఇంకొకటి కూడా ఇవ్వాలని లేనిపక్షంలో సమ్మె పిలుపులో ఉన్నారని తెలుపుతున్నాను.

8.30 రా. మేము ప్రభుత్వాన్ని ఒప్పించుకుంటామని వాయిదాలు వేసుకుంటూ వస్తున్నాము. జాయింట్ కమిటీపై ప్రభాకర్ గారు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గారికి.., ఆయన మనమిద్దరం మాట్లాడదామని చెప్పారు. ఏదైనా సమ్మె జరగకుండా ఉండే విధంగా., మీ పెద్దలందరూ ఉన్నారు. నేను చెప్పిన అంశాలను క్లారిటీతో without getting emotional, coolగా జాగ్రత్తగా చెప్పండి. జాగ్రత్తగా సమస్యను పరిష్కరించుకుందాము. ఎందుకంటే మీకు ఇబ్బంది వచ్చినా మాకు ఇబ్బంది వచ్చినట్లే, మాకు ఇబ్బంది వచ్చినా, మీకు ఇబ్బంది వచ్చినట్లే కాబట్టి జాగ్రత్తగా చేసుకుందామని తమద్వారా వారిని కోరుతున్నాము.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మహేశ్వర్ రెడ్డి గారు చెప్పినట్లు ఆర్టీసీకి సంబంధించిన అంశం. ఆనాడే ప్రభుత్వం ఒకవైపు జీఓ ఇస్తూనే, మరోవైపు కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన విషయంలో కమిటీని తిరిగి మరొక్కసారి సమావేశపరిచి భవిష్యత్తుకు సంబంధించిన కార్యాచరణను తమరికి చెప్పడం జరుగుతుంది. అదేవిధంగా ఎన్నికల ముందు నోటిఫికేషన్లు ఇచ్చి, ఆనాటి వ్యతిరేకత వల్ల ఆర్టీసిని నిర్వీర్యం చేయడం జరిగింది.

కూనంనేని సాంబశివరావు గారు ఆటో డ్రైవర్లకు సంబంధించి కనీస వేతనాల గురించి మాట్లాడారు. వారికి సంక్షేమ బోర్డు కావాలని కూనంనేని సాంబశివ రావు గారు కోదండరాం గారు, మేమంతా ఈ మధ్యే యూనియన్ సమ్మె కార్మికులను పిలిచి రెండు, మూడు గంటల పాటు సమావేశపరచడం జరిగింది. వారు 2, 3 అంశాలు అడిగారు. సంక్షేమ బోర్డు వారికి సంబంధించి 2, 3 రకాల డిమాండ్స్ ఉన్నాయి. స్పెసిఫిక్‌గా గౌరవ ఐటీ మినిస్టర్ గారిని, సెక్రటరీ జేఎస్ రంజన్ గారిని కోరడం జరిగింది. ఆటో కార్మికులకు ఉపయోగపడే విధంగా ఒక యాప్‌ను తెలంగాణ తరఫున తీసుకురావడం జరుగుతుందని, ఆ రోజు వారి ముందే మాట్లాడం జరిగింది. కొత్తగా హైదరాబాద్‌లో ఆటో లైసెన్సులు లేవు. కొత్త పాలసీ ప్రకారంగా లైసెన్సులు లేని వారికి, సీఎన్‌జీ , వెహికల్స్‌కు సంబంధించి పొల్యుషన్‌ను ప్రొటెక్ట్ చేసుకుంటూ ఆటో కార్మికుల ఉపాధికి భంగం కలగకుండా చేస్తాము.

శ్రీ పొన్నం ప్రభాకర్:- కేంద్రం నుండి సహకారం ఇప్పిస్తే వారందరికీ మీరు అన్న దానికంటే ఎక్కువ..,

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- (మైక్ లేకుండా) మేనిఫెస్టోలో పెట్టి ఇస్తామని చెప్పి మీరే మోసం చేస్తున్నారు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గతంలో కూడా చెప్పాను. ఆటో కార్మికులకు నేను ఇస్తే జేబులో నుండి తీసియ్యాలి. కాని, రూ. 15 లక్షలకు సూట్‌కేస్ ఇప్పించమంటే ఇప్పించడం లేదు.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- (మైక్ లేకుండా) మేనిఫెస్టోలో పెట్టి ఇస్తామని చెప్పి మీరే మోసం చేస్తున్నారు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- రూ. 12 వేలు జేబులో పెట్టుకోవచ్చు. రూ.15 లక్షలు వచ్చినాయా మీ అందరికి. వారు కూనంనేని సాంబశివరావు గారు చెప్పినట్లు ఇప్పటికే మూడు సంక్షేమ బోర్డులున్నాయి. తెలంగాణ భవన మరియు ఇతర సంక్షేమ బోర్డు, తెలంగాణ కార్మిక సంక్షేమ బోర్డు, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమంతో పాటుగా గిగ్ వర్కర్లకు వారందరికీ కూడా ఇతర పనులు చేసేవారికి మా నాయకుడు రాహుల్ గాంధీ గారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని రూ.5లక్షలు ప్రమాద బీమా ఇవ్వాలని జీఓ తీసికొచ్చి అందుకు సంబంధించి చట్టం రూపొందే స్థితిలో ఉంది. ఈ తరుణంలోనే దానికి సంబంధించిన చట్టాన్ని ఇదే సభలో పెట్టి వారందరికీ సంరక్షణ కోరుతున్నామనే మాటను మనవిచేస్తున్నాను.

గత ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నిర్వీర్యం చేసిన పరిస్థితుల్లో కార్మికుల సంరక్షణకు సంబంధించి మా ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఉంది. ఈరోజు మీరు చెబుతున్నట్లుగా గవర్నమెంట్ సెక్టార్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి మినిమమ్ వేజెస్‌కు సంబంధించి వారు మాట్లాడుతున్నారు. గౌరవ సభ్యులు మినిమమ్ వేజెస్ యాక్ట్‌కు సంబంధించి సమస్యలుంటే వారి నోట్‌కు తప్పకుండా స్పందించడం జరుగుతుంది. వారు 73 సంస్థలకు సంబంధించి కూడా మాట్లాడారు. గవర్నమెంట్ ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేసింది. మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డును కానిస్టిట్యూట్ చేసి సలహాలను తీసుకొని అడ్వైజరీ బోర్డు ముందుంచుతాము. రికమండేషన్స్ అన్నింటిని తీసుకుని, ఫిక్సేషన్‌తో మినిమమ్ వేజెస్‌కు చర్య తీసుకోబడుతుందని, ఇంకా ఏమైనా ఉంటే, భవిష్యత్తులో మీ అందరీ సూచనలు తీసుకొని కార్మిక సంక్షేమానికి ఇతరత్రా వాటిపై చర్యలు తీసుకుంటామని తమద్వారా తెలుపుతున్నాను.

వారు కార్మిక యూనియన్‌కు సంబంధించి మాట్లాడారు. కార్మిక యూనియన్లకు, ఆర్టీసీ కార్మికుల యూనియన్లకు సంబంధించి మంత్రిగా నేను, ఎండీ గారు, లేదా జిల్లా స్థాయిలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్స్, రీజనల్ మేనేజర్స్ గానీ ఎప్పటికప్పుడు వారికి సంబంధించి ఎక్కడా కూడా ఇబ్బంది కలగకూడదని, తార్నాకలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేసి ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు ఆరోగ్యం విషయంలో సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను తీసుకురావడం జరిగింది. ఇంకా నూతనమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు గుండె ఆపరేషన్ చేసే స్థాయిలో తార్నాక హాస్పిటల్ ఉండడమే కాకుండా, నర్సింగ్ సంఖ్యను కూడా పెంచుకోవడం జరిగింది. ఈఎస్ఐ హాస్పిటల్‌ను ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు, అందరికీ ఉపయోగపడే రీతిలో అభివృద్ధి చేస్తున్నాము. ఆ విధంగా ఆర్టీసీని కార్మికుల సంక్షేమానికి సంబంధించి అక్కడున్న కొంతమంది సంస్థ పరిరక్షణను పనికొచ్చే పాజిటీవ్ అప్రోచ్ ఉన్నవారందరితో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశాము. తప్పకుండా సంఘాలకు సంబంధించి ప్రభుత్వం పాలసీగా తీసుకుంటుంది. కాని, ఇప్పుడు కూడా ఆర్టీసీ కార్మికుల సేవలను మర్చిపోము. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో నహీ చలేగా బస్‌కా పయ్యా నహీ చలేగా అని బస్సులన్ని స్థంభింపజేసి, తెలంగాణ రావడానికి కారకులైన వారి కృషి తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పేనం మీద నుండి పొయ్యిలో పడిన విధంగా మాడిపోయింది. 50 మంది చనిపోయి, 50 మంది సమ్మె చేస్తే, కనీసం పట్టించుకోకుండా విలీనం పేరు మీద యూనియన్ రద్దు చేసి రకరకాలుగా నష్టాల నుండి లాభాలకు, లాభాల నుండి ఆర్టీసీ కార్మికులను సంక్షేమం వైపు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ గారు తీసుకున్న నిర్ణయాల వల్ల మేమందరం బ్యాంక్‌లో ఖాతాలు పెట్టడం, ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయలు ఇచ్చే విధంగా పాలసీని తీసుకురావడం జరిగింది. మీ ప్రాంతానికి సంబంధించిన కార్మికుడు చనిపోతే కోటి రూపాయలు నష్ట

పరిహారం ఇవ్వడం జరిగింది. ఆ విధంగా బ్యాంక్ అకౌంట్ తీసుకున్నట్లైతే, వారందరికీ యూనియన్ బ్యాంకు ద్వారా అకౌంట్ ఓపెన్ చేసుకోవడం జరిగింది. ఆర్టీసీ కార్మికులు స్మార్ట్ పే ద్వారా.., ఆర్టీసీ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయలకు పైగా నష్టపరిహారం ఇచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆర్టీసీ కార్మిక సంక్షేమానికి సంబంధించి బస్‌స్టాండ్‌లో గానీ, బస్ డిపోలో గానీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ మధ్య అప్రిషియేషన్ అవార్డు కూడా రావడం జరిగింది. 40 లక్షల ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు చేయించి తెలంగాణ ఆర్టీసీ అవార్డును కూడా పొందింది. దానిపట్ల ఆర్టీసీ సంస్థకు కూడా గట్టిగా అందరు అభినందనలు తెలపాలి.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ఎందుకంటే, సంబంధిత మంత్రిగా వారి శ్రమను మనం వాడుకొంటున్నాము. తెలంగాణలో యూనియన్లకు సంబంధించిన మంచి పాలసీగా మాట్లాడుకుందాము. కార్మిక నాయకుడైనా, విద్యార్థి నాయకుడైనా వారికి ఏ సమస్య ఉన్నా చర్చించుకుందాము. కట్ మోషన్స్ అన్నింటిని విత్‌డ్రా చేసుకొని ఈ డిమాండ్స్‌ను ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

DEMAND NO. XXVII - AGRICULTURE

1. Sri Thanneeru Harish Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

ప్రకృతి వైపరీత్యాలు, వడగళ్ళ వానలలో పంటనష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం ఇవ్వనందుకు.

2 . To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

గత వానాకాలం రైతు భరోసా చెల్లించనందుకు మరియు రైతు భరోసా ఎకరాకు ఏటా 15 వేల రూపాయల నుండి 12 వేల రూపాలయకు తగ్గించినందుకు.

3. To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

ఋణమాఫీ పూర్తి చేయనందుకు నిరసనగా.

4. To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలో sunflower పంటను రైతులనుండి పరిమితంగా కొనడం - సెంటర్లను నిలిపి వేయడం - రైతుల ఇబ్బందులు.

5. Sri Kalvakuntla Sanjay : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

రైతులకు రైతు భరోసా క్రింద అందరికి డబ్బులు ఇవ్వకపోవడవం వలన రైతులకు ఇబ్బందులు.

6. Dr. Palvai Harish Babu : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

The allocated amount for Crop Loan waiver was insufficient and needs to be increased to accommodate all the eligible Farmers.

7. Sri Payal Shanker : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

The Non-allocation of any funds for Pradhan Mantri Fasal Bhima Yojana (PMFBGY) is a hindrance to the farmers. It's implementation needs better allocations.

8. Kunammeni Sambasiva Rao: Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులను ఆదుకోవడానికై వారికి అవసమరమైన ముడిసరుకులు, రంగులు, రసాయనాలను సబ్సిడి ధరలకు అందించి సాంకేతిక మెళుకువల ద్వారా ఆయా ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యాల కల్పనలో అలసత్వం పట్ల నిరసనగా.

9. To reduce the allotment of Rs. 18101,29,22,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికి పూర్తి స్థాయిలో ఋణమాఫీని అమలు పరచనందులకు నిరసనగా.

DEMAND NO. XXVIII - ANIMAL HUSBANDRY AND FISHERIES

10. Sri Thanneeru Harish Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 1657,83,24,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

గొర్రెల పంపిణి పథకం నిలిపివేసినందుకు.

11. Kunammeni Sambasiva Rao: Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 1657,83,24,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా, సక్రమంగా అందరికీ అమలుపర్చనందులకు నిరసనగా.

12. To reduce the allotment of Rs. 1657,83,24,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్రంలోని భూమిలేని రైతులకు ఆత్మీయ భరోసా క్రింద సంవత్సరానికి 12,500/- రూపాయలు చెల్లించగలమని ప్రభుత్వం ఇచ్చిన హామీని సక్రమంగా అమలుపర్చనందులకు నిరసనగా.

13. To reduce the allotment of Rs. 1657,83,24,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

రాష్ట్రం వ్యాప్తంగా పంటల భీమ పథకాన్ని సక్రమంగా అమలుపరచక పోవడం పట్ల నిరసనగా.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

14. Sri Thanneeru Harish Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

వరంగల్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయడంలో అలసత్వం.

15. Sri Kalvakuntla Sanjay : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది కొరత.

16. To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణంలో జాప్యం.

17. Smt. Patlolla Sabittha Indra Reddy : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

మహేశ్వరంకు మంజూరైన మెడికల్ కాలేజ్ బిల్డింగు పనులు ప్రారంభించక పోవడం.

18. Sri Palla Rajeshwar Reddy: Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 11737,14,65,000/- for Medical and Health by Rs. 100/-

జనగామ జిల్లా ఆసుపత్రిలో సి.టి. స్కాన్ మెషిన్‌ను రిపేర్ చేయకపోవడం వలన పేషంట్స్‌కు జరుగుతున్న ఇబ్బందులు.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

19. Sri Thanneeru Harish Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 3262,39,39,000/- for Transport Administration by Rs. 100/-

ఆటో కార్మికులకు ప్రభుత్వం చెప్పిన విధంగా ఏటా 12,000/- రుపాయలు ఇవ్వనందుకు మరియు ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనందుకు.

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

20. Sri Kalvakuntla Sanjay : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 900,09,04,000/- for Labour and Employment by Rs. 100/-

బీడీ కార్మకులకు కొత్తగా పెన్షన్‌లు మంజూరు చేయడంలో వైఫల్యం.

21. To reduce the allotment of Rs. 900,09,04,000/- for Labour and Employment by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా కార్పోరేషన్‌ల ద్వారా వేతనాలు చెల్లించడం, వారికి అవసరమైన సౌకర్యాల కల్పన చేయనందులకు నిరసనగా.

22. To reduce the allotment of Rs. 900,09,04,000/- for Labour and Employmment by Rs. 100/-

లక్షలలో ఉన్నా ఆటో కార్మికుల సంక్షేమార్థం తక్షణమే ఆటో కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పటు చేయాలని కోరుతూ.

MR.SPEAKER:- The question is:

"That the Cut Motions No. 1 to 22 are before the House."

Those who are for the Cut Motions, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negative and the Cut Motions are lost.

MR.SPEAKER:- I shall now put the Demands for Grants for voting. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.1657,83,24,000/- under Demand No.XXVIII (28) - Animal Husbandry and Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs.18101,29,22,000/- under Demand No. XXVII (27) – Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs.158,50,02,000/- under Demand No. XXX (30) – Co-operation."

"That the Government be granted a sum not exceeding Rs.11737,14,65,000/- under Demand No. XVI (16) – Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs.900.09,04,000/- under Demand No. XX (20) – Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs.3262,39,39,000/- under Demand No. VIII (8) – Transport Administration."

Are before the House.

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it,

The Motion is carried and the Demands are granted."

MR.SPEAKER:- Now the House stands adjourned to meet again on Monday, the 24th March, 2025, at 10.A.M.

(The House then adjourned at 8.40 P.M. to meet again at 10.00 AM on Monday, the 24th March, 2025.)

*****

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”